

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17 వ వసంతంలోకి దిగ్విజయంగా..



**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 244 | ఎడిటర్ : బి. వెంకటేశం | శుక్రవారం, డిసెంబర్, 6 , 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-






# రైతుల బోనస్ సైతం స్వాహా

- లక్షల కోట్ల రూపాయల డేటా బకాసురుడు చేతిలోనేనా !
- ఆరు ధాన్యం కొనుగోలు సెంటర్ డేటా అంతా తన కనుసైగల్లోనే ?
- అగ్రికల్చర్ ఏ ఈ ఓ నిరాకరిస్తే డేటా బాయ్ కొనుగోలా ?
- మిల్లర్లతో కుంభకై బోనస్ డబ్బులు సైతం మింగేస్తున్న ఘనుడు..!
- లెక్కల్లోకి రాని లక్షల రూపాయలు గల్లంతైనా !
- దళారి వ్యవస్థ ముసుగులో భారీ కుంభకోణం
- 6 కేంద్రాలలోని డేటా అంతా బకాసురుడు చేతిలోనే !
- సిబిఐ విచారణ కొనసాగితే లక్షల బయటపడే అవకాశం ఉండేనా ?
- మండల కేంద్రంలోని జిసిసి సెంటర్ నందు అసలు ఏం జరుగుతుంది..?

12 లో..



## శీతాకాలంలో వేడివేడిగా
# అసెంబ్లీ సమావేశాలు



హైదరాబాద్,డిసెంబర్, 5 ,తెలంగాణ పత్రిక :అసెం బ్లీ సమావేశాలకు అంతా రెడీ అవుతోంది. ఇటు అధికార పక్షం, అటు విపక్షాలు కూడా అందుకు సర్వం సిద్ధం చేసుకుంటున్నాయి. డిసెంబర్ 9 నుంచి జరగనున్న వింటర్ సెషన్‌లో అపోజిషన్‌ను కార్నర్ చేసేందుకు అధికారి పార్టీ..ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపేందుకు ప్రతిపక్షాలు ప్లాన్ చేస్తున్నాయి. దీంతో ఈ సారి అసెంబ్లీ సెషన్ కాస్త స్పెషల్‌గా ఉండే అవకాశం ఉంది. కాంగ్రెస్ సర్కార్ ఏర్పడి ఏడాది పూర్తవుతు న్న సందర్భంగా తాము చేసిన పనులను అసెంబ్లీ వేదికగా బలంగా వినిపించాలని అధికార పక్షం భావిస్తోంది.వన్ ఇయర్‌లో చేసిన అభివృద్ధిని అసెంబ్లీలో చర్చకు పెట్టబోతుందట. ఏడాది కాలంలో రైతాంగానికి 58 వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూర్చి నట్లు సభా వేదికగా వివరిస్తారట.

## ఆత్మగౌరవంతో జీవించేందుకు ఇందిరమ్మ
# ఇళ్ల పథకం

## మొబైల్ యాప్‌ను ప్రారంభించిన సీఎం



హైదరాబాద్,డిసెంబర్, 5 ,తెలంగాణ పత్రిక : ఆత్మగౌరవంతో బతకాలనేది పేదల కల అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ లో జరిగిన ఒక కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం యాప్ ను ఇవాళ సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. "రోటీ, కపడా, ఔర్ మకాన్ అనేది ఇందిరమ్మ నినాదమన్నారు. ఇల్లు, వ్యసాయ భూమిని ప్రజలు ఆత్మగౌరవంగా భావిస్తామని పేర్కొన్నారు. అందుకే ఇందిరాగాంధీ దశాబ్దాల క్రితమే ఇళ్లు, భూపంపిణీ పథకాలను ప్రారంభించారని గుర్తు చేశారు. దేశంలో గుడి లేని ఊరు ఉండొచ్చు కానీ.. ఇందిరమ్మ కాలనీ లేని ఊరు లేదన్నారు. రూ.10వేలతో ప్రారంభమైన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇవాళ రూ.5లక్షలకు చేరుకుందన్నారు రేవంత్. ఇంటి నిర్మాణానికి ప్రతి పేదవాడికి రూ.5లక్షల ఆర్థిక సాయం చేస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన వారికే ప్రభుత్వ ఇల్లు చెందాలనేది ఈ ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. గతంలో కేసీఆర్ రద్దు చేసిన గృహ నిర్మాణ శాఖను పునరుద్ధరించామని అంటూ.. తొలి దశలో 4.50లక్షల ఇళ్ల నిర్మాణానికి పరిపాలన అనుమతులు ఇచ్చాం" అని రేవంత్ అన్నారు. కాగా, ఇందిరమ్మ ఇళ్ల పథకం మొబైల్ యాప్ ద్వారా శుక్రవారం నుంచి లబ్ధిదారుల పేర్లను నమోదు చేయనున్నారు. ప్రతి మండల కేంద్రంలో మోడల్ హౌస్ ఏర్పాటు చేయనున్నారు.



## బీఆర్ఎస్, బీజేపీలకు
# బిగ్ షాక్..

## కాంగ్రెస్ లో చేరిన మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే

**హైదరాబాద్,డిసెంబర్,5,తెలంగాణ పత్రిక**
తెలంగాణలో మరోసారి చేరికల రాజకీయం ఆసక్తిని రేపుతున్నది. త్వరలోనే మా పార్టీలోకి చేరికలు ఉంటాయని హింట్ ఇస్తున్న కాంగ్రెస్ పార్టీ తాజాగా మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యేను పార్టీలో చేర్చుకుంది. బీజేపీ నేత, ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాపురావు, బీఆర్ఎస్ నేత, కుమురం భీమ్ ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు గురువారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి గాంధీ భవన్ లో టీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

కాగా ఎల్లుండి రాష్ట్రంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పర్యటించబోతున్న వేళ అంతకు ముందే పార్టీ మాజీ ఎంపీ కండువా మార్చడం హాట్ టాపిక్ గా మారింది. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న సోయం బాపురావు ఆ తర్వాత బీజేపీ గూటికి చేరారు. ఆత్రం సక్కు బీఆర్ఎస్ తో జతకలిశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బోథ్ నియోరజకవర్గం నుంచి పోటీ చేసిన సోయం బాపురావు ఓటమి పాలవగా ఎంపీగా పోటీ చేసేం దుకు అధిష్టానం అవకాశం ఇవ్వలేదు
దీంతో ఆయన మాజీ ప్రజాప్రతినిధిగా మారిపోయారు. ఇక ఆత్రం సక్కుకు గత అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీ టికెట్ నిరాకరించగా లోక్ సభ ఎన్నికల్లో ఆదిలాబాద్ నుంచి బరిలోకి దింపింది. కానీ ఆయన మూడో స్థానానికే పరిమితం అయ్యారు. ఈ ఇరువురు నేతలు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో తమ సొంత పార్టీల్లోనే అసంతృప్తితో రగిలిపోతున్నారనే చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో వీరిరువురు గతంలో వదిలి వెళ్లిన కాంగ్రెస్ గూటికే తిరిగి చేరారు.

## మహారాష్ట్ర సీఎంగా
# ఫడ్నవీస్ ప్రమాణం..
## - డెప్యూటీ సీఎంలుగా షిండే, పవార్



ముంబయి,డిసెంబర్ 05: మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఫడ్నవీస్‌తోపాటు డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ సైతం ప్రమాణం చేశారు. వారితో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ప్రమాణం చేయించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఫడ్నవీస్‌తోపాటు డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ సైతం ప్రమాణం చేశారు. వారితో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ప్రమాణం చేయించారు. ముంబయిలోని ఆజాద్ మైదానంలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, నిర్మలా సీతారామన్, శివరాజ్‌సింగ్ చౌహాన్, రాందాస్ అథవాలే, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, బీహార్ సీఎం నితీశ్ కుమార్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ సహా బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. అలాగే, వ్యాపారవేత్త ముఖేశ్ అంబానీ, మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్-అంజలి దంపతులు, బాలీవుడ్ నటులు షారుఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్, సంజయ్ దత్, రణ్‌బీర్ కపూర్, రణ్‌వీర్‌సింగ్ సహా ఇతర ప్రముఖులు హాజరయ్యారు.

# గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ వద్ద ఉద్రిక్తతత..
## హరీశ్‌రావును విడుదల చేయాలని బీఆర్ఎస్ ఆందోళన

**హైదరాబాద్,డిసెంబర్,5,తెలంగాణ పత్రిక**
గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ వద్ద ఉద్రిక్తతత.. హరీశ్‌రావును విడుదల చేయాలని బీఆర్ఎస్ ఆందోళనగచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ వద్ద పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. మాజీ మంత్రి, సిద్దపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును వి డుదల చేయాలని బీఆర్ఎస్ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. హుజూరాబా ద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటికి వెళ్లిన సమయంలో హరీశ్‌రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే, పోలీసులతో హరీశ్‌రావు వాగ్వాదానికి దిగారు. ఆ తర్వాత హరీశ్‌రావుతో పాటు కౌశిక్‌రెడ్డిని పో లీసులు అరెస్టు చేసి గచ్చిబౌలి పీఎస్‌కు తరలించారు. పోలీసుల విధులను అడ్డుకున్నారని.. సీఐని అడ్డగించారంటూ కౌశిక్‌రెడ్డితో పాటు పలువురిపై బంజారాహిల్స్ పీఎస్‌లో కేసు నమోదైంది.మరో వైపు కౌశిక్‌రెడ్డి, హరీశ్‌రావుకు మద్దతు తెలిపేందుకు వచ్చిన ఎమ్మెల్సీ శంబీపూర్ రాజును అడ్డుకున్నారు.

## మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే పాడి కౌశిక్ అరెస్ట్..



**హైదరాబాద్,డిసెంబర్,5,తెలంగాణ పత్రిక**
హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ మంత్రి, సిద్దిపేట ఎ మ్మెల్యే హరీశ్‌రావును ఇవాళ ఉదయం బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా, బుధవారం తన ఫోన్‌ను సీఎం రేవంత్‌రెడ్డి, ఇంటలిజెన్స్ ఐజీ శివధర్ రెడ్డి ట్యాప్ చేస్తున్నారంటూ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఫిర్యాదు చేసేందుకు బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. ఆయన వెళ్లేసరికి సీఐ అక్కడి నుంచి వెళ్లిపోవడం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ అనుచరులతో కలిసి స్టేషన్‌లో హంగామా చేశారు. అయితే, తమ విధులకు భంగం కలిగిస్తున్నారంటూ సీఐ రాఘవేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కౌశిక్‌రెడ్డి , అనుచరులపై కేసు నమోదైంది. ఈ మేరకు ఇవాళ కౌశిక్‌రెడ్డిని అరెస్ట్ చేస్తారనే సమాచారం మేరకు మాజీ మంత్రి హరీశ్‌రావు కొండాపూర్‌కు వెళ్లారు. అయితే, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డితో సహా అరెస్ట్‌ను అడ్డుకున్న హరీశ్‌రావు, బీఆర్ఎస్ కార్యకర్తలను సైతం బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిఇంటికి వెళ్లిన మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావును పోలీసులు ఈ రోజు ఉదయం అరెస్ట్ చేశారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరుగారెంటీలు అమలు చేయాలి ములుగు జిల్లా టౌన్ లో ఎం సి పి ఐ యు పార్టీ,జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య,




**తెలంగాణ పత్రిక, నవంబర్ 5,(ములుగు జిల్లా ప్రతినిధి )**ములుగు జిల్లా. కేంద్రం లో %వీఎజూఅ.( ఖ%)ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఆరు గ్యారంటీలను అమలు చేయాలని పార్టీ రాష్ట్ర కమిటీ నిర్ణయములో భాగంగా ర్యాలీ నిర్వహించి కలెక్టర్ ఆఫీసు ముందు నిరసన తెలియజేసి మెమోరాండం ఇవ్వడం జరిగింది మొదట ములుగు ప్రభుత్వ హాస్పటల్ నుండి కాలేజీ మీదుగా గాంధీ పార్కు మీదుగా కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వము ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి సక్రమంగా పూర్తిగా అమలు చేయలేదని విమర్శించినారు టి.ఆర్.యస్.కాంగ్రెస్ భుత్వాలకు ఎటువంటి తేడా లేదని అన్నారు తెలంగాణ ప్రభుత్వం సంవత్సరం పరిపాలన ఉత్సవాలు ఏం సాధించి జరుపుతున్నారని అన్నారు రాష్ట్రంలో నూటికి 70% ప్రజలు వ్యవసాయ మీద ఆధారపడి బ్రతుకుతున్నారని వ్యవసాయాన్ని ఆదుకుంటామనిఅన్నదాతలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ముఖ్యమంత్రి ప్రగల్బాలు మాట్లాడుతున్నాడని అన్నారు రైతు భరోసా రెండు పంటలకు ఇవ్వకపోగా వానకాలం రైతు భరోసా యాసింగి రైతు భరోసా ఇవ్వలేదని సంకురాత్రికి ఇస్తానని ముఖ్యమంత్రి ప్రకటిస్తున్నారని రైతు భరోసా సకాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకపోవడం మూలంగా రైతులు వ్యవసాయం చేయలేక అప్పుల పాలవుతున్నారని పెట్టుబడి అందక పంటలు వేయలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఇదేవిధంగా ప్రభుత్వం కుట్రపూర్తంగా వాయిదా మీద వాయిదా వేస్తూ వ్యవసాయ రంగాన్ని దివాలా దీవించే కుట్రలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు కాంగ్రెస్ కు టిఆర్ఎస్ కు పరిపాలనలో తేడా లేదని ఎన్నికల ముందు మూసీ నది పేరు చెప్పలేదని లక్షల రూపాయలు సిటీ డెవలప్ అని రోజుకో మాట మాట్లాడుతున్న ముఖ్యమంత్రి సంక్షేమాన్ని గాలికి వదిలేసి రాష్ట్రం టిఆర్ఎస్ ప్రభుత్వం గత ప్రభుత్వం అప్పుల పాలు చేసిందని ముఖ్యమంత్రి పదేపదే మీడియా ముందు మాట్లాడుతున్నాడు ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు ఎలా అమలు చేస్తానని హామీలు ఇచ్చారని విమర్శించినారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెండు పంటలకు రైతు భరోసా 15 వేల రూపాయలు రైతుల అకౌంట్లో జమ చేయాలని అన్నారు రైతు భరోసా స్లాబు 7 ఎకరాలు 10 ఎకరాల నిర్ణయించడానికి సంవత్సరం బట్టితే వ్యవసాయం చేసేది ఎట్లా అని ఆవేదన వ్యక్తం చేసినారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పక్షాన పని



చేయాలనుకుంటే వెంటనే ఇందిరమ్మ ఇల్లు రెండు లక్షల రూపాయల సంపూర్ణంగా రుణమాఫీ చేయాలని వృద్ధులకు వికలాంగులకు పింఛన్లు 4000 6000 పెంచాలని మహిళలకు 2500 కౌలు రైతులకు 15000 వ్యవసాయ కార్మికులకు 12000 ఉచిత బస్సులు గ్రామీణ ప్రాంతం వరకు పెంచాలని డిమాండ్ చేసినారు 10 ఎకరాల వరకు రైతులందరికీ రైతు భరోసా తక్షణమే బ్యాంకులు జమ చేయాలని యాసిన్ వానకాలం రెండు పంటల 15000 ఎకరాకు జమ చేయాలని డిమాండ్ చేసినారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రాస రాజన్న సంగని రాజన్న జంగిల్సుధాకర్ కామరవి మద్దిలేని కోరన్న ముక్కాల మల్లయ్య వేముల శ్రీనాథ్ ఇమ్మడి ప్రవీణ్ మాతంగి కుమార్ స్వామి చెవుల సమ్మయ్య కామరాయమలు సారా సాంబయ్య తదితరులు పాల్గొన్నారు,

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు మగ్దుంపూర్ బాలిక

**నంగునూరు, డిసెంబర్ 5 (తెలంగాణ పత్రిక):**సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థి మయోజు రోషిణి కబడ్డీ క్రీడలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. చింతమడక గ్రామంలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల జూనియర్ కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతోంది. రోషిణి చదువుతో పాటు క్రీడల్లో ఆసక్తి పెంచుకుంది. ముఖ్యంగా కబడ్డీలో పట్టు సాధించింది. కబడ్డీ క్రీడలో ప్రతిభ చూపడంతో గురుకుల కళాశాల అధ్యాపకులు ప్రోత్సహించారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ రోషిణీకి కబడ్డీలో మెళుకువలు నేర్పించారు. దీంతో కళాశాల, మండల, జిల్లాస్థాయి పోటీలలో చక్కని ప్రతిభ కనబర్చడంతో రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచింది. దీంతోజాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. హర్యానాలో నేటి నుండి (ఈ నెల 6వ తేదీ నుంచి) జరుగనున్న జాతీయ స్థాయి బాలికల కబడ్డీ పోటీలకు తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టుకు ఎంపికైంది. దేశ వ్యాప్తంగా 29 రాష్ట్రాల జట్లు ఈ కబడ్డీ పోటీల్లో పాల్గొంటాయి. తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టుకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి 12 మంది ఎంపిక కాగా, గురుకులాల నుంచి ఇద్దరు ఎంపికయ్యారు. ఈ ఇద్దరిలో రోషిణి ఒకరు కావడం విశేషం. జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన రోషిణీకి కళాశాల సిబ్బందితో పాటు కుటుంబ సభ్యులు, గ్రామస్థులు అభినందనలు తెలిపారు.



# అల్లు అర్జున్ ను వెంటనే అరెస్టు చేయాలి.!

### - పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ. శ్రీకాంత్

**సిద్దిపేట, డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక):** పుష్ప–2 ప్రీమియర్ షో సందర్భంగా అల్లు అర్జున్ బాధ్యతారహిత్యంతో రేవతి అనే మహిళ చనిపోవడంతో పాటు ఆమె కొడుకు చావుబతుకుల్లో కొట్టుమిట్టాడుతూ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడని పీడీఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.శ్రీకాంత్ ఆరోపించారు. బుధవారం ప్రీమియర్ షోకు పెద్ద ఎత్తున అభిమానులు వచ్చినప్పుడు బాధ్యతగా వ్యవహరించాల్సిన అల్లు అర్జున్ దానికి భిన్నంగా వ్యవహరించి షోకి వచ్చాడని ఆరోపించాడు. దీంతో తొక్కిసలాట జరిగి ఒక నిండు ప్రాణం పోవడమే కాకుండా అనేకమంది హాస్పిటల్ పాలయ్యారన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికే సినిమా టికెట్ల రేట్లను మూడువేల వరకు పెంచి పేద, మధ్యతరగతికి చెందిన సినిమా అభిమానుల జేబులను గుల్ల చేశారనీ, సినిమా మీద పెట్టిన పెట్టుబడులను సొమ్ము చేసుకోవడం కోసం, భారీగా లాభాలను ఆర్జించి జనం సొమ్మును దోచుకోవడం కోసం విపరీతమైన హైప్ క్రియేట్ చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అభిమానుల భారీ స్పందనతో తొక్కిసలాట జరిగిందన్నారు. సినిమా అనేది వినోదాలను పంచే విధంగా ఉండాలి కానీ విషాదాలను మిగిల్చే విధంగా ఉండకూడదని హితవు పలికారు.



ప్రజా సమస్యలపై పోరాడుతున్నప్పుడు నిరసన, ఆందోళన కార్యక్రమాలకు జనం రాకుండా పరిమితులు విధిస్తూ, అక్రమంగా నాయకులను అరెస్టు చేసే పోలీసు యంత్రాంగం, పోలీసు ఉన్నతాధికారులు జరిగిన ఘటనకు బాధ్యత వహించాలన్నారు. జనం గుమికూడుతే లా అండ్ ఆర్డర్ సమస్య వస్తుందని చెప్పే పోలీసులు మరి నిన్న అర్ధరాత్రి హీరో తన వ్యక్తిగత స్వలాభం కోసం భారీ జనాలు ఉన్నారని, పరిస్థితుల తారుమారవుతాయని తెలిసినా కూడా ప్రీమియర్ షో కి వస్తే హైదరాబాద్ సిటీ పోలీసులు ఎలా ఆహ్వానించారో సమాధానం చెప్పాలన్నారు. ఆరుగాలం చెమటోడ్చి రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వని పాలకులు పెట్టుబడిదారులు సినిమాలు తీస్తే ప్రత్యేకమైన జీవోలు తీసుకొచ్చి టికెట్ల రేట్లు పెంచడానికి అవకాశం ఇస్తున్నారని.. వీరి కపటనీతిని విద్యార్థులు, యువకులు గమనించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనకు కారణమైన అల్లు అర్జున్ పై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

# దాతల సహకారం మరువలేనిది

### -ఎంఈఓ దేశిరెడ్డి
### -చల్లారం బాలవ్వ జ్ఞాపకార్థం ...
### -ప్రభుత్వ పాఠశాలకు నీటి శుద్ధి యంత్రం, ఎల్ఈడి టీవీ, వాటర్ బాటిల్స్ అందజేత



**నంగునూరు, డిసెంబర్ 5 (తెలంగాణ పత్రిక):**ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న.... ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు దాతలు అందించే సహకారం మరువలేనిది అని మండల విద్యాధికారి తగిరెడ్డి దేశి రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయపల్లిలోని ప్రభుత్వ పాఠశాలకు కీర్తిశేషులు చల్లారం బాలవ్వ జ్ఞాపకార్థం వారి కుమారులు చల్లారం పద్మా రెడ్డి, చల్లారం సుధాకర్ రెడ్డి రూ.50 వేల విలువ గల వాటర్ ఫిల్టర్, ఎల్ఈడి టీవీ, విద్యార్థులకు వాటర్ బాటిళ్ళు బహుకరించారు.



బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుశాంత్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి సమక్షంలో దాతల తరపున చల్లారం రమ్య, సుధాకర్ రెడ్డిలు వీటిని పాఠశాలకు అందజేశారు. ఈ సమావేశంలో దాతలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సరైన సదుపాయాలు లేకపోవడం వాళ్ళ ఇక్కడ చదువుకునే పేద పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తమ మాతృమూర్తి బాలవ్వ జ్ఞాపకార్థం పాఠశాలకి వాటర్ ఫిల్టర్, ఎల్ఈడి టీవీ తోపాటు విద్యార్థులు మంచినీటిని తాగేందుకు అవసరమైన బాటిళ్ళను అందిస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో పాఠశాలకు ఏ అవసరం ఉన్నా తమ వంతు సహకారం అందచేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సుశాంత్ కుమార్, మాజీ సర్పంచ్ నర్సింలు, రెడ్డి సంఘ అధ్యక్షుడు చల్లారం రాజశేఖర్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి పరీక్షలతో నేలలోని పోషక పరిమాణం తెలుస్తుంది

### -నంగునూరు మండల వ్యవసాయ అధికారి గీత

**నంగునూరు, డిసెంబర్ 5 (తెలంగాణ పత్రిక):**రైతులు వేసే పంటలకు వ్యవసాయ భూమి ఉదజని సూచిక ,లవణ సాంద్రత, నేలలో పోషక పరిమాణం తెలుసుకునేందుకు మట్టి పరీక్ష తోడ్పడుతుందని మండల వ్యవసాయ అధికారి వి.గీత అన్నారు. సాయిల్ హెల్త్ డే (ప్రపంచ నేల ఆరోగ్య దినం)ను సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం వెంకటాపూర్ లోని రైతు వేదికలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు మట్టి పరీక్షలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి వి. గీత మాట్లాడుతూ మట్టి పరీక్షల ఫలితాలను బట్టి ఏ పంటలను సాగు చేయాలో ఎరువులను ఎంత మోతాదులో వాడాలో తెలుస్తుందన్నారు. ఎకరం వ్యవసాయ భూమిలో 8 నుండి 10 చోట్ల వి(ఆంగ్ల అక్షరం వి)ఆకారంలో ఒక అడుగు లోతుతో ఒక పార తో గుంత తీయాలని చెప్పారు. వి ఆకారంలో ఉన్న గుంత గోడల పై పార నుండి కింది వరకు ఒక మట్టిని సేకరించాలని చెప్పారు. మట్టిని పొలం గట్ల మీద, చెట్టు నీడలో, ఎరువు ఉన్న ప్రదేశంలో సేకరించ వద్దని అన్నారు. మట్టిని చెత్త చెదారం, రాళ్ళు లేకుండా తీసుకోవాలని చెప్పారు. ఎనిమిది నుండి పది చోట్ల తీసుకున్న మట్టిని కలిపి నాలుగు భాగాలు చేయాలని తెలిపారు. నాలుగు భాగాల నుంచి ఎదురు ఎదురు గా ఉన్న భాగాలని



తలగించాలని అన్నారు. మిగిలిన దానిలో 500 గ్రాముల మట్టిని కవర్ లో పెట్టాలన్నారు. రైతు పేరు, పట్టాదారు నెంబర్, సెల్ నెంబర్, గత సంవత్సరంలో ఏ పంట సాగు చేసిందీ, వచ్చే సీజన్ లో ఏ పంట వేస్తారో, కాగితంపై రాసి మరో కవర్ లో పెట్టి మట్టి ఉన్న కవర్ కి, పేపర్ ఉన్న కవర్ ని పిన్ చేసి భూసార పరీక్ష కోసం పంపాలని తెలిపారు. భూసారం పెరుగడానికి పశువుల ఎరువు, వర్మి కంపోస్ట్ వాడాలని సూచించారు. రసాయన ఎరువులను వాడకం తగ్గించాలని చెప్పారు. కార్యక్రమ అనంతరం మట్టి నమూనా సేకరణ క్షేత్రస్థాయిలో చూపించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ విస్తరణ అధికారులు సాయి వర్మ, ప్రేమ్ సాగర్, పవన్, చైతన్య, ప్రవళిక, రేఖ, రమ్యశ్రీ , కవిత తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకంతో మహిళలకు కోట్ల రూపాయల
# ఆదా.జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్



**ములుగు డిసెంబర్5 తెలంగాణ పత్రిక (ములుగు జిల్లా ప్రతినిధి )**ములుగు జిల్లా కేంద్రంలో రాష్ట్రప్రభుత్వంప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలు కోట్లాది రూపాయలు ఆదా చేసుకున్నారని జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచంద్ర అన్నారు.ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ములుగు బస్టాండ్ లో నిర్వహించినకార్యక్రమానికి వరంగల్ –2 డిపో మేనేజర్ జోష్ణ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే మహిళలు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణం చేయడానికి మహాలక్ష్మి పథకం అమలు చేశామని, ఇప్పటి వరకు 114.34 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం వినియోగించు కోవడం ద్వారా 3856.40 కోట్ల



రవాణా చార్జీలను ఆదా చేసుకున్నారని అన్నారు. రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చోరోవతో ఏటూర్ నాగారంలో బస్ డిపో మంజూరు కావడమే కాకుండా ములుగు జిల్లా కేంద్రంలో రెండు కోట్ల రూపాయలతో నూతన బస్టాండ్ నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని అన్నారు. మంగపేట మండల కేంద్రంలో బస్ స్టాండ్ నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయని, రాష్ట్రంలోని మహిళలు ఉచిత బస్సు ప్రయాణం ను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో ప్రజా పాలన

### - విజయోత్సవాలు
### -మహాలక్ష్మి పథకం సంబరాలు పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి



**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 5:** కామారెడ్డి గురువారం పట్టణంలోని ఆర్టీసీ వారు నిర్వహించిన మహాలక్ష్మి పథకం ప్రజా పాలన విజయోత్సవాలు, పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు



ప్రియా,మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేసినటువంటి పథకాలు, దాంట్లో ముఖ్యమైన పథకం మహాలక్ష్మి పథకం అని అన్నారు అలాగే, మహాలక్ష్మి పథకం తో రోజుకు 45.49 లక్షల నుంచి 58.13 లక్షలకు 27.80 శాతం పెరిగిన ప్రయాణికుల సంఖ్య మహిళ, అలాగే మేడారం జాతర 2024 లో వేల మందికి అమ్మవారి ప్రసాదం పార్సెల్ అందజేత చేయడం జరిగిందని ఆమె తెలియజేశారు, హైదరాబాద్ నుండి శ్రీశైలం వరకు ఏసి బస్సులు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, సుల్తానా సలీం,లడ్డు మొయినుద్దీన్, డిపో మేనేజర్ ఇందిరా, డిప్యూటీ. ఆర్.ఎం,శంకర్,సమీర్ లింగం,కండక్టర్ మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# జే వి వి ములుగు జిల్లా ఆధ్వర్యంలో జ్వాలా ట్రస్ట్ కు సన్మానం

**మంగపేట,డిసెంబర్,05 (తెలంగాణ పత్రిక)**జ్వాలా ట్రస్ట్ మంగపేట వారికి జాతీయ స్థాయిలో అవార్డు వచ్చిన సందర్భంగా జనవిజ్ఞాన వేదిక ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వారికి సన్మానం జరిగింది. ఈ సందర్భంగా జే వి వి రాష్ట్ర కార్యదర్శి కొండా చెంచయ్య గారు మాట్లాడుతూ జ్వాలా ట్రస్ట్ అధ్యక్షులు కోడెల నరేష్ జే వి వి సామాజిక న్యాయ విభాగం జిల్లా కన్వీనర్ గా కూడ సేవలు అందించారాని అలాగే జ్వాలా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మునిగాలా రాకేష్ కూడ జే వి వి ఆరోగ్య విభాగం జిల్లా కన్వీనర్ గా కూడా సేవలు అందించారని తెలుపుతూ వారి సేవలను కొనియాడారు. జే వి వి ములుగు జిల్లా అధ్యక్షులు కలకొట్ల నరేష్ రెడ్డి మాట్లాడుతూ జ్వాలా ట్రస్ట్ కూ అవార్డ్స్ దక్కడం తో బాధ్యత మరింత పెరిగింది అని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమం లో గడ్డి శ్రీనివాస్ జే వి వి జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు హై స్కూల్ హెచ్ఎం కమలాపురం యు టి



ఎఫ్ రాష్ట్ర నాయకులు గొప్ప సమ్మరావ్ జె వి వి జిల్లా అధ్యక్షులు నరేష్ రెడ్డి ఉపాధ్యాయులు జ్వాలా ట్రస్ట్ అధ్యక్షులు కోడెల నరేష్ కు ప్రధాన కార్యదర్శి మునిగాలా రాకేష్ కు సలహా దారులు నరేష్ రెడ్డి రవి,బాబా,రాజేష్, మహేష్కు సన్మానం చేశారు.

# నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో జూనియర్ వైద్యురాలిని వేధించిన ఆకతాయిని పట్టుకున్న పోలీసులు...

**నిజామాబాద్ జిల్లా (తెలంగాణ పత్రిక )డిసెంబర్ 05**నిజామాబాద్ కేంద్ర ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో జూనియర్ వైద్యురాలిని వేధించిన ఆకతాయిని పోలీసులు పట్టుకున్నారు. ఆకతాయి తరచూ జూనియర్ డాక్టర్ ను ఆస్పత్రికి వచ్చి వేధిస్తుండడంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. వన్ టౌన్ పోలీసులు ఆకతాయిని అదుపులోకి తీసుకున్నారు. వైద్యురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు.




# అక్రమంగా తరలిస్తున్న 30 క్వింటాళ్ళ రేషన్ బియ్యం పట్టివేత

### సిర్పూర్ (టి) ఎస్ఐ- కమలాకర్

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ డిసెంబర్ 05:తెలంగాణ పత్రిక** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ. శ్రీ .డీ.వీ. శ్రీనివాసరావు ఐపిఎస్, ఆదేశాల మేరకు, కాగజ్నగర్ డిఎస్పీ రామానుజం కౌటాల సిఐ ముత్యం రమేష్ ఆదేశానుసారం..ఈ రోజు తెల్లవారుజామున సిర్పూర్ (టి) పోలీసు స్టేషను పరిధిలోని హుడికిలి చెక్ పోస్ట్ వద్ద సిర్పూర్(టి) నుండి మహారాష్ట్ర వైపు బొలెరో వ్యాన్ లో సుమారు 30 క్వింటాళ్ళ రేషన్ బియ్యం తరలిస్తుండగా పట్టుకున్నాము. ఈ రేషన్ బియ్యం విలువ సుమారు 1 లక్ష 8 వేలు ఉంటుంది. హుడికిలి గ్రామానికి చెందిన కిర్మిరే తరుణ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము..



తెలంగాణ పత్రిక

|| సంపాదకీయం ||

# స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వం ఎక్కడ?

రాజ్యాంగం ఎంత గొప్పదైనా, ఉత్తమమైనదైనా దానిని అమలు చేసే పాలకులు ఉత్తములు కాకపోతే రాజ్యాంగ లక్ష్యాలు నెరవేరవు' అన్నారు డా. బి.ఆర్.అంబేద్కర్. స్వాతంత్రం వచ్చిన తొలినాళ్లలో పాలకులు స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తితో పాలన సాగించారు. అందుకే మొదటి పంచవర్ష ప్రణాళిక విజయవంతం అయింది. సాగునీటి ప్రాజెక్టులు, కొన్ని భారీ పరిశ్రమలు దేశంలో నెలకొల్పబడ్డాయి. తర్వాతి పదేళ్ల పాటు కూడా కొంత సానుకూల వాతావరణం కొనసాగినా, రాను రానూ అధికారమే లక్ష్యంగా సాగిన రాజకీయాల కారణంగా పాలన గాడితప్పుతూ వచ్చింది. ఎన్నికల్లో గెలుపు కోసం కుల, మత, ధన ప్రభావాలను నాయక శ్రేణి పెంచి పోషిస్తూ వచ్చింది. దీంతో రాజ్యాంగం అనేది అప్రస్తుతమనే భావన పాలక వర్గాలలో బలంగా ఏర్పడిపోతూ వచ్చింది.రాజ్యాంగం అంటే పెత్తనం చెలాయించే సాధనం కాదని అది కేవలం సమాజంలో అసమానతలను చట్టబద్ధంగా తొలగించి నవ జీవనాన్ని క్రమ పద్ధతులలో నడిపే ఒక మార్గదర్శిగా ఉండాలని' అంబేద్కర్ కోరుకున్నారు. కానీ, ఇన్నేళ్ల స్వతంత్ర పాలనలో అత్యధిక సంఖ్యాకులైన సామాన్య ప్రజానీకం ప్రాథమిక అవసరాలైన నివాసం, విద్య, వైద్యాలకు దూరంగా ఉండిపోయారు. ఈ వర్గాల ప్రజల ప్రభుత్వ దయాదాక్షిణ్యాల మీదనే ఆధారపడుతూ అత్యంత దీన స్థితిలో తమ జీవితాలను వెళ్లదీస్తూ రావటం మనం చూస్తున్నాం. మరోవైపు దేశంలోని రాజకీయ పక్షాలు కుటుంబ పాలన, కుల, మత, వర్గ రాజకీయాల పేరుతో రాజ్యాంగాన్ని తమకు అనుకూలంగా మలచుకుంటూ ఇప్పుడున్న పరిస్థితిని మరింత దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారు. పార్టీల నేతలు భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువలు, దేశపు వాస్తవిక స్థితి, బహుళత్వపు విలువల కంటే.. తమ పార్టీ నేతల మనోభావాలకే పెద్దపీట వేస్తూ వారికి పూర్తి విధేయులుగా మారిపోవటం విషాదం. దీంతో ప్రజల సమస్యలను చర్చించాల్సిన చట్టసభలలో ఎలాంటి చర్చలు లేకుండానే దేశ భవిష్యత్తును నిర్ణయించే బిల్లులు అలవోకగా చట్టాలుగా మారిపోతున్నాయి. తమ కళ్లముందే ఇలాంటి పరిణామాలు జరుగుతున్నప్పటికీ, తాము ఓటు వేసి గెలిపించిన ప్రభుత్వాలను, పార్టీలను సామాన్య ప్రజలు నిలదీయలేకపోవటం ప్రపంచపు అతిపెద్ద ప్రజాస్వామ్యపు బలహీనతగా మారిపోయింది. స్థానిక పాలనలోనూ ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాల్సినంతగా మన పౌరుల చైతన్యం పడిపోవటంతో.. లోకల్ బాడీ ఎన్నికల్లోనూ సీఎం రాజకీయ ప్రచారం చేయాల్సి వస్తోంది. దీంతో కింది స్థాయిలో.. కొత్త నాయకత్వం రావటం లేదు. ఇదీ మన ప్రజాస్వామ్యం.దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు, రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు నిండినా, రాజ్యాంగంలో పేర్కొన్న స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వం వంటివి పేదలు, దిగువ వర్గాలకు అందని ద్రాక్షగానే మిగిలాయి. మరోవైపు, పాలక వర్గాల ఒంటెత్తు పోకడలు, ఏకపక్ష నిర్ణయాలతో.. రాజ్యాధికారంలో తమకు న్యాయమైన వాటా దక్కటం లేదనే అసంతృప్తి దిగువ వర్గాల యువతలో పెరుగుతూ పోతోంది. దేశపు ఉమ్మడి వనరులలో తమ వాటాను తమ కళ్లముందే కార్పొరేట్లకు కట్టబెడుతున్న పాలక వర్గాలను నిలదీయటానికి వారికి వేదికలూ లేకుండా పోతున్నాయి. ఆర్టికల్ 14 సమాజంలో పౌరులందరూ సమానమేనని, ఈ విషయంలో ప్రభుత్వాలు ఎలాంటి వివక్షత చూపరాదని చెబుతోంది. కానీ, ఇప్పట్లో ఇవేవీ బలహీన వర్గాలకు అందేలా కనిపించటం లేదు. సమాజంలో నేటికీ వారు ఏ హక్కులూ లేని, ద్వితీయ శ్రేణి పౌరులుగానే బతుకుతున్నారు. విద్య, ఉద్యోగాల్లో వివక్షత, ఆదివాసీ, గిరిజనులు హక్కుల విషయంలో గళం విప్పిన కార్యకర్తలను అరెస్టు చేసి జైల్లో పెట్టడం జరుగుతోంది. దీంతో రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటనా స్వేచ్ఛ దిగువ వర్గాల ప్రజలకే లేదా? అనే అనుమానం కలుగుతోంది. ప్రైవేటీకరణ కారణంగా ప్రభుత్వ రంగ సంస్థలు మూతబడటం, అందిన కాడికి అమ్మేసే ప్రక్రియ కారణంగా ప్రభుత్వ ఉద్యోగాలే లేకుండా పోవటంతో విద్య, ఉద్యోగాల్లో న్యాయమైన వాటా కోరే వాతావరణమే నేడు లేకుండా పోతోంది. ఉన్న ఉద్యోగాలనూ ఏళ్ల తరబడి భర్తీ చేయకుండా ఎన్నికల ముందు హడావుడి చేయటమే జరుగుతోంది. దీంతో దిగువ వర్గాలనుంచి చదువుకుని పట్టా పుచ్చుకున్న తొలితరం యువత నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. ఉపాధి లేని విద్య వారి కుటుంబాలను ఆర్థికంగా మరింత కుంగదీస్తోంది.మరోవైపు మనదేశంలో ఎన్నికలు అనేది అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారుతోంది. చట్టసభలు ధనికుల అడ్డాలుగా మారుతున్నాయి. దర్యాప్తు సంస్థలు నిష్పాక్షికతపై నీలినీడలు కమ్ముకున్నాయి. ప్రభుత్వ బ్యాంకులనుంచి కార్పొరేట్లు తీసుకున్న రూ. 10.72 లక్షల కోట్ల ఋణాన్ని కేంద్రం మాఫీ చేసిందని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఎకానమీ రెండేళ్ల నాడు వెల్లడించింది. వీటిలో 85 శాతం రుణాలు కార్పొరేట్ కంపెనీలు చెల్లించాల్సినవే కావటం గమనార్హం. మరోవైపు, 2020–21లో బడా కార్పొరేట్స్ లాభం 5.5 లక్షల కోట్లు, 2021–22లో 9.3 లక్షల కోట్లతో దేశంలో గుప్పెడు మందితో కూడిన ప్రభుత్వ అనుకూల సూపర్ రిచ్ వర్గం బలపడింది. దేశంలోని ఒక శాతంగా ఉన్న ధనిక కుటుంబాల చేతిలో 42.5 శాతం, పది శాతం మంది చేతిలో 74.3శాతం, తొంభై శాతం చేతిలో 25.7 శాతం దేశ సంపద కేంద్రీకృతమైంది. విచిత్రంగా దేశంలో సగం జనాభా మొత్తం సంపద విలువ 2.8 శాతానికే పరిమితమైంది. గత రెండేళ్ల నుంచి ఈ సంపద కేంద్రీకృతం కావటం నిలకడగా సాగుతూనే ఉంది. ఈ ఆర్థిక గణాంకాలు భారత ప్రజాస్వామ్య వ్యవస్థల పనితీరుకు అద్దం పడుతున్నాయి. దేశ జనాభాకు సరిపడా ఉద్యోగాల కల్పన జరగక నిరుద్యోగం పెరిగిపోతుండగా, ఉన్నత విద్యా సంస్థల్లో చదువుకున్న యువత దేశం విడిచి, శాశ్వతంగా విదేశాలకు వలస పోతోంది. ఈ పరిణామాలను చూసినప్పుడు మన స్వాతంత్ర్యోద్యమం, మనం రాసుకున్న రాజ్యాంగపు లక్ష్యాలు నెరవేరలేదనే నిర్వేదం కలుగుతోంది.చట్టసభల్లో గణనీయమైన మెజారిటీ సాధించిన తర్వాత పార్టీలు, అవి ఏర్పరచే ప్రభుత్వాల వైఖరి సామాన్యులను నివ్వెరపరుస్తోంది. ఒకవైపు అంతులేకుండా సాగుతున్న అధికార దుర్వినియోగం, చాపకింద నీరులా సాగే అవినీతి కారణంగా మన రాజ్యాంగం నిర్మించిన వ్యవస్థలను ఒక్కొక్కటిగా కుప్పకూలిపోయే వాతావరణం దేశంలో ఏర్పడుతోంది. ఈ కీలక సమయంలో మరోసారి రాజ్యాంగం, దాని లక్ష్యాల మీద దేశవ్యాప్తంగా చర్చ జర గాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మారుతున్న పరిణామాల కారణం గా రాబోయే రోజుల్లో సంభవించబోయే పరిణామాల మీద విద్యాధికులు, సామాజిక కార్యకర్తలు, మేధావులు, విశేషించి పౌర సమాజం సమన్వయంతో కలిసి పనిచేయటమే గాక వర్తమాన సమాజంలో సంభవిస్తున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ మార్పులపై లోతైనఅధ్యయనం జరగాల్సి ఉంది.

# ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ అమలు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమిషన్ స్వాగతిస్తున్నాం

## రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ

**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ డిసెంబర్ 06**:నల్గొండ జిల్లా అధ్యక్షులు రామాంజి సైదులు మాదిగ ఆధ్వర్యంలో బైక్ ర్యాలి ఏర్పాటు చేయనైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ పాల్గొని మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి ఎస్సీల ఏబిసిడి వర్గీకరణను వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణను అమలు చేసుకోవచ్చని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినందున సీఎం రేవంత్ రెడ్డి ఏబిసిడి వర్గీకరణ అమలు చేస్తానని అసెంబ్లీ సమావేశాలు మాట ఇచ్చారు. జరిగిన గ్రూప్ ఫోర్త్ గ్రూప్ వన్నియామకాలలో మాదిగల కి అన్యాయం జరిగింది ఏబిసిడి వర్గీకరణ అమలు చేసిన తర్వాతనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని మేడి పాపన్న మాదిగ పేర్కొన్నారు రానున్న సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలలో తిరుగుబాటు చేయాల్సి వస్తుంది అన్నారు గత అసెంబ్లీ ఎన్నికలలో మాదిగల ఓట్లతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. ఈనెల డిసెంబర్ 29వ తారీఖున మాదిగ మహిళ శక్తి ప్రదర్శన సభను హైదరాబాద్ ఇంద్ర పార్క్ లో ఏర్పాటు చేయడం జరుగుతుంది రాష్ట్రంలో వివిధ జిల్లాల నుండి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు 30 సంవత్సరాల దండోరా ఉద్యమంలో మాదిగ మహిళలు ఎంతో మద్దతు గా నిలిచారని పేర్కొన్నారు ఏబిసిడి వర్గీకరణ అడ్డుకునే శక్తులకు ఈ మాదిగ దండోరా ఉద్యమం గుణపాఠం చెప్పుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో దక్షిణ తెలంగాణ జిల్లాల అధ్యక్షులు చింతాబాబు మాదిగ రాష్ట్ర వర్గం ప్రెసిడెంట్ పల్లెటి లక్ష్మణ్ మాదిగ రాష్ట్ర కార్యదర్శి కంబాలపల్లి వెంకటయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొడతల నాగయ్య నూక పొంగు కాశయ్య నల్లగొండ నియోజకవర్గ ఇన్చార్జి పుల్లెంల ఏడుకొండలు



మాదిగ జిల్లా నాయకులు పరంజి రంజిత్ సత్యం ఎర్రోళ్ల శీను మాడుగులపల్లి మండల అధ్యక్షుడు దాసరి నాగరాజు వేములపల్లి మండల అధ్యక్షుడు వలపుదాస్ కిరణ్ మిర్యాలగూడ మండల అధ్యక్షుడు ఇంద్రపల్లి శ్రీనివాస్ అప్పల చంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సి వర్గీకరణ సామాజిక న్యాయం

## - ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిళ్ళ మల్లేష్

**నస్పూర్, డిసెంబర్ 5 (తెలంగాణ పత్రిక):** ఎస్సి వర్గీకరణ సామాజిక న్యాయమని భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆగస్టు 1వ తేదీన తీర్పు ఇచ్చిందని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిళ్ళ మల్లేష్ అన్నారు. గురువారం శ్రీరాంపూర్ ప్రాంతంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రాం భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎస్సి వర్గీకరణకు విరుద్ధంగా కేవలం మంత్రి పదవి కోసమే అన్నదమ్ముల లంటి మాల, మాదిగ ల మధ్యలో విద్వేషాలు వివేక్ వెంకటస్వామి రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. బిసి లలో ఉన్న 150 కి పైగా కులాలు వారి జనాభా ప్రతిపాదికన ఏ.బి.సి.డి.లుగా వర్గీకరించుకొని పంచుకుంటున్నారో, ఎస్ సి లల్లో ఉన్న 59 కులాలు కూడా ఏ.బి.సి.డి.లుగా వర్గీకరణ చెసుకోని జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్లు పంచుకోవాలని, గత 30 సంవత్సరాలుగా న్యాయమైన డిమాండ్ తో మందకృష్ణ మాదిగ పోరాటం చేస్తున్నారని గుర్తు చేశారు. కృష్ణన్న చేపట్టిన ఉద్యమానికి భారతదేశంలో ఉన్న అన్ని పార్టీల మేధావులు, కుల సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజలు అందరు మద్దతుగా నిలిచి ఎమ్మార్పీఎస్ ఏర్పాటు చేసిన సభలలో వచ్చి బహిరంగంగా మాట్లాడడం జరిగిందన్నారు. మరి మాల సింహగర్జన పెడితే కేవలం స్వార్థపరులు తప్ప ఏ రాజకీయ పార్టీ, కుల సంఘం, ప్రజాస్వామిక వాదులు కానీ వారి వేదిక మీదకు వచ్చి మాట్లాడలేదని ఈ సందర్భంగా అన్నారు. కొంతమంది మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వారిని మేము హెచ్చరిస్తున్నామని, ఇకపై ఇటువంటి చర్యలకు పూనుకుంటే ఊరుకోబోమని కచ్చితంగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. అదేవిధంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్ సి వర్గీకరణ



వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంమ్మెస్పి సినియర్ నాయకులు గద్దల బానయ్య, చుంచు శంకర్ వర్మ, మండల అధ్యక్షులు గుంపుల స్వామి, అంజయ్య, చంద్రగిరి నరేష్, ఓయూ నాయకులు నేలవేణీ కూమార్, ఎస్సీ ఎస్టీ శ్రీరాంపూర్ అధ్యక్షులు సింహాచలం, రాయమల్లు, స్వామి, భూమయ్య, కొప్పర్తి రాజేశ్వరి, విమల పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి

**అనంతగిరి,05 (తెలంగాణ పత్రిక)**:అనంతగిరి మండల తహసీల్దార్ హిమబిందు ధాన్యం కొనుగోలు మరింత వేగవంతం చేయాలని మండల తహసీల్దార్ హిమబిందు కేంద్రాల నిర్వహకులకు సూచించారుఅనంతగిరి మండలం వాయిల సింగవరం గ్రామంలో అమీనాబాద్ ఐకెపి ధాన్యం కొనుగోలు సబ్ సెంటర్ కేంద్రాన్ని గురువారం సందర్శించినారుఈ సందర్భంగా కొనుగోలు కేంద్రానికి వచ్చే ధాన్యం వివరాలు నిర్వహకులను అడిగి తెలుసుకున్నారుకేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా వెంటనే పూర్తి చేయాలని స్పష్టంచేశారురైతులు తొందరపడి బయట అమ్ముకొని నష్టపోవద్దని తెలిపారు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సన్నరకం ధాన్యం విక్రయించి ప్రభుత్వం ఇస్తున్న 500 రూపాయలు బోనస్ పొందాలని సూచించారుఈ సంధర్భంగా వాయిలసింగవరం గ్రామానికి ధాన్యం కొనుగోలు సభ్ సెంటర్ మంజూరు చేసినందుకు మండల తహసీల్దార్ హిమబిందు గారికి మరియు మండల మహిళా సమాఖ్య ఎపియం పాయిలిలక్ష్మి గారికి వాయిల సింగారం గ్రామ రైతులు



ధన్యవాదాలు తెలియజేశారుఇట్టి కార్యక్రమంలో అనంతగిరి మండల మాజీ యంపీపీ చుందూరు వెంకటేశ్వర్లు,మహిళా సమాఖ్య %జజ% యేసు, ఏఈవో అన్వేష్ , ఐకేపీ కొనుగోలు నిర్వాహకులు పండగ శైలజ ,ఇరుగు భారతమ్మ, గోపతి కవిత ,రైతులు కొల్లు సుబ్బారావు గద్దె రామారావు, సిరాపురపు శ్రీకాంత్ , తెలగపల్లి సత్యనారాయణ రేవూరి కొండయ్య బుర్రా మోహన్ రావు గడ్డం పుల్లయ్య బుర్రా వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా అనంతగిరి మండల యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ సెమీ క్రిస్మస్ వేడుకలు



**అనంతగిరి,05,(తెలంగాణ పత్రిక)**:అనంతగిరి మండల యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు కర్మేలు ప్రార్థన మందిరము నందు పాస్టర్స్ అసోసియేషన్ సెక్రటరీ పాస్టర్ రాజేష్ అధ్యక్షతన ఘనంగా జరిగినాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిషప్ దుర్గం ప్రభాకర్ బైబిల్ సందేశకులుగా పాస్టర్ ప్రశాంత్ యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షుడు రెవరెండ్ డాక్టర్ వి యేసయ్య క్రీస్తు యొక్క ప్రేమను దయలత్వాన్ని అవాలంభించాకోవాలని అన్నారు అయన మానవాలి కి చేసిన ప్రాణ త్యాగాన్ని వివరించారు. అనంతరం కేక్ కట్ చేసి వచ్చిన భక్తులకు అందచేశారు . పాస్టర్ రాజేష్ పాల్గొన్న భక్తులందరికీ ప్రేమవిందు ఇచ్చి గౌరవించారు ఇంకా ఈ కార్యక్రమంలో యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షలు జి ఆర్ అబ్రహం కోఆర్డినేటర్ యమ్ సుందర్రావు అనంతగిరి మండల ప్రెసిడెంట్ డానియల్ నాయక్,కోదాడ మండల ప్రెసిడెంట్ శాంతవర్ధన్, ఏసురత్నం అనంతగిరి మండల కమిటీ సభ్యులు శామ్యూల్ ఆనంద్ రావిపాల్ ,హరిగోమ్స్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

# టి బి ఎన్ ఆర్ కె ఎస్ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన మల్లక్ పల్లి కార్మిక సంఘం

**ధర్మసాగర్ డిసెంబర్ 5 (తెలంగాణ పత్రిక):** గురువారం భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్ ఆధ్వర్యంలో మల్లక్ పల్లి గ్రామ భవన నిర్మాణ కార్మిక సంఘం టి బి ఎన్ ఆర్ కె ఎస్ రాష్ట్ర అధ్యక్షులు దరిపెల్లి చంద్రం ను మర్యాదపూర్వకంగా కలసి శాలువ కప్పి పుష్పగుచ్చం ఇచ్చి కార్మికుల సమస్యలపై మాట్లాడడం జరిగింది . ఈ సందర్భంగా దరిపెల్లి చంద్రం మాట్లాడుతూ అందరి కార్మికుల తరుపున నేను పోరాడుతానని కార్మికులకు రావలసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే వరకు ఎంతటి ఉద్యమ పోరటానికైన సిద్ధం అన్నారు. భవన నిర్మాణ రంగాల కార్మికుల సంక్షేమ పథకాలు వెల్ఫేర్ బోర్డు ద్వారా మాత్రమే ప్రభుత్వం నిర్వహించాలనీ కార్మికుడికి 10లక్షల బీమా సౌకర్యం కల్పించాలనీ కార్మికునీ కార్డును శాశ్వత కాలం పనిచేసేలా చూడాలని కార్మికుల వేల్ఫర్ బోర్డ్ కి కార్మికుడినే చైర్మెన్ గా నియమించాలనీ ప్రతి కార్మికునికి 55 సం లకే పెన్షన్ సౌకర్యం కల్పించాలనీ కార్మికుడికి 10.లక్షల



బ్యాంక్ రుణ సదుపాయం కల్పించాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లక్ పల్లి భవన నిర్మాణ కార్మికులు గిన్నారపు రవి బైరపాక చిన్ని బైరపాక కుమార్ సింగారపు సతీష్ తాటికాయల శంకర్ కుక్కల సదీ తాటికాయల వెంకటస్వామి ఓ రాజు ఎం మల్లయ్య ఓ రాజు టీ యాదగిరి అన్ సారయ్య ఎ చెందురు బి ఇమ్మానియల్ ఆర్ రాములు జి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వర్కర్స్ కాంగ్రెస్ కమిటీ మండల అధ్యక్షులుగా మిట్టపల్లి మహేష్



**చిన్నకోదూరు/ సిద్దిపేట, డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక):** సిద్దిపేట జిల్లా చిన్నకోదూరు మండలం వర్కర్స్ కాంగ్రెస్ కమిటీ మండల అధ్యక్షుడిగా మండల కేంద్రమైన చిన్నకోదూరు చెందిన మిట్టపల్లి మహేష్ ను నియమించారు. ఈ మేరకు గురువారం సిద్దిపేట జిల్లా వర్కర్స్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఆంకర్ మధు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని తెలిపారు. మహేష్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి మండల వర్కర్స్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించినందుకు జిల్లా అధ్యక్షులు మధుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి కనకరాజు తదితరులు ఉన్నారు.

# నేలలు ఆరోగ్యంగా ఉంటేనే అధిక దిగుబడులు

**మునగాల – ప్రతినిధి, డిసెంబర్ 5, (తెలంగాణ పత్రిక)**ప్రపంచ నేల దినోత్సవంలో భాగంగా గురువారం మునగాల మండలం రేపాల గ్రామంలోని రైతు వేదికలో జరిగిన శిక్షణా కార్యక్రమంలో కోదాడ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎల్లయ్య పాల్గొని మాట్లాడారు. ఆరోగ్యకరమైన నేలలు పెంపొందించడం, రసాయన ఎరువులు, పురుగుమందులు అధిక మోతాదులో వాడటం వల్ల భూమికి జరిగే నష్టాలు, నేల రకాలు, వాటిలో నీటి నిల్వ సామర్థ్యం, పోషకాల లభ్యత, భూమిని ఆరోగ్యంగా ఉంచడానికి పచ్చిరొట్ట ఎరువుల వాడకం, సూక్ష్మ పోషకాల కొరతను గుర్తించి నివారించడం, వేసవిలో వాలుకు అడ్డంగా లోతు దుక్కులు చేయడం, వరి కొయ్యకాలు కాల్చకుండా భూమిలోనే కలియతిప్పడం, నీటిలో లవణాల వలన భూమిలో వచ్చే చౌడు సమస్యలు, భూమి తయారీ, దాన్ని సంరక్షించుకునే పద్ధతి మొదలైన అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. నెలలు



ఆరోగ్యంగా ఉంటేనే అధిక దిగుబడులు వస్తాయన్నారు.రైతు స్థాయిలో మట్టి నమూనాల సేకరణపై, మట్టి నమూనాల ఆవశ్యకతపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునగాల మండల వ్యవసాయ అధికారి బి.రాజు, రేపాల వ్యవసాయ విస్తరణ అధికారి నాగు, రైతులు పాల్గొన్నారు

# ఘనంగా మంత్రి దామోదర్ జన్మదిన వేడుకలు

## - కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మీసం మహేందర్ యాదవ్

**చిన్నకోదూరు/ సిద్దిపేట, డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక)**:సిద్దిపేట జిల్లా చిన్నకోదూరు మండల కేంద్రంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి దామోదర్ రాజనర్సింహ జన్మదిన వేడుకలు మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ



కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సందబోయిన పరుశురాం, సెక్రటరీ కొరిమిరాజు, చిన్నకోదూరు గ్రామ శాఖ అధ్యక్షులు గుడిమల్ల మల్లేశం, యూత్ కాంగ్రెస్ నాయకులు బత్తిని గణేష్, కొలను గణేష్, బర్ల స్వామి, అజయ్ తదితరులు పాల్గొన్నారు

# యువజన నాయకులకు శుభాకాంక్షలు



పాలకుర్తి,డిసెంబర్ 05(తెలంగాణ పత్రిక):పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా గెలిచిన తరువాత పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సి రాజేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, పాలకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్, కోడకండ్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యాకేష్ యాదవ్, పెద్ద వంగర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హరికృష్ణ, జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అభిరామ్ నాయక్ యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# మహాలక్ష్మి ఉచిత బస్సు పథకంతో మహిళలు ఎంతగానో లబ్ది పొందుతున్నారు

**-కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా బస్టాండ్ ఆవరణం శుభ్రంగా ఉండేలా చూడండి**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-డిసెంబర్ 5-తెలంగాణ పత్రిక:-** గురువారం పట్టణంలోని టీజీఎస్ఆర్టిసి బస్టాండ్ లో మహాలక్ష్మి ఉచిత బస్సు పథకం అమలుపరచి ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా నిర్వహించిన సమావేశం ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉచిత బస్సు పథకం ద్వారా మహిళలు అన్ని రంగాలలో భాగస్వామ్యం అవుతున్నారని తెలిపారు. ఇప్పటివరకు డిపో పరిధిలో 11.54 కోట్ల మంది ప్రయాణికులు ఈ పథకాన్ని ఉపయోగించుకున్నట్లు తెలిపారు. దీని ద్వారా డిపోకు 63 కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందన్నారు. ఉచిత బస్సు పథకం ను ఉపయోగించుకుంటూ మహిళలు దూరప్రాంతాలకు వెళ్లి విద్య, వైద్యం వంటి మెరుగైన సేవలను పొందగలుగుతున్నారు అని తెలిపారు. ఇటువంటి పథకాల ద్వారా మహిళ సాధికరిత సాధించవచ్చు అన్నారు. మహిళలు మరింత మెరుగ్గా ఈ పథకాన్ని వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలు ఎక్కువ సంఖ్యలో ప్రయాణాలు చేసే మార్గాల్లో రద్దీకి తగ్గట్లు బస్సుల సంఖ్యను పెంచాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. మహిళలతో కలెక్టర్ ముచ్చటించి ఉచిత బస్సు పథకం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళలందరూ ప్రభుత్వం అమలుపరుస్తున్న ఉచిత బస్సు పథకాన్ని వినియోగించుకోవాలన్నారు. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిరంతరం మెరుగైన పారిశుద్ధ్యన్ని పాటించాలని, మరుగుదొడ్లు, బస్టాండ్ పరిసర ప్రాంతాలు ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిజిఎస్ఆర్టిసి అదిలాబాద్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) ప్రణీత్ కుమార్, నిర్మల్ డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి, తహసిల్దార్ రాజు, ఆర్టీసీ అధికారులు, ప్రయాణికులు, ఇతర అధికారు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







## పాలకుర్తి పోరుసభను జయప్రదం చేయండి



**పాలకుర్తి,డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక):** రాష్ట్ర ప్రభుత్వం స్థానిక శాసన సభ్యురాలు పాలన వైఫల్యాలను ఎండగడుతూ బిజెపి ఆధ్వర్యంలో డిసెంబర్ 6 న పాలకుర్తిలో నిర్వహించె బిజెపి పోరుసభ కోసం సభాస్థలిని పరిశీలించిన బిజెపి శ్రేణులు, జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ అసెంబ్లీ కన్వీనర్ పూసాల శ్రీమాన్. బిజెపి నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ రాయరాపు కన్నయ్య పాలకుర్తి జిల్లా కార్యదర్శి మోడపల్లి సోమన్న జిల్లా ప్రచారకార్యదర్శి వడ్లకొండ రవి, పాలకుర్తి తొర్రూరు మండలాల అధ్యక్షులు దుంపల సంపత్, పల్లె కుమార్ బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్ సోషల్ మీడియా కన్వీనర్ లు అయిర్నెని రామరావు శివకుమార్, దేవరాజ్,రాజు, లకావత్ రవి తదితరులు పాల్గొన్నారు.

# 12న చలో అసెంబ్లీ ముట్టడి జయప్రదం చేయండి

**-జిఎంపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బొల్లం అశోక్**

**నర్సంపేట డిసెంబర్ 5( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో గొల్లకురుమలకు రెండు లక్షల రూపాయలు నగదు బదిలీ హామీని తక్షణమే హామీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 12న చలో అసెంబ్లీ ముట్టడిని జయప్రదం చేయాలని గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘంట జి ఎం పి ఎస్ఊరాష్ట్ర సహకార కార్యదర్శి బొల్లం అశోక్ గొల్లకురుమలకు పిలుపునిచ్చారు. గురువారం రోజున వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ కేంద్రంలోనీ ప్రజా సంఘాల భవనంలో గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం( జి ఏం పి ఎస్) జిల్లా అధ్యక్షుడు నగరబోయిన సారంగం అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సహాయ కార్యదర్శి బొల్లం అశోక్ హాజరై మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గొల్లకురుమల అకౌంట్లోకి రెండు లక్షల రూపాయలు నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చి మొఖం చాటేసిందని ఎద్దేవా చేశారు, ఎన్నికల సందర్భంలో గొల్లకురుమల ఓట్లను ఉపయోగించుకోవడం కోసమేనా మీ హామీ అని మండిపడ్డారు ,రాష్ట్రంలో, జిల్లాలో గత ప్రభుత్వం గొర్రెల పంపిణీ చేస్తదనే ఆశతో డిడిలు కట్టి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డీడీలు కట్టిన వారికి గొర్రెల పంపిణీ లో భాగంగా లబ్ధిదారుల అకౌంట్లోకి నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే డీడీలను వాపస్ చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వం అని అసాహనం వ్యక్తిత్వం చేశారు, ప్రతి గ్రామంలో వెటర్నరీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టులను భర్తీ చేయాలని, ప్రతి సొసైటీకి మూగజీవాల మేత కోసం 10 ఎకరాల భూమిని కేటాయించాలని, ప్రమాదవశాత్తు చనిపోయిన గొల్లకురుమలకు 10 లక్షల ఎక్స్రేషియా ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 12న నిర్వహించే చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి గొల్ల కురుమలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా



అధ్యక్షులు చల్ల మల్లయ్య, జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, జిల్లా ఉపాధ్యక్షులు మైల రాజు, జిల్లా కమిటీ సభ్యులు జక్క రవి, కంచ ఐలయ్య, రాజులపాటి సూరయ్య, జక్క వెంకన్న, కుండే రాజ్ కుమార్, తోట రామ్మూర్తి, గట్ల నరసింహారావు, కుక్కల రాజు తదితరులు పాల్గొన్నారు.

## “వేం” ను కలిసిన జర్నలిస్ట్ సంపత్ చారి



**( తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి డిసెంబర్ 5:**రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలోని సీతారామపురం గ్రామానికి చెందిన ఇనుగుర్తి మండల జర్నలిస్టు తాడూరి సంపత్ చారి గురువారం కలిశారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ.. హైదరాబాదులోని వేం నరేందర్ రెడ్డి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశామన్నారు. జర్నలిస్టుల సమస్యలు, ఇండ్లు ఇండ్ల స్థలాలు వర్కింగ్ జర్నలిస్టులందరికీ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అభ్యర్థించినట్లు తెలిపారు.

# 50 వేల జాబ్సిచ్చాం-నిరుద్యోగిత తగ్గించాం..

**గ్యారెంటీలమలు,రుణమాఫీ చేసాం-బోనసిచ్చాం.. విజయోత్సవాలలో ఎమ్మెల్యే మురళి నాయక్..**

**( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్ 5:** మానుకోట జిల్లా నెల్లికుదురు మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన విజయోత్సవాలలో ఎమ్మెల్యే డా. భూక్యనాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గత సంవత్సరం నుంచి ప్రజా సంక్షేమం కోసం చేపట్టిన పథకాలను వివరించారు. 10 సంవత్సరాల పాటు నియంతగా పాలిస్తూ అప్పులపాలు చేసిన రాష్ట్రాన్ని గాడిన పడేస్తున్నామని చెప్పారు. నిరుద్యోగులకు ఇచ్చిన మాటను నెరవేర్చడానికి ఒకే సంవత్సరంలో 50వేల ఉద్యోగాలు కల్పించామన్నారు. 20 శాతంగా ఉన్న నిరుద్యోగం 18 శాతంకి తగ్గించామని చెప్పారు. ప్రజా సంక్షేమం కోసం 6గ్యారంటీలను అమలు చేస్తున్నామన్నారు. రూ. 2లక్షల రైతు రుణమాఫీ, సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. కొత్తగా డిజిటల్ రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. త్వరలోనే అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు దశలవారీగా మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. సంవత్సరం పాటు సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దిగ్విజయంగా



ప్రజాసంక్షేమానికి పాటుపడుతోందని చెప్పారు. ప్రతిపక్షాలకు పాలుపోక అవాకులు చవాకులు పేలుస్తున్నాయని విమర్శించారు. ఇవే మీ ప్రజలు పట్టించుకోరన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ కోని చింతల రాజు, ఇంచార్జ్ ఎంపీడీవో (ఎంపిఓ)బానోత్ పద్మ, ఏవో యాస్మిన్,డి ఈ రాజశేఖర్ డైరెక్టర్ మల్లేశం జిపి కార్యదర్శి వేద రాజేశ్వర్ కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ గౌడ్ సత్యపాల్ రెడ్డి లక్ష్మారెడ్డి బాలాజీ యాలాద్రి వివిధ గ్రామాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ పూర్వ ప్రాథమిక పాఠశాల ప్రారంభోత్సవం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ అమ్మ మాట అంగన్వాడి బాట**

**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- డిసెంబర్ 4. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-**గూడూరు మండల కేంద్రంలోని అంగన్వాడీ పూర్వ ప్రాథమిక పాఠశాలను ప్రారంభించి, పిల్లలకు యూనిఫామ్ పంపిణీ కార్యక్రమం లో, మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ భూక్యా మురళీ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు భోజనం, గుడ్డు, మురుకులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంతోపాటు పాలు, గుడ్డు అందించాలని తెలియజేశారు. మాతా, శిశు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ప్రజా ప్రభుత్వం అన్నారు. చిన్నారులు అంగన్వాడీ కేంద్రాల్లో ఆడుతూ, పాడుతూ, నీతి కథలు వింటూ పాఠాలు నేర్పించి, మూస విధానంతో కొనసాగే బోధనకు స్వస్తి పలుకుతూ, చిన్నారుల్లో



ఆలోచనలు రేకెత్తిస్తూ, మేధోశక్తిని పెంచేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు, మండల అధ్యక్షులు,సీనియర్ నాయకులు,మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దాడులు ఖండిస్తున్నాం-రక్షణ కల్పించాలి

**టిపిటిఎఫ్ శ్రీనివాస్**

**( తెలంగాణ పత్రిక)నెల్లికుదురు డిసెంబర్ 5:**ఉపాధ్యాయులపై పాల్పడుతున్న భౌతిక దాడులను ఖండిస్తున్నామని,వెంటనే రక్షణ కల్పించాలని టి పి టి ఎఫ్ మండల అధ్యక్షులు సంగ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం భోజన విరామ సమయంలో మండలంలోని నరసింహుల గూడెం యుపిఎస్ ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నరసింహుల గూడెం తో పాటు ఇతర పాఠశాలల ఉపాధ్యాయులపై పిల్లల తల్లిదండ్రులు సంబంధీకులు దాడులు దిగటం సరైనది కాదన్నారు. మహబూబ్ నగర్ జిల్లా లో పిఇటి వడన్న పై, ఆంధ్రప్రదేశ్ అనంతపూర్ జిల్లా యాజస్ అహ్మద్ పై విద్యార్థులు బయటి వ్యక్తులు దాడి హేయమన్నారు. మరణించిన ఉపాధ్యాయుడికి సంతాపాన్ని



తెలిపామన్నారు. పై సంఘటనలు పునారావృత్తం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో స్టూడెంట్స్ ను చక్కదిద్దేందుకు జంకే పరిస్థితి వస్తుందన్నారు. కార్యక్రమంలో సుకన్య, హరినాథ్,శ్రీనివాస్, మమత, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో పాలన వ్యవస్థ అస్తవ్యస్తం

**- ప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు**
**- మాజీ మంత్రి హరీష్ రావు అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం**
**- అక్రమ అరెస్టులను ఆపకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదు**
**-బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అంబటి బాలచందర్ గౌడ్**

**కొండపాక, డిసెంబర్ 05, (తెలంగాణ పత్రిక):**కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొచ్చి ఏడాది పూర్తయిన ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టకుండా, పోలీస్ వ్యవస్థను అడ్డుగా పెట్టుకుని అక్రమ అరెస్టులకు పాల్పడుతూ, ప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తూ బెదిరింపులకు దిగుతున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అంబటి బాలచందర్ గౌడ్ అన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా, కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి మాజీ మంత్రి హరీష్ రావుపై ఫిర్యాదు చేస్తే కేసులను బనాయిస్తూ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని,



ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల పక్షాన పని చేయవలసిన బాధ్యత ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ పై ఉందని విషయాన్ని పాలకులు గ్రహిస్తే మంచిదని సూచించారు. సర్కార్ పనితీరును ఎండగడితే పోలీసులతో బెదిరిస్తూ ఇష్టానుసారంగా అరెస్టులకు పాల్పడడం దేనికి నిదర్శనం అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రేపాక యాదగిరి, తిప్పారం హరీష్ కుమార్, చెన్న రమేష్, ఎర్రబోయిన మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# టియుసిఐ 5వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**-రాష్ట్ర అధ్యక్షులు డి రాజేష్ పిలుపు**

పాలకుర్తి డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక):గురువారం రోజున జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఈనెల 13, 14,15 తేదీలలో హైదరాబాద్ లోని ఓంకార్ భవన్ లో జరిగే 5వ జాతీయ మహాసభల కరపత్ర%శీ%ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు డి రాజేష్ మాట్లాడుతూ భారతదేశంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ ల వంటి క్రూరమైన కార్మిక వ్యతిరేక చట్టాలను తెచ్చి యావత్ కార్మికుల కడుపు కొట్టిందని అన్నారు. దేశంలోని కార్మిక వర్గం అప్రమత్తమై మతోన్మాద బిజెపి ఫాసిస్ట్ శక్తులకు వ్యతిరేకంగా ఐక్య పోరాటంలో భాగస్వాములమై కార్మిక లోక సమస్యల పరిష్కారానికై ఈనెల హైదరాబాదులో జరగబోయే ఐదవ జాతీయ మహాసభలకు కార్మికలోకం కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి కాశీం, ఏఐకేఎస్



రాష్ట్ర అధ్యక్షుడు సుధమల్ల భాస్కర్, ప్రధాన కార్యదర్శి మాన్యపు భుజే%శీ%ధర్, కే ఏడుకొండలు, గుండెల రాయుడు, జి కొమురయ్య, బి రాజు, ఎండి రఫీ, తదితరులు పాల్గొన్నారు.

# భాదిత కుటుంబాలను పరామర్శించి భరోసా అందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం





**చొప్పదండి, తెలంగాణ పత్రిక, డిసెంబర్ 05** చాకుంట గ్రామానికి చెందిన గాలిపెల్లి భక్కయ్య ఆనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించడంతో పాటు చొప్పదండి పట్టణంలో నిరుపేద కుటుంబానికి చెందిన పందిళ్ళ రాజయ్య మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, నాయకులు పెరుమాండ్ల గంగన్న, పురం రాజేశం, గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, మావురపు రాములు, పెద్ది రాజేందర్, బొడిగె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లికుదురులో మృత్తిక దినోత్సవం..

**( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్ 5** మానుకోట జిల్లా నెల్లికుదురు మండలం కేంద్రంలో ప్రపంచ మృత్తిక( నేల)దినోత్సవం గురువారం వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా రైతులకు భూసారం పై ఎంఎఒ షేక్ యాస్మిన్ అవగాహన కల్పించారు. వరి కొయ్యకాళ్లను, వ్యర్థాలను కాల్చి భూమిలోని సాగుకు ఊతమిచ్చే శిలీంద్ర నాశనానికి పాల్పడవద్దని సూచించారు. భూసార పరీక్షలు క్రమం తప్పకుండా చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓ లు ప్రవీణ్, చందన రవి ప్రతిభ మణికంఠ రైతులు పాల్గొన్నారు.



# వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు బహిర్గతం చేయవద్దు :

## ఎస్ఐ ప్రవీణ్ కుమార్



**మునగాల – ప్రతినిధి, డిసెంబర్ 5, ( తెలంగాణ పత్రిక)** ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ మండల కేంద్రం ఆకుపాములలోని బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, పోలీసు కళాభృందంతో గురువారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగామునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో స్కూల్లో కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దన్నారు. ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావద్దు, మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని తెలిపారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డ్లు పెట్టుకోవాలని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతోవిద్యార్థులకు అవగాహ న కల్పించారు. ఈ కార్యక్రమం నందు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శోభారాణి, అసిస్టెంట్ ప్రిన్సిపల్, గోపాలకృష్ణ, వార్డెన్ నరేష్ కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ,చారి, నాగర్జున, విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ అమలుచేయాలని : విజయలక్ష్మి

**మునగాల – ప్రతినిధి, డిసెంబర్ 5, (తెలంగాణ పత్రిక)**మానవ హక్కులను కాపాడుకుందాం విధానాల పైన జరిగే హింసలను అరికట్టాలని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి అన్నారు. మహిళలు ప్రతి సంవత్సరం నవంబర్ 25 నిర్మూలన దినోత్సవం నుండి డిసెంబర్ 10 న మానవ హక్కుల దినోత్సవం వరకు జరుపుకునే సదస్సులు నిర్వహిస్తున్న ఐద్వా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం కస్తూరిబా బాలికల విద్యాలయంలో, సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సదస్సులో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జులకంటి విజయలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ రోజు రోజుకు మహిళలపై జరుగుతున్న దాడులను హింసను అరికట్టాలి. మహిళలపై వివిధ రూపాల్లో జరుగుతున్న దాడులను మద్యం మాదక ద్రవ్యాలు కారణమన్నారు మద్యానికి యువత బానిసలై మద్యం మత్తులో అమ్మాయిలపై మానసిక లైంగిక దాడులకు పాల్పడుతున్నాడని గ్రామాలలో మద్యం ఏరులై పారుతుందని మద్యాన్ని నిషేదించాలన్నారు. సమాజంలో సగభాగం



ఉన్న మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ అమలుచేయాలని, బీజేపీ అధికారంలోకి వచ్చాక మహిళలకు పూర్తిగా రక్షణ లేకుండా పోయిందన్నారు. ఎన్ని చట్టాలు వచ్చిన ఆచరణలో లేవని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు షేక్ ఖాజాబీ, బచ్చలకూర మంగమ్మ ముత్యాలు, ఝాన్సీ, రాములమ్మ, నాగమణి పాల్గొన్నారు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులకు భయపడేదే లేదు..

## ములుగు బీఆర్ఎస్ నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న.

## అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం.

**ఏటూరునాగారం డిసెంబర్5 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:**పేరుకే ప్రజాపాలనని చెప్పుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేతకాక బీఆర్ఎస్ మాజీ మంత్రులు ఎమ్మెల్యేలపై, దౌర్జన్యంగా కేసులు బనాయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రభుత్వం పెట్టే కేసులకు అదిరింది బెదిరేది లేదని లిములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న అన్నారు. హరీష్ రావు ని పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారని, ఆయనను వెంటనే విడుదల చేయాలని భూక్య జంపన్న డిమాండ్ చేశారు.ప్రభుత్వ తప్పులపై ప్రశ్నిస్తే కేసులు !పార్టీ హామీలపై నిలదీస్తే అరెస్టులు !పాలనలో లోపాలను గుర్తు చేస్తే కేసులు !గురుకులాల్లో విద్యార్థుల అవస్థలను పరిశీలిస్తే కేసులు !ప్రభుత్వం లాక్కుంటున్న భూములపై ఎదిరిస్తే కేసులు,ప్రభుత్వం కూల్చుతున్న ఇండ్లకు అడ్డొస్తే కేసులు ,ప్రభుత్వంలోని వ్యవస్థలను వాడుకుని దుర్వినియోగం చేస్తున్నారని ఫిర్యాదు చేస్తే కేసులు !మాజీ మంత్రులు మా నాయకులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి లతోపాటు మా ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,నాయకుల అరెస్ట్ లు అప్రజాస్వామికం,తక్షణం విడుదల చెయ్యాలి అని భూక్య జంపన్న అన్నారు.



# మండలంలో ప్రపంచ నేలల దినోత్సవాలు ఘనంగా జరిగాయి





**మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 05: తెలంగాణ పత్రిక:** మాసాయిపేట రైతు వేదికలో రైతులకు గురువారం మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి రామ్ శివరామ్ రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులను ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి రామ్ శివరామ్ మాట్లాడుతూ.. నేల ఆరోగ్యానికి సహకరించే విధంగా జీవన ఎరువులు పంట మార్పిడి పద్ధతులు సేంద్రీయ వ్యవసాయం లాంటి ఆధునిక పద్ధతులను ఆచరిస్తూ రైతులు నేలల ఆరోగ్యాన్ని తద్వారా ఆరోగ్యవంతమైన పంటలను పండించాలి అని తెలియజేయడం జరిగిందని అన్నారు. మాసాయిపేట మండలం చెట్ల తిమ్మాయిపల్లి గ్రామం సురేందర్ రెడ్డి అనే రైతు పొలాన్ని సందర్శించి వరికోయలను తగలబెట్టకుండా పొలాన్ని దున్ని ఎస్ఎస్పి వాడి కోయల్ని కుల్లబెట్టి పోలాన్ని తయారు చేసుకోవాలి అని సూచించడం జరిగిందని తెలిపారు. అలాగే వారి పొలంలో భూసార పరీక్ష కొరకు మట్టి నమూనాను సేకరించడం జరిగింది. దీని ద్వారా నేలలో ఉన్న పోషక విలువలను తెలుసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఏ పోషకాలు ఉన్నాయో, ఏ ఏ స్థాయిలో ఉన్నాయో తెలుసుకొని, వేసిన పంటకు అవసరాన్ని బట్టి ఎరువులను వాడడానికి అవకాశం ఉంటుంది. మండలంలో ఉన్న అందరూ రైతులు వరికోయలను తగలబెట్టి వాతావరణ కాలుష్యానికి దోహదం చేయకుండా ఎస్ ఎస్ పి వాడి కోయల్ని కుల్లబెట్టడం ద్వారా పంట నేలలని తద్వారా నేల సారవంతాన్ని సంరక్షించుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామ్ శివరావు, ఏఈవో రజిత, మాసాయిపేట్ మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి , మాసాయిపేట్ మాజీ ఎంపిటిసి కృష్ణా రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి , భూస్వామి, శ్రీనివాస్, మహేష్ శ్రీకాంత్, కృష్ణ, సురేందర్ రెడ్డి , రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వంగాల బాల నరసింహ 14. వర్ధంతి వేడుకలు

**వలిగొండ మండలం తెలంగాణ పత్రిక డిసెంబర్ 5.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నెమలికాల్వ గ్రామంలో తెలుగుదేశం పార్టీ మాజీ మండలాధ్యక్షుడు వంగాల బాల నరసింహ గౌడ్ 14వ వర్ధంతి వేడుకలను గురువారం వంగాల వాసుదేవ్ గౌడ్ రోహిత్ గౌడ్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలతో మమేకమై ప్రజా శ్రేయస్సుకోసం నిరంతరం శ్రమించేవాడని కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వంగాల బిక్షపతి గౌడ్ మద్దెల సందీప్ గౌడ్ బండెల రమేష్ నాయకులు రేగు మల్లేష్ రామస్వామి గౌడ్ నారాయణ గౌడ్ రాములు రమేష్ గ్రామ ప్రజలు మహిళలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



# మార్కెట్ డైరెక్టర్ గా ఎన్నికైన పిట్టల లాలుకు అభినందనలు తెలియజేసిన గ్రామస్తులు

## రైతులకు అండగా ఉండి రైతుబిడ్డగా న్యాయం చేస్తా

**తెలంగాణ పత్రిక ప్రతినిధి 6** మహబూబ్నగర్ జిల్లా నవపేట్ మండల పరిధిలోని కూతురు గ్రామంలో మార్కెట్ డైరెక్టర్గా నిన్న గురువారం నాడు నవ పేట వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో జరిగిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకార ఉత్సవంలో కూచూరు గ్రామానికి చెందిన పిట్టల లాలయ్యను మార్కెట్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు లాలయ్యను శాలువాతో సన్మానించి జనంపల్లి దుష్యంతి రెడ్డి సమక్షంలో అభినందించారు. కార్యక్రమంలో జడ్చర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎంపీ వెంకటేష్ డిసిసి జిల్లా మాజీ అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి నవాబ్ పేట మండల అధ్యక్షులు నీరటి రామచంద్రయ్య యువజన అధ్యక్షులు నీలకంఠం రాజశేఖర్ వాసు యాదవ్ కూచూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పర్లపల్లి నాగరాజు ఎన్నిక

**హుజూరాబాద్, డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక)** :నువ్వా నేనా అన్నట్టుగా హోరాహోరీగా జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామానికి చెందిన పర్లపల్లి నాగరాజు యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ విద్యార్థి నేతగా ఎంతోమంది విద్యార్థుల సమస్యల పట్ల కొట్లాడి పరిష్కరింపజేసిన నన్ను నమ్మి యువజన కాంగ్రెస్ ఎన్నికలలో సైతం నమ్మకం ఉంచి ఓట్లు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఎన్నికలలో తన గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన యువతకు కాంగ్రెస్ పార్టీ ఎన్ ఎస్ యూ ఐ నాయకులకు కార్యకర్తలకు వివిధ కుల సంఘాల పెద్దలకు విద్యార్థి సంఘాల నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఎన్నికతో తనకు ఉన్న బాధ్యత మరింత పెరిగిందని తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడడంతో యువతకు పెద్దపీట వేస్తుందని యువతి యువకుల సమస్యల పరిష్కారం కోసం ముందుండి పనిచేస్తానని ఎవరికి ఏ అవసరం వచ్చినా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.



# కళమ్మ అంతిమ యాత్రలో ఎమ్మెల్యే..

**( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి డిసెంబర్ 5**:మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన పో లోజు కళమ్మ (60) బుధవారం ఉదయం గుండెపోటుతో అకస్మాత్తుగా అస్తమయం చెందారు.గురువారం ఆమె అంత్యక్రియలు పురస్కరించుకొని అంతిమ యాత్రలో ఎమ్మెల్యే డా.మురళి నాయక్ పాల్గొన్నారు. కలమ్మ భౌతిక దేహం పై పుష్పాలు చల్లారు. నివాళులర్పించారు. ఆమె కుమారులు హయగ్రీవ చారి,దివాకరాచారి,కూతురు కవిత,లను ఓదార్చే ప్రయత్నం చేశారు.నాయకులు బైరు అశోక్ గౌడ్, గుండ్ల నరసయ్య ఉడుత కొమరుమల్లు గుండ్ల వెంకన్న నాయిని కొమరయ్య తదితరులు ఉన్నారు.



# ఎ.సి రెడ్డి కాలనీలో దుర్గంధ భరితంగా మురుగు కాలువలు

**పాలకుర్తి,డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక)**:పాలకుర్తి మేజర్ పంచాయతీలోని ఎసిరెడ్డి కాలనీలో ఉన్న మురికి కాలువ పట్టించుకోని పాలకవర్గం ఏళ్లకు ఏండ్లు మురికి కాలువ నుండి దుర్గంధం వెదజల్లుతున్న పట్టించుకునే నాయకుడు లేదని కాలనీవాసులు వాపోతున్నారు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు ఏసు రెడ్డి కాలనీ ని సందర్శించి మురికి కాలువను తక్షణమే శుద్ధి చేయాలని జెసిబి యంత్రాల సహకారంతో తప్ప ఆ మురికి కాలువ పరిస్థితులు కానరావడం లేదు అనేకమంది రాజకీయ నాయకులు తమ ఎన్నికల కోసం వాడుకోవడం తప్ప తమ కాలనీ నీ కన్నెత్తి కూడా చూడడం లేదని వారు వాపోతున్నారు వెంటనే గ్రామపంచాయతీ కార్యదర్శులుకి సమస్యను విన్నవించడం జరిగింది తక్షణమే శుద్ధిచేసి అక్కడి కాలనీవాసులకు దుర్గంధం లేకుండా చూడాలని సిపిఐఎంఎల్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గుమ్మడి రాజుల సాంబయ్య జీడి సోమయ్య గాయాల బాబు కాలనీవాసులు షేరు మల్లమ్మ మామిళ్ల యాదగిరి దాసరి ఉప్పమ్మ మామిండ్ల సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు



# నూతన వధువువరులను ఆశీర్వదిందించిన పెద్ది స్వప్నసుదర్శన్ రెడ్డి

**నర్సంపేట డిసెంబర్ 5( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామ బీ ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బక్కి శివకృష్ణ –కళ్యాణి నూతన దంపతుల వివాహ వేడుకకు హాజరై నూతన వధువువరులను ఆశీర్వదించిన వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న , వారి వెంట నెక్కొండ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య,సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్ తదితరులు ఉన్నారు.



# చీకటిమల్ల రాములు పెళ్లిరోజు సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం

**వలిగొండ మండలం తెలంగాణ పత్రిక డిసెంబర్ 5.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో సుమారు200 మంది అయ్యప్ప స్వాములకు మండల కేంద్రంలోని చీకటిమల రాములు పెళ్లిరోజు సందర్భంగా అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి చీకటిమల్ల రాములు సౌజన్యంతో.చీకటిమల్ల హరిబాబు కుటుంబ సభ్యులు పాల్గొని అయ్యప్ప స్వాములకు గురుస్వామి మురళి స్వామి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి అన్నదన కార్యక్రమం నిర్వహించినారు. యేల్లంకి మురళి గురు స్వామి ఆధ్వర్యంలో చీకటిమల్ల హరిబాబు ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపు 200 మంది అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు. .



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి



**నర్సంపేట డిసెంబర్ 5( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**కాకతీయ గార్డెన్స్ వరంగల్ లో పరిటాల నాగేశ్వరరావు మాజీ నీటి సంఘం డైరెక్టర్ చెల్లెల కూతురు మానస రాజేష్ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి , ఇనిగల వెంకట్రాంరెడ్డి కూడా చైర్మన్ నూతన వధూవరులను ఆశీర్వదించారు .ఈ కార్యక్రమం తక్కలపల్లి రవీందర్ రావు జిల్లా అధికార ప్రతినిధి, నియోజకవర్గ కన్వీనర్, మాజీ ఎంపీపీ బూర సుమన్ గౌడ్, పొడుపుకంటే మధుసూదన్ రావు, బిక్షపతి రావు, సాయి తదితరులు హాజరైనారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెసు కీలకపాత్ర పోషించాలి

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
## పార్టీ బలోపేతానికి యూత్ నాయకులు కృషిచేయాలి
## యూత్ కాంగ్రెస్ నాయకులకు విప్ లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిల పిలుపు



**జగిత్యాల,డిసెంబర్ 05(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత యూత్ కాంగ్రెసు నాయకులదేనని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మాజీ మంత్రి, కాంగ్రెసు సీనియర్ నేత, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిలు అన్నారు.గురువారం జగిత్యాల ఇందిరభవన్ లో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్. తాటిపర్తి వినూత్న రెడ్డి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు బీరం రాజేష్, జగిత్యాల అసెంబ్లీ అధ్యక్షులు నల్ల స్వామిరెడ్డి, జగిత్యాల పట్టణ అధ్యక్షులు తాటిపర్తి పరిక్షిత్ రెడ్డి, తదితరులు యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో విజయం సాధించగా వారిని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లు శాలువలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లు మాట్లాడుతూయువజన కాంగ్రెస్ నాయకులు సమన్వయంతో పని చేసి పార్టీ పటిష్ఠతకు పాటుపడాలన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ కీలక పాత్ర పోషించాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో యూత్ కాంగ్రెస్ ప్రధాన పాత్ర పోషించాలని సూచించారు. అర్హులైన పేదవారికి అప్ ద్వారా ఇందిరమ్మ ఇళ్లకోసం దరఖాస్తు చేయాలన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని యువజన నాయకులకు లక్ష్మణ్ కుమార్, జీవన్ రెడ్డి లు పిలుపునిచ్చారు.దేశంలోనే ఏ రాజకీయ పార్టీ రైతాంగానికి ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయలేదని చెబుతూ ఆనాడు సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీ చైర్ పర్సన్ గా నిర్ణయం తీసుకొని దేశంలో రైతాంగానికి లక్ష రూపాయలు ఏకకాలంలో రుణమాఫీ చేయడం జరిగిందని గుర్తు చేశారు.మళ్లీ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేశారని



అన్నారు.తెలంగాణలో అమలవుతున్న పథకాలు ఇతర రాష్ట్రాలలో బిజెపి కానీ ఇతర ఏ పార్టీ కూడా అమలు చేయడం లేదని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులు,నిరుద్యోగులు, ఉద్యోగులు, మహిళలు,అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలను అమలుచేస్తూ ప్రజల విశ్వాసాన్ని చురగొంతున్నదని లక్ష్మణ్ కుమార్, జీవన్ రెడ్డి లు పేర్కొన్నారు.కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త మోహన్,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి తాటిపర్తి శోభారాణి, నాయకులు గాజంగి నందయ్య,చరిష్మా రెడ్డి, బండ శంకర్,నక్క జీవన్, రఘువీర్ గౌడ్, గుండా మధు, ఎన్న0మదూకర్ రెడ్డి, కొంద్ర రామచంద్రారెడ్డి,కృష్ణహరి, జితేందర్ యాదవ్, బేతి శంకర్ రెడ్డి, వేముల సుభాష్,మహేందర్ రెడ్డి, సుభాష్,పిప్పరి అనిత, నాగిరెడ్డి రజిత తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలు-పిల్లలసంరక్షణ కేంద్రాలు..

## -ఎమ్మెల్యే మురళి నాయక్.



( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్ 5: ఐసిడిఎస్ ఆధ్వర్యంలోని అంగన్వాడి కేంద్రాలు పిల్లల సంరక్షణ కేంద్రాల వంటివని ఎమ్మెల్యే డా.మురళి నాయక్ అన్నారు. నెల్లికుదురు ఎస్సీ కాలనీలోని అంగన్వాడి కేంద్రం చిన్నారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ఏకరూప దుస్తులు గురువారం అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అందజేసే పాలు,గుడ్లు, ఫీడింగును పిల్లలకు బాలింతలకు గర్భిణీలకు సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ కోని చింతల రాజు, ఏఎంసి డైరెక్టర్ కాలేరు మల్లేశం, పంచాయతీ కార్యదర్శి వేద రాజేశ్వర్, నాయకులు ప్రభాకర్ గౌడ్, సత్యపాల్ రెడ్డి లక్ష్మారెడ్డి బాలాజీ యాలాద్రి అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

## ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల,డిసెంబర్ 05(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశ పెడుతూ వారికి పెద్ద పీట వేస్తున్నదని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.గురువారం జగిత్యాల కొత్త బస్టాండ్ ప్రాంతంలో ప్రభుత్వ ప్రజా పాలన విజయోత్సవాలను జగిత్యాల ఆర్టీసీ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ జి. సునీత నిర్వహించగా ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. ఈసందర్బంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ 6 గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని అన్నారు. కార్మికుల సంక్షేమం,ఆర్టీసీ పరిరక్షణకు, ప్రయాణికుల సౌకర్యానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చే బాధ్యత ఆర్టీసీ కార్మికులపై ఉందని అన్నారు. ప్రతి గ్రామానికి బస్ సర్వీస్ ప్రారంభించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తోందన్నారు.ప్రజల ఆశీర్వాదంతో అధికారంలో రాగానే పేదల సంక్షేమం కొరకు,ఇప్పటికే పలు




గ్యారంటీలను అమలు చేశామని అన్నారు. ఎన్నికల్లో గెలిచిన రెండు రోజుల్లోనే మహిళా తల్లులకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో ఆరోగ్య శ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచామన్నారు. గృహలక్ష్మి పథకంలో భాగంగా 200 వందల యూనిట్ల వరకు విద్యుత్ పై జీరో బిల్ ఇస్తున్నామని పేర్కొన్నారు.ఆర్టీసీ బస్ లో జీరో టికెట్ మాదిరిగా, జీరో కరెంటు బిల్లు ఇస్తున్నామని,గతంలో 500రూపాయలు ఉన్న సిలిండర్ ధరకే,నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అదే ధరకు ప్రజలకు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు.ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు జగిత్యాల డిపో మేనేజర్ సునీత , కోరుట్ల డిపో మేనేజర్,మెట్పల్లి డిపో మేనేజర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి న్యాయ కళాశాల కోసం ఉద్యమిస్తాం...

## జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనేం సాయి దొర

**వాజేడు తెలంగాణ పత్రిక డిసెంబర్ 5.** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో జిఎస్పి ముఖ్య కార్యకర్తల సమావేశం తాటి లక్ష్మయ్య అధ్యక్షతనఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనే%శీ% సాయి దొర మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంతమైన భద్రాచలం కేంద్రంగా ఆదివాసీల యువత కోసం ఆదివాసి న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివాసి న్యాయ కళాశాల కోసం ఉద్యమిస్తామని ఆయన అన్నారు.ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం లో న్యాయ కళాశాల వలన ఆదివాసి యువత ఆదివాసి చట్టాలపై ఆదివాసి జీవోలపై ఆదివాసుల భూములకు రక్షణగా ఆదివాసీ యువత చట్టాలపై అవగాహన కనిపించుకుంటారని ఆయన అన్నారు. భద్రాచలంలో గతంలో పోరాట ఫలితంగానే బిఈడి కళాశాల వచ్చిందని ఆయన గుర్తు చేశారు. మరల పోరాట ఫలితంగానే ఆదివాసి న్యాయ కళాశాల సాధించుకుంటామని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో రాజకీయ పార్టీ నాయకుల వల్లనే ఆదివాసి చట్టాలను అమలు కాకుండా అడ్డుకుంటున్నారని భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాలను అడ్డుపడేది కేవలం రాజకీయ పార్టీ నాయకులేనని ఆయన అన్నారు.ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం నియోజకవర్గం రాష్ట్రంలోనే భద్రాచలం అతిపెద్ద ఆదివాసీల నియోజకవర్గం అని



అన్నారు.గత ప్రభుత్వం ఆదివాసులను ముక్కలు చెక్కలుగా విభజించి పాలించారనిఅన్నారు . నేటి ప్రభుత్వం రాకముందు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయితే విఆర్ పురం కూనవరం చింతూరు ఆ మండలాలను భద్రాచలం నియోజకవర్గం లో కలుపుతామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ఆదివాసులకు ఇచ్చే హామీలు వెంటనే మరిచిపోయరని ఆయన మండిపడ్డారు.ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘిస్తే మాత్రం చూస్తూ ఊరుకోమని ఆయన అన్నారు.భద్రాచలం కేంద్రంగా ఆదివాసి న్యాయ కళాశాల ఏర్పాటు కోసం ఆదివాసి యువత ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తాటి సురేష్, వెంకట్, లక్ష్మయ్య,భీమయ్య,సుగుణ,అనిత తదితరులు పాల్గొన్నారు

# దామరవంచ ఉమ్మడి గురుకులం, కాలేజీలో ఉచిత ప్రత్యేక వైద్య శిబిరం

## వైద్య శిబిరాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మురళీధర్

**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- డిసెంబర్ 5. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** గూడూరు మండల కేంద్రంలోని దామరవంచలో గల, టి జి టి డబ్ల్యూ యు ఆర్ జె సి. బాలుర గురుకులంలో అయోధ్యాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిణి డాక్టర్ బి. యమున ఆధ్వర్యంలో, ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్ హాజరై సందర్శించారు. పిల్లలకు వ్యక్తిగత పరిశుద్ధ గురించి వారు చూసినవి చేశారు. ఈ వైద్య శిబిరంలో 430 మంది పిల్లలకు గాను, 74 మంది పిల్లలకు వాతావరణ మార్పుల వల్ల వచ్చే జబ్బులు దగ్గు, జలుబు, దురదలు వంటి, చిన్న చిన్న జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు ఇచ్చారు. ఇందులో ఇద్దరు జ్వర పిడుతులను గుర్తించి, గుర్తించి మలేరియా, డెంగి పరీక్షలు నిర్వహించి రక్తనమునాలు సేకరించారు. క్యాంపు అనంతరం డాక్టర్ బి. యమున మాట్లాడుతూ, పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రతలు పాటించి, ఉతికి ఎండలో ఆరేసిన బట్టలను మాత్రమే ధరించాలి. లేనిచో పిల్లలకు దురద వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశాలుంటాయి. వేడి వేడి ఉడికిన ఆహారం మాత్రజమే



తినాలని తెలియజేశారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్, డాక్టర్ యమున తో పాటుగా, ఉమ్మడి గురుకుల పాఠశాల, కళాశాల ఆవరణలోని కిచెన్ డార్మెంటరీ, బాత్రూం, కళాశాల పరిసరాలను పరిశీలించి, తగు ఆరోగ్య సూచనలు సూచించారు. ఇట్టి వైద్య శిబిరం కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్, సిసి. రామకృష్ణ, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డబోయిన శ్రీనివాసు, ఆర్ బి ఎస్ కె. డాక్టర్ శ్రీమన్నారాయణ, హెచ్ ఇ ఓ. లోక్యా నాయక్, హెచ్ ఎస్. గణేష్, హెల్త్ అసిస్టెంట్ సర్దార్ బాబు, ఎం ఎల్ హెచ్ పి. హిమాకర్, ఏ ఎన్ ఎం. సరోజన, భవాని, ఆశా వర్కర్ లు పాల్గొన్నారు.

# శ్రీ రమణ థియేటర్ వద్ద అల్లు అర్జున్ ఫ్యాన్స్ సంబరాలు

## - బాణసంచా పేల్చి స్వీట్లు పంచిపెట్టిన అభిమానులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్, డిసెంబర్ 5 ( తెలంగాణ పత్రిక)**పుష్ప-2 సినిమా రిలీజ్ సందర్భంగా గురువారం శ్రీ రమణ థియేటర్ వద్ద అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గడ్డం రవికుమార్ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అభిమానులకు స్వీట్ పంచిపెట్టారు. అనంతరం థియేటర్లో అభిమానులు పుష్ప 2 సినిమాను తిలకించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అల్లు అర్జున్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం రవికుమార్ మాట్లాడుతూ అభిమానులు ఊహించిన దానికన్నా సినిమా రెట్టింపు స్థాయిలో ఉండి అభిమానులను మెప్పించిందని పేర్కొన్నారు.చలనచిత్ర రంగ పరిశ్రమలోనే పుష్ప-2 రికార్డు సాధించి చరిత్రలోనే నిలిచిపోయిందని పేర్కొన్నారు. పుష్ప-2 దేశ వ్యాప్తంగా రిలీజ్ అయి సినీ పరిశ్రమలో చరిత్ర సృష్టించిన నటుడిగా అల్లు అర్జున్ తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని నిలుపుకున్నారని, జాతీయ




అవార్డు అందుకున్న ఏకైక నటుడికి మరో మైలురాయి పుష్ప-2 నిల్చుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిజె సాయి, బిసని పవన్ ,కిటు,రాజేష్ గుజ్జం, పెద్ద బాబు, శ్రీకాంత్, సాజిద్, శివ, దేవేంద్ర చౌదరి అల్లు అర్జున్ ఫ్యాన్స్ పాల్గొన్నారు.

# భర్త ఇంటి ముందు భార్య బైటాయింపు

## - తన భర్తను తనకు అప్పగించాలంటూ వేడుకోలు..
## - శిరీషకు మద్దతుగా నిలిచిన మహిళలు..

**సైదాపూర్,డిసెంబర్05(తెలంగాణ పత్రిక):**తన భర్తను తనకు అప్పగించి తనకు న్యాయం చేయాలని వేడుకుంటూ భర్త ఇంటి ముందు భార్య బైటాయించిన ఘటన కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం ఎక్లాస్పూర్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన కట్ల శిరీషను సైదాపూర్ మండలం ఎక్లాస్పూర్ గ్రామానికి చెందిన అంబాల శ్రీనివాస్ అనే యువకుడు ప్రేమించి వెంటపడి వివాహం చేసుకున్నారు.వివాహం అయినప్పటినుండి శిరీషను అదనపు వరకట్నం తీసుకురావాలంటూ భర్త శ్రీనివాస్,అత్తమామలు,బంధువులు తీవ్ర ఒత్తిడి తేవడం ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందన్నారు. తాను కట్నం తేకపోవడం వల్లే తన భర్తను మరో అమ్మాయికి ఇచ్చి వివాహం చేశారని మహిళ రోధించారు. తన భర్త ఎక్కడున్న తీసుకువచ్చి తనకు అప్పగించి



న్యాయం చేయాలని,తన భర్తను తనకు అప్పగించేంతవరకు తాను ఇక్కడి నుండి కదిలే ప్రసక్తి లేదని భీష్మించుకొని ఇంటి ముందు బైటాయించారు.ఇంటి ముందు బైటాయించిన శిరీషకు పెద్ద ఎత్తున మహిళలు వచ్చి సంఘీభావం పలికారు. తన భర్తకు మరో యువతిని ఇచ్చి వివాహం చేసి తన భవిష్యత్తును అంధకారంలోకి నెట్టారని శిరీష ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తనకు న్యాయంజరిగేలా అధికారులు పోలీసులు న్యాయం చేయాలని బాధిత మహిళా శిరీష కోరుతున్నారు. తనకు జరిగిన అన్యాయం మరొక యువతికి జరగవద్దని వారు వేడుకున్నారు.

# మెడికల్ ఆఫీసర్ డా.తన్వీర్ చే మొక్క నాటిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య

**నర్సంపేట డిసెంబర్ 5( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**ఆరోగ్య మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ జన్మదిన సందర్భంగా మండల ఆరోగ్య అధికారి డాక్టర్ తన్వీర్ చే వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో ప్రముఖ వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య మర్రి మొక్క నాటడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటిన ఈ మర్రి మొక్క వటవృక్షం కావాలని ప్రజలకు పక్షులకు గాలి నీడ ఫలములు అందించాలని భగవంతుని వేడుకున్నారు. డాక్టర్ తన్వీర్ వారు మాట్లాడుతూ... కాలుష్యం నివారించడానికి పర్యావరణం పరిరక్షణకు మొక్కలు నాటి చెట్లను పెంచడం వీరు చేసే సేవా భవిష్యత్ తరాలకు ఉపయోగపడతాయని నల్లగొండ సమ్మయ్యను అభినందించారు. ఆరోగ్య మంత్రివర్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ జన్మదిన సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ



కార్యక్రమంలో సూపర్ వైజర్ వరమ్మ హెల్త్ అసిస్టెంట్ సంజీవ ఏఎన్ఎం యాకలక్ష్మి ల్యాబ్ టెక్నీషియన్ మల్లేశం ఆశా వర్కర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ కమిషన్ చైర్మన్ ను కలిసిన జిల్లా ఎస్పీ జానకి షర్మిల

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-డిసెంబర్ 5:-** నిర్మల్ జిల్లాను సందర్శించిన విద్యాశాఖ చైర్మన్ ఆకునూరి మురళి ని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు త్రిబుల్ ఐటీ ని దత్తత తీసుకున్న తర్వాత చేపట్టబోయే అంశాలు తదితర విషయాలను చర్చించినట్లు తెలిపారు.



# కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స శిబిరం విజయవంతం

**హుజురాబాద్ డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైద్య శాఖ ఉత్తర్వుల మేరకు కరీంనగర్ జిల్లా జమ్మికుంట సామాజిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ, సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వావిలాల ఇల్లంతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని వివిధ గ్రామాల నుండి ఏఎన్ఎం లు మరియు ఆశాల ద్వారా వచ్చిన అర్హులైన 25 మంది మగవారికి కోత,కుట్టులేని (ఎన్ ఎస్ వి) కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయడం జరిగింది ఆపరేషన్ల అనంతరం డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకున్న వ్యక్తులకు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తల గురించి వారికి వివరంగా చెప్పడం జరిగింది.ఈ శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బందికి డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ చందు డిప్యూటీ డిఎంహెచ్ఓ



హుజురాబాద్, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి సూపరిండెంట్ సామాజిక ఆరోగ్య కేంద్రం జమ్మికుంట, శ్యాం కుమార్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్,హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్ సదానందం, ఏఎన్ఎంలు ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కను నాటి శుభాకాంక్షలు తెలియపరిచిన డీ .ఎం .హెచ్. ఓ

**- డాక్టర్ బి. కళావతి బాయి.**



తెలంగాణ పత్రిక ప్రతినిధి, /ఖమ్మంఈ రోజు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామాత్యులు శ్రీ దామోదర రాజనరసింహ పుట్టినరోజు సందర్భంగా స్థానిక వి. వి పాలెం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నందు మొక్కను నాటి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి. ఈ కార్యక్రమం లో పి. ఓ (సి హెచ్ ఓ)డాక్టర్ చందునాయక్,డాక్టర్ మౌనిక డి. పి .ఓ (ఎన్. హెచ్ .ఏమ్) ఎం దుర్గ సి ఓ రామాదేవి, ఎం. పి. హెచ్. ఓ టీ. హెచ్ శ్రీకాంత్ మరియు కొంతమంది సిబ్బంది పాల్గొన్నారు,

# వేములవాడ మార్కెట్ కమిటీ పాలకవర్గానికి ఘన సన్మానం

వేములవాడ, డిసెంబర్ 05 తెలంగాణ దినపత్రిక రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి వీధికి చెందిన ముదిరాజ్ కులస్థులు రాజు ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ పాలకవర్గానికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాజు, వైస్ ఛైర్మన్ కనికరపు రాకేశ్ మాట్లాడుతూ.. ఈరోజు రైతులకు సేవ చేసే భాగ్యం కల్పించిన వేములవాడ ఎమ్మెల్యే ఆది శీనివాస్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమానికి పాటు పడతామన్నారు.



# ప్రజా పాలన విజయోత్సవాలు..

రాజన్న సిరిసిల్ల జిల్లాఎల్లారెడ్డిపేట మండలంతెలంగాణ పత్రిక డిసెంబర్ 5 ప్రభుత్వం నిర్వహిస్తున్న డిసెంబరు ఒకటి నుండి తొమ్మిదవ తారీకు వరకు సంబరాలు నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో ప్రజాపాలన విజయోత్సవాలు ఘనంగా నిర్వహించారు గురువారం రోజున గొల్లపల్లి గ్రామంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో ఓ హెచ్ ఆర్ క్లీనింగ్, బోర్ వెల్స్ క్లీనింగ్ మిషన్ భగీరథ వాటర్ గురించి గ్రామ ప్రజలకు నీటిని వృధా చేయవద్దన్నారు అవగాహన గ్రామ కార్యదర్శి టి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రశాంత్ కార్యక్రమంలోపంపు ఆపరేటర్ నారాపురం నరసయ్య, పారిశుద్ధ కార్మికులు మరియుకాలనీవాసులు దేవరాజ్ సతీష్



లింగయ్య నరేష్ దేవయ్య లక్ష్మి ఎల్లవ్వ నరసవ్వ పోచవ్వ తదితరులు ఉన్నారు

# కేటీఆర్ సేన గ్రామ ఎన్నిక....

**- వంగూరి దిలీప్ ఆధ్వర్యంలో**

ముస్తాబాద్ డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామంలో కేటీఆర్ సేన ముస్తాబాద్ మండల అధ్యక్షుడు వంగూరి దిలీప్ ఆధ్వర్యంలో , కేటీఆర్ సేన మండల ఉపాధ్యక్షుడు కరెడ్ల మల్లారెడ్డి కేటీఆర్ సేనా మండల ఇంచార్జి గడిచేర్ల, భారత్ కేటీఆర్ సేనా ప్రధాన ప్రధాన కార్యదర్శి చెందిన ఆంజనేయులు మరియు ఎంపీటీసీ పి. ఆంజనేయులు మరియు మాజీ ఎంపీటీసీ బొమ్మన ఆంజనేయులు మరియు టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు పిట్ల ఎల్లము మరియు గున్నాల నాగరాజుగౌడ్ ఉప సర్పంచ్ మరియు గుణాలరాజ్ కుమార్, పడిగే లక్ష్మీనరసింహ, ప్రశాంత్, కోటగిరి దేవేందర్ టిఆర్ఎస్ పార్టీ గూడూరు గ్రామ యూత్ కార్యదర్శి కోడూరి మనీష్ గార్ల సమక్షంలో కేటీఆర్ సేన మరియు సోషల్ మీడియా అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది. కేటీఆర్ సేన చీకోడు గ్రామ శాఖ అధ్యక్షులుగా చీకుడు



గ్రామ అధ్యక్షులు. ఆశ సురేష్ ఉపాధ్యక్షుడిగా, రాగి బిక్షపతి కార్యదర్శిగా, ఉన్నాజిపేట కిష్ట స్వామి ప్రధాన కార్యదర్శిగా, మేకల మల్లేష్,సంయుక్త కార్యదర్శిగా ఓన్నాజీపేట నరేష్, సోషల్ మీడియా, ఎండి.షరీఫ్ వీరిని అందరి సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది.

# యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పోతూరి శివ గౌడ్ ఎన్నిక

ఎల్లారెడ్డిపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 5 ఎల్లారెడ్డిపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందినపోతూరి శివా గౌడ్ చెందినఎన్నికయ్యారు. గురువారంతనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఎన్నికైన శివ గౌడ్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.



# విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

**- కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పాములపర్తి వేణు గోపాల చారి**

కరీంనగర్(తెలంగాణ పత్రిక, డిసెంబర్, 05) కరీంనగర్ పట్టణం లోని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పాములపర్తి వేణుగోపాల చారి ఆధ్వర్యంలో ఈరోజు కరీంనగర్ పట్టణంలో కీర్తిశేషులు ఇమ్మడోజు తారయ్య-స్వరూప, ప్రథమ పుత్రిక చి"ల"సౌ" సరిత ( కల్యాణి)- చి" శ్రీనివాస్, వివాహమునకు హాజరై వారి ఇరువురుకి అంగవైకల్యము ఉన్నందున వారి వివాహమునకు ఆర్థిక సహాయము అందివ్వనైనది అందరికి తోచిన విధంగా వారికి 25 వేల నుండి 30 వేల రూపాయల వరకు ఆర్థిక సహాయాన్ని అందించి నూతన వస్త్రాలను వారికి అందజేయడం జరిగినది ఆర్థిక సహాయం అందించిన వారు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పాములపర్తి వేణుగోపాల చారి కరీంనగర్ జిల్లా ఐక్య సంఘం ప్రధాన కార్యదర్శి ఉదారం శ్రీనివాస్, జిల్లా కోశాధికారి ఇమ్మడోజు భద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షులు చల్లోజు సత్యనారాయణ, తుంబోజు లక్ష్మీనారాయణ, పర్ఫెక్ట్ ప్లైవుడ్ సెంటర్, శ్రీమంతుల సదాశ్రీ ధరణి యూట్యూబ్



ఛానల్, వంగల సత్యం అండ్ వంగల బ్రదర్స్ జ్యువెలరీ, కరీంనగర్ మండల అర్బన్ అధ్యక్షులు గర్రెపల్లిశ్రీనివాస్, చొప్పదండి మండల ప్రధాన కార్యదర్శి ఉదారం కనుక చారి,( డాక్టర్ ) పాలోజు విజయ్ కుమార్ చారి, విశ్వబ్రాహ్మణ మాతృ సంఘం నగర కన్వీనర్ తిప్పారపు శ్రీనివాస్ జిల్లా ఇంచార్జ్ శ్రీరామోజు రవీంద్ర చారి, కలికోట మోహన్ చారి ఓంకార్ టింబర్ డిపో, జిల్లా ప్రచార కార్యదర్శి రుద్రోజు లక్ష్మీనారాయణ, పుప్పాల మహేష్ గీతాశ్రీ గ్రానైట్, శానగుండ నరేష్ ,శ్రీమతి ఆలేటి సత్యవతి, జవ్వాజి వెంకటలక్ష్మి , కైతోజు పవన్ కుమార్, ఉప్పులసురేష్ , నల్లమాజు సంతోష్ ,కడారి శాంత శ్రీనివాస్, గంగాధర లక్ష్మీనారాయణ, మియాపురం జనార్ధన్ అండ్ కమల్ సౌండ్స్ బ్రదర్స్, గొల్లపల్లి శంబయ్య గార్ల ఆర్థిక సహాయంతో వారికి నూతన దంపతులకు సహాయాన్ని అందించి వారు ఆ ఆయుర ఆరోగ్యాలతో అష్టైశ్వర్యాలతో బాగుండాలని దీవించనైనది.

# రైస్ మిల్లును సందర్శించిన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య





హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 5(తెలంగాణ పత్రిక)హనుమకొండ జిల్లా కమలపూర్ మండలం మరిపెల్లి గూడెం లోని రైస్ మిల్లును జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య గురువారం సందర్శించారు. రైస్ మిల్లులో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా కొనుగోలు చేసిన సన్న, దొడ్డు రకం ధాన్యం మిల్లుకు రాగా వాటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. మిల్లులో ధాన్యం పడుతుండగా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిసిఒ కొమరయ్య, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కొరకు కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఉంటుంది

**- ప్రజాస్వామ్య పద్ధతిలో కాంగ్రెస్ ఎన్నికలు.**

**- వచ్చే స్థానిక ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీ బలోపే దానికి కృషి చేయాలి.**

**- హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్.**

హుజురాబాద్ డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక)హుజురాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గా హుజురాబాద్ మండలం కనుకుల గిద్దె గ్రామానికి చెందిన చల్లూరి రాహుల్ భారీ మెజార్టీతో గెలవడంతో గురువారం రోజు హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ చల్లూరి రాహుల్, తిప్పారపు సంపత్, ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. హుజురాబాద్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్ష పదవికి 28 మంది అభ్యర్థులు పోటీ పడగా చల్లూరి రాహుల్ భారీ మెజార్టీతో గెలిన చల్లూరి రాహుల్ ను వొడితల ప్రణవ్ అభినందించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ



హుజురాబాద్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎవరి పైరవులు, సిఫార్సు లేకుండా పూర్తిగా ప్రజాస్వామ్య పద్ధతిలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు జరిగాయని దీనికి నిదర్శనమే ఎన్నికలతో రుజువైందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీస్ రాష్ట్ర ఇంచార్జ్ తిప్పారపు సంపత్,మాజీ మండల అధ్యక్షులు కొలువురి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ ని వెంటనే విడుదల చేయాలి

**- ఎన్ టి ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ యాదవ్..**

హుజురాబాద్ డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక)పెండింగ్లో ఉన్న పేజీ రియంబర్స్మెంట్ ఫీజులను వెంటనే విడుదల చేయాలని ఎన్ టి ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి అమ్మ వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమను చూపిస్తుందని దానికి నిదర్శనం ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కవస్తున్న ఇప్పటివరకు ఒక రూపాయి కూడా రియంబర్స్మెంట్ ని విడుదల చేయకపోవడమే నిదర్శనమని చెప్పుకొచ్చారు.. దివంగత నేత స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు నీరుపేద విద్యార్థిని విద్యార్థులకు విద్య అందాలని ప్రతి పేద విద్యార్థి ఉన్నతమైనటువంటి విద్యను అందుకోవాలని గొప్ప సంకల్పంతో ఆలోచన చేసి రియంబర్స్మెంట్ స్కీంని ఏర్పాటు చేశారు కానీ ఈరోజు అదే కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల అట్లా నిరంకుశ మైనటువంటి శైలిని చూపెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటు చర్యగా భావిస్తున్నాం, ఇప్పటికైనా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో



ఉంచుకొని పెండింగ్లో ఉన్న పూర్తి రియంబర్స్మెంట్ను వెంటనే విడుదల చేయాలని ఒకవేళ విడుదల చేయని యెడల రాష్ట్రవ్యాప్తంగా కార్యాచరణను చేపడతామని హెచ్చరించడం జరుగుతుంది.. ఈ కార్యక్రమంలో శివ, రాజు, దినేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతితో వచ్చేలాగాటం మానవాళికి ప్రమాదం

**- సహజ వనరులను కొల్లగొట్టడం ప్రకృతి వైపరీత్యాలు కారణం.**

**- తెలంగాణలో వచ్చిన భూకంపం ప్రభుత్వానికి ప్రజలకి ఒక వార్నింగ్.**

**- పంచభూతాలతో చెలగాటం మానవాళికి అత్యంత ప్రమాదకరం.**

**- ప్రకృతిని కాపాడండి భవిష్యత్తు తరాలకి, మానవాళి ఉనికికి దోహదపడుతుంది**



హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 5(తెలంగాణ పత్రిక)డిసెంబర్ 4 2024 తెలంగాణ రాష్ట్రంలో భూకంపం అనే ప్రకంపన ప్రజల గుండెల్లో భయాన్ని సృష్టించింది. గత కొన్ని దశాబ్దాలుగా ప్రకృతి ప్రేమికులు హెచ్చరిస్తూనే ఉన్నారు సహజ వనరులను దోపిడీ చేయడం కావాల్సిన దానికంటే ఎక్కువగా వనరులను దోచుకోవడం ముందు తరాల కు అందాల్సిన వనరులను ఇప్పుడే స్వాహా చేయడం, ప్రకృతిని ఒక విధంగా విధ్వంసం చేయడం మానవాళికి ప్రమాదకరమని హెచ్చరిస్తూనే ఉన్నారు అయినా ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులు క్యాపిటల్ వనరులను దోచుకుంటూ అడవులను నదులను కొండలను గుట్టలను లేకుండా చేస్తున్నారు దాని వల్ల పంచ భూతాల ఆగ్రహానికి మనుషులు గురి కావాల్సి వస్తుంది. కొన్ని వేల సంవత్సరాల క్రితం మానవాళి పుట్టుక జరిగిందని ఆనాడు మానవులు ప్రకృతిని ఆరాధిస్తూ స్వచ్ఛమైన జీవితాన్ని గడుపుతూ ప్రకృతి అందిస్తున్న ఫలాలను ఆహారంగా తీసుకుంటూ కొండలను గుట్టలను చెట్టు చేమను నదులను దైవంగా ఆరాధిస్తూ జీవనం గడిపేవారు మనిషి యొక్క మేధస్సు ఆలోచించడం ప్రారంభమైన తర్వాత ఆటవిక జీవితం నుండి నేటి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ రోబోలు పుట్టుక వరకు ఎన్నో విధులు జరుగుతూ వస్తున్నాయి అందులో భాగంగా ప్రపంచ యుద్ధాలే కానీ ఖనిజాల దోపిడి కోసం ఒక దేశం ఇంకో దేశం పై చేసిన దాడులు గాని, దేశ సంపదను పెంచుకోవడానికి ఆయా దేశాలు సహజ వనరులను ఉపయోగించాల్సిన దానికన్నా ఎక్కువగా దోపిడీ చేస్తూ అక్రమంగా సహజ వరులను నాశనం చేస్తున్నటువంటి తీరు అతి భయంకరంగా ఉంది, ఈ విధ్వంశాల పుణ్యంగా సునామీ, భూకంపాలు ఇతర ప్రకృతి వైపరీత్యాలకు కారణాలవుతున్నాయి, దీనికి తోడుగా ప్లాస్టిక్ అనే భూతం మానవాళి జీవితానికే ఒక ప్రశ్నార్థకంగా మారింది సముద్రాల నిండా భూమి యొక్క పొరలోపట ప్లాస్టిక్ చేరి భూమి సామర్థ్యాన్ని తగ్గిస్తూ నదులలో భూకంపాలు వస్తూ అగ్ని పర్వతాల బద్దలవ్వడం ఎన్నో ధ్వంసాలకు మనిషి యొక్క ఆలోచనలే కారణము అవుతున్నాయి, పెరుగుతున్న జనాభా ప్రకారం అడవులను తమ నివాస కేంద్రాలుగా చేసుకుంటూ రోజు రోజుకు అడవులు కనుమరుగు అయ్యే స్థాయికి చేరుకున్నం, హరిత విప్లవం కోసం ఎంతోమంది మేధావులు ప్రపంచ దేశాలు మాట్లాడుతున్న లక్షల కోట్ల రూపాయలు పునర్ నిర్మాణం కోసం రక్షిస్తున్న ప్రయోజనం శూన్యంగా మారుతుంది దీనికి తోడు కాలాలు సరిగ్గా కాకపోవడం చలి కాలంలో తీవ్రమైన ఎండలు ఎండా కాలంలో వర్షాకాలం వర్షాకాలంలో సరైన వర్షపాతం లేకపోవడం ఇలా ఎన్నో రకాల ఇబ్బందులు మానవాళి పడుతుంది వీటన్నిటికీ కారణం సహజ వనరులపై మనం చేస్తున్నటువంటి దాడి కాబట్టి ఇప్పటికైనా ఆలోచించి చెట్లను పెంచడం ప్రకృతిని కాపాడుకోవడం ప్లాస్టిక్ ని తగ్గించడం జంతువులను కాపాడుకోవడం ఇలాంటి ఎన్నో చర్యలు చేపట్టి మానవాళినీ ప్రమాదం నుండి బయటకు తీసుకువచ్చే చర్యలు కఠినంగా చేయాలని ప్రపంచ దేశాలు ఈ సమస్యపై తీవ్రమైన దృష్టి సాధించి. ప్రకృతి, సహజ వనరులను అడవులను నదులను కొండలను గుట్టలను కాపాడుకుంటూ మానవాళి ఉనికికి ప్రమాదం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలని ప్రతి ఒక్కరిని ఈ మహత్కర కార్యానికి శ్రీకారం చుట్టాలని, ప్రతి ఒక్కరిపై ఈ బాధ్యత ఉందని తెలుసుకోవాలని ప్రభుత్వాలు కూడా ఆర్థిక లాభాలను పక్కనపెట్టి మనిషి మనుగడకు ప్రశ్నార్థకం కాకుండా సహజ ప్రకృతి వనరులను కాపాడుకునే చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

**- ఆర్టికల్ రాసింది**
**తాడిశెట్టి క్రాంతి కుమార్**
**తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్, హనుమకొండ జిల్లా జేపీసీ కన్వీనర్, జలసాధన సమితి ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి, వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ కంటెస్టెంట్ కాండిడేట్**

# ఎమ్మెల్యే చేతులమీదుగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, డిసెంబర్,05) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో తేదీ 5.12. 2024 గురువారం రోజున మన చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం చేతులమీదుగా కోరేం గ్రామం నుండి వయా అనంతపల్లి నుండి నల్లగొండ గుట్ట వరకు తారు రోడ్డుకు భూమి పూజ చేయడం జరిగింది.అలాగే బోయినిపల్లి మండల కేంద్రంలోని హైస్కూల్ ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, తో పాటు మండల కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెసు కీలకపాత్ర పోషించాలి



**- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**- పార్టీ బలోపేతానికి యూత్ నాయకులు కృషిచేయాలి**

**- యూత్ కాంగ్రెస్ నాయకులకు విప్ లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిల పిలుపు**

జగిత్యాల ప్రతినిధి బీ రాష్ట్ర ప్రభుత్వ0 అమలు చేస్తున్నా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత యూత్ కాంగ్రెసు నాయకులదేనని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మాజీ మంత్రి, కాంగ్రెసు సీనియర్ నేత, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిలు అన్నారుగురువారం జగిత్యాల ఇందిరభవన్ లో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్. తాటిపర్తి వినూత్న రెడ్డి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు బీరం రాజేష్, జగిత్యాల అసెంబ్లీ అధ్యక్షులు నల్ల స్వామిరెడ్డి, జగిత్యాల పట్టణ అధ్యక్షులు తాటిపర్తి పరిక్షిత్ రెడ్డి, తదితరులు యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో విజయం సాధించగా వారిని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లు శాలువలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లు మాట్లాడుతూయువజన కాంగ్రెస్ నాయకులు సమన్వయంతో పని చేసి పార్టీ పటిష్ఠతకు పాటుపడాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ కీలక పాత్ర పోషించాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో యూత్ కాంగ్రెస్ ప్రధాన పాత్ర పోషించాలని సూచించారు. అర్హులైన పేదవారికి అప్ ద్వారా ఇందిరమ్మ ఇళ్లకోసం దరఖాస్తు చేయాలన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని యువజన నాయకులకు లక్ష్మణ్ కుమార్, జీవన్ రెడ్డి లు పిలుపునిచ్చారు.దేశంలోనే ఏ రాజకీయ పార్టీ రైతాంగానికి ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయలేదని చెబుతూఆనాడు సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీ చైర్ పర్సన్ గా నిర్ణయం తీసుకొని దేశంలో రైతాంగానికి లక్ష రూపాయలు ఏకకాలంలో రుణమాఫీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. మళ్లీ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేశారని అన్నారుతెలంగాణలో అమలవుతున్న పథకాలు ఇతర రాష్ట్రాలలో బిజెపి కానీ ఇతర ఏ పార్టీ కూడా అమలు చేయడం లేదని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులు,నిరుద్యోగులు, ఉద్యోగులు, మహిళలు,అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలను అమలుచేస్తూ ప్రజల విశ్వాసాన్ని చురగొంతున్నదని లక్ష్మణ్ కుమార్, జీవన్ రెడ్డి లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త మోహన్,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి తాటిపర్తి శోభారాణి, నాయకులు గాజంగి ఒదయ్య,చరిష్మా రెడ్డి, బండ శంకర్,నక్క జీవన్, రఘువీర్ గౌడ్, గుండా మధు, ఎన్న0మదూకర్ రెడ్డి, కొంద్ర ాామచంద్రారెడ్డి,కృష్ణహరి, జితేందర్ యాదవ్, బేతి శంకర్ రెడ్డి, వేముల సుభాష్,మహేందర్ రెడ్డి, సుభాష్,పిప్పరి అనిత, నాగిరెడ్డి రజిత తదితరులు పాల్గొన్నారు.

# లైఫ్ జాకెట్స్ లేకుండా పడవ ప్రయాణం అతి ప్రమాదకరం

**- మిడ్ మానేర్ లో బోట్ ప్రయాణం ప్రమాదకరం**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, డిసెంబర్,05)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలోని కొదురుపాక వద్ద (మిడ్ మానేర్) జలాశయంలో తిరుగుతున్న ఓ పడవ (బోట్) అటుగా వెళ్ళే వారిని కలవరపెడుతోంది. గత కొద్ది రోజులుగా మిడ్ మానేర్ లో ప్రమాదకర స్థాయిలో ఒక పడవ (బోట్) తిరుగుతుందనే సమాచారం మేరకు అసలు కథ ఏంటని ఆరా తీయగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. మిడ్ మానేర్ జలశయంలోని ఓ గుట్ట పై ప్రాచీన దత్తాత్రేయ ఆలయం ఉంది. ఈ ఆలయానికి నిత్యం ఎంతో మంది భక్తులు వెళ్తుంటారు. ఇక్కడ ప్రతి ఏటా స్వామి వారికి ఎంతో వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. అయితే గతంలో మిడ్ మానేర్ నిర్మాణం జరగక ముందు స్థానిక ప్రజలు, భక్తులు సులువుగా వెళ్లి స్వామివారిని దర్శించుకుని వచ్చేవారు. ఎప్పుడైతే మిడ్ మానేర్ జలాశయంలోకి నీరు వచ్చి చేరిందో ఇక అప్పటి నుండి ఆలయానికి వెళ్లేందుకు భక్తులకు ఇబ్బందులు మొదలయ్యాయి. స్వామివారికి నిత్య పూజలు కరువయ్యాయి.

**- నిధుల కేటాయింపుల్లో కాంగ్రెస్ వివక్ష....**

దీంతో ప్రభుత్వం స్పందించి స్వామివారి బ్రహ్మోత్సవాలతో పాటు మిగతా రోజుల్లో భక్తుల సౌకర్యార్థం పర్యాటక శాఖ సహకారంతో ప్రత్యేక పడవ(బోట్) ను ఏర్పాటు చేసి భక్తులకు తాత్కాలికంగా స్వామివారి దర్శన భాగ్యం కలిగిస్తున్నారు. అయితే భక్తుల కష్టాలు పూర్తిగా తీర్చడంతో పాటు స్వామివారికి నిత్యం పూజలు జరగాలనే ఉద్దేశ్యంతో వర్దవెల్లి గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు శాశ్వతంగా బోట్ అందుబాటులో ఉండేలా చూడాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ను కోరారు. వారి వినతి మేరకు బండి సంజయ్ కుమార్ తన స్వంత ఖర్చులతో బోట్ అందించారు. నవంబర్ 4న దీన్ని ప్రారంభించారు. అప్పటి నుండి బోట్ సేవలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ప్రతి గురువారం, ఆదివారం, రోజున భక్తులు ఇదే బోట్ లో ఆలయానికి వెళ్ళి వస్తున్నారు. ఇదంతా బాగున్నప్పటికీ అసలు గురువారం ఆదివారం రోజున భక్తులు ఇదే బోట్ లో ఆలయానికి వెళ్ళి వస్తున్నారు. ఇదంతా బాగున్నప్పటికీ అసలు సమస్య ఇక్కడే మొదలైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఇక్కడ నడుస్తున్న బోట్ లో పరిమితికి మించి భక్తులు ప్రయాణించడం, వారికి లైఫ్ జాకెట్లు లేకపోవడం చూపరులను కలవరపెడుతోంది. అయితే ఇక్కడ ప్రమాదకరంగా బోట్ నడవడమే కాదు బోట్ డ్రైవర్ కు లైసెన్స్ లేదనే విషయం భయాన్ని మరింత రెట్టింపు చేస్తుంది.కాంగ్రెస్ అంటే కమిటీ, కమీషన్, కాలయాపన: ఎక్స్‌లో బండి తీవ్ర విమర్శలు అదే సమయంలో 25 టీఎంసీల నీటిలో జరగరాని ప్రమాదం జరిగితే ? పరిస్థితి ఏంటనే అనుమానాలు వ్యక్తవుతున్నాయి. గతంలో రాష్ట్రంలో జరిగిన పడవ ప్రమాదాలను గుర్తు చేస్తున్నాయి. అయితే ఇదే విషయం పై ఆలయ చైర్మన్ నాగుల శ్రీనివాస్ ను వివరణ కోరగా పొంతనలేని సమాధానం చెప్పారు. అట్లాగే పర్యాటక శాఖ అధికారులను సంప్రదించగా రాష్ట్రంలో ఎక్కడి



జలాశయంలో నైనా (పడవ) బోట్ నడిస్తే వాటికి ముందస్తుగా పర్యాటక శాఖ అనుమతి ఉండాలని, దీంతో పాటు బోట్ నడిపే డ్రైవర్ లైసెన్స్ కలిగి ఉండాలని, పర్యాటక శాఖ పూర్తి అనుమతులు మంజూరు చేసిన తర్వాతే బోట్ నడపాలని, అయితే ప్రస్తుతం మిడ్ మానేర్ జలాశయంలో నడుస్తున్న బోట్ కు సంబంధించి తమ వద్ద ఎలాంటి వివరాలు లేవని స్పష్టం చేశారు. దీంతో జలాశయంలో ఏదైనా అనుకొని ప్రమాదం జరిగితే పరిస్థితి ఏంటని..? ప్రమాదానికి బాధ్యులు ఎవరనే వాదనలు వినిపిస్తున్నాయి. చివరగా 25 టీఎంసీల నీటితో చెలగాటం ఆడుతున్నారా అనే చర్చ జరుగుతోంది. అధికారులు ఇప్పటికైనా స్పందించి బోట్ వద్ద రక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# గురుకుల సందర్శన...

**- కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్**

**- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి**

ముస్తాబాద్ డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక)గురువారం రోజున ముస్తాబాద్ లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి, సందర్శన చేయడానికి వెళ్లారు. కానీ ప్రిన్సిపల్ స్కూల్ లోపలికి వెళ్లడానికి అనుమతించలేదు. ఇట్టి విషయమై ఎంఈఓ గారికి ఫోన్ చేసి మాట్లాడితే ఎంఈఓ బీఆర్ఎస్ పార్టీ నాయకులను గాని, ప్రెస్ వారిని గాని, ఎవరిని కూడా అనుమతించొద్దని పైనుంచి ఆర్డర్స్ ఉన్నాయని వారు చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా మెంగని మనోహర్, మాట్లాడుతూ పిల్లల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం బట్టబయలు కాకుండా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ నాయకత్వాన్ని ఎవరిని కూడా గురుకులాల సందర్శన చేయకుండా ఆరాచకపు పాలన చేస్తుందని, విద్యాశాఖ మంత్రి లేకుండా విద్యా వ్యవస్థ సర్వనాశనం చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కారు తీరును తీవ్రంగా ఖండించడం జరిగింది. గురుకులాలలో పిల్లలు పిట్టల్ల రాలిపోతున్నా ప్రభుత్వ పర్యవేక్షణ కొరవడిందని పిల్లల తల్లిదండ్రులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని వారు అన్నారు. మరియు శీలం స్వామి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు బడుగు బలహీన వర్గాల పిల్లలు ఉన్నత చదువులు చదవాలని వెయ్యి గురుకులాలు ప్రారంభించి ఆ స్కూలను ఉన్నతంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ అయితే అదే పాఠశాలలను నిర్లక్ష్యం చేస్తూ పిల్లల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటమాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ సేన మండల అధ్యక్షులు వంగూరు దిలీప్, మండల ఇన్చార్జ్



గాడిచర్ల భరత్, మండల ఉపాధ్యక్షులు కరెడ్ల మల్లారెడ్డి, ఆంజనేయులు, జహంగీర్, శేఖర్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఐఐఐటీ లోనాణ్యమైన విద్య బోధనతో పాటు మెరుగ్గైన వసతులు కల్పించాలి

**- ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకి మెనూ ప్రకారం భోజనం అందించాలి**

**- విద్యావ్యవస్థను బలోపేతం చేసేదిశగా అధికారులు చొరవతీసుకోవాలి**

**- రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ అకునూరి మురళి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి-(గ్రని భోజన్న) డిసెంబర్ 5-తెలంగాణ పత్రిక:- గురువారం బాసర ఐఐఐటీ ని విద్యా కమిషన్ చైర్మన్ సందర్శించి విద్యార్థులు, అధికారులతో కలిసి ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమైన అంశాలను చర్చించారు. విద్యా వ్యవస్థలో ఎదురవుతున్న సమస్యలను, విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన అంశాలను వివరంగా చర్చించారు. విద్యార్థుల అభిప్రాయాలు, వారి అవసరాలు, సమాధానాలు, సూచనలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ, ఐఐఐటీ విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి ప్రతిభావంతులైన విద్యార్థులు ఐఐఐటి లో ప్రవేశాలు పొందారన్నారు. విద్యతోపాటు మెరుగైన వసతి, సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రతిరోజు మెనూ ప్రకారం భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. పరీక్షల నిర్వహణ, క్యాంపస్ వాతావరణం, బోధన నాణ్యత, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకోవాలని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాల్లో నిలవాలని కోరారు. వర్సిటీలో విద్యార్థులకు అందిస్తున్న విద్య, తదితర సౌకర్యాలను అధికారులు విద్యా కమిషన్ చైర్మన్ కి వివరించారు. అనంతరం వంటగది, తరగతి గదులు, బాలికల వసతి గృహాన్ని పరిశీలించి అధికారులకు విద్యా కమిషన్ చైర్మన్ పలు సూచనలు చేశారు. వంటగదిలో ఆహార నాణ్యత, పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలను పరిశీలించారు. క్లాస్ రూమ్ లో విద్యార్థులకు అందుబాటులో ఉండే సదుపాయాలు, ఫర్నిచర్ స్థితి, బోధన సామగ్రి, సాంకేతిక వనరుల అందుబాటులో ఉంచాలని సూచించారు. మ్యూజిక్, జిమ్, బ్యాడ్మింటన్ కోర్టు, సందర్శించి భద్రతా చర్యలు, సీసీటీవీ, సెక్యూరిటీ, మంచినీటి సరఫరా పరిశీలించి పరిశుభ్రత ను పాటించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం బాసర మండలంలోని బిద్రెల్లి ప్రభుత్వ పాఠశాలను విద్యా కమిషన్ చైర్మెన్ సందర్శించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. ముధోల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలు, తరగతి గదులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి తనిఖీ చేసి ఆయా పాఠశాలలు వసతి గృహాలలో గల సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులందరికీ మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. ఆయా విద్యాసంస్థల్లో విద్యార్థుల సంఖ్య, వారికి అందిస్తున్న భోజనానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలన్నారు. వంటకు ప్రభుత్వ నియమాల ప్రకారం నాణ్యమైన సరుకులను, కూరగాయలను మాత్రమే వినియోగించాలని తెలిపారు. భోజనశాల పరిసరాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం నర్సాపూర్ కేజీబీవీ ని సందర్శించి విద్యార్థులకు







నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమాలలో విద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ గోవర్ధన్, ఐ ఎఫ్ టి మాజీ డైరెక్టర్ మురళీదర్శన్, కార్యాలయ పర్యవేక్షకులు రణధీర్ సాగి, జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు గిరిజన సంక్షేమ శాఖల అధికారులు అంబాజీ, మోహన్ సింగ్, శ్రీనివాస్, ముధోల్ మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్ రెడ్డి, తహసిల్దార్లు పవన్ చంద్ర, శ్రీకాంత్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, మరియు హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

**- ముస్తాబాద్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సురేందర్ రావు**

ముస్తాబాద్ డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక)కాంగ్రెస్ పార్టీ ఆ ప్రజాస్వామిక చార్యాలను ఖండిస్తున్నాము ఇచ్చిన వాగ్దానాలను, మీరు ఇచ్చిన హామీలు అమలు చేయమంటే అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేయిస్తారా! ఇదేనా ప్రజా పరిపాలన అంటే! మీ హామీలు అమలు చేయాలని ప్రజల పక్షాన పోరాటం చేస్తే అరెస్టులు చేస్తారా! దీనిని ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ పక్షణ తీవ్రంగా ఖండిస్తున్నాము, ఇప్పటికైనా మీరు 100 రోజులలో అమలు చేస్తామన్న ఆరు గ్యారంటీలను," రైతు రుణమాఫీని " రెండు పంటలకు ఇవ్వాల్సిన రైతు భరోసా!, కళ్యాణ లక్ష్మి చెక్కుతో తులం బంగారం, ప్రతి మహిళకు 2500, ఇలా మీరు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసి, మీ మాటను నిలబెట్టుకోవాలని ముస్తాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్



చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సురేందర్ రావు, ఉమ్మడి జిల్లామాజీ కో అప్షన్ మెంబర్ సర్వర్ పాషా, పట్టణ అధ్యక్షులు ఎద్దండి నర్సింహా రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చెవుల మల్లేశం, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహర్, గూడూరి భరత్, అన్వర్, మండల యూత్ అధ్యక్షులు శీలం స్వామి,శేఖర్ కోడె శ్రీనివాస్ జాయింగర్ గిర్ బి ఆర్ ఎస్ పార్టీ పాల్గొన్నారు

## ప్రజా పాలన విజయోత్సవాలపైన తెలంగాణ సారధి కళాకారుల కళా యాత్ర ప్రదర్శనలు..



కమ్మర్ పల్లి మండలంలో పద్మశాలి ఫంక్షన్ హాల్ లో జరిగిన ప్రజా పాలన విజయోత్సవాలు మహిళలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం,జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ,సమాచార పౌర సంబంధాల శాఖ వారి ఆధ్వర్యంలో ,తెలంగాణా సాంస్కృతిక సారథి బృందం.. ప్రజా పాలన కళా యాత్ర బృందం.. ప్రజా పాలన ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా కళాకారులు ఆరు గ్యారంటీల పైన పాటల ద్వారా ప్రజలను గ్రామ గ్రామానా తిరుగుతూ సంక్షేమ పథకాలను ప్రచారం చేస్తున్నారు..ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను ప్రజలు వినియోగించు కోవాలని సారధి కళాకారులు కోరారు..ఈ కార్యక్రమంలో క్రాంతి కుమార్. రాంపూర్ సాయి. సాయి లవోల.రాజు.నర్సయ్య. రవినాయక్.రషీద్ మనోజ.మీనా.సమత పాటలతో ఆకట్టుకుంటున్నారు

## కాంగ్రెస్ 6 గ్యారంటీల గారడీ, 66 మోసాల పై చార్జిషీట్ విడుదల





### -బీజేపీ జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి.

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్-04 (తెలంగాణ పత్రిక): పెద్దపల్లి జిల్లా కేంద్రలోని బీజేపీ కార్యాలయంలో సంవత్సర కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేకపోయిన హామీలపై తెలంగాణ గ్యారంటీలు, హామీలు, డిక్లరేషన్ల పేరుతో మాయమాటలు చెప్పి, అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను క్షేత్ర స్థాయిలో ప్రజలకి తెలియజేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జిల్లా ఛార్జ్ షీట్ ని బీజేపీ నాయకులతో కలిసి జిల్లా అధ్యక్షుడు సునీల్ రెడ్డి విడుదల చేశారు.ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ, ముందుగా బాంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన నిరసన ర్యాలీని విజయవంతం చేసిన అందరికి ధన్యవాదాలని, గ్యారంటీలు, హామీలు, డిక్లరేషన్ ల పేరుతో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేస్తోందని, ఎన్నికలకు ముందు మహిళలకు ఆర్థిక సాయం, చదువుకునే అమ్మాయిలకు స్కూటీలు, ఆడబిడ్డల పెళ్ళికి తులం బంగారం ఏమైందని ప్రశ్నించారు. కౌలు రైతులకు ఎకరానికి 15000, వ్యవసాయ కూలీలకు 12000 సాయం ఏమైందని, ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలో 2లక్షల నియామకాలు ఏమయ్యాయని, యువవికాసంలో భాగంగా విద్యార్థులకు 5లక్షల భరోసా విద్యా కార్డులు ఏమయ్యాయని,ఇందిరమ్మ ఇండ్ల కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, 5లక్షల రూపాయల సహాయం ఏమయ్యాయని ప్రశ్నించారు.అంబెడ్కర్ అభయ హస్తం కింద ఎస్సీ,ఎస్టీ లకు 12లక్షల ఆర్థిక సహాయం ఏమైందని సునీల్ రెడ్డి ప్రశ్నించారు,పెద్దపల్లి జిల్లాలో ఎలిగేడ్ మండలం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏమైందని, పెద్దపల్లి అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ రుడా కాదు పుడా కావాలని, పెద్దపల్లి పట్టణం అసెంబ్లీ,పార్లమెంట్ కేంద్రం కాబట్టి పోలీస్ కమిషనరేట్,మెడికల్ కాలేజి కావాలని, మొన్నటికి మొన్న పెద్దపల్లి జిల్లా పాలకుల అసమర్థత వల్ల జిల్లాకి రావాల్సిన క్యాన్సర్ ఆసుపత్రి మంచిర్యాల జిల్లాకి తరలిపోయిందని వాటన్నిటినీ సాధించి తీరుతామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వ మోసలపై ఈనెల 6,7,8 తేదీల్లో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బైక్ ర్యాలీలు, బహిరంగ సభలు నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో యాత్ర ప్రముక్ కాసిపేట శివాజీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, శిలారపు పర్వతాలు, సోమరపు లావణ్య, ఎర్రోళ్ల శ్రీకాంత్, తంగేడ రాజేశ్వర్ రావు, పెద్దపల్లి రవీందర్, మేకల శ్రీనివాస్, కావటి రాజగోపాల్, అమరవది రామన్న, ఉప్పు కిరణ్, వొల్లే తిరుపతి, మత్సగిరి రాము, అజయ్ జంగపల్లి తదితరులు పాల్గొన్నారు.

# హామీలను విస్మరించి పేద ప్రజలకు మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్-ఎమ్మెల్యే

### - నియోజకవర్గ ప్రజల కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉండి అభివృద్ధి చేసి చూపిస్తా

నిర్మల్ జిల్లా ప్రతినిధి-(గ్రని భోజన్న) డిసెంబర్ 5 (భైంసా) తెలంగాణ పత్రిక:- ఎన్నికల్లో ఇచ్చిన హామీల నెరవేర్చకుండా రేవంత్ రెడ్డి సర్కార్ పేద ప్రజలను మోసం చేస్తుందని ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. గురువారం కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలపై బిజెపి ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపుమేరకు ఈనెల 1 నుండి ఐదవ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై నిరసన కార్యక్రమాలు చేపట్టామని, అందులో భాగంగానే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఆర్ గ్యారంటీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్ ప్రజలకు అమలుపరచకుండా మోసం చేస్తుందన్నారు. రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ, వ్యవసాయ కూలీలకు 12,000 కళ్యాణ లక్ష్మికి తులం బంగారం, ఇంటర్మీడియట్ బాలికలకు స్కూటీలు, విద్యార్థులకు స్కాలర్ షిప్ లు ఏమయ్యాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి పై అసెంబ్లీలో బిజెపి ఆధ్వర్యంలో 8 మంది ఎమ్మెల్యేలు ఎండగడతామన్నారు, నియోజకవర్గం ప్రజలు, కార్యకర్తలు, నాయకులే తన బలమని, వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని, ఎవ్వరికి భయపడవద్దన్నారు. కాంగ్రెస్ సర్కార్ బిజెపి ఎమ్మెల్యేలు చోటవున్న వివక్ష చెబుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీని కలవడం జరిగిందని వచ్చే బడ్జెట్లో నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించి, అభివృద్ధి చేస్తామన్నారు. ముధోల్ నియోజకవర్గం లో తన ఏడాది పాలనలో అనుకున్న స్థాయిలో అభివృద్ధి చేశానని, నాలుగు సంవత్సరాల్లో ప్రభుత్వం మెడలు వంచి, అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిధులు 30 కోట్ల రూపాయలతో ముధోల్ నుండి పంచ గుడికి రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. తన హయాంలోనే సిరాల ప్రాజెక్టుకు 10 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. పిప్రి ఎత్తిపోతల పథకానికి 19 కోట్ల రూపాయల నిధులతో పాటు, కనకాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 1500 ఎకరాలకు అదనంగా సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. గడ్డేన్న వాగు ప్రాజెక్ట ద్వారా గతంలో లేని విధంగా అదనపు గ్రామాలకు సాగునీరు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో 30 డాక్టర్ల నియమించి ఐసియూ ఏర్పాటు చేశామన్నారు. అంతకుముందు ప్రోగ్రాం కమిటీ నియోజకవర్గ కన్వీనర్ రాజేష్ బాబు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, చార్జి షీట్ ను చదివి వినిపించారు. మహిళలు, రైతులు, విద్యార్థులు ప్రభుత్వం తమకు చేస్తున్న అన్యాయాన్ని సభలో వినిపించారు. జనసభ విజయవంతం ప్రభుత్వ వైఫల్యాలపై ఎండగడుతూ చేపట్టిన జనసభ విజయవంతమైంది. మండలాల నుండి పెద్ద మొత్తంలో జనం, నాయకులు కార్యకర్తలు ఎస్ ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీ కి చేరుకున్నారు. కార్యక్రమాల్లో బిజెపి రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసమ్మె రాజు, పైడిపల్లి గంగాధర్, బిజెపి ప్రోగ్రాం జిల్లా సహా కన్వీనర్ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నాయకులు మహిళా నాయకులు, మండలాల అధ్యక్షులు,





జిల్లా పదాధికారులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా నూతన వ్యవసాయ పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం

### - చైర్మన్గా పోమాల్ హరిలింగం. వైస్ చైర్మన్గా తులసీరాం నాయక్.

తెలంగాణ పత్రిక ప్రతినిధి 6 మహబూబ్నగర్ జిల్లా. నవాబుపేట వ్యవసాయ నూతన మార్కెట్ కమిటీ పాలకమండలి సభ్యులు మరియు వైస్ చైర్మన్ లు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. బుధవారం మార్కెట్ యార్డ్ ఆవరణలో నూతన కమిటీతో మండల మార్కెట్ కమిటీ ప్రమాణం చేయించారు. మొదట చైర్మన్గా పోమాల హరి లింగం వైస్ చైర్మన్ గా తులసి రామ్ నాయక్ అనంతరం గ్రామాల వారీగా డైరెక్టర్లు జిల్లా నాయకుల అధికారుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా రైతుల పక్షపాతిగా ఉంటూ రైతుల కష్టాన్ని గుర్తించి వారికి తగిన ఫలాలను రైతులకు అందించే బాధ్యత మార్కెట్ కమిటీ చైర్మన్ సభ్యుల పైన ఆధారపడి ఉందని నిష్పక్షపాతంగా పదవికి న్యాయం చేయాలని ఎమ్మెల్యే వారికి వివరించారు.చైర్మన్ హరి లింగం మాట్లాడుతూ నవాబుపేట మార్కెట్ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని అందుకు నాయకులు వ్యాపారులు సహకరించాలని కోరారు. మార్కెట్ అభివృద్ధికి కావలసిన నిధులను ఎమ్మెల్యే మంజూరు చేస్తారని రైతులకు హామీ ఇచ్చారు.తులసి రామ్ నాయక్ మాట్లాడుతూ.. ఈ అవకాశాన్ని ఇచ్చిన మండల నాయకులకు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి మార్కెట్ కమిటీ అధికారులకు రైతులకు మండల అధ్యక్షులకు నాయకులకు గ్రామస్తుల రైతులకు డైరెక్టర్లకు రుణపడి ఉంటానని రైతులకు నా సహాయశక్తుల న్యాయం చేస్తానని వారి మాటల్లో తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత రెడ్డి ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ ఎంపీ వెంకటేష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఖాజా మైనుద్దీన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నీరటి రామచంద్రయ్య జిల్లా యువజన అధ్యక్షులు వాసు యాదవ్ హమీద్ మహేక్, మండల కాంగ్రెస్ నాయకులు దేపల్లి వెంకటేష్ నవాజ్ రెడ్డి హజార్ అలీ కాజా మైనుద్దీన్ దారా భాస్కర్, బంక ఆంజనేయులు నీలకంఠం రాజశేఖర్ కోస్గి రాజు తానెం,సురేష్ బంక మల్లేష్ యాదవ్ పోమాల నర్సింలు సంతోష్ సంతోష్ నాయక్ గ్రామాల అధ్యక్షులు మరియు కార్యకర్తలతో అంగరంగ వైభవంగా ప్రమాణ స్వీకారం నిర్వహించడం జరిగింది.

# రాష్ట్ర స్థాయి భగవద్గీత కంఠస్థ పోటీల్లో గాయత్రి విద్యార్థులు

### -గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్.

పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్-05 (తెలంగాణ పత్రిక): గీతా జయంతి సందర్భంగా గీతా ప్రచార సమితి, ఆధ్వర్యంలో గోదావరిఖని లో నిర్వహించిన జిల్లా స్థాయి భగవద్గీత శ్లోక కంఠస్త పోటీల్లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన విద్యార్థులు పాల్గొని తమ అద్భుతమైన గాత్రంతో శ్లోకాలను వీనులవిందు ఆలపించి ఉన్నత వర్గం విభాగం లో 9 వ తరగతి కి చెందిన పూరెళ్ళ హన్విత ప్రథమ బహుమతి, చంద్రకారి లయవర్ధిని కన్సోలేషన్ బహుమతి, మాధ్యమిక విభాగంలో 7 వ తరగతి విద్యార్థి కొమురవెల్లి కార్తీక్ ప్రథమ బహుమతి, శిశు వర్గం విభాగంలో 2 వ తరగతి విద్యార్థిని పెద్దపల్లి క్వీనా హరిణి తృతీయ బహుమతి సాధించి, ఈ నెల 8 వ తేదీన హైదరాబాద్ లోని రామంతాపూర్ లోని అరోరా కాలేజ్ లో జరిగే రాష్ట్ర స్థాయి శ్లోక కంఠస్థ పోటీలకు ఎంపికైనట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను, విద్యార్థుల వెంట ఉండి వారు శ్లోకాలను తక్కువ సమయంలోనే అద్భుతంగా నేర్చుకొని శృతి తో పాడేలా కృషి చేసిన ఉపాధ్యాయురాళ్ళు కొమ్ము సృజన, శాంత లక్ష్మి, రాజమణి లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్ పాల్గొన్నారు.




# క్రీడలు శారీరక వికాసం తో పాటు మానసిక వికాసానికి తోడ్పడి ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఏర్పాటు చేస్తుంది

### - జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు డిసెంబరు5 తెలంగాణ పత్రిక( ములుగు జిల్లా ప్రతినిధి )ములుగు జిల్లా కేంద్రం లోని తంగేడు మైదానం లో ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా జిల్లా క్రీడల అధికారి ఆధ్వర్యంలోప్రజాప్రతినిధులకు, అధికారులకు క్రీడా పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమము లో జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ తొ కలసి క్రికెట్ టాస్ వేసి క్రికెట్ మ్యాచ్ని ప్రారంభించినారు. కలేక్టర్ క్రీడాకారుల తో కలసి క్రికెట్ ఆడి అలరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఈ నెల 1వ తేది నుండి 8 వ తేది వరకు క్రీడలు నిర్వహించడం జరుగుతుందనీ అందులో భాగంగా ఈ రోజు ప్రజా ప్రతినిధులకు, అధికారులకు క్రీడలు నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు. క్రీడలు శారీరక వికాసం తో పాటు మానసిక వికాసానికి తోడ్పడి ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడల పట్ల ప్రత్యేక ఆసక్తిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి తమదైన శైలిలో ప్రతిభా సామర్థ్యాన్ని ప్రదర్శించడం గొప్ప విషయంగా కొనియాడారు. సీఎం కప్ పోటీలు గ్రామపంచాయితీ ల పరిధిలో 7, 8 వ తేదిలలో , మండల పరిధిలో 10 నుండి 12 వరకు, జిల్లా పరిధిలో 16 నుండి 21 వరకు నిర్వహించడం జరుగుతుందని సీఎం కప్ 2024 లో పాల్గొనదలచిన క్రీడాకారులు ఆన్ లైన్ రెజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన తెలిపారు.అనంతరం కలెక్టర్ మోడల్ స్కూల్ బండార్ పల్లి లో కబడ్డీ మరియు ఏటూర్ నాగారం లో హ్యాండ్ బాల్ క్రీడల లో తంగేడు మైదానం లో క్రికెట్ లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి ఇంచార్జ్ తుల రవి, క్రికెట్ కొచ్ ఇన్‌చార్జి సందీప్ పైడిమల్ల, కబడ్డీ కోచ్ పి.జనార్దన్, హ్యాండ్



బాల్ కోచ్ కుమార స్వామి,ఉద్యోగస్తులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావును అరెస్ట్ అక్రమం

### - అప్రజాస్వామికం, అనైతికం - బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి నాజీమ్ పటేల్

### - మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అక్రమ అరెస్టు నేపథ్యంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి నాజీమ్ పటేల్

జహీరాబాద్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 05జహీరాబాద్ లో మీడియాతో మాట్లాడారుఫోన్ టాపింగ్ పై ఫిర్యాదు చేయడానికి బంజారాహిల్స్ పోలీసు స్టేషన్ కు వెళ్లిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై ఉల్టా కేసు బనాయించి ఆయన్ను అరెస్టు చేయడానికి ఇంటి ముందు వందలాది పోలీసుల పహారా కాస్తూ ఉంటే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పరామర్శించడానికి వెళ్లిన హరీష్ రావు ని దుర్మార్గంగా, అక్రమంగా ఆరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారుమీరిచ్చిన 6 గ్యారంటీలు అమలు కోసం ప్రశ్నిస్తున్నందుకే హరీశ్ రావు పై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నరని అన్నారు.అక్రమ కేసుల్లో ఇరికించి ఆయన్ను అరెస్టు చేసిన బెదురుతాడు అనుకుంటున్నారా ఉద్యమ సమయంలోనే తనపై వందల కేసులు నమోదు ఉన్నాయి, వందలసార్లు జైలుకెళ్లి ఉద్యమాల్లో నడిపించిన నాయకుడు హరీశ్ రావు...మీ పిట్ట బెదిరింపులకు లిల్లీపుట్ స్టంట్ లకు బెదిరే ప్రసక్తే లేదు అన్నారుఆయన పై మీరు కుట్రజేసి అరెస్టులు చేస్తే తెలంగాణ భగ్గుమంటోంది, యావత్తు తెలంగాణ సమాజం తిరగబడుతుంది అని అన్నారు అక్కడ రాహుల్ గాంధీ గారూ ఏమో రాజ్యాంగాన్ని కాపాడుదామని రాజ్యాంగం చేతిలో పట్టుకొని దేశమంతాట తిరుగుతాడు...కానీ ఇక్కడనేమో ప్రజా పాలన అని చెప్పుకొనే ప్రజా ప్రభుత్వంలో ఏమో అడుగుతే అరెస్టులు, ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే నిర్బంధాలు, తిరగబడితే లాఠీ ఛార్జ్ లు...ఇదేనా మీరు అంటున్న ప్రజా ప్రభుత్వం అంటూ మండిపడ్డారు...ప్రజల తరుపున పోరాటం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెడతామంటే అదిరేది లేదు, బెదిరేది లేదు..మీరు ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ప్రజల పక్షాన మీ అక్రమాలపై, మీరిచ్చిన ఆరు గ్యారంటీల పోరాటం



ఆగదు ప్రజాక్షేత్రంలో ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటాం అని చెప్పారుపోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసిన హరీశ్ రావు ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు ...ఈ మీడియా సమావేశంలో బీఆర్ఎస్వీ ఇన్చార్జి ఉడ్డి నాగర్జ్, బీఆర్ఎస్వి నాయకులు కార్తీక్,కృష్ణ మరవెల్లి, సాయి పింటూ, లతీఫ్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు

# 7వ తేదీన ప్రత్యేక బీసీ కమిషన్ పర్యటన

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



సిరిసిల్లడిసెంబర్05.(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని ఈ నెల 7వ తేదీ శనివారం ప్రత్యేక బీసీ కమిషన్ కరీంనగర్ జిల్లా కేంద్రానికి రానుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఆదేశాల మేరకు రాష్ట్రంలోని స్థానిక సంస్థలలో వెనుకబాటుతనం, వాటి స్వభావం, ప్రభావాన్ని సమకాలీన, క్షున్నమైన, అనుభవపూర్వక విచారణను నిర్వహించడానికి ఒక ప్రత్యేక బీసీ డెడికేటెడ్ కమిషన్ ను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో కమిషన్, సభ్యులు ఈ నెల 07-12-2024 తేదీ శనివారం 10.30 %ూవీ% నుంచి 2.00 వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని ప్రజా అభిప్రాయము సేకరిస్తారని పేర్కొన్నారు. రాతపూర్వక సమర్పణలు, అభ్యర్ధనలు తెలుగు / ఇంగ్లీష్ భాషలో తెలంగాణ వెనుకబడిన తరగతుల చైర్మన్, డెడికేటెడ్ కమిషన్ వారికి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# మాట్లాడుతున్న బాబురావు దామల్లసత్యం, సింహ గర్జన జయప్రదం చేసిన మాల శ్రేణులకు కృతజ్ఞతలు

(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా డిసెంబర్ 5): హైదరాబాదు నగర నడి బొడ్డున సికింద్రాబాద్గ్రౌండ్ లో జరిగిన మాలల సింహ గర్జన భారీ ఆత్మగౌరవ సభకు అత్యధిక సంఖ్యలో తరలి సభను జయప్రదం చేసిన మాల శ్రేణులకు హిందువులకు మిత్రులకు స్నేహితులకు పుర ప్రముఖులకు జాతి బిడ్డలందరికీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర నేతలు మోటపోతుల బాబురావు దామల సత్యనారాయణలు సోమవారం కృతజ్ఞతలు తెలియజేశారు.సింహ గర్జన భారీ బహిరంగ సభ జయప్రదం కోరుతూ గత 15 రోజులుగా సుదీర్ఘమైనటువంటి సభలో సమావేశాలు మాల పల్లెల్లో ఏర్పాటు చేసి మాలలను సమయత్వం చేసి తమ వంతు బాధ్యతగా సభకు తరలి రావాలని తమ ఆత్మగౌరవాన్ని సాటిపోవాలని తమ జాతి మనగడను కాపాడుకోవాలని తమ పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయాలని తాము చేసిన విజ్ఞప్తి మేరకు వైరా నియోజకవర్గంలో పాటు జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాల నుండి తరలి వచ్చినటువంటి నా మాల జాతి ముద్దుబిడ్డలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామంటూ వారు పేర్కొన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాల నుండి బస్సుల్లో కారులలో ట్రైన్లో తమకు అవకాశం ఉన్నటువంటి వాహనాలను ఉపయోగించుకొని వేలాది సంఖ్యలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తరలిరావడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాల నుండి తరలివచ్చి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సభకు హాజరైన అటువంటి అశేష మాల జాతి బిడ్డలందరికీ తమ ధన్యవాదాలు చెప్పారు.తమ సభలో వర్షం వచ్చినప్పటికీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కుర్చీలను నెత్తిన పెట్టుకొని తమ రాలతమ అవమానాలుకాపాడుకోవాలనిఆత్మగౌరవాన్నినిలబెట్టుకున్నటువంటి నా మాల జాతి బిడ్డలు అక్కలు, చెల్లెళ్లు అన్నలు తమ్ముళ్లు పెద్దలు చిన్నలు పుర ప్రముఖులు వివిధ రంగాల్లో ప్రావీణ్యం పొందినటువంటి ఉద్యోగులు లాయర్లు డాక్టర్లు విలేకరులు మేధావులు అందరికీ కూడా ఈ జాతి రుణపడి ఉంటుందని వారు తెలియజేశారు.ఇది ఆరంభం మాత్రమేనని జరగబోయే కురుక్షేత్ర సంగ్రామ పోరాటంలో తమందరు కూడా సిద్ధమై మాలులంతా మరో పోరాటానికి సన్నద్ధం కావాలని మాలలంతా ఐక్యతతో ముందుకు సాగాలని రానున్న కాలంలో నియోజకవర్గ కేంద్రాలలో జిల్లా కేంద్రాలలో మండల కేంద్రాలలో ప్రత్యేకమైనటువంటి సదస్సులు సమావేశాలు ఏర్పాటు చేసుకొని గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి నుంచి అర్బన్ స్థాయి నుంచి మున్సిపాలిటీ కార్పొరేషన్ స్థాయి వరకు మాలలను సమయత్వం చేసి రానున్న కాలంలో మాలల సత్తా మరింత సాటే విధంగా ముందుకు సాగాలని బాబురావు సత్యనారాయణ నువ్వు పిలుపునిచ్చారు.తమ జాతి మనుగడ కోసం ముందుకొచ్చి ఇంత పెద్ద సభను ఆత్మగౌరవంగా జరిపి ముందుకొచ్చినటువంటి శాసనసభ్యులు గౌరవ మాజీ పార్లమెంటు సభ్యులు మాల జాతి ముద్దుబిడ్డ గడ్డం వివేకు వెంకటస్వామి తోపాటు వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు కుండాల వంశీకృష్ణ నాగర్ కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అనేకమంది ప్రజాప్రతినిధులు వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర ఉద్యోగ సంఘాల చైర్మన్ దామల సర్వయ్య జేఏసీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర చైర్మన్ జి చెన్నయ్య తో పాటు పలువురు నాయకులకు వారు కృతజ్ఞతలు చెప్పారు.రానున్న కాలంలో మీకు మరింత అండగా ఉంటామని మీ పోరాటంలో భాగమైతామని మాలలను మరింత సమయత్వం చేస్తామని తెలియజేస్తూఈ సభకు హాజరైనటువంటి ధన్యవాదాలు అభివందనాలు తెలియజేశారు.

# యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నిమ్మల



తెలంగాణ పత్రిక ఖమ్మం: ఏన్కూర్ (డిసెంబర్ 5)ఏన్కూరు మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రేపల్లేవాడ గ్రామానికి చెందిన నిమ్మల నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీ చేయగా సమీప అభ్యర్థి పై 837 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ మేరకు బుధవారం రాత్రి ఫలితాలు వెలువడ్డాయి. నిమ్మల నాగేశ్వరరావు మొదటినుంచి కాంగ్రెస్ పార్టీకి అంకితమై పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడిగా కూడా నాగేశ్వరరావు పని చేశారు. యూత్ కాంగ్రెస్ లో చురుకైన కార్యకర్తగా పనిచేసి ప్రజల మన్ననలు పొందారు. నాగేశ్వరరావు పలు సేవా కార్యక్రమాలను కూడా నిర్వహించారు. తన గెలుపునకు సహకరించిన సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావుకు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు వేముల కృష్ణ ప్రసాద్, భూక్యా లాలూ నాయక్, మేడ ధర్మారావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, మాలోత్ నరసింహారావు, గిద్దగిరి సత్యనారాయణ, గుగులోత్ శోభన్,నల్లమల శివకుమార్, పాశం శ్రీనివాసరావు, దళపతి భువనేశ్వర రాజు, అజ్మీరా సురేష్ నాయక్, నిమ్మల నరేందర్, సైదులు తదితరులకు నిమ్మల నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి శాయాశక్తుల కృషి చేస్తానని అన్నారు.

# కూచూరు పెరుమల్ల ఆంజనేయ స్వామి దేవాలయంలో 20 తులాల హారం చోరీ

తెలంగాణ పత్రిక ప్రతినిధి 6 మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట మండల కి పరిధిలోని కూచూరు గ్రామ శివారులోని ఊరి చివరి పెరుమళ్ళ ఆంజనేయస్వామి గుడిలో ని దేవుడి విగ్రహం మెడలో గల 20 తులాల వెండి మెడ గొలుసు ను గుర్తుతెలియని దుండగులు నిన్న బుధవారం రాత్రి తెల్లవారుజామున అపహరించారు. గుడికి భక్తులు వస్తున్న సందర్భంగా మళ్లీ మళ్లీ తాళం వేసి ఉంచుతున్నారని భక్తులు పలుమార్లు ఆలయ కమిటీ మెంబర్స్ కి తెలపడంతో భక్తుల కోరిక మేరకు తాలం తీసి ఉంచడంతో రాత్రి అలాగే మర్చిపోయి తాళం తీసి ఉంచడంతో ఇదే అదునుగా భావించిన దుండగులు స్వామివారి మెడలో ఉన్న 20 తులాల వెండి గొలుసును అపహరించారు. గ్రామస్తులు చుట్టుపక్కల సంచరించే రైతుల వివరాల ప్రకారం ఎవరో తెలిసిన వ్యక్తులే తీసి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన అనంతరం ఎస్సై విక్రం సంఘటన స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు.

# చిన్నంబావి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గంగారి శ్రీను,ఉపాధ్యక్షుడిగా విభీషణ్ యాదవ్ ఎన్నిక





వనపర్తి జిల్లా చిన్నంబావి మండల ప్రతినిధి,తెలంగాణపత్రిక05

వనపర్తి జిల్లా చిన్నంబావి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గా చెల్లెపాడ్ గ్రామానికి గంగారి శ్రీనివాస్,ఉపాధ్యక్షుడిగాఅయ్యవారిపల్లి గ్రామానికి చెందిన విభీషణ్ యాదవ్ లు ఎన్నికకావడంజరిగింది.ఈ సందర్భంగా అధ్యక్ష ఉపాధ్యక్షులు మాట్లాడుతూ మంత్రి జూపల్లి కృష్ణారావు యువ నాయకులు అరుణ్ లు బలపరచడంతో వారి సహకారంతో ఎన్నిక కావడం చాలా ఆనందంగా ఉందని యువ నాయకుడు అరుణ్ అన్న బాటలో పయనిస్తూ యువకుల తరపున ఏ సమస్య వచ్చినా వారికి అండగా ఉంటామని యువకులను కాంగ్రెస్ లో తీసుకువచ్చి ప్రభుత్వం చేసిన అభివృద్ధి ని ప్రజల్లోకి తీసుకువచ్చి మండలంలో రేపు రాబోయే స్థానిక ఎలక్షన్స్ లో యువతకు చోటు కల్పించేలా పని చేస్తామని పేర్కొన్నారు.ఈ ఎన్నికకు సహకరించిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు,అరుణ్ కు మండల నాయకులకు,యువకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు.

# కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఇంద్రాల హరీష్.



కోరుట్ల, డిసెంబర్ 05(తెలంగాణ పత్రిక ).తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా జోగన్ పల్లి గ్రామానికి చెందిన ఇంద్రాల హరీష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఇంద్రాల హరీష్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నన్ను పోటీలో ఉంచిన కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లకు ధన్యవాదాలు తెలిపారు. నాకు ఓటు వేసి గెలిపించిన కోరుట్ల మండలంలోని యువతకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో కోరుట్ల మండలంలో కాంగ్రెస్ పార్టీనీ మరింత బలోపేతం చేస్తూ స్థానిక సంస్థల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేయడానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

# గ్రామీణ డాక్ సేవక్ (జీడీఎస్)ఉద్యోగాల ఎంపికలో తెలంగాణ అభ్యర్థులకు న్యాయం చేయాలి, ఎంపీ, రామ సహాయం...



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా డిసెంబర్ 5): పదో తరగతిలోగ్రేడ్పాయింట్లకారణంగా..ఎంపికల్లోఅన్యాయంజరుగుతోందిమాతెలంగాణవారికిదక్కాల్సిపోస్టులు..ఇతరరాష్ట్రాలకు ంవెళుతున్నాయి..పున:పరిశీలనచేయాలనిఢిల్లీలో పోస్టల్ శాఖ కార్యదర్శి కి విన్నవించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి,ఖమ్మం: తెలంగాణలో గ్రామీణ డాక్ సేవక్ (జీడీఎస్) పోస్టల్ శాఖ ఉద్యోగాలకు 95శాత%శీ% తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక అభ్యర్థులనే ఎంపిక చేయాలని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి కోరారు. ఈ మేరకు ఢిల్లీలో పోస్టల్ శాఖ కార్యదర్శి వందిత కౌల్ కు బుధవారం ఢిల్లీలోని పోస్టల్ శాఖ ప్రధాన కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. పదవ తరగతిలో గ్రేడ్ వల్ల జరుగుతున్న నష్టాన్ని వివరించారు. తెలంగాణ (సర్కిల్)లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి.. అనుసరించాల్సిన విధానాలపై పలు సూచనలు చేశారు. స్థానికంగా తెలుగు చదివినవారు అర్హులని, గ్రేడింగ్ విధానం వల్ల తపాలా శాఖ ఎంపికల్లో.. తెలంగాణ వారికి పూర్తిస్థాయిలో న్యాయం జరగడం లేదని తెలిపారు. పదో తరగతిలో గ్రేడింగ్ కాకుండా.. మార్కులు ఇస్తున్న ఇతర రాష్ట్రాల వారికి ఆ పోస్టులు దక్కుతున్నాయని, గత ఎంపికల్లో ఇలానే జరిగిందని వివరించారు. ఇటీవల ప్రకటించిన ఫలితాల్లో.. 747 మంది తెలంగాణేతరులు ఎంపికయ్యారని తెలిపారు. పున: పరిశీలన చేసి.. మా తెలంగాణ రాష్ట్రంలోని అర్హులందరికీ 95శాతం తపాల శాఖలో ఉద్యోగ అవకాశాలు లభించేలా చూడాలని ఈ సందర్భంగా విన్నవించారు.

# పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎం ఎల్ ఎ



జగిత్యాల పట్టణ 43వ వార్డు లో 10లక్షలతో డ్రేయిన్ స్లాబ్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన జగిత్యాలశాసనసభ్యులు డాక్టర్ సంజయ్కుమార్మున్సిపల్చైర్మన్అడువల జ్యోతి లక్ష్మణ్ .ఈకార్యక్రమంలోవైస్చైర్మన్గోలిశ్రీనివాస్,మాజీమున్సిపల్చైర్మన్గిరినాగభూషణం,కమిషనర్చిరంజీవి,స్థానికకౌన్సిలర్ఫిర్దోస్తరున్నం,%ూజు%శరన్,కౌన్సిలర్లు,నాయకులుయూత్నాయకులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ నోరు అదుపులో పెట్టుకో మాలలపై విషం చిమ్మకు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా డిసెంబర్ 5):-మందకృష్ణ నోరు అదుపులో పెట్టుకో మతి భ్రమించి మాట్లాడకు రాష్ట్ర రాజధాని సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్లో మాల సింహగర్జన విజయవంతం కావడం తట్టుకోలేక మతి భ్రమించి మాట్లాడుతున్న మంద కృష్ణ మాలలపై విషం చిమ్ముతే మీ అంత చూస్తాము ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కోకన్వీనర్ పేరం మల్లయ్య హెచ్చరించారు బుధవారం ఆయన పత్రిక విలేకరులతో మాట్లాడుతూ మంద కృష్ణ ఉపయోగించే భాష మాలలను రెచ్చకొట్టే విధంగా మాట్లాడుతున్నారు. మందకృష్ణ 30 సంవత్సరాలుగా వర్గీకరణ ఉద్యమం జరిపిస్తున్నారని అహంకారం పెరిగింది నీ అహంకారం చూసి సంఘస్థాపకులు ఎవరు నీ వెంట లేరు నీ నిజాయితీ ఏమిటో తెలుస్తుంది 30 సంవత్సరాలుగా ఉద్యమం పేరుతో టిడిపి. కాంగ్రెస్. బిజెపి. టిఆర్ఎస్. పార్టీలతో దళిత వ్యతిరేక నాయకులతో ఆటపాటలు పాడి మాలల మీద విషం చెపుతున్నావు దళితుల ఐక్యతను దెబ్బతీస్తున్నారు మోడీ ఉన్నాడు కదా పార్లమెంటులో ఫుల్ మెజార్టీ ఉంది దాదాపు 20 రాష్ట్రాల్లో అధికారం ఉన్న బిజెపి రాజ్యాంగ బద్ధంగా వర్గీకరణ చేయొచ్చు కదా రాజ్యాంగబద్ధంగా వ్యతిరేకరణ చేస్తే మాలలు వ్యతిరేకించరు నిత్యం మాలల మీద విషం కట్టడం బిజెపి ఆర్ఎస్ఎస్ కుట్రల భాగమేనని పేరం మల్లయ్య పేర్కొన్నారు తలారి రాధాకృష్ణ మాట్లాడుతూ మీ స్వార్థ ప్రయోజనాల కోసం మాదిగ జాతి చేస్తున్న ద్రోహం క్షమించడానికి ఆయనపేర్కొన్నారు 58 కులాలు మీ వెంట ఉన్నాయని చెప్పుకుంటున్నావు గత ఎన్నికల్లో మాదిగ ఉపకులమైన బైండ్లకు చెందిన కడియం శ్రీహరి కుమార్తెను కడియం కావ్య కు టికెట్ ఇస్తే ఈమె మాదిగ కాదు అని వ్యతిరేకంగా పనిచేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు కరాటే వేణు గారు మాట్లాడుతూ గడ్డం వివేక్ వెంకటస్వామి పై అనుచిత వాక్యాలు చేయటం సహించేది లేదని మందకృష్ణకు చేతనైతే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో %ాజ% ఉద్యోగాల కోసం ఉద్యమం చెయ్యి మాల మాదిగలంతా వర్గీకరణ కోసం ఉద్యమిస్తుంటే ప్రభుత్వాలు మాత్రం చట్టపరంగా మనకు రావాల్సిన ఉద్యోగాలు రాకుండా చేస్తున్నారు అని వేణు విమర్శించారు ఈ కార్యక్రమంలో జిల్లా యువజన నాయకుడు కొప్పుల ఉపేందర్ మరియు కాశీ మల్ల వెంకటేశ్వర్లు( మున్నా భాయ్ ) పాల్గొన్నారు.

# నేపాల్లో ఉన్న ప్రపంచంలోనే అతిఎత్తైన మౌంట్ ఎవరెస్ట్ శిఖరం అధిరోహించుటకు గాను ఆర్థిక సహాయం అందించండి.



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా డిసెంబర్ 5) : స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖమ్మం జిల్లా , పెనుబల్లి మండలానికి చెందిన బర్మావత్ మోతీకుమార్ మాట్లాడుతూ నేను ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించడానికి నాకు వచ్చిన అవకాశమును సద్వినియోగం చేసుకొనటకు నాకు తగిన ఆర్థిక సహాయం అదించగలరని పత్రికా ముఖంగా కోరారు . ఇప్పటి వరకు ప్రపంచంలో అతి ఎత్తైన దక్షిణ ఆఫ్రికా దేశంలోని " మౌంట్ కిలిమంజారో" మరియు రష్యా ఖడంలోని " మౌంట్ ఎల్ బ్రూజ్, -40 డిగ్రీలు" అను రెండు పర్వతాలు అధిరోహించి యున్నాను . మరలా ఇప్పుడు మన భారత దేశం తరుపున నేపాల్లోగల ప్రపంచంలోనే ఎత్తైన పర్వతాలలో ఒకటి అయిన "మౌంట్ ఎవరెస్ట్" పర్వతాన్ని అధిరోహించడానికి ప్రయత్నాలు చేస్తున్నాను అని అన్నారు . ఇన్ని పర్వతాలు అధిరోహించిన నాకు ఏవిధమైన ఆర్థిక వనరులు కలిగి ఉండి యుండలేదు. మరియు నాకు , నా తల్లి దండ్రులకు నివాసం ఉండుటకు నివాస్థలం కూడాలేదు . మా తల్లిదండ్రులు కూలీనాలీ పనులకు వెళ్ళితేగాని మా కుంటుంబం గడవని పరిస్థితి అని తెలియజేశాడు . కావున నా యందు దయవుంచి సహాయం అందించవలసిందిగా వేడుకున్నాడు . ఫోన్ పే 9346433658

# ఒంటరి వాళ్ళమైతే... రుణమాఫీ వర్తిస్తుందేమో.!



**-దంపతులను విడదీయండి.!**
**- తండ్రి నుంచి కొడుకును దూరం చేయండీ.!**
**- అప్పుడైనా రుణమాఫీ వస్తుందేమో.!?**
**- ఏఓకు వినతిపత్రాన్నిచ్చి. సమావేశం బహిష్కరించిన రైతులు**

నంగునూరు, డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక):ధనిక రైతులకు, ఉద్యోగస్తుల కుటుంబాలకు రుణమాఫీ వర్తించింది.. కానీ అహర్నిశలు శ్రమించి భూమిని సేద్యపరుస్తూ పంటలు పండించే అసలైన రైతులకు రుణమాఫీ ఎందుకు కాలేదంటూ రైతు వేదిక వద్ద రైతులు నిరసన వ్యక్తం చేశారు. భార్యా భర్తలకు విడాకులు ఇప్పించండి... తండ్రి కొడుకులని దూరం చేసి కొడుకులను ఎవరికైనా దత్తత ఇచ్చి తండ్రులను ఒంటరి వాళ్ళుగా చేయండి... కనీసం అప్పుడైనా మాకు పంట రుణ మాఫీ వర్తిస్తుందేమో అంటూ.... సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం వెంకటాపూర్ గ్రామ రైతులు వ్యవసాయ అధికారుల ముందు తమ అక్కసును వెళ్ళబోసుకున్నారు. ప్రపంచ నేల ఆరోగ్య దినం సందర్భంగా గురువారం రైతు వేదిక వద్ద మట్టి పరీక్షలపై రైతులకు అవగాహన కల్పించారు. పంట రుణమాఫీ కాకపోవడంతో ఆగ్రహించిన రైతులు వ్యవసాయ అధికారుల ఎదుట తమ నిరసన వ్యక్తం చేశారు.అధికారులు సర్వే చేసి ప్రభుత్వానికి తప్పుడు నివేదిక ఇవ్వడంతో అసలైన రైతులకు రుణమాఫీ కాలేదని వాపోయారు. అసలైన రైతులకు రుణమాఫీ చేయకుండా ధనవంతులైన రైతులకు, ఉద్యోగస్తుల కుటుంబాలకు రుణమాఫీ చేశారని రైతులు ఏఓ గీతను నిలదీశారు. అసలైన రైతులకు రుణమాఫీ కాలేదని రైతులు నిరసనకు దిగి వినతి పత్రం సమర్పించారు. తాము ఒంటరి వాళ్ళమైతే రుణమాఫీ వర్తిస్తుందేమో అని వినతి పత్రంలో పేర్కొన్నారు. సమావేశాన్ని బహిష్కరించి రైతులు వెళ్ళిపోయారు.

# 5 శాతం ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్లను ఎస్సీ జనాభా దామాషా ప్రకారం వర్గీకరించాలి..

నిజామాబాద్ జిల్లా (తెలంగాణ పత్రిక) డిసెంబర్ డిసెంబర్ 05. 15 శాతం ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్లను ఎస్సీ జనాభా దామాషా ప్రకారం వర్గీకరించాలి.మాదిగ జాగృతి సంఘం (ఎం జె ఎస్).రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు, నిజామాబాద్ జిల్లా కన్వీనర్ తెడ్డు నాగేశ్వరరావు 15 శాతం ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్లను ఎస్సీ జనాభా దామాషా ప్రకారం వర్గీకరించాలని మాదిగ జాగృతి సంఘం (ఎం జె ఎస్) నిజామాబాద్ జిల్లా కన్వీనర్ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.ఈ మేరకు గురువారం నగరంలోని ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయా రాష్ట్రాలలో ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించుకోవచ్చని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో కూడా 15% ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించాలని, మాదిగ జాగృతి సంఘం ద్వారా కమీషన్ కు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో గల ఎస్సీ జనాభాలో 70% ఉన్న మాదిగ జనాభా కు 10 శాతం రిజర్వేషన్లు కేటాయించాలి.30% లోపు ఉన్న మాలలకు 4% రిజర్వేషన్లు కేటాయించాలని,1% లోపు ఉన్న ఎస్సీ ఉపకులాలకు ఒక శాతం రిజర్వేషన్లను కేటాయించాలని



సూచించారు.దీనివలన ఇప్పటివరకూ ఈ రిజర్వేషన్ల ఫలాలను తగు రీతిలో అనుభవించని కులాలకు,జనాభా ప్రాతిపదికన సూచించిన విధంగా వర్గీకరించి రిజర్వేషన్లు కేటాయించడం ద్వారా భారత రాజ్యాంగ మూల సూత్రమైన సామాజిక న్యాయాన్ని అమలు చేసినట్లు అవుతుంది ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కమిటప్రతినిధులుసంతోష్,బాగేంద్ర.రమేష్.సాయినాథ్.రాజు.వినోద్ .సురేష్.గంగాధర్.రవి.కిరణ్. తదితరులు పాల్గొన్నారు.

# సత్వర న్యాయం కోసం పోలీస్ నెంబర్..

**-నేటి నుంచి పోలీస్ స్టేషన్ ల బయట డిస్ప్లే...**
**-అవినీతిని నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి:ఇన్ చార్జి సీపీ సింధుశర్మ..**

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 05ఫిర్యాదుదారులకు పోలీస్ స్టేషన్ లలో సత్వర న్యాయం జరగకపోతే ఫిర్యాదు చేసేందుకు ఉమ్మడి జిల్లాలోని పోలీస్ స్టేషన్ ల బయట బోర్డులపై ప్రత్యేక నంబర్ ఏర్పాటు చేయనున్నట్లు ఇన్ చార్జి సీపీ.సింధుశర్మ తెలిపారు.ప్రత్యేకంగా ఏర్పాటు చేయనున్న నంబర్ కు వాట్సాప్ లేదా డయల్ చేసి ఫిర్యాదు చేయొచ్చని తెలిపారు.అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా గురువారం నిర్వహించిన ర్యాలీని జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తా వద్ద ఇన్ చార్జి సీపీ జెండా ఊపి ప్రారంభించారు. ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ టోల్ ఫ్రీ



నంబర్ 1064కుసమాచారంఅందించాలనిసూచించారు.అవినీతిని నిర్మూలించేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రైవేట్, ప్రభుత్వ రంగాలు అనే తేడా లేకుండా ప్రతి ఒక్క రంగంలో అంతర్గత నిఘా అవసరమని సింధుశర్మ అన్నారు.పోలీసు సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ

జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 4( తెలంగాణ ప్రతిక): రాయికల్ పట్టణానికి చెందిన బోడుగం జలపతి రెడ్డి గుండెపోటుతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కరీంనగర్ పట్టభద్రులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గురువారం పరామర్శించారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపి అంతక్రియలు పాల్గొన్నారు.వీరి వెంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపి రాజిరెడ్డి,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొయ్యేడి మహిపాల్, మాజీ సర్పంచ్ డాక్టర్ తురగ రాజారెడ్డి,నాయకులు బాపురపునర్సయ్య,ఎద్దండిభూమరెడ్డి,దివాకర్రెడ్డి,షకీర్,మున్ను,కడకుంట్ల నరేష్,ఇంతియాజ్,తలారి రాజేష్,చింతలపల్లిగంగారెడ్డి,గుండేటి ఆనందం,మసూద్,అశోక్,నాగరాజు,రాజీవ్,శివ,రాజేష్,సంతోష్,హరీ



ష్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధే నా ఎజెండా

**-ఈ నెల 8వ తేదిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం**
**-మడికొండలోని సత్యసాయి కన్వెన్షన్ లో మధ్యాహ్నం 2:30 గం.లకు**
**-గ్రామాల వారీగా ముఖ్య నాయకులు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి**
**-త్వరలో నియోజకవర్గానికి సీఎం రేవంత్ రెడ్డి**
**-వారి చేతుల మీదుగా అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన**
**-పసలేని ప్రతిపక్షాల విమర్శలు తిప్పికొట్టాలి**
**-ఎమ్మెల్యే కడియం శ్రీహరి**





హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 5 (తెలంగాణ పత్రిక ) స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధే తన ఎజెండా అని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఘనపూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 8వ తేదిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని మడికొండలోని సత్యసాయి కన్వెన్షన్ లో మధ్యాహ్నం 2:30 గం. లకు నిర్వహించబోతున్నట్లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెల్లడించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రభుత్వం సాధించిన విజయాలను గ్రామ గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ప్రతిపక్షాల పసలేని విమర్శలను, అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని కోరారు. కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టం చేసుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. అనంతరం ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ, గ్రంథాలయ కమిటీ, ఆలయ కమిటీ చైర్మన్ లను, యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన అధ్యక్షులను, కార్యదర్శులను సన్మానించుకోబోతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామం నుంచి 10 నుండి 25 మంది ముఖ్య నాయకులు తప్పనిసరిగా హాజరై ప్రజా పాలన - ప్రజా విజయోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి మంజూరైనన్ని నిధులు రాష్ట్రంలో ఏ నియోజకవర్గనికి మంజూరు కాలేదని స్పష్టం చేశారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసుకోబోతున్నామని, అనంతరం భారీ బహిరంగ సభను నిర్వహించుకోబోతున్నమని తెలిపారు. అనంతరం యువజన కాంగ్రెస్లో ఎన్నికల్లో ఘన విజయం సాధించిన జిల్లా అధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి, మండల అధ్యక్షులు మండల వైస్ ప్రసిడెంట్లు, మండల ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఘనంగా సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నికల్లో విజయం సాధించిన యువ నాయకత్వం కాంగ్రెస్ పార్టీబలో పేతనికి మరింత కృషి చేయాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులను ప్రోత్సహించాలి...

హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 5(తెలంగాణ పత్రిక)ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని హసన్పర్తి మండలంలో లోని పీ ఎం జిల్లా పరిషత్ హైస్కూల్ హసన్పర్తి నందు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమాదేవి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల ఎంఈఓ ఈసరి రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అందించే ఉపకరణాల పంపిణీ , రవాణా బత్యం ఎస్కార్ట్ అలవెన్స్ లను సక్రమంగా ఉపయోగించుకోవాలని అన్నారు. జిల్లా కో-ఆర్డినేషన్ మెంబర్ బిల్ల మహేందర్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలను వివక్షతో చూడకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పుల్ల సంపత్ వాసుదేవ రెడ్డి, రాములు, వీరస్వామి, మమత మరియు సిఆర్పిలు రమేష్, నాగరాజు, రజని,



రాజకుమార్ కంప్యూటర్ ఆపరేటర్ అనిల్, భార్గవి, శ్రవణ్ మరియు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేదలకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించాలి

హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 5(తెలంగాణ పత్రిక)ధర్మ సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు మంద రమేష్ మాట్లాడుతూ విద్య, వైద్యం, ఉపాధి, ఇల్లు, భూమి, జెఏసి ఆధ్వర్యంలో పేద, మధ్య తరగతి వర్గాలైన బిసి ఎస్సీ ఎస్టీ ఈబిసి ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు సాధన కై చేపడుతున్నా 4వ రోజు రిలే నిరాహార దీక్షలు బీజేపీ జిల్లా నాయకులు తండా అశోక్ అడ్వకేట్ అనిల్ కుమార్ మరియు జిల్లా యోగ గురు పోషలా శ్రీనివాస్ ప్రారంభించి మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో డి ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు సలీం పాషా ప్రధాన కార్యదర్శి బరిగల బాబు, కోశాధికారి కొట్టే యేసేబు, కార్యదర్శి కొగిలా రూప, మండల అధ్యక్షులు ఎల్లా స్వామి, దళపతి ప్రసాద్, బొంకురి రాజు, మధు,



జయపాల్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలను అందించాలి





**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**

హనుమకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 5(తెలంగాణ పత్రిక)ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కమలాపూర్ లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ముప్పై పడకల ఆసుపత్రిలో ఔట్ పేషంట్ విభాగాన్ని పరిశీలించారు. ప్రతి రోజు వైద్య సేవల కోసం ఎంతమంది వస్తున్నారు, ఆసుపత్రి కి సంబంధించిన వాహనాలు ఎన్ని ఉన్నాయి, ఎలా పనిచేస్తున్నాయి, వాటి పరిస్థితి ఏంటి, ఆసుపత్రి లో తాగునీటి పరిస్థితి, ఎక్కడి నుండి వస్తుందనే వివరాలతో పాటు ప్రసూతి సేవల విభాగాలను పరిశీలించిన కలెక్టర్, ఆస్పత్రికి సంబంధించిన విషయాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్ థియేటర్, మందుల విభాగాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. ఆసుపత్రి లో సాధారణ ప్రసవాలు అయ్యేట్టు చూడాలన్నారు. ఆస్పత్రికి వచ్చిన వృద్ధురాలని ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య, డిఆర్డీఓ పి.డి. శ్రీనివాస్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ నరేష్, వైద్య సిబ్బంది ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారి హనుమకొండ వారిచే జారీ చేయనైనది.

# కాంగ్రెస్ గ్యారంటీల గారడీలో, ఆరు అబద్దాలు - అరవై ఆరు మోసాలు

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, డిసెంబర్, 05)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కాంగ్రెస్ గ్యారంటీల గారడీలో, " ఆరు అబద్దాలు - అరవై ఆరు మోసాలు అని తెలంగాణ ప్రజలకి తెలియజేయాలనే నేపథ్యంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర శాఖ విడుదల చేసిన చార్జి షిట్ ను ఈరోజు బోయినిపల్లి మండల శాఖ అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగినది, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు 6 గ్యారంటీలలో 66 మోసాలు చేసి, సంవత్సరం అయిన సందర్భంగా సంబరాలు చేసుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వనికి సిగ్గుచేటని, మహిళలకు 2500 రూపాయలు, కళ్యాణ లక్ష్మి కింద లక్ష రూపాయలు మరియు తులం బంగారం, రైతులకు 15000 రూపాయలు రైతు భరోసా, కౌలు రైతులకు 15000 రైతు భరోసా, రైతు కూలీలకు 12 వేల రూపాయలు, ప్రజలకు 4000 వృద్ధాప్య పింఛన్, రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ, రేషన్ కార్డులు, చదువుకున్న యువతకు ఉద్యోగాలు, ఉద్యోగం లేని వారికి నిరుద్యోగ భృతి, ఇస్తానని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ రాష్ట్ర శాఖ విడుదల చేసిన చార్జిషీట్ బోయినిపల్లి మండల కేంద్రంలో గుడి రవీందర్ రెడ్డి విడుదల చేయడం జరిగినది, ఈ



కార్యక్రమంలో బిజెపి చొప్పదండి నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ ఉదారి నరసింహ చారి, మండల ప్రధాన కార్యదర్శి ఎడపల్లి పరశు రాములు, దళిత మోర్చా మండల అధ్యక్షులు సుంకపాక ప్రభు, బిజెపి కిసాన్ మోర్చా మాజీ మండల అధ్యక్షులు జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి బీజేపీ మండల ఉపాధ్యక్షులు మారం ఉపేందర్, ఓబీసీ మోర్చా మాజీ మండల అధ్యక్షులు సారంపల్లి రాజు,బీజేపీ నాయకులు గంగిపెల్లి స్వామికుమార్ కళ్యాణ%శీ% అనిల్, తుమ్మన పల్లి కిరణ్,,సవనపెల్లి అనిల్, తదితరులు పాల్గొన్నారు

# సారంగపూర్లో ప్రపంచ నేల దినోత్సవాన్ని పురస్కరించుకొని భూసారం ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం

సారంగాపూర్ మండల(తెలంగాణా దినపత్రిక) డిసెంబర్ 5 ప్రపంచ నేల దినోత్సవాన్ని పురస్కరించుకొని భూసారం ( నేల) ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం రైతు వేదిక, సారంగాపూర్ నందు గురువారం (05-12-2024) ఉదయం 10:00 గంటలకు నిర్వహించడం జరిగింది.మండల వ్యవసాయ అధికారి ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ వరి కొయ్యలే రైతులకు ఉరితాళ్లుగా మారుతున్నాయి. వరి కొయ్యలను కాల్చవద్దని వ్యవసాయాధికారులు చెబుతున్నప్పటికీ రైతులు పట్టించుకోవడంలేదు. వరి కొయ్యలను కాల్చితే భూసారం తగ్గడంతో పాటు పంట దిగుబడి కూడా గణనీయంగా తగ్గే ప్రమాదం ఉంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రదీప్ రెడ్డి ఏ.ఈ.ఓ ఆంజనేయులు,వెంకటేష్ సారంగాపూర్ రైతులు ఇట్టి శిక్షణా కార్యక్రమానికి హాజరు అయ్యి విజయవంతం చేశారు.





# జిజిహెచ్ లోని ఏఆర్టి సెంటర్లో రోగులకు సమాచారం అందించే పోస్టర్లను విడుదల చేసిన:సూపరింటెండెంట్ ప్రతిమరాజ్..

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 05ప్రజాపాలన వారోత్సవాలలో భాగంగా గురువారం నిజామాబాద్ జిజిహెచ్ లోని ఎఆర్టి సెంటర్లో రోగులకు సమాచారం అందించే పోస్టర్లను సూపర్టెండెంట్ డాక్టర్: ప్రతిమారాజ్ విడుదల చేశారు. ముఖ్యంగా ఏఆర్టీ సెంటర్ కి వచ్చే రోగులకు సంబంధించిన విషయాలు పలు సూచనలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఈ పోస్టర్ సూచిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్:దేవి అడిషనల్ డిఎం అండ్ హెచ్ఎం డాక్టర్:శ్రీనివాస్,డాక్టర్: సంతోష్,డాక్టర్:ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.






# రైతుల బోనస్ సైతం స్వాహా

మొదటి పేజీ తరువాయి

**అశ్వారావుపేట ఆర్సి డిసెంబర్ 5 తెలంగాణ పత్రిక:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం లోని దమ్మపేట పట్టణ పరిధిలోని ఉన్న తెలంగాణ గిరిజన ప్రాథమిక సహకార మార్కెటింగ్ సంఘం లోని అనేక అక్రమాలకు నిలయంగా మారింది జిసిసి పరిధిలోని ఆరు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిత్యం ధాన్యాన్ని ప్రభుత్వం నిబంధనలను కూడిన వాహనాల ద్వారా తరలిస్తూనే ఉన్నారు ఇటువంటి ప్రక్రియ ఓ బకాసురుడు చేతిలో ఉండటం ఆరు కేంద్రాలలో (ఎంట్రీ డేటా) రైతుల యొక్క ఈ వివరాలు పూర్తిస్థాయిలో తమ కను సైగల్లో నడిపిస్తున్నారు. లక్షల రూపాయల డేటా తమ వద్ద ఉండటంతో ఏ కేంద్రంలోని ధాన్యం లోడు ఎప్పుడు ఎక్కడకు పంపియాలో ధాన్యాన్ని ఎట్టాగా సేకరించాలో పూర్తిస్థాయిలో బకాసురుడు ఆరు తేరి ఉన్నట్లు తెలుస్తుంది నిజానికి అగ్రికల్చరల్ ఏ ఈ ఓ రైతులు వద్ద ధాన్యం (డేటా ఎంట్రీ) నమోదు కార్యక్రమం జరగకపోవడంతో అటువంటి రైతులందరూ జిసిసి సంస్థలోనే ప్రైవేటు వ్యక్తి( అధికారి కానీ అధికారి) సంప్రదింపులు జరపడంతో అప్పుడే మొదలవుతుంది వారి కమిషన్ దందాలు నిజానికి మిల్లర్లతో కుంభకై బోనస్ డబ్బులను సైతం దర్జాగా ఎవరో అనాముకుల రైతులు ఎకౌంట్లోకి మళ్లించడంలో కీలకపాత్ర వహిస్తున్నారు అంతేకాకుండా వివిధ ప్రాంతాలలో ఉన్న రైస్ మిల్లర్ల తో ఒప్పందాన్ని కింటా కి 40 రూపాయల నుండి 50 రూపాయల వరకు ఒప్పందాన్ని కుదుర్చుకొని ఆయా మిల్లర్లకు ధాన్యాన్ని తరలించడంలో తనకెవరు సాటి లేరని నిరూపించుకుంటున్నారు నిజానికి తెలంగాణ రాష్ట్రం ధాన్యాన్ని కొనుగోలు చేసే సమయంలో అధికారులు నిర్లక్ష్యం చూపించవద్దని పై స్థాయి అధికారులు పదేపదే చెప్పడంతో అటువంటి వ్యాఖ్యలు ఇటువంటి వారికి కనక వర్షాన్ని కురిపిస్తున్నాయి రైతులు తమ పంట పొలాన్ని అగ్రికల్చర్ ఏ ఈ ఓ వద్ద నమోదు కార్యక్రమం కొంచెం ఆలస్యం అయితే ఇక వారికి పండగే పండగ ఇదంతా ఒక ఎత్తు అయితే మరో కోణం మనం పరిశీలన చేస్తే కోట్ల రూపాయల రైతుల ధనం అంతా వివరాలు బకాసురుడు ఒక్కడే డేటా ఎంట్రీ చేస్తూ ఆన్లైన్ పేమెంట్లు కొట్టించడం కోసమెరుపు నిజానికి దమ్మపేట జిసిసి కేంద్రంలోని దమ్మపేట మల్కారం జగ్గారం గడుగులపల్లి గణేష్ పాడు ముద్దుల గూడెం వంటి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు డేటా అంతా ఆన్లైన్లో పేమెంట్లు చేసే వ్యక్తి ఒక్క బకాసురుడే ఇది అంతా జిసిసి మేనేజర్ కి తెలిసినప్పటికీ తమకు ఏమీ తెలియనట్లుగా వ్యవహరించడం అందర్నీ ఆశ్చర్యకరాన్ని గురిచేస్తుంది

నిజానికి గుట్టు చప్పుడు కాకుండా దళారి వ్యవస్థగా ఏర్పాటు చేసి అమాయకు రైతుల పంట( ధాన్యాన్ని నమోదు కార్యక్రమం జరిగిన పంట) కొనుగోలు చేసి 1300 రూపాయలకే కింటా ధాన్యాన్ని బేరసారాలు చేసి కింటా ధాన్యాన్ని 2320 రూపాయల ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రంలో సేకరించినట్లు జిసిసి పరిధిలో ఉన్న ఆరు కేంద్రాల్లో ఏదో ఒక కేంద్రం నుండి ట్రక్ సీటు రాపించి అటువంటి ధాన్యాన్ని మిల్లర్లకు సరఫరా చేయడంలో స్టువర్టుపురం గ్రామస్తులు సైతం సరిపోరని తెలుస్తుంది ఇటువంటి జిసిసి సెంటర్ పై సిబిఐ విచారణ జరిపిస్తే రైతుల సొమ్మును కాజేస్తున్న బకాసురుడు



అక్రమ ఆస్తులు బయటపడే అవకాశం ఉందని కోట్ల రూపాయలను కూడగట్టుకున్న బకాసురులను వెంటనే ఆయా కేంద్రాల చుట్టుపక్కల లేకుండా చర్యలు తీసుకునే విధంగా ఐటీడీఏ పీవో చర్యలు తీసుకోవాలని అలాగే కేవలం డేటా ఎంట్రీ చేసే ప్రక్రియను ఇటువంటి వారికి ఇవ్వటం సరికాదని రైతు సంఘాల నాయకులు అధికారులను వేడుకుంటున్నారు

### పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన

# టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్



హైదరాబాదు డిసెంబర్ 5 తెలంగాణ పత్రిక, ,ప్రజా స్వామ్య బద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనను పూర్తి చేసుకుందిలి ఏడాది పాలనలో ఇచ్చిన హామీలను నెరవేర్చాంలి అర్హులకు ఇళ్లు అందడమే ఇందిరమ్మ ఇళ్ల లక్ష్యంలి పార్టీ ఫిరాయింపులకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకంలి గతంలో బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ నేతల్ని బెదిరింపులకు గురి చేసి పార్టీ ఫిరాయింపులకు పాల్పడింది.. కొంతమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ తో టచ్ లో ఉన్నారు కొంతమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం కౌశిక్ - హరీష్ రావు వివాదం పై : చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటామంటే ఉపేక్షించేది లేదు చట్టం ఎవరికి చుట్టం కాదులి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తామంటే చట్టం తన పని తాను చేసుకుంటుపోతుంది ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది కౌశిక్ రెడ్డి వాడిన భాష ఏ విధంగా ఉందో మీడియాలో చూశారు

# ఓపెన్ జిమ్ కు మరమ్మత్తులు చేయించండి

జగిత్యాల పట్టణం డిసెంబర్ 5( తెలంగాణ పత్రిక): వాకర్స్ సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం జగిత్యాల మినిస్టేడియంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ మరమ్మత్తులకు నోచుకోక మూలనపడే పరిస్థితులు నెలకొన్నాయి. గత ప్రభుత్వ హయాంలో మునిసిపల్ ఆధ్వర్యంలో మినీ స్టేడియంతోపాటు పట్టణ పరిధిలో ఈ ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేశారు. మినీ స్టేడియంలో నెలకొల్పిన ఈ జిమ్ సద్వినియోగాన్ని గుర్తించిన మునిసిపల్ పాలకవర్గం మహిళల కోసమంటూ మరో ఓపెన్ జిమ్ ను ఏర్పాటు చేసింది. ఇలా అక్కడ ఏర్పాటైన రెండు జిమ్ లతో ఎందరో వాకర్స్ తమ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకొంటుండగా ఇటీవలి కాలంలో అక్కడి జిమ్ పరికరాలు ఒక్కొక్కటిగా విరిగిపోతు వినియోగానికి దూరమవుతున్నాయిని వాకర్స్ అంటున్నారు. అట్టహసంగా పట్టణ పరిధిలో ఎన్నో ఓపెన్ జిమ్ లను మునిసిపల్ పాలక వర్గం ఏర్పాటు చేయించినా వీటి మరమ్మత్తుల నిర్వహణ కు ఒక విభాగాన్ని ఏర్పాటు చేయకపోవడంతో ఒక మంచి ఆలోచనతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ల లక్ష్యం నీరుగారిపోతూ ప్రజా ధనం దుర్వినియోగం అయ్యే అవకాశాలున్నాయని విద్యావంతులైన వాకర్స్ అంటున్నారు. ఓపెన్ జిమ్ లోని పరికరాలు పూర్తి స్థాయిలో చెడిపోకముందే మునిసిపల్ పాలక వర్గం, అధికారులు మరమ్మత్తులు



చేయించి ఓపెన్ జిమ్ లను ప్రజలకు అందుబాటులో ఉంచాలని మినిస్టేడియంలోని వాకర్స్ కోరుతున్నారు.

### సమాజంలో మార్పు కోసమే

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నా

### మాజీ డీఎస్పి ఎమ్మెల్సీ అభ్యర్థి మధనం గంగాధర్



జగిత్యాల పట్టణం డిసెంబర్05( తెలంగాణ పత్రిక) జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్ కే ఎన్ ఆర్ఆర్ట్స్ అండ్ సైన్స్‌కాలేజ్ గ్రౌండ్ లో గురువారం మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ వారితో కలిసి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మాదనం గంగాధర్ డి.ఎస్.పి (విఆర్ఎస్) కరీంనగర్–నిజామాబాద్–ఆదలాబాద్ – మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎం.ఎల్.సి అభ్యర్థి ఎస్ కె ఎన్ ఆర్ కాలేజ్ గ్రౌండ్ లో మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ వారితో కలిసి పట్టభద్రులతో సమన్వయం చేసుకుననీ తమ స్వభావం గురించి తెలియపరుస్తూ, సమాజంలో, వ్యవస్థలో మార్పు కొరదలచి ఉన్నతమైన డి.ఎస్.పి స్థానంలో ఉన్నప్పటికీ, ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో ఉన్నటువంటి భిన్నమైన పరిస్థితి ఓటరు అనుసరిస్తున్న భిన్నమైన సాంప్రదాయ రీతికి భిన్నంగా తానొక వ్యక్తిగా విశ్వసించి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి చట్ట సభకు పంపాలని ఆశీర్వాదం కోరారు.

ఇట్టి సమావేశంలో,ఎర్ర నర్సయ్య న్యాయవాది, నామ్ శంకర్,పురాణం సురేష్,కల్లెం శ్రీనివాస్,రాజేందర్,అశోక్,నరేష్,కృష్ణ,రాజు చాలా మంది గ్రాడ్యుయేట్స్ పాల్గొన్నారు.

### తనయుడు మోక్షజ్ఞతో ఆదిత్య 369 సీక్వెల్

# ఆదిత్య 999 మ్యాక్స్

### అనౌన్స్ చేసిన నందమూరి బాలకృష్ణ

లెజెండరీ యాక్టర్ నందమూరి బాలకృష్ణ పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్, కమాండింగ్ స్క్రీన్ ప్రెజెన్స్‌కు చిరునామా. సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వం వహించిన 1991 సైన్స్ ఫిక్షన్ 'ఆదిత్య 369' %చీదీఖ% ఐకానిక్ చిత్రాలలో ఒకటి. శ్రీ కృష్ణ దేవరాయలుగా బాలకృష్ణ పాత్ర ప్రేక్షకులపై చెరగని ముద్ర వేసింది. ఈ చిత్రం ఎవర్ గ్రీన్ క్లాసిక్. ఒక ఎక్సయిటింగ్ డెవలప్మెంట్ లో డిసెంబర్ 6, 2024న ప్రసారం కానున్న అన్‌స్టాపబుల్ విత్ %చీదీఖ% (సీజన్ 4) ఆరవ ఎపిసోడ్ సందర్భంగా బాలకృష్ణ ఆదిత్య 369కి సీక్వెల్‌ను అనౌన్స్ చేశారు. ఆదిత్య 999 మ్యాక్స్ పేరుతో ఈ సీక్వెల్ అఫీషియల్ గా వర్క్ లో వుంది, ఈ మోస్ట్ అవైటెడ్ టైమ్–ట్రావెల్ సాగాలో నెక్స్ట్ చాప్టర్ కోసం అభిమానుల్లో ఎక్సయిట్మెంట్ ని క్రియేట్ చేసింది.ఆదిత్య 999 మ్యాక్స్‌లో బాలకృష్ణ తనయుడు నందమూరి మోక్షజ్ఞ లీడ్ రోల్ లో నటించనున్నారు. బాలకృష్ణ స్క్రిప్ట్‌లో నిమగ్నమై ఉన్నారు. సీక్వెల్ మోడరన్ సినిమాటిక్ ఎలిమెంట్స్ ని యాడ్ చేస్తూ లెగసీని ముందుకు తీసుకెళుతోంది. అన్‌స్టాపబుల్ విత్ NBK అప్ కమింగ్ ఎపిసోడ్‌లో బాలకృష్ణ తన ఆదిత్య 369 అవతార్‌లో కనిపిస్తారు, సీక్వెల్ గురించి మరిన్ని వివరాలను వెల్లడించడంతో పాటు ఆదిత్య 999 మ్యాక్స్ మేకింగ్ సంబంధించిన ప్రత్యేక గ్లింప్స్ అందిస్తుంది. డిసెంబర్ 6, 2024న ఎపిసోడ్ ఆహాలో ప్రసారం అవుతోంది, బాలకృష్ణ, అతిథులునవీన్ పోలిశెట్టి, శ్రీలీలతో కాండిడ్ మూమెంట్స్ ని ప్రామిస్ చేస్తుంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఆదిత్య 999 మ్యాక్స్' లోని అన్ని ఇన్ సైడ్ డీటెయిల్స్ కోసం ఈ ఎక్సయిటింగ్ ఎపిసోడ్‌ని మిస్ అవ్వకండి.



# "రాజా సాబ్", "హరి హర వీరమల్లు"తో ప్రేక్షకులకు మరింత దగ్గరవుతా – 'ఆస్క్ నిధి' ఛాట్ లో హీరోయిన్ నిధి అగర్వాల్

రెబెల్ స్టార్ ప్రభాస్‌తో రాజా సాబ్, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సరసన హరి హర వీరమల్లు వంటి ప్రెస్టీజియస్ మూవీస్ లో నటిస్తోంది బ్యూటిఫుల్ హీరోయిన్ నిధి అగర్వాల్. ఈ నేపథ్యంలో ఆమె ఆస్క్ నిధి పేరుతో ఛాట్ చేసింది. పర్సనల్, కెరీర్ విషయాలపై నెటిజన్స్ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చింది. మూవీ లవర్స్, అభిమానులు నిధి అగర్వాల్ కు ప్రశ్నలు పంపించేందుకు ఆసక్తి చూపించారు. ప్రభాస్ తో కలిసి నటిస్తున్న రాజా సాబ్ సినిమా సెట్ లో ఎంతో సరదాగా పనిచేశామని, ఈ మూవీ టీమ్ లో ఎంతో డెడికేషన్ ఉందని నిధి అగర్వాల్ తెలిపింది. పవన్ కల్యాణ్ తో రీసెంట్ గ్గా ఓ సెల్ఫీ తీసుకున్నానని, త్వరలోనే ఆ సెల్ఫీ పోస్ట్ చేస్తానని నిధి ఓ ప్రశ్నకు సమాధానం ఇచ్చింది. తనకు తెలుగు బాగా మాట్లాడటం వచ్చు అని, కేవలం అందరికీ నమస్కారం అనే బ్యాచ్ కాదని ఫన్నీగా ఆన్సర్ చెప్పింది. పీఆర్ మెయింటేన్ చేయడం తనకు కష్టమైన పనిగా అనిపిస్తుందని పేర్కొంది. నెక్ట్ ఇయర్ తన రెండు మూవీస్ రాజా సాబ్, హరి హర వీరమల్లు రిలీజ్ అవుతాయని, ఆ రెండు చిత్రాలతో నాయికగా ప్రేక్షకులకు మరింత చేరువవుతానని ఆశాభావం వ్యక్తం చేసింది నిధి అగర్వాల్. ఈ రెండు చిత్రాలతో పాటు మరో సర్ ప్రైజింగ్ మూవీ కూడా ఉందని తెలిపింది.



Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# పేరుకే ప్రజా పాలన....
# నడిచేదంతా కార్పొరేట్ పాలన

### -జిల్లా అధ్యక్షులు అక్కెనపెల్లి కరుణాకర్



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, డిసెంబర్, 05)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుండి జిల్లా కలెక్టరేట్ వరకు దాదాపుగా 5 కిలోమీటర్లు పాదయాత్ర చేయడం జరిగింది. నిన్నటి రోజున ప్రజా పాలనలో 365 రోజులు సంవత్సరం గడిచిందని సంబరాలు చేసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి, మేము గత ఎనిమిది నెలల నుండి సర్పంచులకు రావలసిన పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ఉద్యమం చేస్తున్నప్పటికీ, మేము వచ్చి 100 రోజులు కూడా కాలేదు కొత్త సంసారం ఇప్పుడే మా ప్రభుత్వాన్ని బదనం చేస్తూరని మాట్లాడిన ముఖ్యమంత్రి మీ లెక్క ప్రకారమే నిన్నటికి సంవత్సరం గడిచింది. కదా ఈ తెలంగాణ రాష్ట్రంలో సర్పంచుల యొక్క బాధలు మీరు ఎందుకు పట్టించుకుంటలేరు అని మేము ప్రశ్నిస్తున్నాం. సర్పంచుల పెండింగ్ బిల్లులు అడుగుతే రాష్ట్రం దివాలా తీసింది అని మాట్లాడుతున్న ముఖ్యమంత్రి మరి మీరు చెప్పిన లెక్క ప్రకారం ఏడాది కాలంలో 60 వేల కోట్ల రూపాయలు ఈ సంవత్సర కాలంలో కిస్తీల రూపంలో మిత్తి కట్టడానికే అయినాయని చెప్పినారు. ఇప్పటివరకు 85బీవేల కోట్ల రూపాయల అప్పులు తీసుకొచ్చి ఈ రాష్ట్రాన్ని నడిపిస్తున్నారు, అని మాట్లాడుతున్నారు. అయ్యా ముఖ్యమంత్రి ఈ రాష్ట్రంలో రాష్ట్ర అప్పులు కట్టడానికి మీ దగ్గర డబ్బులు ఉన్నాయి, రాష్ట్రన్ని ముందుకు తీసుకు వెళ్లడానికి వేలకోట్ల రూపాలు అప్పులు చేయడానికి మీ దగ్గర డబ్బులు ఉన్నాయి, కానీ ఒక సర్పంచ్ లకు రావలసిన డబ్బులు ఇవ్వడానికి మాత్రం రాష్ట్రం అప్పుల పాలయింది మా దగ్గర డబ్బులు లేవని చెప్పి సర్పంచులను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తురు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి, సర్పంచ్లకు వెంటనే బిల్లులు ఇయ్యాలని మాట్లాడి అధికారంలోకి వచ్చిన తర్వాత సర్పంచ్ల యొక్క పెండింగ్ బిల్లులపై మాట్లాడకపోవడం కక్ష సాధించే చర్యగా మేము భావిస్తున్నాం. ఈ రాష్ట్రంలో ప్రజా మద్దతు మీకు కూడగట్టుకుంటాం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పుడు మీరిచ్చిన హామీలు నమ్మి ప్రజలు మిమ్మల్ని అధికారంలోకి తీసుకువస్తే తీరా గద్దెనెక్కినాక మీరు ప్రజా పాలనలో ప్రజలను ఏమాత్రం కూడా పట్టించుకోవడం లేదు, ఇప్పటికే మీరిచ్చిన 6 గ్యారంటీలలో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదు, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు 2500 రూపాయలు ఇవ్వలేదు, రైతు భరోసా కింద రైతు భరోసా లేదు, వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు ఆర్థిక సాయం కూడా చేయలేదు, గృహ జ్యోతి కింద అమలైనటువంటి మీ పథకం పూర్తిస్థాయిలో అమలు కాలేదు, ఇందిరమ్మ ఇండ్ల ఊసే లేదు, తెలంగాణ ఉద్యమకారుల కు 250 చదరపు గజాలు ఇస్తానని చెప్పి తెలంగాణ ఉద్యమకారులను అవమాన పరుస్తున్నారు, యువ వికాసం పథకాన్ని పూర్తిస్థాయిలో మర్చిపోయారు, చేయూత పథకం కింద డబల్ పింఛన్ ఇస్తా అని చెప్పేసి ఈ రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టి అబద్ధపు 6 గ్యారంటీలతోని అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి, కచ్చితంగా భవిష్యత్తులో మీకు ఈ ప్రజలు బుద్ధి చెప్తారని మేము హెచ్చరిస్తున్నాం. కాబట్టి ఈ రాష్ట్రంలో చెప్పుకుంటూ పోతే హాస్టల్లో ఫుడ్ పాయిజన్ అయి పేద పిల్లలు దళిత పిల్లలు దాదాపుగా 50మంది విద్యార్థులు చనిపోతే కనీసం వారిని పట్టించుకునే పరిస్థితి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి లేదు,ఇంతవరకు విద్యాశాఖ మంత్రిని మీరు ఏర్పాటు చేయలేదంటే విద్య పైన పేదల పైన మీకు ఎలాంటి ఆలోచన ఉందో చాలా స్పష్టంగా అర్థం అవుతుంది ఈ సంవత్సర కాలంలో మీ పరిపాలన రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. కేవలం సర్పంచులకు సంబంధించిన ఉద్యమం వారికి బిల్లులు ఇవ్వకుండా అక్రమ అరెస్టులతోని అణిచివేసి మా జీవితాలతోని చెలగాటం ఆడాలనుకుంటున్నారు కదా ముఖ్యమంత్రి, ఈ సంవత్సర కాలంలో మీ వైఫల్యాలను ఎత్తు చూపుతూనే తాజా మాజీ సర్పంచ్ల కు రావాల్సిన పెండింగ్ బిల్లుల విషయంలో పల్లెలలో మా గ్రామ ప్రజల మద్దతు కూడాగట్టుకొని సమాజంలో ఉన్న ఉద్యమకారుల మద్దతు కూడగట్టుకొని పెద్ద ఎత్తున మీ ఉద్యమం చేస్తామని చెప్పేసి ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం. 9వ తారీకు నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల్లోనైనా మా సర్పంచ్ల పెండింగ్ బిల్లులపై చర్చించి వెంటనే సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ఆ తర్వాతనే స్థానిక సంస్థల ఎలక్షన్స్ పెట్టాలని మేము డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో ఈనెల 27వ తారీకు నుండి అమరవీరుల స్తూపం దగ్గర ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని తెలియజేస్తున్నాం. ఇక నుండి ఈ రాష్ట్రంలో ఎలాంటి ఆందోళన కార్యక్రమాలు జరిగిన వాటి పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే తీసుకోవాలని హెచ్చరిస్తున్నాం. పాదయాత్ర కార్యక్రమం ముగిసిన తర్వాత కూడా పెద్దపెల్లి లో సీఎం పర్యటన ఉందని ఉద్దేశంతో, జిల్లా వ్యాప్తంగా సర్పంచ్లను మళ్లీ అరెస్టు చేయడం ప్రజాస్వామికం.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అక్కెనపల్లి కరుణాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుమ్మ అంజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు గనుప శివజ్యోతి, గౌరవ సలహాదారులు చాకలి రమేష్ బొజ్జం మల్లేశం, ఖేందె గంగాధర్, మల్యాల దేవయ్య, జిల్లా కార్యదర్శి కోల నరసయ్య, గున్నాల లక్ష్మణ్, చల్ల నారాయణ, సంయుక్త కార్యదర్శి గాండ్ల సుమతి ,సిరికొండ శ్రీనివాస్, తాడేపు ఎల్లం, దోమకొండ ఎల్లం, ఏనుగుల కేశవరావు, మంతెన సంతోష్ రెడ్డి, నారే మహేందర్, తదితర సర్పంచులు హాజరైనారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరుగారెంటిలు అమలు చేయాలి

### -ములుగు జిల్లా టౌన్ లో యం.సి పి ఐ( యు) పార్టీ,జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య

,తెలంగాణ పత్రిక, నవంబర్ 5,(ములుగు జిల్లా ప్రతినిధి )ములుగు జిల్లా. కేంద్రం లో యం.సీ పి ఐ .(యు) ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఆరు గ్యారంటీలను అమలు చేయాలని పార్టీ రాష్ట్ర కమిటీ నిర్ణయములో భాగంగా ర్యాలీ నిర్వహించి కలెక్టర్ ఆఫీసు ముందు నిరసన తెలియజేసి మెమోరాండం ఇవ్వడం జరిగింది మొదట ములుగు ప్రభుత్వ హాస్పటల్ నుండి కాలేజీ మీదుగా గాంధీ పార్కు మీదుగా కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వము ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి సక్రమంగా పూర్తిగా అమలు చేయలేదని విమర్శించినారు టి.ఆర్.యస్.కాంగ్రెస్ భుత్వాలకు ఎటువంటి తేడా లేదని అన్నారు తెలంగాణ ప్రభుత్వం సంవత్సరం పరిపాలన ఉత్సవాలు ఏం సాధించి జరుపుతున్నారని అన్నారు రాష్ట్రంలో నూటికి 70% ప్రజలు వ్యవసాయ మీద ఆధారపడి బ్రతుకుతున్నారనివ్యవసాయాన్నిఆదుకుంటామనిఅన్నదాతలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ముఖ్యమంత్రి ప్రగల్బాలు మాట్లాడుతున్నాడని అన్నారు రైతు భరోసా రెండు పంటలకు ఇవ్వకపోగా వానకాలం రైతు భరోసా యాసింగి రైతు భరోసా ఇవ్వలేదని సంకురాత్రికి ఇస్తానని ముఖ్యమంత్రి ప్రకటిస్తున్నారని రైతు భరోసా సకాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకపోవడం మూలంగా రైతులు వ్యవసాయం చేయలేక అప్పుల పాలవుతున్నారని పెట్టుబడి అందక పంటలు వేయలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఇదేవిధంగా ప్రభుత్వం కుట్రపూర్తంగా వాయిదా మీద వాయిదా వేస్తూ వ్యవసాయ రంగాన్ని దివాలా దీవించే కుట్రలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు కాంగ్రెస్ కు టిఆర్ఎస్ కు పరిపాలనలో తేడా లేదని ఎన్నికల ముందు మూసీ నది పేరు చెప్పలేదని లక్షల రూపాయలు సిటీ డెవలప్ అని రోజుకో మాట మాట్లాడుతున్న ముఖ్యమంత్రి సంక్షేమాన్ని గాలికి వదిలేసి రాష్ట్రం టిఆర్ఎస్ ప్రభుత్వం గత ప్రభుత్వం అప్పుల పాలు చేసిందని ముఖ్యమంత్రి పదేపదే మీడియా ముందు మాట్లాడుతున్నాడు ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు ఎలా అమలు చేస్తానని హామీలు ఇచ్చారని విమర్శించినారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెండు పంటలకు రైతు భరోసా 15 వేల రూపాయలు రైతుల అకౌంట్లో జమ చేయాలని అన్నారు రైతు భరోసా స్లాబు 7 ఎకరాలు 10 ఎకరాల నిర్ణయించడానికి సంవత్సరం బట్టితే వ్యవసాయం చేసేది ఎట్లా అని ఆవేదన వ్యక్తం చేసినారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పక్షాన పని చేయాలనుకుంటే వెంటనే ఇందిరమ్మ ఇల్లు రెండు లక్షల రూపాయల సంపూర్ణంగా రుణమాఫీ చేయాలని వృద్ధులకు వికలాంగులకు పింఛన్లు 4000 6000 పెంచాలని మహిళలకు 2500 కౌలు రైతులకు 15000 వ్యవసాయ కార్మికులకు 12000 ఉచిత బస్సులు గ్రామీణ ప్రాంతం వరకు పెంచాలని డిమాండ్ చేసినారు 10 ఎకరాల వరకు రైతులందరికీ రైతు భరోసా తక్షణమే బ్యాంకులు జమ చేయాలని యాసిన్ వానకాలం రెండు పంటల 15000 ఎకరాకు జమ చేయాలని డిమాండ్ చేసినారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రాస రాజన్న సంగని రాజన్న జంగిల్ సుధాకర్ కామ రవి మద్దిలేని కోరన్న ముక్కాల మల్లయ్య వేముల శ్రీనాథ్ ఇమ్మడి ప్రవీణ్ మాతంగి కుమార్ స్వామి చెవుల సమ్మయ్య కామరాయమలు సారా సాంబయ్య తదితరులు పాల్గొన్నారు,

# డిసెంబర్ 7న స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ దామాషా బహిరంగ విచారణ

జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జే.రంగారెడ్డి

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్–05 (తెలంగాణ పత్రిక): డిసెంబర్ 7న స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ దామాషా పై బహిరంగ విచారణ చేస్తున్నామని, దీనిలో ఆసక్తి కలిగిన బీసీ కుల సంఘాలు ప్రజాప్రతినిధులు ఇతర కుల సంఘాలు స్వచ్ఛంద సంస్థలు రాజకీయ పార్టీలు ప్రజలు హాజరై వారి అభిప్రాయాలను తెలియజేయాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జే.రంగారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం స్థానిక సంస్థలలో రిజర్వేషన్ తమాషా ఖరారు చేసేందుకు డెడికేటడ్ బీసీ కమిషన్ భూసాని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, డిసెంబర్ 7 న ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియం హాల్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాల ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేందుకు బహిరంగ విచారణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కులాల స్థితిగతుల పై డెడికేటెడ్ కమిషన్ కు వ్యక్తులు, నమోదిత నమోదు కాని అసోసియేషన్లు వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం మెటీరియల్ సాక్షులను సంబంధిత విషయాలను కోరుకుంటూ స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొన్న విషయంలో సమర్పణలు అభ్యర్థనలు సలహాలు కమిషన్ ముందు హాజరై తెలియజేయాలని బీసీ అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పట్టుకున్న, కేసులైన అక్రమ మొరం దందా చేస్తున్న అక్రమార్కులు

### - వారికి చుట్టంగా మారిన వాల్టా చట్టం
### - తూతూ మంత్రంగా అధికారుల చర్యలు
### - లక్షల్లో వ్యాపారం



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 5, జిల్లా కేంద్రంలో అక్రమ మొరం దందా జోరుగా కొనసాగుతుంది. వారిని అధికారులు పట్టుకొని కేసులు చేసిన వారి అక్రమ దందా మాత్రం ఆపడం లేదు. వాల్టా చట్టం అంటే వారికి లెక్క లేదు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సరే వారి సంపాదన వారికి ముఖ్యం అన్న తీరుగా మొరం దందా అక్రమార్కులు కామారెడ్డి జిల్లా కేంద్రంగా చుట్టుపక్కల గ్రామాలలో అక్రమ మరంబంద నిర్వహిస్తున్నారు. అధికారుల మాటలను లెక్కచేయకుండా ఎలాంటి అనుమతులు లేకుండానే తవ్వకాలు సాగిస్తుండడంతో లక్షల రూపాయల్లో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోంది. స్థానికులు ఎవరైనా నిలదీస్తే ప్రభుత్వ అభివృద్ధి పనుల కోసం అంటూ అనుమతులు తీసుకొని తవ్వకాలు చేపడుతున్నామంటూ పెద్ద ఎత్తున్న అక్రమ మొరం దంద చేస్తున్నారు. పరిమిషన్ ఒకచోటికి తీసుకొని మరోచోటికి తరలిస్తూ డబ్బులను సొమ్ము చేసుకుంటున్నారు.కామారెడ్డి మండలం అడ్లూరు శివారు మైసమ్మ కుంట సర్వే నంబర్ (501) ప్రాంతం లో గుట్టుగా మొరం తవ్వకాలు జరుగుతున్నాయి.ఇటివలె అక్రమార్కుల వాహనాలు (టిప్పర్లు) రెవెన్యూశాఖ వారు సీజ్ చేసిన మళ్ళీ అనుమతులు లేకుండానే దర్జాగా అక్రమ మొరం వ్యాపారం కొనసాగిస్తున్నారు.వారి పై స్థానికులు ప్రజావాణి లో పిర్యాదు కూడా చేశారు. అయినప్పటికీ వారి అక్రమ దందా ఆగడం లేదని పలువురు పేర్కొంటున్నారు.నిబంధనలు తుంగలో తొక్కుతూ..ప్రభుత్వ, ప్రైవేటు భూముల్లో మొరం, మట్టి తవ్వకాలు చేపట్టాలంటే మండల రెవెన్యూ, భూగర్భ గనుల అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. ఈ మేరకు వాల్టా చట్టం ప్రకారం ప్రభుత్వానికి రాయల్టీ చెల్లించి,అనుమతి ఇచ్చిన క్యూబిక్ మీటర్ మేరకే తవ్వకాలు చేపట్టాలి. ఆ నిబంధనలను తుంగలో తొక్కుతూ అక్రమార్కులు గుట్టు చప్పుడు కాకుండా ఈ వ్యాపారాన్ని వారికి నచ్చిన తీరుగా కొనసాగిస్తున్నారు. అధికారుల హడావిడిలో అధికారులు..అధికారులు సర్వేలు తనిఖీల పేరుతో వారి హడావిడిలో వారు ఉంటే మొరం తవ్వకాలను అక్రమార్కులు తమ అష్టరీతిగా చేపడుతూ దంధాను కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకొని వాల్టా చట్ట ప్రకారం అనుమతినిచ్చి ఆ చట్టం మేరకే తవ్వకాలను కొనసాగించాలని ప్రజల కోరుతున్నారు.

# బి.జె.పి జన్ ధన్ ఖాతాల ముచ్చట-బి.ఆర్.ఎస్ డబుల్ బెడ్రూం ఇండ్లు ఏమైపాయే-నారాయణరావు పాటిల్

### -చేతనైతే మాతో కలిసి నడిచి అభివృద్ధిలో పోటీ ఉండండి



అడ్డగోలు మాటలవల్ల ఎవరికి ప్రయోజనం లేదునిర్మల్ జిల్లా ప్రతినిధి–(గ్రని భోజన్న) డిసెంబర్ 5– తెలంగాణ పత్రిక:– ఇండియా కాంగ్రెస్ యూత్ అధ్యక్ష పదవులకు జరిగిన ఎన్నికల్లో భాగంగా గెలుపొందిన వారిని భైంసా పట్టణంలోని కమల జిన్నింగ్ ఫ్యాక్టరీలో ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పాటిల్ శాలువాతో వారిని సన్మానించారు. అనంతరం పార్టీ కొరకు ప్రజల కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అంతా సమిష్టి కృషితో పనిచేయాలని సూచిస్తూ పలు అంశాలను వారికి తెలియజేశారు. అనంతరం వ్యతిరేక పార్టీలుగా మాపై బురద జల్లే ప్రయత్నాలు చేయడం మాని అభివృద్ధి పనులలో పోటీపడేందుకు సిద్ధంగా ఉండాలంటూ బిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులపై తీవ్రంగా మండిపడ్డారు. వీలు కుదిరినప్పుడల్లా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులపై ఆరోపణలు చేయడం తప్ప అభివృద్ధి విషయంలో ఎలాంటి సూచనలు, సలహాలు ఇవ్వకపోవడమే కాకుండా విమర్శలు చేయడం సరికాదన్నారు. ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నప్పటికీ ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు తీసుకురావడం వల్ల రైతన్నలు రుణమాఫీ ద్వారా ఆనందంగా ఉన్నారన్న విషయం గమనించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఈ సంవత్సర కాలంలో ప్రజల కోసం ప్రజా పాలన అనే అంశాన్ని తెరపైకి తీసుకువచ్చి పల్లెపల్లెన ఈరోజు విజయోత్సవాలు జరుగుతున్నాయి అంటే కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం వల్ల అనే విషయాన్ని గుర్తించాలన్నారు. రానున్న రోజుల్లోనూ పేద, ధనిక అనే బేధాభిప్రాయాలు లేకుండా న్యాయం కోసం నిలబడే ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. మంత్రులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మరింత పటిష్టంగా మారబోతోందని అన్నారు. అలాంటిది కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ అటు బిజెపి పార్టీ రెండు కలిసి రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు మోసపూరిత అబద్ధాల ద్వారా 10 సంవత్సరాల పాటు పాలించింది తప్పితే ఎలాంటి అభివృద్ధి పనులు చేయడంలో విఫలమైందో ఆలోచించుకోవాలన్నారు. అందుకు ఉదాహరణ ముధోల్ నియోజకవర్గంలోనే అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ లే నిదర్శనం అని అందుకు నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. మరోవైపు బిజెపి పార్టీ జన్ ధన్ ఖాతాలో 15 లక్షలు వేస్తామని చెప్పి దేశ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చినప్పటికీ సంక్షేమ ఫలాలను అందించడంలో విఫలమవుతున్న సందర్భాలను గుర్తు చేసుకుని ఆ పార్టీ నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. నియోజకవర్గంలో ఈ రెండు పార్టీల నాయకులు ప్రజలను మభ్యపెట్టే విధంగా ఉండి ప్రజల కోసం పనిచేస్తున్న ప్రజా పాలన అందించే కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసం అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. చేతనైతే అభివృద్ధి పనుల్లో తమకు పోటీగా నిలవల్సింది పోయి ఇరు పార్టీలు ప్రజాశ్రేయస్సు కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం సమంజసం కాదని ఏర్పాటు నాయకులకు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు

# ఈవో వినోద్ రెడ్డికి లలితా సేవా సమితి ఆధ్వర్యంలో సన్మానం

వేములవాడ,డిసెంబర్ 05తెలంగాణ దినపత్రిరాజన్న సిరిసిల్ల జిల్లా దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాస సామూహిక దీపోత్సవంలో స్వామి వారి సేవకు అవకాశం కల్పించినందుకు లలిత సేవాసమితి ఆధ్వర్యంలో సన్మానించారు. ఈఓ కె.వినోద్ రెడ్డితో పాటుగా ఏఈఓ శ్రవణ్, జయకుమారికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



# వేములవాడ :యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నేత నవీన్

వేములవాడ, డిసెంబర్ 05తెలంగాణ దినపత్రికరాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష అభ్యర్థికి జరిగిన డిజిటల్ ఎన్నికల్లో న్యాత నవీన్ 7693 ఓట్లను కైవసం చేసుకున్నారు. సమీప ప్రత్యర్థి ధర్మపురి శ్రీనివాస్ పై 2727 ఓట్లను పొందారు. దీంతో న్యాత నవీన్ 4966 ఓట్ల మెజార్టీతో గెలుపొందినట్లు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువజన ఎన్నికల నిర్వహకులు ప్రకటించారు. దీంతో న్యాత నవీన్ భారీ మెజార్టీతో గెలుపొందారు.



# నేడు అయ్యప్ప ఆరట్టు ఉత్సవం

రాయికల్ డిసెంబర్ 5(తెలంగాణ ప్రతిక): రాయికల్ అభినవ శబరిమల అయ్యప్ప ఆలయంలో శుక్రవారం అయ్యప్ప ఆరట్టు ఉత్సవం నిర్వహిస్తున్నట్లు అర్చకులు మునుగోటి సత్యనారాయణ శర్మ తెలిపారు..అయ్యప్ప ఆలయం నుంచి పెద్ద చెరువు వరకు స్వామివారి శోభాయాత్ర అనంతరం చక్రస్నానం ప్రత్యేక పూజలు ఉంటాయని స్వాములు ,భక్తులు ఉదయం 8 గంటలకు ఆలయానికి చేరుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో గురు స్వాములు తదితరులు పాల్గొన్నారు.



# అవార్డులు బాధ్యతలు పెంచుతాయి: డాక్టర్:ఏనుగు నరసింహారెడ్డి...



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక)జిల్లా ప్రతినిధి డిసెంబర్–05... వైభవంగా సరస్వతీరాజ్ పురస్కారాల ప్రదానంహరిదా మహాసభలో ప్రముఖ కవి విమర్శకులు డాక్టర్:ఏనుగు నరసింహారెడ్డిసరస్వతీ రాజ్ హరిదా తెలంగాణ విశిష్ట స్థాయి సాహిత్య పురస్కారం తనకు ప్రకటించడం వల్ల ఎంతో ఆనందం కలిగిందని,దానితో పాటు బాధ్యత పెరిగిందని ప్రముఖ కవి విమర్శకుడు డాక్టర్:ఏనుగు నరసింహారెడ్డి అన్నారు.ఈ మేరకు బుధవారం రాత్రి నవ్యభారతి గ్లోబల్ స్కూల్ ఆవరణలో జరిగిన హరిదా రచయితల సంఘం ఆరవ మహాసభలో ఆయన మాట్లాడుతూ..తెలుగు సాహిత్యంలో ఎంతో కృషి చేసిన డాక్టర్:సామల సదాశివ, నందిని సిద్ధారెడ్డి,ఆచార్య ఎన్. గోపి వంటి ప్రముఖులు ఐదుగురు ప్రతిభామూర్తులకు ఈ అవార్డు అందజేశారని, ఆరవ వ్యక్తిగా తనకు అందించడం అంటే నా కృషి పట్ల,నా బాధ్యత పట్ల నిజామాబాద్ సాహిత్య లోకానికి ఉన్న నమ్మకం అని తాను నమ్ముతున్నానన్నారు. రాష్ట్ర సాహిత్య చరిత్రలో నిజామాబాద్ వేదికగా హరిదా చేస్తున్న కృషి,సరస్వతి రాజ్ అవార్డుల ప్రదానం సాహిత్యకారులకు వెన్నుదన్నుగా ఉంటున్నాయని అభినందించారు.ఈకార్యక్రమంలో కీలక ప్రసంగం చేసిన తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్:నాళేశ్వరం శంకరం మాట్లాడుతూ..కవితా సృజనలో,విమర్శ రచనలో, రూబాయిల రూపకల్పనలో, అపురూప అనువాదాలతో , ఏడు కోలల బాయి అని ఎన్నికల శతకంతో తెలుగు సాహిత్య రంగంలో తెలంగాణ వీరుడిగా ఏనుగు నరసింహారెడ్డి ఆదర్శంగా నిలుస్తున్నాడని కొనియాడారు. హరిదా వారిని గౌరవించడం సముచితం అన్నారు. కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్:ప్రతిమా రాజ్ మాట్లాడుతూ సాహిత్య కారులు సమాజానికి చేస్తున్న సేవ గొప్పదని,మొత్తం సాహిత్యకారుల కోసం ఒక ప్రత్యేకంగా రోజును ప్రకటించి పండగలాగా జరపాలని సూచించారు.తనకు అవకాశం ఇస్తే జిల్లా సాహితీవేత్తల కోసం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహిస్తానని తెలిపారు.సరస్వతి రాజ్ పురస్కార ప్రదాత క్యాతం సంతోష్ కుమార్ మాట్లాడుతూ..పుస్తక పఠనంతో జీవితాలు ఎలా ఉజ్వలమవుతాయో తమ తల్లిదండ్రులు నేర్పారని, అందుకే ఈ స్థాయిలో ఉన్నామని అందుకే తాము సాహిత్యాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.తెలంగాణ భాషలో కవితా రచన పోటీలు నిర్వహిస్తామని, తెలుగు మాండలికాలలో రాసిన కథా సంపుటాలకు పోటీలకు ఆహ్వానించి నగదు ప్రోత్సాహకాలను అందిస్తామని భవిష్యత్ కార్యాచరణ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న పంచ రెడ్డి లక్ష్మణ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలోనూ, తెలంగాణలో సాహిత్య వికాసంలో హరిదా రచయితల సంఘం పాత్ర గణనీయమన్నారు.గౌరవ అతిథిగా విచ్చేసిన ఇందూర్ అన్నమయ్య వీ. నరసింహారెడ్డి మాట్లాడుతూ ఎక్కడైతే సాహిత్యంలో నిరంతర కృషి జరుగుతుందో అక్కడ ప్రజలు చైతన్యవంతులుగా ఉంటారని,అక్కడ ప్రగతి తో పాటు నైతిక విలువల ఉద్దీపన కొనసాగుతుందని అన్నారు. తెలుగు సాహిత్యంలో హరిదా పాత్ర అమోఘం అన్నారు. జిల్లాస్థాయి హరిదా సరస్వతీ రాజ్ పురస్కారాలను అన్యం పద్మజా రెడ్డి,కామినేని రేణుక, మఠం సుజాత,పి.లక్ష్మణ్ మల్లవరపు చిన్నయ్య లకు అతిథులు బహుకరించారు. 40 మంది కవులతో కవి సమ్మేళనం అలరించింది.ఈ కార్యక్రమంలో దారం.గంగాధర్ రచించిన సమాంతర రేఖల పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీనివాస్ ఆర్య,డాక్టర్: మద్దుకూరి సాయిబాబు, డాక్టర్:కాసర్ల నరేష్ రావు, డాక్టర్:గంట్యాల ప్రసాద్,జి. నరసింహస్వామి,నరాల సుధాకర్,కందకుర్తి యాదవరావు,డాక్టర్:శిరీష్, డాక్టర్:సవితా రాణి,జిల్లా సాహితీవేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడే ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణ శంకుస్థాపన..

**- ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు**



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 05హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని పాత బస్టాండ్ అను పేరుగల ప్రాంగణమును నూతన హంగులతో బస్టాండ్ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం శు క్రవారం మధ్యాహ్నం 2:00 గంటలకు రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగునని ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విచ్చేస్తున్నారని అదేవిధంగా 3:15 ని లకు చిలుకూరు నందు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని అనంతరం5:00 కోదాడ నియోజకవర్గంలోని బస్టాండ్ ను పరిచి పరిశీలించి 5:15 కాపుగల్లు నందు రోడ్ల నిర్మాణం కొరకు శంకుస్థాపన చేస్తారని అధికారులు తెలిపారు .

# యువజన కాంగ్రెస్ నాయకులు...



**- మంత్రి నలమద ఉత్తంకుమార్ రెడ్డి కి మంచి పేరు తీసుకుని రావాలి-**
**- వైస్ చైర్మన్ కోతి.సంపత్ రెడ్డి**
**- హుజూర్ నగర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు కుక్కడపు మహేష్ కి పట్టణ,మండల అధ్యక్షులు కి సన్మానం.**

సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక డిసెంబర్ 05రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల ద్వారా ఎన్నికైన నాయకులకు గురువారం హుజూర్ నగర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో యువజన సంఘం నాయకులనూ ఘనంగా సన్మానించడం జరిగింది..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్ నగర్ నియోజకవర్గంలో ఓటింగ్ ద్వారా ఎన్నికైన నాయకులందరూ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలనీ, పార్టీ పథకాలను బలంగా ప్రజల్లోకి తీసుకపోవాలని , రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ గెలుపు కొరకు కృషి చేయాలని ,ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ తరపున ఎన్నికైన వారికి కౌన్సిలర్లు సరిత వీరారెడ్డి, గంగరాజు, 25 వ వార్డ్ ఇంచార్జి సులువ.చంద్ర శేఖర్ తో కలిసి హుజూర్ నగర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు కుక్కడపు మహేష్, ప్రధాన కార్యదర్శి సుంకరి శ్రవణ్ కుమార్, అసెంబ్లీ కార్యదర్శి పిల్లి శివశంకర్, హుజూర్ నగర్ టౌన్ యూత్ అధ్యక్షులు రెడపంగు రాము, మఠంపల్లి మండల యూత్ అధ్యక్షులు మలోతు. ప్రేమ్ కుమార్, చింతలపాలెం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోడిమేల లక్ష్మయ్య, గరిడేపల్లి యూత్ అధ్యక్షులు నకరికంటి సతీష్ లను ఘనంగా సన్మానించడం జరిగింది.కార్యక్రమంలో పాల్గొన్నవారు దగ్గుపాటి బాబురావు నందిగామ శ్రీను, గొట్టిముక్కల రాములు, కస్తాల.రవీందర్, పార సాయినాయుడు, దగ్గుపాటి రమేష్, గుంజ గౌతం, దశరథ్, కోలపూడి కమలాకర్, వినోద్, అరుణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి ప్రెస్ క్లబ్ నూతన ప్రధాన కార్యదర్శిగా చింతకింది లక్ష్మిపతి ఏకగ్రీవ ఎన్నిక

మేడిపల్లి, భీమారం డిసెంబర్ 05 తెలంగాణ పత్రిక : ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన ప్రధాన కార్యదర్శిగా, సీనియర్ పాత్రికేయులు చింతకింది లక్ష్మిపతి (వార్త) ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సీనియర్ పాత్రికేయులు ఎదులపురం దయాకర్ తెలిపారు. నూతనంగా ఎన్నికైన లక్ష్మిపతిని పాత్రికేయులు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నోముల నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు మార్గం మహేష్, మామిడి ఆంజనేయులు, నీలగిరి ప్రవీణ్ రావు, బక్కురి నరేష్, పల్లికొండ గణేష్, అందె అశోక్, మహ్మద్ రహీం, మహ్మద్ రఫీ, కుందారపు ప్రభాకర్, చిరుమల్ల వజ్రలింగం, బొంగొని మల్లేశం గౌడ్ పలువురు అభినందించారు.



# జగిత్యాల యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా బీరం రాజేష్



తెలంగాణ పత్రిక జగిత్యాల పట్టణం (డిసెంబర్ 5) జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా జగిత్యాల పట్టణానికి చెందిన బీరం రాజేష్ ఎన్నికయ్యారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీ చేయగా సమీప అభ్యర్థి పై 3500 ఓట్ల పైచిలుకు మెజారిటీతో గెలుపొందారు. ఈ మేరకు బుధవారం రాత్రి ఫలితాలు వెలువడ్డాయి. బీరం రాజేష్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రధాన అనుచరుడిగా,జగిత్యాల యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షునిగా పనిచేస్తూ,కాంగ్రెస్ పార్టీకి అంకితమై పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. యూత్ కాంగ్రెస్ లో చురుకైన కార్యకర్తగా పనిచేసి ప్రజల మన్ననలు పొందారు. బీరం రాజేష్ పలు సేవా కార్యక్రమాలను కూడా నిర్వహించారు. తన గెలుపునకు సహకరించిన కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బీరం రాజేష్ మాట్లాడుతూ మండలంలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి శాయాశక్తుల కృషి చేస్తానని తెలిపారు .

# పానుగోతు పాచు అనే వ్యక్తిని హత్య చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

**- పొలం గెట్టు పంచాయతీనె హత్యకు కారణమా ..?**



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 05మఠంపల్లి మండలం భీమ్లా తండా కు చెందిన పానుగోతు పాచు అనే యువకుడిని గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేయడం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో మఠంపల్లి మండలంలోని సుల్తాన్పురం తండా సమీపంలో పానుగోతు పాచు అనే వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు చంపి రోడ్డు పక్కన పడేసారని తెలిపారు. విషయం తెలుసుకున్న హుజూర్నగర్ సిఐ చరమందరాజు, సంఘటన స్థలానికి చేరుకుని అక్కడే ఉన్న పాచు కుటుంబ సభ్యులను హత్యకు గల కారణాలు అడగగా గతంలో నుండి మా గ్రామానికి చెందిన వేరే వాళ్ళతో పొలం పంచాయతీ నడుస్తుందనీ రెండు సంవత్సరాల క్రితం గ్రామంలో గొడవలు జరిగాయని గ్రామ పెద్దల సమక్షంలో పంచాయతీ చేసుకున్నామని నెల రోజుల క్రితం కూడా పొలం గెట్టు విషయంలో కూడా గొడవలు పడడం జరిగిందనీ. వాళ్లే మా పాచుని చంపీ వచ్చు ఉండొచ్చని మాకు వారి మీదనే అనుమానంగా ఉందని. ఈ విషయంపై మీరు వారిపై చర్యలు తీసుకోవాలని పాచు కుటుంబ సభ్యులు సిఐ చరమందరాజు ను కోరడం జరిగింది. జరిగిన సంఘటనపై మఠంపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం పాచు మృతదేహాన్ని హుజూర్నగర్ ఏరియా హాస్పిటల్ కి తరలించడం జరిగింది. మృతునికి భార్య, ఇద్దరూ ఆడపిల్లలు ఉన్నారు. చిన్న వయసులోనే భర్తను కోల్పోవడంతో భార్య భర్త పాచు మృతదేహం పై పడి ఏడుస్తున్న తీరు అక్కడ ఉన్న గ్రామస్తులను సైతం కంటతడి పెట్టించింది. పాచు మృతితో భీమ్లా తండ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



మృతదేహం వద్ద విలపిస్తున్న కుటుంబ సభ్యులు

# మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

జగిత్యాల జిల్లా :తెలంగాణ దినపత్రిక ప్రతినిధి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశ పెడుతూ వారికి పెద్ద పీట వేస్తున్నదని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.గురువారం జగిత్యాల కొత్త బస్టాండ్ ప్రాంతంలో ప్రభుత్వ ప్రజా పాలన విజయోత్సవాలను జగిత్యాల ఆర్టీసీ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ జి. సునీత నిర్వహించగా ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. ఈసందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ6 గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని అన్నారు. కార్మికుల సంక్షేమం,ఆర్టీసీ పరిరక్షణకు, ప్రయాణికుల సౌకర్యానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చే బాధ్యత ఆర్టీసీ కార్మికులపై ఉందని అన్నారు. ప్రతి గ్రామానికి బస్ సర్వీస్ ప్రారంభించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తోందన్నారు.ప్రజల ఆశీర్వాదంతో అధికారంలో రాగానే పేదల సంక్షేమం కొరకు,ఇప్పటికే పలు గ్యారంటీలను అమలు చేశామని అన్నారు. ఎన్నికల్లో గెలిచిన రెండు రోజుల్లోనే మహిళా తల్లులకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో ఆరోగ్య శ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచామన్నారు. గృహలక్ష్మి పథకంలో భాగంగా 200 వందల యూనిట్ల వరకు విద్యుత్ పై జీరో బిల్ ఇస్తున్నామని పేర్కొన్నారు.ఆర్టీసీ బస్ లో జీరో టికెట్ మాదిరిగా, జీరో కరెంటు బిల్లు ఇస్తున్నామని,గతంలో 500రూపాయలు ఉన్న సిలిండర్ ధరకే,నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అదే ధరకు ప్రజలకు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు.ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు జగిత్యాల డిపో మేనేజర్ సునీత , కోరుట్ల డిపో మేనేజర్ , మెట్పల్లి డిపో మేనేజర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబివిలో ఏ.ఎన్.ఎం పోస్టుకై దరఖాస్తు చేసుకోండి

జగిత్యాల, డిసెంబర్ 5: జగిత్యాల దరూర్ క్యాంపులో గల కస్తూరిభా గాంధీ విద్యాలయంలో కాంట్రాక్టు పద్దతిలో భర్తీ చేయనున్న ఏ. ఎన్. ఎం పోస్టుకై దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి భూమయ్య కోరారు. గురువారం విడుదల చేసిన ప్రకటన లో దరూర్ క్యాంప్ కేజీబీవి లో ఒక ఏ ఎన్ ఎమ్ పోస్ట్ ఖాళీగా ఉందని ఇంటర్మీడియట్ అర్హత కలిగి ఉండి ఏ.ఎన్.ఎమ్ కోర్సు లో శిక్షణ పూర్తి చేసిన వారు అర్హులన్నారు. ఆసక్తి కలిగిన అర్హులైన మహిళా అభ్యర్థులు ఈ నెల 6వ తేదీ నుంచి 8వ తేదీ సాయంత్రం 5గంటల వరకు దరూర్ క్యాంప్ లోని కేజీ బివి లో తమ దరఖాస్తు లను అందజేయాలని ఎమ్ ఈ వో భూమయ్య కోరారు.

# అతిఎత్తైన మౌంట్ ఎవరెస్ట్ శిఖరం అధిరోహించుటకు గాను ఆర్థిక సహాయం అందించండి.

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా డిసెంబర్ 5) : స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖమ్మం జిల్లా , పెనుబల్లి మండలానికి చెందిన బర్మావత్ మోతీకుమార్ మాట్లాడుతూ నేను ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించడానికి నాకు వచ్చిన అవకాశమును సద్వినియోగం చేసుకొనటకు నాకు తగిన ఆర్థిక సహాయం అదించగలరని పత్రికా ముఖంగా కోరారు . ఇప్పటి వరకు ప్రపంచంలో అతి ఎత్తైన ధక్షిణ ఆఫ్రికా దేశంలోని " మౌంట్ కిలిమంజారో" మరియు రష్యా ఖడంలోని " మౌంట్ ఎల్ బ్రూజ్, –40 డిగ్రీలు" అను రెండు పర్వతాలు అధిరోహించి యున్నాను . మరలా ఇప్పుడు మన భారత దేశం తరుపున నేపాల్లోగల ప్రపంచంలోనే ఎత్తైన పర్వతాలలో ఒకటి అయిన "మౌంట్ ఎవరెస్ట్" పర్వతాన్ని అధిరోహించడానికి ప్రయత్నాలు చేస్తున్నాను అని అన్నారు . ఇన్ని పర్వతాలు అధిరోహించిన నాకు ఏవిధమైన ఆర్థిక వనరులు కలిగి ఉండి యుండలేదు. మరియు నాకు , నా తల్లి దండ్రులకు నివాసం ఉండుటకు నివాస్థలం కూడాలేదు . మా తల్లిదండ్రులు కూలీనాలీ పనులకు వెళ్ళితేగాని మా కుంటుంబం గడవని పరిస్థితి అని తెలియజేశాడు . కావున నా యందు దయవుంచి సహాయం అందించవలసిందిగా వేడుకున్నాడు . ఫోన్ పే 9346433658

# శ్రీకాంతాచారి త్యాగం చరిత్రలో ల చిరస్థాయిగా నిలుస్తుంది - మాజీ ఎంపీ నామ

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా డిసెంబర్ 5): తెలంగాణ మలి దశ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2009 డిసెంబర్ 3న తన ప్రాణాలను అర్పించిన కాసోజు శ్రీకాంతాచారి త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని బీఆర్ఎస్ మాజీ లోక్సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఆయన త్యాగాన్ని స్మరించుకుంటూ, నాడు కేసీఆర్ అరెస్టుకు నిరసనగా నవంబర్ 29న ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్న శ్రీకాంతాచారి ఐదు రోజుల పాటు గాయాలతో పోరాడి, చివరకు డిసెంబర్ 3, 2009న 'జై తెలంగాణ' నినాదంతో తుదిశ్వాస విడిచారు" అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు శ్రీకాంతాచారి చేసిన ఆత్మార్పణం తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తుందని, తెలంగాణ ఉద్యమ విజయానికి ఆయన త్యాగం స్ఫూర్తిగా నిలిచిందన్నారు. మనమంతా అమరవీరుల త్యాగాలను సర్మించుకుంటూ వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని నామ తెలిపారు.

# కామారెడ్డి ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిన కామారెడ్డి ఎమ్మెల్యే

## - కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు



**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 05,**కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు కైలాస శ్రీనివాసరావు గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికల్లో పేయిడ్ ఆర్టికల్ వేయించుకోవడం, టీవీ ఛానల్ కు ఇంటర్వ్యూలు ఇవ్వడం కాదని ప్రజలకు చేసిన అభివృద్ధి చూపించాలన్నారు. ముమ్మాటికి నువ్వు కామారెడ్డి ప్రజల నమ్మకాన్ని వమ్ము చేశావు అన్నారు.ప్రజా ఆగ్రహానికి నీ రూపురేఖలు మారకుండా చూసుకోచేసిన వాగ్దానాలు ఒకటి కూడా అమలు చేయలేదు ఇంటి వద్ద న్యాయవాద బృందాన్ని ఏర్పాటు చేసి కబ్జాలకు గురైన భూములను ఇప్పిస్తానని ప్రగల్భాలు పలికావు మరి ఎంతమందికి న్యాయం చేశావు అన్నారు. దమ్ముంటే ముందు డిగ్రీ కాలేజ్ భూముల్లో జరిగిన కబ్జాల గురించి మాట్లాడు, గ్రామ గ్రామాన వాడ వాడ ఫిర్యాదుల పెట్టెను పెట్టావు ఎంతమంది ఫిర్యాదు చేశారు ఎంతమందికి న్యాయం చేసావు చెప్పాలన్నారు.అభివృద్ధి జరుగుతుంటే సహించలేక ప్రోటోకాల్ జగడం మొదలుపెట్టావ్, మళ్లీ ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం సహకరించడం లేదంటూ అబద్ధపు మాటలు మాట్లాడుతున్నావని, పార్టీ మారే ఆలోచనతో కాంగ్రెస్ అధిష్టానానికి సంప్రదింపులు చేసిన మాట వాస్తవం కాదా నీ ముఖ్య అనుచరులతో రహస్య సమావేశం నిర్వహించలేదా, అభివృద్ధి చేతకాని ఎమ్మెల్యే మాటలతో అభివృద్ధి చేస్తా అంటే కుదరదు నిధులతో అభివృద్ధి చేయాలని, త్రాగునీటి కోసం అమృత్ నిధులు నీవు తీసుకువచ్చినవి కావు గత ప్రభుత్వ హయాంలో మంజూరు అయ్యి పెండింగ్ లో ఉంటే షబ్బీర్ అలీ అధికారులను సమన్వయం చేసుకొని లోటుపాట్లను సరిదిద్దుకుంటూ రాష్ట్ర వాటా మున్సిపల్ వాటా నిధులు విడుదల చేయించి తాగు నీటి సమస్య తీర్చాలని పట్టుదలతో పనులు పూర్తి చేస్తున్నారు.మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రివ్యూ నిర్వహించి జిల్లా ఇంఛార్జి మంత్రితో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, సెక్రటేరియట్ లో మెగా ప్రాజెక్టు వారిని అధికారులను సమన్వయం చేసి ప్రాజెక్టు పనులను ప్రారంభించారు. గత ప్రభుత్వంలో పెండింగ్ లో వున్న సీఎంఆర్ఎఫ్ చెక్కులను ముఖ్యమంత్రితో మాట్లాడి నిధులు విడుదల చేయిస్తే చెక్కులను నేనే పంపిణీ చేస్తానని ముఖ్యమంత్రి కార్యాలయంలో సిగ్గు లేకుండా ధర్నా చేసి చెక్కులు పంపిణీ చేశావు ఇప్పుడు పత్రికల్లో నేనే మంజూరు చేయించాను అని బిల్డప్పులు ఇస్తున్నావు అన్నారు. మా నాయకుడు ఎవరు చెక్కులు పంపిణీ చేస్తే ఏముంది నియోజకవర్గ ప్రజలు లబ్ధి పొందాలి వారి సమస్యలు పరిష్కారం కావాలని కోరుకునే విశాల హృదయం గలనాయకుడు అన్నారు.అకాల వర్షాలకు కామారెడ్డి పట్టణం అతలాకుతలమైతే కనీసం వారిని పలకరించిన పాపాన పోలేదన్నారు. భిక్కనూరు మండలం రామేశ్వరం పల్లి లో డబల్ బెడ్ రూమ్ లు నీట మునిగి ప్రజలు నిరాశ్రయులైతే వారిని హుటాహుటిన ఆశ్రయం కల్పించి వారిని ఆర్థికంగా కూడా ఆదుకున్నాడు మా నాయకుడన్నారు.సంవత్సరం గడుస్తుంది ఇప్పటివరకు ఎన్ని కల్లాలు కట్టావు. ఎన్ని మోడల్ స్కూల్ కట్టావు. ఎన్ని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కట్టావు. క్రీడాకారుల కోసం ఎన్ని స్టేడియాలు కట్టావు. నీ ఉపాధి శిక్షణ కేంద్రం ఎక్కడ ఉంది. రైతు సేవ కేంద్రాలు ఎక్కడ. కె.పి రాజారెడ్డి ఫౌండేషన్ నిధులతో అభివృద్ధి చేస్తా అన్నావ్ దేశ విదేశాలలో ఉన్న దాతలతో నిధులు సమకూర్చి నువ్వు అభివృద్ధి పడ్డావా నియోజకవర్గమైతే నీవల్ల అభివృద్ధి కాలేదన్నారు. నువ్వు చేసిన అభివృద్ధి చెప్పుకుంటూ సభలు ఏర్పాటు చేయు ర్యాలీలు నిర్వహించూ గత సంవత్సరం నుండి కేంద్ర నిధులు అయితే తేలేదు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుందన్నారు.ఇప్పుడు రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదని ర్యాలీలు తీసి ఉన్న పరువు పోగొట్టుకుంటున్నావన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షు పండ్ల రాజు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్. కారంగుల అశోక్ రెడ్డి. ఐరేని సందీప్. తేజపు ప్రసాద్. బ్రహ్మానందరెడ్డి. రాజా గౌడ్. లక్కపతిని గంగాధర్. శ్యామ్ గౌడ్. తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ యూత్ కాంగ్రెస్ హట్రిక్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పటేల్,



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ డిసెంబ**

కాంగ్రెస్ ఎన్నికల్లో ఉప్పల్ నియోజక

ఆకారం అరుణ్ పటేల్,ఈ సందర్భం

భాకాంక్షలు చెప్పిన ప్రతి ఒక్కరికి ధన

ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గం యూత్

నా గెలుపు కోసం సహకరించిన మా

ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి

డివిజన్ అధ్యక్షులకి మహిళా నాం

కుటుంబంకి ప్రత్యేకమైన ధన్యవాదాలు

# మానవత్వం చాటిన బండి సదానందం యాదవ్



**మందమర్రి, డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక):-**గతంలో తన వద్ద పనిచేసి, మరణించిన పోట్ల షేర్ల రాజయ్య కుమార్తె వివాహానికి ఆర్థిక సహాయం అందించి, అఖిల భారత యాదవ సంఘం అధ్యక్షుడు కాంగ్రెస్ నేత బండి సదానందం యాదవ్ మానవత్వాన్ని చాటారు. గురువారం సదానందం దంపతులు వారి నివాసంలో రాజయ్య భార్య లక్ష్మి, కుమార్తె శిరీష లకు 5 వేల రూపాయల నగదు, బియ్యం, వివాహానికి కావాల్సిన బట్టలను అందజేశారు. ఈ సందర్భంగా సదానందం యాదవ్ మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాల క్రితం పోట్ల షేర్ల రాజయ్య తన వద్ద పనిచేసి మరణించాడని, డిసెంబర్ 11న అతని కుమార్తె వివాహం ఉండటంతో మానవత్వంతో సహాయం అందించడం జరిగిందని తెలిపారు.

# ఉరి వేసుకొని వ్యక్తి మృతి



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, డిసెంబర్,** 0రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన గంగిపల్లి మల్లయ్య, తండ్రి పేరు రాజయ్య, వయసు 85 సంవత్సరాలు కులం రజక అనే వ్యక్తి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తేదీ 4 /12/ 2024/ రోజున ఇంట్లో ఎవరు లేని సమయంలో మధ్యాహ్నం ఒంటి గంటకు ఉరివేసుకొని చనిపోయాడని మృతుని కొడుకు గంగిపల్లి రాజేశం, ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్టు ఎస్ ఐ పృథ్విదర్ గౌడ్ తెలిపారు.

# 22 వ మహా అన్నదాన ప్రసాద మహోత్సవంలో దివ్య పడిపూజ పుష్పాభిషేకం

## -మాల్యాల యశ్వంత్ జన్మదినం

నర్సంపేట నవంబర్ 5( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట పట్టణం యందు ఈరోజు 5 డిసెంబర్ 25 గురువారం రోజున శ్రీ శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణం యందు ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆదేశాల మేరకు ఆలయ అర్చకులు దేవీష్ మిశ్రా పూజ నిర్వహణలో ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ ఆలయ కమిటీ చేతుల మీదుగా దివ్య పడిపూజ పుష్పాభిషేకధాత యశ్వంత్ జన్మదిన సందర్భంగామల్యాల అనసూర్య కీర్తిశేషులు యాదగిరి దంపతుల కుమారులు మల్యాల రాజు లత, మల్యాల ప్రవీణ్ సాగరిక, బజ్జూరి మంజుల శ్రీనివాస్, తనుషా ప్రియతమ్ సాన్విత లు నూతన వస్త్రాలు ధరించి స్వామివారి పంచలోహ విగ్రహాన్ని శిరస్సై ధరించి పొదినెట్టాం వారిపై ఆశన్నం చేయగా 18 కలుశాలపై దాతల కోరిక మేరకు ధర్మశాస్త్ర అయ్యప్పకి నిష్టతో ఏకాగ్రతతో పూజలు నిర్వహించగా స్వామివారికి తేనె పాలు పెరుగు ఖర్జూర చెర్రీస్ పంచామృతం బెల్లం ఒక రూపాయి నాణెములతో కనుక అభిషేకం అంగరంగ వైభవంగా అభిషేకంతో మాలదర స్వాములకి నైవేద్యం అన్న ప్రసాద వితరణ చేయగా పూజలో పాల్గొన్న ప్రతి భక్తుడికి అభిషేకం చేసిన ఒక రూపాయి నాణెము వితరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాట్లాడుతూ... ఆలయంలో గుర్తింపు కలిగిన ఉత్తమ సేవకులు గా గుర్తిస్తూ దాత కుమారుడు మల్యాల యశ్వంత్ జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ అమెరికాలో పై చదువులతో పాటు ఉద్యోగరీత్యా అంచలంచలుగా ఎదుగుతూ ఆలయ దాతృత్వంలో ముందుండాలని కోరారు దాతలు మల్యాల రాజు కుటుంబ సభ్యులను అభినందిస్తూ దాతలకి పుష్పాలు మరియు పట్టువస్తులతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా సైఫా సురేష్ చింతల కమలాకర్ రెడ్డి దొడ్డ రవీందర్ గుప్తా మాదారపుచంద్రశేఖరం గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య, వంగేటి గోవర్ధన్ గుప్తా చేకిలం కృష్ణమూర్తి శ్రీరాముల శంకరయ్య,అనంతుల రామ్ నారాయణ, పాలకుర్తి శ్రీనివాస్, వజినే పెల్లి శ్రీనివాస్, శింగిరికొండ వేణుగోపాల్, పిన్న రామనాథం, దొడ్డ వేణు మనోహర్, కార్తీక్ భరత్, ఆలయ కమిటీతో అర్చకులు



గురుస్వాములు గందె సంజీవరావు, మర్రి యాదగిరి రాయ సాఫ్ నాగరాజు అంకుస్ లతోపాటు గుమస్తా దేశము పూల శ్రీధర్ మర్రి రాజు వంటశాల బృందం బిక్షపతి గోపి సుమన్ లక్ష్మి లతోపాటు దాతల కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పలు గ్రామాల భక్తులు మాలదరస్వాములు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# రైతులు సేంద్రియ పద్ధతిలో వ్యవసాయ పంట సాగు చేయాలని. మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ





**వెల్దుర్తి ప్రతినిధి డిసెంబర్ 05: తెలంగాణ పత్రిక:**గురువారం ప్రపంచ నేలల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో వెల్దుర్తి రైతు వేదికలో మంగళపర్తి, కుక్కునూరు హస్తాల్పూర్ ,బండపోసంపల్లి గ్రామల రైతు వేదికలలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ, ఈసందర్భంగా రైతులను ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ. ఈ నేల ఆరోగ్యానికి సహకరించే విధంగా జీవన ఎరువులు పంట మార్పిడి పద్ధతులు సేంద్రీయ వ్యవసాయం లాంటి ఆధునిక పద్ధతులను ఆచరిస్తూ రైతులు నేలల ఆరోగ్యాన్ని తద్వారా ఆరోగ్యవంతమైన పంటలను పండించాలి వ్యవసాయ అధికారి ఝాన్సీ సూచించారు. వెల్దుర్తి గ్రామానికి చెందిన రాములు అనే రైతు పొలాన్ని సందర్శించి వరికోయలను తగలబెట్టకుండా పొలాన్ని దున్ని ఎస్ఎస్పి వాడి కోయల్ని కుల్లబెట్టి పోలాన్ని తయారు చేసుకోవాలి అని రైతుకు వివరించారు. అలాగే మండలంలో ఉన్న అందరూ రైతులు వరికోయలను తగలబెట్టి వాతావరణ కాలుష్యానికి దోహదం చేయకుండా ఎస్ ఎస్ పి వాడి కోయల్ని కుల్లబెట్టడం ద్వారా పంట నేలలని తద్వారా నేల సారవంతాన్ని సంరక్షించుకోవాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఏఈ వోలు మజీద్ అలీ, వందన, గౌతమి, రేవతి రైతులు తదితరులు పాల్గొన్నారు

# అనుకున్న లక్ష్యాన్ని సాధించిన అర్జున్..!



తెలంగాణ పత్రిక ఖమ్మంబీ తల్లాడ (డిసెంబర్ 5) తల్లాడ మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన చాపలమడుగు కృష్ణార్జున్ జైలు వార్డెన్ నియమక జరిగింది 9 నెలలు శిక్షణ పొందరు అనంతరం గురువారం హైదరాబాదు చంచలగూడలో విధుల నిమిత్తం ఉన్నత అధికారులప్లేస్మెంట్ వరంగల్ ఇవ్వడం జరిగిందితను అనుకున్న ఉద్యోగాన్ని పొందటానికి సంకల్ప బలంతో కృషిచేసి సాధించారు గతంలో మూడు దఫాలు ఒక్కొక్క మార్కులు పోయినప్పటికీ, దీక్ష పట్టుదలతో లక్ష్యం నీ చేదించారు గత 10 సంవత్సరాలు భార్య పిల్లలు పోషిస్తూ సంసారం ద్వారా ఉన్నప్పటికీ జైలు వార్డెన్ ఉద్యోగాన్ని పొందటం గర్వకారమని గ్రామస్తులు కృష్ణార్జున కు అభినందనలు తెలియజేశారు తల్లిదండ్రులు చాపలమడుగు దేవదనం, తిరుపతమ్మ నిరుపేద కూలీలైనప్పటికీ కొడుకుని చదివించినందుకు ఆశయాన్ని నిలబెట్టినందుకు తల్లిదండ్రులు ఎంతో పుత్రోత్సాహంతో ఉన్నారు ఈ సందర్భంగా కృష్ణార్జున మాట్లాడుతూ మా, అమ్మ నాన్న కష్టానికి ఫలితం సాధించాలని ఆశయంతోనే ఈ ఉద్యోగాన్ని సాధించడం జరిగింది అన్నారు



# హరీష్ రావు అక్రమ అరెస్ట్, విడుదల చేయాలని బిఆర్ఎస్ నాయకుల డిమాండ్,

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్డిసెంబర్ 5 ( తెలంగాణ పత్రిక)**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ని అరెస్ట్ చేసి గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌కు తరలించిన విషయం తెలుసుకొని.. పెద్ద సంఖ్యలో అక్కడకు చేరుకున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు. హరీష్ రావు ని పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారని, ఆయనను వెంటనే విడుదల చేయాలని డిమాండ్. గచ్చిబౌలి పోలీసు స్టేషన్ లో ఉన్న మాజీ మంత్రి హరీష్ రావు, ఎల్ ఓ పీ మధుసూదనాచారి, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యే లు బండారి లక్ష్మారెడ్డి గారు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, వివేకానంద, ఎమ్మెల్సీలు శంబిపూర్ రాజు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మర్రి జనార్ధర్ రెడ్డి, శంకర్ నాయక్, పెద్ది సుదర్శన్ రెడ్డి, పల్లె రవికుమార్, ఎర్రోళ్ల




శ్రీనివాస్, దేవి ప్రసాద్, గోసుల శ్రీనివాస్, కార్పొరేషన్ మాజీ చైర్మెన్లు, ఇతర బీఆర్ఎస్ నాయకులు..

# స్వల్ప కాలిక, దీర్ఘకాలిక ఋణాలు లక్ష్యనుకనుగుణంగా మంజూరు చేయాలి

## -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్






తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 5:గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో, రెండవ త్రైమాసిక బ్యాంకర్ల జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో స్వల్పకాలిక, దీర్ఘకాలిక, మొలికసదుపాయాల ఋణాలు, ఏం.ఎస్.ఏం.ఈ., విద్యా ఋణాలు, గృహ రుణాలు, స్వయం సహాయక బృందాలకు ఋణాలు, ఇతర ప్రాధాన్యత పథకాలకు సంబంధించిన వాటిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెండవ త్రైమాసికంలో సాధించిన ప్రగతి, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి సాధించవలసిన ప్రగతి లపై సమావేశంలో చర్చించడం జరిగిందని తెలిపారు. వార్షిక క్రెడిట్ ప్లాన్ 4695 కోట్లు కాగా సెప్టెంబర్ మాసాంతం వరకు 2030 కోట్లు ఋణాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. నిర్ణయించిన ప్రగతి సాధించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, నాబార్డ్ డి. డి.ఏం. ప్రవీణ్, భారత రిజర్వ్ బ్యాంక్ ఏ.జి.ఏం. రహమాన్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రవికాంత్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, వివిధ శాఖల అధికారులు, వివిధ బ్యాంకుల మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన




**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 5,**మాదక ద్రవ్యాలపై షీటీం, సైబర్ క్రైమ్, కళాబృందం ఆధ్వర్యంలో మాచారెడ్డి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో , కళాబృందం, షీటీం, సైబర్ క్రైమ్, ఏ హెచ్ టి యు గురించి అవగాహన, నార్కోటిక్ టోల్ ఫ్రీ నెంబర్ 1908, లేదా 8712671111, షీటీం నెం. 8712686094, సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930కు, కాల్ చేసి వినియోగించుకోవలేనని చెబుతూ, అత్యవసర పరిస్థితులలో టోల్ ఫ్రీ నెంబర్స్ 100, 108, 1930, 181 లకు ఫోన్ చేసి సమస్యలను తెలిపాలి అన్నారు. ఈ కార్యక్రమాలో కళాబృందం సభ్యులు, పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నవాబ్ పేట్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు

## అనిరుధ్ రెడ్డి,వాకటి శ్రీహరి



మార్కెట్ కమిటీ చైర్మన్ గా హరిలింగం వైస్ చైర్మన్ గా తుల్సి రామ్ నాయక్ 14 మంది డైరెక్టర్లు గా ప్రమాణస్వీకారం చేశారు.సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి పెద్దపీట వేస్తుందని అన్నారు.గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రైతులకు చేసిన రుణమాఫీ వారి మిత్తిలకే సరిపోయిందని,అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిందని గుర్తు చేశారు. ఈరోజు వరకు ఒక్క జడ్చర్ల నియోజకవర్గంలోనే 31,544 మంది రైతులకు మొత్తంగా 250 కోట్ల వరకు రుణమాఫీ,జరిగిందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కొల్లూరును మండలం చేయాలని కోరానని గుర్తు చేశారు.తప్పకుండా రాబోయే రోజుల్లో కొల్లూరు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఇప్పటివరకు జడ్చర్ల నియోజకవర్గంలో రోడ్ల కోసం 153 కోట్ల నిధులను తీసుకొచ్చానని చెప్పారు.నిన్న రాత్రి దొండ్లపల్లి నుంచి ఇప్పటూరు వరకు దాదాపు 1 కోటి 68 లక్షలతో %దీ% రోడ్డు కు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు.గత ప్రభుత్వ పాలన 2022 లో మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గారు కుచ్చర్కల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 5 లక్షలతో శంకుస్థాపన చేసి పని పూర్తి చేయలేదని విమర్శించారు. అదే కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నేను 10 లక్షలతో శంకుస్థాపన చేసి నేడు కొబ్బరికాయ కొట్టి ప్రారంభం చేశానని తెలిపారు. నవాబ్ పేట్ మండల కేంద్రంలో 6 ఎకరాల భూమిని కేటాయిస్తే మినీ స్టేడియంను మంజూరు చేయిస్తానని తెలిపారు.

# కోనోకార్పస్ చెట్ల నరికివేత

## "తెలంగాణ పత్రిక" కథనానికి స్పందన







**నిర్మల్ జిల్లా ప్రతినిధి–డిసెంబర్ 5–తెలంగాణ పత్రిక:–** గత నెలలో "కోనోకార్పస్ చెట్లను తొలగించండి–జిల్లా ప్రజలు" అనే శీర్షికతో వెలువడిన వార్తా కథనానికి అధికార యంత్రాంగం కదిలింది. ఆ వార్త సారాంశం ఆ చెట్ల నుండి వెలుపడే గాలి వల్ల వాయు కాలుష్యం వల్ల ఆస్తమా పేషెంట్లు మరింత రోగాల బారిన పడే అవకాశం లేకపోలేదని అలాంటి చెట్ల నుండి వెలువడే వాయువుల వల్ల పట్టణంలోని ప్రజలు విషవాయువు పీల్చి ఆస్పత్రి పాలవుతున్నారని తెలియజేయడంతో పాటు వాటి ఎదుగుదల వల్ల విష వాయువు పెరగడమే కాకుండా పక్షులు సైతం మృత్యువాత పడుతున్నాయని తెలిపేలా అందులో పేర్కొనడం జరిగింది. దీంతో సోమవారం నుండి పట్టణంలోని ప్రధాన రహదారిపై ఏపుగా పెరిగిన ఆ చెట్లను ఎట్టకేలకు మున్సిపల్ కార్మికులు మొత్తంగా కాకపోయినా సగం వరకు అన్ని చోట్ల విషవాయువును అందించే ఆ కోనోకార్పస్ చెట్లను నరికివేస్తున్నారు. "తెలంగాణ పత్రిక" పలుమార్లు ఈ చెట్ల పెంపకం వల్ల కలిగే నష్టాలను వార్తరూపంలో ప్రచురణ చేయడంతో అప్పటినుండి ఆ చెట్లకి నీటివసతి కల్పించకపోగా ఎలాగైనా వాటిని తొలగించాలి అనేలా మొత్తానికి చెట్టు మధ్యలో నుండి నరికేస్తున్నారు. ఒక్కోచోట కొమ్మలు కొట్టేస్తున్నారు. మొత్తానికి పట్టణ ప్రజలు పీల్చుకునే గాలి ఈ చెట్ల తొలగింపు వల్ల ఎంతో కొంత స్వచ్ఛమైన వాయువు అందినట్లే అని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# మధ్యాహ్నం భోజనంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

## సిద్దిపేట జిల్లా విద్యా అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి

**నంగునూరు, డిసెంబర్ 5 (తెలంగాణ పత్రిక):**మధ్యాహ్న భోజనం విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని సిద్దిపేట జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం నంగునూరు ఉన్నత పాఠశాలలో మండల విద్యా అధికారి తగిరెడ్డి దేశి రెడ్డి అధ్యక్షతన మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్న భోజన నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా అధికారి ఎల్లంకి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరుగుతున్న మధ్యాహ్న భోజనం వల్ల విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్న ఘటనలను దృష్టిలో పెట్టుకొని నిర్వహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వంట గది పరిసరాలతో పాటు వ్యక్తి గత పరిశుభ్రత పాటినుంచి వంట చేయాలని సూచించారు. కుళ్ళిన కూరగాయలు కాకుండా తాజా కూరగాయలు మాత్రమే వాడాలని చెప్పారు. వారంలో మూడు సార్లు మధ్యాహ్నా భోజనంలో ఉడికించిన గుడ్డును ఇవ్వాలని తెలిపారు. రెండు రోజులు ఆకు కూరలతో భోజనం పెట్టాలన్నారు. నాణ్యమైన నిత్యావసర సరుకులు ఉపయోగించాలని, మెనూ ప్రకారం పౌష్టికాహారంతో కూడిన భోజనం విద్యార్థులకు అందించాలని సూచించారు. వంట పాత్రలను శుభ్రంగా కడిగి వాడాలని తెలిపారు. బియ్యాన్ని జల్లెడ పట్టి తుట్టెలు లేకుండా చూడాలని సూచించారు. ఆహార పదార్థాలు కలుషితం కాకుండా చూడాలని అన్నారు. విద్యార్థులను తమ స్వంత పిల్లలుగా భావించి వడ్డన చేయాలన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ ఈ సారి కూడా పదోతరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి మంచి గ్రేడు పొందాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు దుబ్బుడు రవీందర్ రెడ్డి, , సిఆర్పిలు దాసరి పెంటయ్య, మోహన్ బాబు, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి ఆకస్మిక తనిఖీ

## డిప్యూటీ డి. ఎం. హెచ్. ఓ. డాక్టర్ ఎన్. శ్రీనివాస్



**కొడిమ్యాల డిసెంబర్ 05.(తెలంగాణ పత్రిక)**కొడిమ్యాల మండలంలోని తిప్పాయపల్లి ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ కేంద్రాన్ని డిప్యూటీ డి. ఎం. హెచ్. ఓ. డాక్టర్ ఎన్. శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ చేశారు. కేంద్రంలోని రికార్డులను రిజిస్టర్ లను పరిశీలించారు.ప్రజలకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని తెలిపారు. ఆశాలను లెప్రసీ సర్వే చేయాలని తెలిపారు. చెప్యాల ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని చెప్పారు. రిజిస్టర్లు రికార్డులను పరిశీలించి మెడిసిన్ ఎక్స్ పైరీ డేట్లు చూసుకొని మెడిసిన్ ఇవ్వవలెనని సూచించారు. అక్కడి నుండి పూడూరు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి అక్కడ మొక్కలను నాటారు. పూడూరు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం ఎన్క్వాస్ కు ఎంపికైన సందర్భంగా సిబ్బంది అందరూ మంచిగా వర్క్ చేసి ఎన్క్వాస్ లో మంచి మార్కులతో కలిసికట్టుగా పనిచేసి విజయం సాధించాలని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎం శ్రీనివాస్, మండల వైద్యాధికారిని డాక్టర్ ఈ. పరమేశ్వరి, డాక్టర్ సిహెచ్ నరేష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి రాజశేఖర్, హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల అరెస్టు అక్రమం



**నంగునూరు, డిసెంబర్ 5 (తెలంగాణ పత్రిక):**ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి సంఘీభావం తెలిపేందుకు కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లిన మాజీ మంత్రి హరీశ్ రావు, జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయడం అక్రమమని సిద్దిపేట జిల్లా నంగునూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం వారు నంగునూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యమ కాలంలోనే ఆంధ్ర ముఖ్యమంత్రి ఎన్నో ఇబ్బందులు పెట్టి ఎంతమందిని అరెస్టు చేసినా భయపడ లేదని అన్నారు. అప్పుడు భయపడని బిఆర్ఎస్ కార్యకర్తలను ఇప్పుడు అక్రమంగా అరెస్టులు చేస్తే ఎలా భయపడతారని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలతో పాటు ఇచ్చిన 420 హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు నిరసన తెలుపుతూనే ఉంటామని, ఎంత మందిని అరెస్టు చేసినా అక్రమ అరెస్టులను ఖండిస్తూనే ఉంటూ అడుగడుగునా నిలదీస్తామన్నారు. తాము ప్రతిపక్షంలో ఉన్నందున అధికార పార్టీ ఇచ్చిన హామీలను ఖచ్చితంగా నెరవేర్చే వరకు నిలదీస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్లు మహిపాల్ రెడ్డి, కోల రమేశ్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు వీరయ్య గౌడ్, బద్దిపడగ కృష్ణారెడ్డి, కోల మహేందర్ గౌడ్, దాకూరి భాస్కర్ రెడ్డి, చెలకాని మల్లేశం, బాలు, సిద్దు వెంకట్ రెడ్డి, మల్లేశం, సతీష్ రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైబర్ నేరాలు, పోలీస్ చట్టాలపై అవగాహన



**మద్దూరు, డిసెంబర్ 05, (తెలంగాణ పత్రిక):**మద్దూరు మండలంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరాలు, గుడ్ టచ్, బాడ్ టచ్, ఈవ్ టీజింగ్, నూతన చట్టాలపై చేర్యాల సీఐ లక్కెపురం శ్రీను ఆధ్వర్యంలో షీటీమ్ బృందం అవగాహన కలిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకునే సమయంలో ఎలాంటి చెడు అలవాట్లకు, ఆలోచనలకు తావియ్యకూడదని సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందఇ అన్నారు. షీటీమ్ యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. అలాగే విద్యార్థి దశ చాలా కీలకమని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించి క్రమ శిక్షణతో ముందుకు వెళ్లాలని సూచించారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ షేక్ మహబూబ్, ఎస్ఐ సౌజన్య, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్ట్ హేయమైన చర్య

## - మున్సిపల్ చైర్ పర్సన్ గందెరాధిక -శ్రీనివాస్.
## - ప్రజాస్వామ్యంలో అరెస్టులు సరికాదు.



**హుజురాబాద్ డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక)** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హైదరాబాదులో తన నివాసంలో పోలీసులు అరెస్టు చేయడం హేయమైన చర్య అని మున్సిపల్ చైర్ పర్సన్ గందెరాధిక శ్రీనివాస్ అన్నారు. తన ఫోన్ టాపింగ్ చేస్తున్నారని బంజారా హిల్స్ ఏసిపి అనుమతి తోనే ఫిర్యాదు చేయడానికి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పోలీస్ స్టేషన్ కి వెళ్లారని అన్నారు. పోలీస్ స్టేషన్ కి కంప్లైంట్ ఇయ్యడానికి వెళ్తే విధులకు ఆటంకం కలిగించారని సిఐ ఫిర్యాదు చేయడం పోలీసుల విజ్ఞతికేవదిలేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే ఇంటి సరళిలో 100 మంది పోలీసులు పెట్టి ఇంట్లో చొరబడి అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదన్నారు.ఎప్పటికప్పుడు ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం పోరాడుతామని వారు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు పోరాడుతూ ప్రజా పక్షాన ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ప్రతాప్ తిరుమల్ రెడ్డి అపరాజ ముత్యం రాజు మక్కపల్లి కుమారస్వామి బిఆర్ఎస్వి నాయకులు విడపు అనురాగ్, శివసాయి , గాలి సాయి, అనుదీప్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ లో వార్డ్ నెంబర్లను సరిచేయాలి

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**తెలంగాణ పత్రిక కామరెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 5.**గురువారం సాయంత్రం కలెక్టరేట్ నుండి ఎంపీడీఓ లు, తహసీల్దార్లు, ఆర్డీఓ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇటీవల సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ లో వార్డ్ నెంబర్లను తప్పుగా నమోదు చేయడం జరిగినట్లు గుర్తించడం జరిగిందని, ఓటరు జాబితా ప్రకారం ఇంటి నెంబర్ ల ప్రకారం వార్డ్ నెంబర్ వేయడం లను ఈ రోజు లోగా సరిచేసుకొని, సాఫ్టువేర్ అందుబాటులోకి రాగానే సరిచేయాలని తెలిపారు. ఇందుకు పంచాయతీ సిబ్బంది సిద్ధంగా ఉండాలని, వార్డ్ నెంబర్లను సరిచేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ వార్డ్ లోని నెంబర్లను కూడా సరిచేసుకోవాలని అన్నారు. గ్రాడ్యుయేట్, టీచర్ల నియోజక వర్గం లోని పెండింగులో ఉన్న దేర్ఖాస్తులను పరిశీలించి ప్రాసెస్ చేయాలని తహసీల్దార్లు, ఈఆర్ఓ లను కలెక్టర్ ఆదేశించారు.ఎస్ఎస్ఆర్ క్రింద ఫారం 6,7,8, లు లాగిన్ లో ఉన్న వాటిని తహసీల్దార్లు, ఆర్డిఒ లు ఆయా ఫారాలను ప్రాసెస్ చేయాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, సీపీఒ రాజారాం, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన ఆరు గంటలను వెంటనే అమలు చేయాలి

## - ఎంసిపి ఐయు పార్టీ జిల్లా కార్యదర్శి జబ్బర్



**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 5.**రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయ ఏవో కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఎంసీపీఐయు పార్టీ జిల్లా కార్యదర్శి జబ్బర్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని అలాగే ఏవైతే పాత పెన్షన్ విధానాన్ని కొనసాగిస్తామనడం సరేంది కాదని అన్నారు. పాత పెన్షన్ తోటి కలిపి గుర్తించిన ఆరులైన కొత్త వారికి పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. పూర్తిగా ఆరు గ్యారెంటీలకు అమలు చేసిన తర్వాతే సంబరాలు చేసుకోవాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సదానందం, నీల, మంజుల, బట్ట లక్ష్మి, ప్రసాద్, లలిత, రమేష్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# 41వర్డ్ లో అభివృద్ధి పనులలో భాగంగా

## - నీటి ఎదుటి నివారణకు చర్యలు



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 5,కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని41వ వార్డ్ లో కార్కణ గల్లి లో త్రీవ నీటి ఎదుటి కరణగా స్థానిక కుటుంబాల కోరిక మేరకు కౌన్సిలర్ కాళ్ళ రాజమణి గణేష్ చొరవ తీసుకుని 15 వ ఫైనాన్స్ నుండి 2 లక్షల రూపాయలను ప్రభుత్వ సలహాదారు మహ్మద్ ఆలీ షబ్బీర్ , చైర్మన్ గడ్డం ఇందు ప్రియ చంద్రశేఖర్ రెడ్డి సహకారంతో మంజూరు చేయించుకొని 41 వార్డ్ లో నీటి సమస్య తీర్చడం జరిగిందని కౌన్సిలర్ రాజమణి గణేష్ తెలిపారు. నీటి సమస్యను దృష్టిలో ఉంచుకొని కాలనీ వాసులు నీటి అవసరం నిమిత్తం కార్కనా గల్లి లో కాలనీ వాసులు కొరకు బొర్ వేయడం జరిగిందని, గల్లి వాసులతో కలిసి వేసిన బోరను ప్రారంభించడం జరిగిందన్నారు. 80 ఫీట్స్ కే వాటర్ పడ్డాయని, భవిష్యత్తు గురించి ఆలోచించి 500 పీట్ల వరకు బోర వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో కాలనీవాసులు ముంతాజ్ అలీ,ఆశ్రాఫ్ అలీ,ఖాజా, ఆసన్, అజీమ్,యూనిస్, మోసిన్,అహ్మద్, జలీల్, ముస్తఫా,సతీష్ వడ్ల, ఖదీర్,అశ్లమాలి, ఇదుల్ తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లాకు వచ్చిన ప్రొబెషనరీ ఐ.పి.యస్



**నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి.డిసెంబర్** –05తెలంగాణ పోలీస్ అకాడమి నుండి నిజామాబాద్ జిల్లాకు ప్రొబెషనరీ నిమిత్తం వచ్చిన సాయికిరణ్ పత్తిపాక, ఐ.పి.యస్. 3వ తేదీ మంగళవారం రావడం జరిగింది.శ్రీ సాయికిరణ్, ఐ.పి.యస్.76 ఆర్.ఆర్ (2023 ) బ్యాచ్,స్వస్థలం: వరంగల్ జిల్లా వాస్థవ్యాలు, విధ్యాబ్యాసం: బి.ఈ సివిల్ ఇంజనీర్,ఎమ్.బి.ఏ చేశారు. 29 వారాల పాటు శిక్షణ నిమిత్తము వచ్చారు.

# ఎమ్మెల్యే ను మర్యాద పూర్వకంగా కలిసినా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు



ఇల్లంతకుంట – డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక) మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగ ఎన్నికైన ఎర్రోజు సంతోష్ కుమార్ గురువారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే సంతోష్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించారు..

# మట్టితోనే మనిషి మనుగడ

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 05 తెలంగాణ పత్రిక:-** మనందరికీ స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం తెలుసుగానీ ప్రపంచ నేల, మట్టి దినోత్సవం అనేది ఒకటి ఉందని తెలియదు. ఎందుకంటే దీని గురించి అంతగా ప్రచారం జరగట్లేదు. కానీ ఇది చాలా ముఖ్యమైనది. మనం జీవించేందుకు నేల కావాలి, ఆహారంపండించేందుకు నేల కావాలి, నేల లేనిదే మనము లేము.ఉద్దేశ్యంఆహార భద్రత, ఆరోగ్యకరమైన పర్యావరణ వ్యవస్థలు, మానవ శ్రేయస్సు కోసం నేల నాణ్యత పై అవగాహన కల్పించడం ప్రపంచ నేల, మట్టి దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం.చరిత్రజి2002లో ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ సాయిల్ సైన్సెస్ ప్రపంచ నేల, మట్టి దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం డిసెంబర్ 5న జరుపుకోవాలని సిఫారసు చేసింది. 2012లో థాయిలాండ్ దేశం నాయకత్వంలో, గ్లోబల్ పార్ట్నర్షిప్ చట్రంలో ప్రపంచ అవగాహన పెంచే వేదికగా అధికారికంగా నేల, మట్టి దినోత్సవం ఏర్పాటు చేయడానికి ఎఫ్ఏఓ మద్దతునిచ్చింది. ఎఫ్ఏఓ సమావేశం 2013 జూన్ లో ప్రపంచ నేల దినోత్సవం ఏకగ్రీవంగా ఆమోదించింది, 68వ యు యెన్ సర్వసభ్య సమావేశంలో అధికారికంగా ఈ దినోత్సవాన్ని ప్రకటించాలని అభ్యర్థించింది. 2013 డిసెంబర్ లో 68వ సర్వసభ్య సమావేశంలో యు ఎన్ జనరల్ అసెంబ్లీ డిసెంబర్ 5ను ప్రపంచ నేల దినంగా ప్రకటించింది. మొదటి ప్రపంచ నేల, మట్టి దినోత్సవాన్ని 2014 డిసెంబర్ 5న జరుపుకున్నారు. నేల కాలుష్యంనేడు ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న కాలుష్యాలలో నేల కాలుష్యం కూడా ఒకటి. భూ ఉపరితలాన్ని 71 శాతం ఆవరించి ఉంది. కేవలం 29 శాతం మాత్రమే నేల ఆవరించి ఉంది. మనం తినే ఆహారంలో 95శాతం మట్టి నుండి వస్తుంది..ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయానికి అవసరమైన నీటిలో 90 శాతం నీటికి మట్టే ఆధారం.71 శాతం పేదలు మట్టి నిస్సారం అవడం వల్ల ప్రత్యక్షంగా ప్రభావితం అవుతున్నారు. 52 శాతం వ్యవసాయ భూములు ఇప్పటికే నిస్సారమయ్యాయి. మట్టి నిస్సారం అవడం వల్ల, భూమి మీద వృక్ష సంపద, ఉత్పాదకత 20 శాతం తగ్గిపోయింది..నేల క్షీణత ప్రపంచవ్యాప్తంగా 320 కోట్ల మంది ప్రజలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.వరదలు భారీ వర్షాలు నేలకోతకు కారణం అవుతున్నాయి. సారవంతమైన నేల పైపొర కొట్టుకుపోవడాన్ని మృత్తిక క్రమక్షయం అంటారు..అలాగే నీరు ఎక్కువ కాలం పాటు ఒకే చోట నిల్వ ఉండడం వల్ల నేల ఉప్పురికి సారాన్ని పోగొట్టుకుంది.పరిశ్రమలు రసాయన వ్యర్థాలను, నేలపై విచక్షణ రహితంగా పోరాటం వల్ల, వ్యవసాయ రంగంలో పురుగుల మందులను ఎక్కువగా ఉపయోగించడం వల్ల నేల విషతుల్యం అవుతుంది. దీనివల్ల నేల సారం దెబ్బతింటుంది.నివారణ చర్యలు మనిషి నడిచేది మట్టి పైనే. నిలిచేది మట్టిపైనే, మనిషి పోయాక ఆయన మీద కప్పేది మట్టే. మనిషి పుట్టినప్పటి నుండి.. చనిపోయేంతవరకు మట్టితో మనిషిది విడదీయరానిబంధం..అలాంటి మట్టిని కాపాడుకోవడం మనందరి బాధ్యత. నేల పరిరక్షణ పద్ధతుల ద్వారా నేల కోతను తగ్గించవచ్చు. నేల నిర్మాణాన్ని మెరుగుపరచవచ్చు. తద్వారా స్థిరమైన వ్యవసాయ పద్ధతులను పెంపొందించడం, సహజ ఆవాసాలను సంరక్షించడం చేయవచ్చు, నీటి వనరుల నిర్వహణ ద్వారా అధిక నాణ్యత గల



నీటిని సమర్థవంతంగా ఉపయోగించడం అడవుల పెంపకం, సుస్థిర వ్యవసాయ పద్ధతులు, పర్యావరణ బాధ్యతను ప్రోత్సహించడం నేల ఆరోగ్యం, ఉత్పాదకతకు సంబంధించి అనేక సమస్యలను పరిష్కరించడానికి గ్రామాల్లో వర్క్ షాప్ లు, శిబిరాలు, ఇతర కార్యక్రమాలను ఏర్పాటు చేయడం ద్వారా నేల తల్లిని కాపాడుకోవచ్చు.(డిసెంబర్ 5,ప్రపంచ నేల, మట్టి దినోత్సవం సందర్భంగా) లీగల్ కన్సల్టెంట్ అండ్ అడ్వకేట్, సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షులు రాజలింగు మోతే 9676761221

## విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలి

### మండల విద్యాధికారి శ్రీనివాస్



**కొమురంభీమ్ ఆసిఫాబాద్ లింగాపూర్ డిసెంబర్ 05:తెలంగాణ పత్రిక** ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండలంలోని జిల్లా ప్రాథమిక పాఠశాల లో ఎంపిపిఎస్, ఎంపియుపిఎస్, టిడబ్ల్యూపిఎస్, కెజీబివీ పాఠశాల ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజనం కార్మికులతో సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సమావేశం లో ఏంఇఓ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతీ పాఠశాలలలో మధ్యాహ్నం భోజనం విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని వారన్నారు,ప్రతీ రోజు మేనో ప్రకారం భోజనం అందించాలని సూచించారు,వంటగది, పాఠశాల ఆవరణలో శుభ్రత ఉంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సి ఆర్ పి సంజీవ్, ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజనం కార్మికులు పాల్గొన్నారు.

## అక్రమకేసులు, అరెస్టులతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న రేవంత్ ప్రభుత్వం

### -నిర్భంధాలతో ప్రశ్నించే గొంతులను ఆపలేరు
### - మాజీ మంత్రి హరీష్ రావు అరెస్ట్ దుర్మార్గం
### -గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

**గజ్వేల్ ప్రతినిధి, డిసెంబర్ 05, (తెలంగాణ పత్రిక):**అక్రమ అరెస్టులు, కేసులతో రేవంత్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నదని, నిర్భందాన్ని ప్రయోగించి ప్రశ్నించే గొంతులు నొక్కెయాలని ప్రయత్నిస్తున్నదని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ విమర్శించారు. గజ్వేల్ లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి పాలనలో అడుగడునా హక్కులను కాలరాస్తూ రాజ్యాంగ విలువల్ని మంటగలుపుతుందని అన్నారు. ఆరు గ్యారంటీలతో పాటు ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఏడో గ్యారంటీ అని మాట్లాడిన రేవంత్ రెడ్డి మాటలు నీటి మీద రాతలే అయ్యాయని ఏద్దేవా చేశారు. కేవలం ప్రతిపక్ష నాయకులను అదుపు చేసేందుకే పోలీసులు పని చేస్తున్నారని రాష్ట్రంలో శాంతి భద్రతలు గాలికొదిలేశారని అన్నారు. నిత్యం అనేక చోట్ల హత్యలు, మానభంగాలు, దోపిడీలతో రాష్ట్రంలో క్రైమ్ రేట్ పెరుగుతూ ఉండగా ప్రభుత్వం మాత్రం ప్రతిపక్ష నాయకులను వేధించేందుకే పోలీసులను వాడుతుందని అన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేసి ప్రజలకి సంక్షేమ ఫలాలను అందించాలని అనునిత్యం ప్రభుత్వాన్ని



నిలాదీస్తున్న ప్రతిపక్ష నేతలను అక్రమ కేసులు పెట్టి వేదించడమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అయినా నిర్భంధాలు అరెస్టులు బిఆర్ఎస్ పార్టీకి కొత్త కాదని వీటన్నిటిని ఎదుర్కొనే పోరాడి తెలంగాణ సాధించామని అన్నారు. అక్రమ కేసులు అరెస్టులతో బిఆర్ఎస్ నేతల గొంతు నొక్కలేరని ఆరు గ్యారంటీలను అమలు చేసే వరకు అవిశ్రాంతంగా ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామని అన్నారు. ఈ రోజు హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మీద అక్రమంగా కేసు నమోదు చేయడంతో సంగీభావం ప్రకటించడానికి వెళ్లిన హరీష్ రావును, మాజీ మంత్రులు ఎమ్మెల్యేలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకొని ప్రశ్నించే గొంతులను ఆపివేయాలనుకోవడం మూర?త్వమని ఇప్పటికైనా ఇటువంటి చర్యలను ఆపివేసి పాలనపై దృష్టి పెట్టాలని, లేకుంటే రాబోయే రోజుల్లో ప్రజలందరిని ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.

## ఎత్తోండలో దుస్తులు వితరణ

### ఎవడి మాట వినడు సీతయ్య.
### ఆర్ 24 టీవీ చానల్ ఎండి.మండవ రమాదేవి.



**నిజామాబాద్ కోటగిరి మండలం (తెలంగాణ పత్రిక)** డిసెంబర్ 5.కోటగిరి మండలంలోని ఎత్తోండ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎత్తోండ క్యాంప్ గ్రామానికి చెందిన సంఘసంస్కర్త ఆదినారాయణ టీవీతల్లిదండ్రులు మండవ వరమ్మ అంజయ్య, క్రీస్తు శేషులు రమాదేవి జ్ఞాపకార్థం కొరకు వృద్ధులకు చీరలను వితరణ చేశారు. మండవ రమాదేవి మాట్లాడుతూ... గత 25 సంవత్సరాల నుండి మండవ ఆదినారాయణ సేవా కార్యక్రమాలు చేస్తూ గ్రామంలోని వృద్ధులకు వస్త్రధారణ చేస్తూ.పాఠశాల విద్యార్థులకు నగదు బహుమతులను అందజేస్తూ కార్యక్రమాలను చేపట్టారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం సహకారంతో గ్రామంలో వృద్ధులకు దుప్పట్లను చీరలను వితరణ చేయడం చాలా అభినందనీయమని కొనియాడారు. పాఠశాలలోని విద్యార్థినిలకు పదోతరగతిలో ఉత్తీర్ణత సాధించిన పేద విద్యార్థినులకు 6గురుకి ఒక్కొక్కరికి పదివేల చొప్పున పై చదువుల కొరకు బొమ్మ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి హరిత దంపతులు నగదు రూపంలో ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం





సంఘసంస్కర్త ఆదినారాయణకు ఆర్ 24 టీవీ ఛానల్ ఎండి రమాదేవి పాఠశాల ఉపాధ్యాయ బృందం హైదరాబాద్ బొమ్మ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి దంపతులు ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో కోటగిరి మండల విద్యాభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అలివేలు పాఠశాల ఉపాధ్యాయ బృందం మండల ఆదినారాయణ శ్రీ వివేకానంద హై స్కూల్ ప్రిన్సిపాల్ గోగినేని రజిని శ్రీనివాస్ లైన్స్ క్లబ్ కోటగిరి మాజీ అధ్యక్షులు హనుమంతరావు. విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 11 వరకు ఓపెన్ పది,ఇంటర్ ప్రత్యేక అడ్మిషన్లు

**నంగునూరు, డిసెంబర్ 5 (తెలంగాణ పత్రిక):**సార్వత్రిక పాఠశాలలో(ఓపెన్ స్కూల్) లో 2024-25 విద్యా సంవత్సరానికి ఈ నెల 11 వరకు ప్రత్యేక ప్రవేశాలకు అవకాశం ఉందని సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి, సార్వత్రిక విద్యాపీఠం ఉమ్మడి మెదక్ జిల్లా సమన్వయకర్త వెంకటస్వామి తెలిపారు. గురువారం నంగునూరు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సార్వత్రిక పాఠశాల (ఓపెన్ స్కూల్) గోడ పత్రికను ఆవిష్కరించి కర పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ కారణాలతో మధ్యలో చదువు మానేసిన వారికి సార్వత్రిక పాఠశాల(ఓపెన్ స్కూల్) మంచి అవకాశం అని చెప్పారు. ఆసక్తి గలవారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సార్వత్రిక పాఠశాలలో అందించే పదవ తరగతి, ఇంటర్ కోర్సులు రెగ్యులర్ కోర్సులకు సమానమని అన్నారు. రెగ్యులర్ పాఠశాలల్లో అందించే పదవ తరగతి,



ఇంటర్ కోర్సులకు సమానంగా ఓపెన్ పది, ఓపెన్ ఇంటర్ కోర్సులతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు వుంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా ధికారి తగిరెడ్డి దేశి రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలుగా ఎన్నికైన ఆంక్షారెడ్డికి సన్మానం

**గజ్వేల్ ప్రతినిధి, డిసెంబర్ 05, (తెలంగాణ పత్రిక):**తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలుగా ఎన్నికైన సందర్భంగా ఆంక్షారెడ్డిని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ గజ్వేల్ పట్టణ అధ్యక్షులు ఈదుగాని శివులు, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ ఉపాధ్యక్షులు గుండు లక్ష్మణ్ లు గురువారం గజ్వేల్ పట్టణంలో శలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆమెతో పాటు పలువురు జిల్లా యువజన అధ్యక్షులుగా, అసెంబ్లీ యువజన అధ్యక్షులుగా, కార్యదర్శులుగా, జనరల్ సెక్రెటరీగా, మండల అధ్యక్షులుగా, మండల ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా యువజన కాంగ్రెస్ టీంకు హార్దిక ర్థిక శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు. అంతే కాకుండా భవిష్యత్తులో ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులు పొందాలని, ఉన్నత స్థాయిఎదగాలని ఆకాంక్షిస్తూ హార్థిక



శుభాకాంక్షలు తెలియ జేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ కలిసి కాంగ్రెస్ పార్టీ జెండాను ఎదురవేస్తామని స్పష్టం చేశారు.

## రేబర్తి ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ సొసైటీ పోస్టర్ ఆవిష్కరణ

**మద్దూరు, డిసెంబర్ 05, (తెలంగాణ పత్రిక):**మద్దూరు మండల పరిధిలోని రేబర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం తెలంగాణ ఓపెన్ స్కూల్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కోఆర్డినేటర్ వెంకటస్వామి, పాఠశాల ఓపెన్ స్కూల్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ చంద్రభాను, ఖాదిర్ ఉపాధ్యాయులు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ వెంకటస్వామి మాట్లాడుతూ చదువు మధ్యలో మానేసిన వారికి ఉద్యోగ పదోన్నతి కోరేవారికి గృహిణిలకు చదువుకోవడానికి ఒక మంచి అవకాశం అని ఇట్టి అవకాశాన్ని అందరూ సద్వినియోగపరచుకొని ఉన్నత చదువులు చదువు కోవాలని కోరారు. ఈనెల 11 వ తారీకు వరకు తుది గడువు ఉన్నందున అందరూ గడువు లోపల అడ్మిషన్లు పొందాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల అసిస్టెంట్ కోఆర్డినేటర్ చంద్రభాను మాట్లాడుతూ చదువు ద్వారా మన యొక్క భవిష్యత్తును గొప్పగా నిర్మించుకోవచ్చుని అన్నారు. 14 సంవత్సరాలు నిండిన




ప్రతి ఒక్కరూ ఓపెన్ స్కూల్ పదవ తరగతికి అర్హులని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు శిరీష, సంపత్ కుమార్, చంద్రారెడ్డి శ్రీనివాసరెడ్డి, కవిత తిరుమలేష్, నస్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. మిగతా వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరని కోరారు. 7893597519, 9948250886.

## పట్టపగలు దొంగ హడావిడీ

**నంగునూరు, డిసెంబర్ 5 (తెలంగాణ పత్రిక):**సిద్దిపేట జిల్లా



నంగునూరు మండల కేంద్రంలో మధ్యాహ్న సమయంలో తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగ హడావుడి సృష్టించాడు. నంగునూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి ఎదురుగా నివాసం ఉంటున్న ఇంటి కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లారు. ఈ విషయాన్ని గమనించిన వ్యక్తి దొంగతనానికి ప్రయత్నించాడు. కుటుంబ యజమాని వానరాశి ప్రేమలత తన కుమారుడిని పాఠశాల నుంచి తీసుకురావడానికి వెళ్లేందుకు ఇంటికి తాళం వేసి వెళ్లిపోయింది. ఈ క్రమంలో ఆ వ్యక్తి తాళాన్ని తీసి ఇంట్లోకి వెళ్లాడు. అదే సమయానికి ఇంటి యజమాని వచ్చారు.



దొంగను పట్టుకొని దేహశుద్ధి చేసి, రాజగోపాల్ పేట పోలీసులకు సమాచారం అందించారు. పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకొని నిందితుడిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## నేల దినోత్సవం సందర్భంగా రైతులకు అవగాహన

**తొగుట, డిసెంబర్ 05, (తెలంగాణ పత్రిక):**తొగుట మండల పరిధిలోని పెద్దమాసాన్ పల్లి రైతు వేదికలో గురువారం అంతర్జాతీయ మృత్తిక (నేల) దినోత్సవాన్ని పురస్కరించుకొని నేల సంరక్షణపై రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. రైతులకు నేల సంరక్షణ కొరకు పలు సూచనలు చేశారు. జీలుగ, జనుము, పచ్చి రొట్ట పంటలు వేయుట, మితంగా రసాయన ఎరువులు వాడుట, వరి కొయ్యకాలు భూమిలో కలియ దున్నుట, భూసార పరీక్షలు అనుసరించి ఎరువులు వాడుట, సేంద్రియ ఎరువులు వాడుట, పంట మార్పిడి చేయుట, రైతులకు వరి కొయ్యకాలు కాల్చుట వలన కలిగే నష్టాలపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మోహన్, విస్తరణ అధికారి నాగార్జున రైతులు నారాయణరెడ్డి, ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు




## ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన కాంగ్రెస్ నాయకులు

**భీమారం, డిసెంబర్ 04(తెలంగాణ పత్రిక ):**భీమారం మండల కేంద్రంలో గల జెడ్పిఎచ్ఎస్ పాఠశాలని సందర్శించి మంచి నీటి సౌకర్యం గురించి ఆరా తీసి మూత్ర శాలల నిర్వహనను పాఠశాల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలని, మెనూ ప్రకారం రోజు ఆహారం అందించాలని అన్నారు. మధ్యాహ్నం భోజన శాలను పరిశీలించి సమస్యలని శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ నాయకులు కొక్కుల నరేష్, భూనేని సుధాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జన్మదిన వేడుకలు ఘనంగా- విద్యార్థులకు పండ్లు పంపిణీ



తెలంగాణ పత్రిక డిసెంబర్ 05 రాయికోడ్ మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామ శివారులో తెలంగాణ గురుకుల పాఠశాల లో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య ,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యార్థులకు మైనార్టీ నాయకులు పత్తూరు అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య,. కాంగ్రెస్ పార్టీ మండల సభ్యులు వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా విదర్శన్ రెడ్డి ఎన్నిక



తెలంగాణ పత్రిక రాయికోడ్ (డిసెంబర్ 5 )రాయికోడ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మండలంలోని సంగాపూర్ గ్రామానికి చెందిన విదర్శన్ రెడ్డి చెందినఎన్నికయ్యారు. గురువారంతనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఎన్నికైన విదర్షన్ రెడ్డి కు కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## బిఆర్ఎస్ నాయకుల అరెస్టు అక్రమం



జహీరాబాద్ డిసెంబర్ 5 (తెలంగాణ పత్రిక):ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి సంఘీభావం తెలిపేందుకు కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లిన మాజీ మంత్రి హరీశ్ రావు, జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయడం అక్రమమని మండల ఉపాధ్యక్షులు మల్లేష్ కురుమ అన్నారు గురువారం వారు నంగునూరులో ఏర్పాటు చేసిన వారు మాట్లాడుతూ ఉద్యమ కాలంలోనే ఆంధ్ర ముఖ్యమంత్రి ఎన్నో ఇబ్బం దులు పెట్టి ఎంతమందిని అరెస్టు చేసినా భయపడ లేదని అన్నారు. అప్పుడు భయపడని బిఆర్ఎస్ కార్యకర్తలను ఇప్పుడు అక్రమంగా అరెస్టులు చేస్తే ఎలా భయపడతారని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలతో పాటు ఇచ్చిన 420 హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు నిరసన తెలుపుతూనే ఉంటామని, ఎంత మందిని అరెస్టు చేసినా అక్రమ అరెస్టులను ఖండిస్తూనే ఉంటూ అడుగడుగునా నిలదీస్తామన్నారు తాము ప్రతిపక్షంలో ఉన్నందున అధికార పార్టీ ఇచ్చిన హామీలను ఖచ్చితంగా నెరవేర్చే వరకు నిలదీస్తూనే ఉంటామని స్పష్టం చేశారు

## గొర్రెను ఢీకొని యువకుడి మృతి

వెల్దుర్తి ప్రతినిధి డిసెంబర్ 05 తెలంగాణ పత్రిక:గొర్రెను ఢీకొని ఓ యువకుడు మృతి చెద్ద సంఘటనవెల్దుర్తి మండలంలోని కాళేశ్వరం బ్రిడ్జి సమీపంలో గురువారం సాయంత్రం జరిగింది వెల్దుర్తి నుండి శివంపేట మండలం పాముండ గ్రామానికి వెళుతున్నటువంటి తరుణంలో గొర్రె ద్విచక్ర వాహనానికి అడ్డం రావడంతో ద్విచక్ర వాహన దారుడు అతి వేగం వలన ప్రమాదం జరిగిందని పొలాలలో పనిచేస్తున్న వ్యక్తులు తెలియజేశారు వివరాలలోకి వెళితే శివంపేట మండలం పాంబండ గ్రామానికి చెందిన మన్నె రాజు (28) గా గుర్తించారు మృతుడి తండ్రి గతంలో చనిపోయారని తల్లి మన్నే ఎల్లవ్వ మృతుడి భార్య నవనీత ఇరువురికి గత మూడు సంవత్సరాల క్రితమే కౌడిపల్లి మండలం వెంకటపురం గ్రామంలో వివాహం జరిగిందని మృతుడు ఔటర్ రోడ్డు రింగు వద్ద పనులను చేసేవాడని గురువారం నాడు ఫ్యాన్ చెడిపోయిందని దానిని బాగు చేయించుకొని వస్తానని వెల్దుర్తి మండల కేంద్రంలో ఎలక్ట్రికల్ దుకాణంలో మరమ్మత్తులు చేయించుకొని తిరుగు ప్రయాణంలో మృతి వాతకు గురి కావడంతో గ్రామంలోని విషాద ఛాయలు అనుముకున్నాయి మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని వెల్దుర్తి ఎస్ఐ రాజు తెలిపారు.



# నూతన యువజన కాంగ్రెస్ అధ్యక్షునికి ఘన సన్మానం

వెంకటాపురం తెలంగాణ పత్రిక డిసెంబర్ 5 : ములుగు జిల్లా నూగురు వెంకటాపురం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఘన విజయం సాధించిన చిట్టెం సాయి కృష్ణ స్వామికి గురువారం స్థానిక అతిథి గృహం ఆవరణలో మండలం, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంయుక్తంగా సన్మానించి అభినందనలు తెలిపారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన చిట్టెం సాయి కృష్ణ స్వామి మాట్లాడుతూ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల పర్యవేక్షణలో యూత్ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు అర్హతలైన వారికి అందే విధంగా కృషి చేస్తానన్నారు. అనంతరం మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా గార్లపాటి క్రాంతి కుమార్ ను ఎన్నుకున్నారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఘన విజయానికి యూత్ కాంగ్రెస్ కృషి చేస్తామని ఈ సందర్భంగా అధ్యక్షుడు చిట్టెం సాయి కృష్ణ స్వామి హామీ ఇచ్చారు. పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పరస్పరం మిఠాయిలు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



సయ్యద్ హుస్సేన్ బ్లాక్ కాంగ్రెస్ చిడం సాంబశివరావు కాంగ్రెస్ నాయకులు బాలసాని వేణు, రమేష్, మురళి, మద్దుకూరి ప్రసాద్,ఇంకా పలువురు నాయకులు కార్యకర్తలు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ములుగు జిల్లా ఏటూరునాగారంలో బస్ డిపో మంజూరు చేయడం పట్ల ఆయా శాఖాల మంత్రులకు, మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎం కప్ పోటీలను విజయవంతం చేయాలి. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 05 తెలంగాణ పత్రిక:తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయాలనే ఆలోచనతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ మండల జిల్లా స్థాయి సీఎం కప్ 2024 పోటీలను విజయవంతంగా నిర్వహించాలి. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. యువజన క్రీడల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో గ్రామస్థాయి పోటీలను ఈనెల 7- 8 వ తేదీలలో నిర్వహించవలసిందని, మండల స్థాయి సీఎం కప్ పోటీలను 10 నుండి 12 వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అలాగే జిల్లాస్థాయి సీఎం కప్ పోటీలు 16 నుంచి 21 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అలాగే పోటీల నిర్వహణలో అవలంబించవలసిన నియమ నిబంధనలను మరియు పాటించవలసిన విధివిధానాలను కలెక్టర్ అందరికీ వివరించుతూ మెదక్ జిల్లాలో వివిధ స్థాయిలో సీఎం కప్ పోటీలు విజయవంతంగా నిర్వహించడానికి తమ వంతు సహకారం అందించగలరని కోరారు. ని యమ నిబంధనలకు ఎంట్రీ ఫారంల యొక్క నమూనాను నిర్వహిం చవలసిన క్రీడ అంశముల గురించి న వివరములను ఇవ్వడం జరిగింది జిల్లాలో జరుగుతున్నటువంటి ఇంత చక్కటి క్రీడా పోటీలలో జిల్లా అధికారులతో



కూడిన కమిటీ ఏర్పాటు చేయడంతో పాటు మండల స్థాయిలో ఎంపీడీవోలు ఎంఈఓ లు వ్యాయామ ఉపాధ్యాయులతో కూడిన కమిటీ తరపున మన అందరి సహాయ సహకారాలను అందించాలని తెలంగాణ రాష్ట్రంలో మెదక్ జిల్లా కి ఎక్కువ పతకాలు లభించేలా కృషి చేయాలని వ్యాయామ ఉపాధ్యాయులకు, పిడీలకు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# సంత్ శ్రీసేవరాల్ మహారాజ్విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి





వెల్దుర్తి ప్రతినిధి డిసెంబర్ 05 తెలంగాణ పత్రిక:వెల్దుర్తి మండలం చర్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో వరదవాణి చెరువు లంబాడా తండలో నూతనంగా నిర్మించినటు వంటి శ్రీశ్రీశ్రీ జగదంబ మాత సంత్ శ్రీ సేవాలాల్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి గురువారంనర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మరెడ్డి హాజరయ్యారుఆమె మాట్లాడుతూ లంబాడి తండాలలో శ్రీశ్రీశ్రీ జగదంబ మాత సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహానీ ప్రతిష్టించడం ఎంతో సంతోషకరమని గిరిజనుల కుల దైవం అయినటువంటి సేవాలాల్ మహారాజ్ దీవెనలు తాండవా సులకు ఎల్లవేళలా ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటున్నానని లంబాడీలకు జీమనాధారం జొన్న వరి రెండు రకాల కూరగాయలు వారికి ఉన్నటువంటి కులాలలో పంటలు పండించి సమీపంలో ఉన్న గ్రామాలయంలో పట్టణాలలో తీసుకువెళ్లి వెళ్లి అమ్ముకొని జీవనం సాగిస్తారని వారు పండించినటువంటి పంటలు పుట్టలంగా పండి అధిక లాభాలతో వారి యొక్క జీవన విధానాన్ని సాగించాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాను అని ఆమె అన్నారు శ్రీ శ్రీ శ్రీ జగదంబ మాత భక్త బృందం ఎమ్మెల్యే వాకిట చింతా లక్ష్మారెడ్డిని సాలవులతో సన్మానించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు భూపాల్ రెడ్డి చర్లపల్లి మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి ప్రతాప్ రెడ్డి మల్లేశం గౌడ్ శివ రాములు మహిపాల్ రెడ్డి శివంపేట్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ ఆరెగూడెం సర్పంచ్ పాల్వంచ శేఖర్ యాదవ్ ధర్మారం సర్పంచ్ శంకర్ రెడ్డి గ్యాస్ శ్రీనివాస్ రెడ్డి శివరాములు ప్రభాకర్ రెడ్డిమహిపాల్ రెడ్డి వరద వాణి చెరువు లంబాడి తండా గ్రామస్తులు పాల్గొన్నారు.

# పజలకు ఇచ్చిన హామీలు నిర్వహించలేకపోతే ఇచ్చిన గ్యారంటీలపై గారడి మాటల పై ప్రభుత్వంపై ప్రజలే బుద్ధి చెబుతారు

### -మాజీ జడ్పిటిసి చీటీ లక్ష్మణ్ రావు, సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక నవంబర్ 5 ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ప్రభుత్వాన్ని కూలగొట్టి ప్రజల పక్షాన నిలబడుతామని మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణ్ రావు, గుండారపు కృష్ణారెడ్డి కలిసి మాట్లాడారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని మాజీ జెడ్పిటిసి కార్యాలయంలో గురువారం మీడియా సమావేశంలో గుండారపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సమస్యలపై ప్రతిపక్షం పోరాడుతుంటే అక్రమ కేసులను పెడుతూ కక్షపూరితమైన చర్యలు తీసుకుంటున్నారని మండిపడ్డారు. తమ నాయకుడు బుల్లి రామ్మోహన్ 2009లో క్రషర్ మిషన్ ఏర్పాటు చేసి తన బిజినెస్ చేసుకుంటే 2024లో అక్రమ అరెస్టుగా అరెస్టు చూపారని ఆరోపించారు. వందల గ్యారెంటీలు ఇచ్చి ఏ ఒక్క గ్యారెంటీ 100% పూర్తి చేయలేదని ప్రజల పక్షాన పోరాడుతుంటే కేసులు పెట్టడం విడ్డూరంగుందని ఎద్దేవ చేశారు. డిసెంబర్ 9 న జరిగే అసెంబ్లీ సమావేశాలలో ప్రతి అంశాన్ని లేవనెత్తి ఎండగడతామని ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు వెంబడబడతామని తేల్చి చెప్పారు. అనంతరం జడ్పిటిసి చీటీ లక్ష్మణ్ రావు మాట్లాడుతూ అబద్దాల ప్రచారం తోటి అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వచ్చిందని ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చకుండా అక్రమంగా తమ పార్టీ ఎమ్మెల్యేలను అరెస్టులకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. మాజీ సీనియర్ మంత్రి హరీష్ రావును బలవంతంగా గుంజుకపోయి కారులో ఎక్కించుకుని వెళ్లడం దురదృష్టకరమని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో కక్ష సాధింపు రాజకీయాలు చేయలేదని కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టు చేయలేదని చెప్పారు. త్వరలోనే ప్రజలు తిరుగుబాటు చేసే రోజులు వస్తాయని కాలం కలిసి వస్తే శిక్ష తప్పదని హెచ్చరించారు. రైతు రుణమాఫీ, రైతుబంధు, కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం, ఆడపిల్లలకు స్కూటీలు రకరకాల అబద్ధపు హామీలు ఇచ్చి పబ్బం గడుపుకున్నారన్నారు. సంవత్సర పరిపాలనలో తులం బంగారం ఇవ్వలేదని వందల మందికి రైతులకు రుణమాఫీ కాలేదని వారందరూ అధికారుల వద్దకు వచ్చి ప్రశ్నిస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయకపోతే వారి చేత రోడ్డుమీదికి వచ్చి ప్రెస్ మీట్ పెట్టి ప్రజలకు తెలియజేస్తామని సవాల్ చేశారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదని అన్నారు. ఈ సమావేశంలో సెస్ డైరెక్టర్,మండల పార్టీ అధ్యక్షులు వరుస కృష్ణ హరి,సీనియర్ నాయకులు మాజీ కమిటీ చైర్మన్ అందే సుభాష్, గుల్లపల్లి నర్సింహారెడ్డి, గుండాడి వెంకట్ రెడ్డి, మీసం రాజయ్య, పందిర్ల పరశురాములు, సీత్యనాయక్, బాల గౌడ్, ఎలగందుల నర్సింలు, బండారపు బాల్ రెడ్డి, ఎడ్ల సందీప్, హాసన్, తిరుపతి నాయక్, సుధాకర్ రావు, మధు,దేవరాజు, నాగరాజు, అనిల్, ప్రమోద్, శివ పాల్గొన్నారు.

# మంత్రి దామోదర రాజనర్సింహ బర్త్ డే వేడుకలు

హన్మకొండ జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 5(తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జన్మదిన వేడుకలు హసన్ పర్తి మండల కేంద్రంలో టిపిసిసి ఎస్సి విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాజభద్రయ్య బర్త్డే కేక్ కట్ చేసి, కార్యకర్తలకు స్వీట్లు పంచారు. రాజభద్రయ్య మాట్లాడుతూ రాజనర్సింహ ఆరురారోగ్యాలతో ఉండాలని, ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, కాంగ్రెస్ పార్టీ కొరకు సేవలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గొర్రె మహేందర్, సిరంగి సునీల్ కుమార్, ఉసిల్ల నర్సింగరావు, ఎనుముల కొండల్ రెడ్డి, ఇనుగాల శ్రీనివాస్, బొడ్డు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## మౌంట్ ఫోర్ట్ స్కూల్లో అవార్డ్ డే



తెలంగాణ పత్రిక ప్రతినిధి /ఖమ్మం:ఖమ్మం : స్థానిక గుట్టల బజార్లోని మౌంట్ ఫోర్ట్ స్కూల్లో అవార్డుల ప్రధానోత్సవం జరిగినది . మౌంట్ ఫోర్ట్ పాఠశాలల అసిస్టెంట్ జనరల్ బ్రదర్ వర్గీస్ (రోమ్) , ప్రిన్సిపాల్ బ్రదర్ జాన్ పాల్ , బ్రదర్ థామస్ , పిల్లలు స్పోర్ట్స్ లలో మరియు భరతనాట్యంలో సాధించిన బహుమతులను ప్రధానం చేశారు . విద్యార్థుల యొక్క సృజనాత్మకతను ఏ విధంగా అలవర్చుకొని చదువులో మంచి మా ర్కులు సాధించే విధంగా విద్యార్థులకు సూచనలు సూచించారు

## కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనం



వెంకటాపురం( తెలంగాణ పత్రిక) డిసెంబర్ 5:వెంకటాపురం మండల కేంద్రంలో ఎన్టీఆర్ సెంటర్ లో (ఏసీ కాలనీ )జరిగినటువంటి కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనా నికి ముఖ్య అతిథిగా విచ్చేచిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కిరణ్ కుమార్ వర్మ పాల్గొని ఆ వీధిలోని గ్రామ ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకోగా అక్కడ పలు సమస్యలు ఉన్నాయని అందులో ముఖ్యమైనది మనిషి చనిపోతే కనీసం తీసుకొని వెళ్ళడానికి రహదారి సౌకర్యంలేని దీన పరిస్థితిలో ఉన్నాం అని అక్కడి ప్రజలు తెలియచేయటం జరిగింది. మీ సమస్యలను వీలైనంత త్వరగా తీర్చుటానికి గౌ. భద్రాచలం ఎమ్మెల్యే శాసనసభ్యులు తెల్లం వెంకట్రావ్ దృష్టికి తీసుకువెళ్లి వీలైంత త్వరగా మీ సమస్యను పరిష్కరిస్తా మని చెప్పటం జరిగింది. కోగిల మాణిక్యం, కోగిల లక్ష్మినారాయణ, అయిలాల మోహన్ రావు, బంటు నర్సింహారావు, కోగిల రమేష్, కోగిల సమ్మయ్య, అయిలాల నర్సయ్య, కోగిల వెంకటేష్, బంటు జాన్, కోగిల భద్రమ్మ, చెన్నం నర్సమ్మ, చెన్నం కాంత, కోగిల లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఉమాకాంత్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక):-జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బెల్లంపల్లి పట్టణానికి చెందిన న్యాయవాది నస్పూరి ఉమాకాంత్ నియమితులయ్యారు. ఈ మేరకు మంచిర్యాల పట్టణంలో గురువారం ఉమాకాంత్ కు సంఘం జిల్లా అధ్యక్షుడు ఊదారి చంద్రమోహన్ గౌడ్ నియామక పత్రం అందజేశారు. అనంతరం ఉమాకాంత్ మాట్లాడుతూ, జిల్లాలో బీసీ ల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో పదవీ బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షుడు చంద్రమోహన్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ..పొలం నుండి పంపు మోటర్ ఎత్తుకెళ్లిన దొంగలు..

### ..24 గంటల లోపు దొంగలను పట్టుకున్న ఎస్ఐ శ్రీకాంత్..

(గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 5) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఎస్సైఎల్ శ్రీకాంత్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ తేదీ 04-12-2024 బుధవారం రోజున గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన దుద్దటి నరేష్ అను వ్యక్తి పొలం వద్ద తన 5 %ూ% పంపు మోటర్ గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించినారని గంభీరావుపేట పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా గంభీరావుపేట ఎస్సై ఎల్ శ్రీకాంత్ మరియు సిబ్బంది చకచక్యంగా వ్యవహరించి అట్టి దొంగతనానికి పాల్పడిన గంభీరావుపేట గ్రామస్తులు జంగిటి రమేష్, పిట్ల వంశీ, కదారి లక్ష్మీనారాయణ మరియు కడమంచి రమేష్ లను పట్టుకొని అరెస్టు చేసి వారి నుండి 10000 రూపాయల తోపాటు ఆ మోటారు ముక్క లు మోటార్ కు సంబంధించిన రాగి వైరు మరియు అట్టి దొంగతనానికి ఉపయోగించిన మోటార్ సైకిల్ ని రికవరీ చేసి ఈరోజు రిమాండ్ పంపడం జరిగింది అని గంభీరావుపేట ఎస్సై గారు ఎల్ శ్రీకాంత్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు

## గజసింగవరంలో నిరుపేద కుటుంబానికి బియ్యం వితరణ..

(గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 5) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని గజసింగవరం గ్రామంలో నిరుపేద కుటుంబంలో మరణించిన శ్యామల వేణు కుటుంబానికి గజసింగవరం బిజెపి గ్రామ శాఖ తరుపున 50 కిలోల బియ్యం అందించటం జరిగింది. మండలఉపాధ్యక్షులు దుంపటి యెలెందర్,జజ్జరి లక్ష్మణ్, దోమ్మాట సంతోష్,బొంత కిష్టారెడ్డి, బొంత దేవ రెడ్డి,శాతరవేణి మారుతి, శాతర వేణి రాజయ్య తో పాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## ఎల్లకుర్తి పాఠశాల విద్యార్థులు రాష్ట్ర కబడ్డీ పోటీలకు ఎంపిక



టేక్మాల్ డిసెంబర్ 05: తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్ బాలికల సెలక్షన్ లో భాగంగా రాష్ట్రస్థాయిలో ఎల్బీ స్టేడియంలో జరిగే రాష్ట్ర కబడ్డీ పోటీలకు టేక్మాల్ మండలం ఎల్లకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ముగ్గురు బాలికలు, పి.నికిత, జి రాధిక, జి. లికిత లు సీనియర్ విభాగంలో జిల్లా నుంచి ఎంపికైన విద్యార్థులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమరేందర్ రెడ్డి, పిడి శ్రీవిద్య ఉపాధ్యాయ బృందం అభినందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు చదువుతోపాటు తమలో దాగి ఉన్న స్థినాత్మకతను వెలికితీస్తూ అన్ని రంగాలపై అవగాహన పెంచుకుంటూ విజయపథంలో సాగిపోవాలని సూచించారు. మెదక్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా టీంలో నుంచి మా పాఠశాల విద్యార్థులను రాష్ట్రస్థాయిలో ఎంపిక కావడం సంతోషకరమైన విషయమని విద్యార్థులను అభినందించారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో రాణించినప్పుడే ఇలాంటి అవకాశాలు వస్తాయని ప్రతి అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయు బృందం ,విద్యార్థులు ఉన్నారు.

# లక్ష జనాభాతో ప్రజా ప్రభుత్వ విజయోత్సవ సంబరాలు

### ముఖ్యమంత్రి బహిరంగ సభకు సర్వం సిద్ధం
### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 05:ప్రజా ప్రభుత్వం ఏర్పడి డిసెంబర్ 7 తో సంవత్సరం నిండుతున్న సందర్భంగా నల్గొండ జిల్లా కేం ద్రం సమీపంలో ఎస్ఎల్బీసీ వద్ద ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాల పక్కన రాజీవ్ ప్రాంగణంలో లక్ష మందితో రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఈనెల 7న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల నిమిత్తం వస్తున్న దృష్ట్యా గురువారం



అయన ముఖ్యమంత్రి రాక ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం నూతన వైద్య కళాశాల వద్ద మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా ముందుగా సుమారు 1000 కోట్ల రూపాయలతో చేపట్టిన బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ చానల్స్ ప్రారంభిస్తారని తెలిపారు. 2008 లో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఉదయ సముద్రం ప్రాజెక్టు కింద బ్రాహ్మణ వెల్లేముల రిజర్వాయర్ మంజూరు కాగా, 80% పనులు పూర్తయ్యాయని, అయితే గత ప్రభుత్వ హయాంలో పనులు పూర్తి చేయలేదని ,తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూటికి నూరు శాతం పనులను పూర్తిచేశామని తెలిపారు. బ్రాహ్మణ వెల్లేముల ద్వారా సుమారు లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందని ,దీని ద్వారా గ్రౌండ్ వాటర్ పెరుగుతుందని, నార్కెట్ పల్లి వంటి ఫ్లోరైడ్ శాతం ఎక్కువగా ఉన్న మండలానికి బ్రాహ్మణ వెల్లేముల ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఎస్ ఎల్ బి సి కి సైతం రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకించి రాష్ట్ర ముఖ్యమంత్రి 4540 కోట్ల రూపాయలు పెంచి మంజూరి ఇవ్వడం జరిగిందని, అమెరికా నుండి బోర్ మిషన్ కు సంబంధించి బేరింగ్ మంజూరు చేయించడం జరిగిందని,4000 నుండి 6000 క్యూసెక్కుల నీటితో నాలుగు లక్షల ఎకరాలకు ఎస్ఎల్బీసీ ద్వారా సాగునీరు వస్తుందని తెలిపారు. నల్గొండ జిల్లాకు శాశ్వత పరిష్కారం కానున్నదని, శ్రీశైలం డెడ్ స్టోరేజ్ ద్వారా సాగునీటిని తీసుకోవచ్చని తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో యూనిట్ -2 ఎనర్జైజేషన్ ప్రారంభం తర్వాత నల్గొండ జిల్లా కేంద్రంలో ఎస్ ఎల్ బి సి గంధం వారి గూడెం వద్ద 275 కోట్ల రూపాయలతో నిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాల ను ప్రారంభిస్తారని ,అంతేగాక అక్కడే 40 కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టనున్న నర్సింగ్ కళాశాలకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అంతే కాక నల్గొండ జిల్లా కేంద్రంలో సెట్విన్ ద్వారా మహిళలకుద్దేశించిన స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్నీ ప్రారంభిస్తారని, లైబ్రరీ భవన నిర్మాణానికి శంకుస్థాపన, కంగల్, తిప్పర్తి మండలాలకు జూనియర్ కళాశాలు మంజూరయ్యాయని, వాటికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అలాగే నార్కెట్పల్లి, దామరచర్ల మండలాలకు డిసెంబర్ 9 తర్వాత జూనియర్ కళాశాలలు మంజూరు చేస్తూ జీఓ రానుందని మంత్రి వెల్లడించారు. పదికోట్ల రూపాయలతో ఎల్లారెడ్డిగూడెం వద్ద టూరిజం ద్వారా హరిత హోటల్ నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు. తమ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత 500 రూపాయలకే ఎల్పీజీ సిలిండర్, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు ,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కింద 3600 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని, రుణమాఫీ కింద 25



వేల కోట్ల రైతుల రుణాలు మాఫీ చేశామని, సంక్రాంతి తర్వాత రైతు భరోసాను ముఖ్యమంత్రి ప్రకటించనున్నారని, వచ్చే నెలలో మూసి ప్రక్షాళన కోసం 25 వేల కోట్ల రూపాయలతో టెండర్లు పిలిచి దశలవారీగా మూసి ప్రక్షాళనచేపట్టనున్నామని తెలిపారు. నల్గొండలో ఎస్ ఎల్ బి సి గంధం వారిగూడెం మెడికల్ కళాశాల పక్కన రాజీవ్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు లక్ష మంది ప్రజలు హాజరుకానున్నారని, ప్రజలందరూ స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున వచ్చి ప్రజా పాలన సంవత్సరం పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారూ. రాష్ట్ర ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్ ,అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ,మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రాములు నాయ క్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీవాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్,ఆర్డీవో అశోక్ రెడ్డి,డి ఎస్ పి శివారాం రెడ్డి, తదితరులు ఉన్నారు.

# పదోన్నతి పత్రాలు అందజేత

మందమర్రి, డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక): -సింగరేణి ఏరియాలోని కేకే 5 గనిలో విధులు నిర్వహిస్తున్న పలువురు కార్మికులకు వివిధ డిస్నిగేషన్ నకు సంబంధించిన పత్రాలను అందజేశారు. గురువారం గనిపై నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గని మేనేజర్ ప్రవీణ్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ లు హాజరై, కార్మికులకు పదోన్నతి పత్రాలు అందజేశారు. అనంతరం శైలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ, ఒకప్పుడు పదోన్నతుల కోసం ఎన్నో సంవత్సరాలు ఎదురు చూసేవారని, కానీ ప్రస్తుతం ఖాళీలు ఉన్న వెంటనే పదోన్నతులు ఇవ్వాలని గుర్తింపు సంఘంగా కోరడమైనదని తెలిపారు. దానికి అనుగుణంగానే నేడు కార్మికులకు పదోన్నతులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కార్మికులందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంతకుముందు జనరల్ మజ్దూర్ లుగా ఉంటే, అన్ని పనులు చేయాల్సి వచ్చేదని, ఇకముందు ఏ పదోన్నతి వచ్చిందో, ఆ పనులనే చేయాల్సి ఉంటుందని తెలిపారు. రానున్న రోజుల్లో యాక్టింగ్ చేసిన వాళ్లందరికీ పదోన్నతి ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా కేకే 5 గనిలో ఎస్డిఎల్ యంత్రాలపై యాక్టింగ్ చేస్తున్న ఉద్యోగులకు ఖాళీలతో సంబంధం లేకుండా పదోన్నతులు ఇవ్వాలని ఏరియా జీఎం తో మాట్లాడి, కార్పొరేట్ కు లెటర్ పెట్టిస్తామని తెలిపారు. అదే విధంగా కార్పొరేట్ స్థాయిలో సమస్యలు పరిష్కరిస్తామని, అలవెన్సులపై ఐటి ని యాజమాన్యమే భరించేలా, కార్మికులకు సొంతింటి పథకం కోసం కృషి



చేస్తామన్నారు. ఏఐటియుసి ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన ఉంటుందని, కొన్ని సంఘాలు స్ట్రక్చర్ కమిటీ పై అవగాహన లేక ఏఐటియుసి పై బురదజల్లే విధంగా మాట్లాడుతున్నారని, ఇటువంటి విమర్శలు మానుకొని, కార్మికుల పక్షాన నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ లు విక్రమ్ సింగ్, కుమారస్వామి, గని యూనియన్ ఉపాధ్యక్షుడు గోవిందుల రమేష్, గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి ప్రేమ్ లాల్, మైనింగ్ స్టాఫ్ పిట్ కార్యదర్శి బానోతు నాగేశ్వరరావు నాయక్, సేఫ్టీ కమిటీ సభ్యులు మేకల సంతోష్, పంగ చంద్రశేఖర్, ఊదారి శ్రీకాంత్, భుక్య రాజేందర్ లు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ మాదిగల చిరకాల ఆకాంక్ష

### -మాదిగ ఉప కులాలు రాజ్యాధికారం వైపు నడవాలి:పోకల కిరణ్ మాదిగ



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ డిసెంబర్ 05:గత 30 సంవత్సరాల నుంచి వివిధ రూపాలలో పలు మాదిగ సంఘాల పోరాట ఫలితంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలతో పాటు పలుమార్లు అసెంబ్లీ తీర్మానాలు మరియు సుప్రీంకోర్టు ప్రతిష్టాత్మక తీర్పు ఫలితమే నేడు మాదిగల చిరకాల కోరిక ఏబిసిడి వర్గీకరణ అని అందుకు వివిధ సమయాల్లో అసెంబ్లీ తీర్మానాలు చేసిన పార్టీలకు మరియు గౌరవ సుప్రీంకోర్టు ధర్మాసనానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని మాదిగ సంఘాల మహాకూటమి చైర్మన్ పోకల కిరణ్ మాదిగ అన్నారు. మిర్యాలగూడలో జరిగిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్నదమ్ముల్లా కలిసి ఉండే మాల, మాదిగ మరియు ఉపకులాల సోదరులమంతా సోదర భావంతో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు ముందుకు వచ్చి తమ తమ రాజ్యాంగ పలాలను పొందుతూ కలిసి ఉండాలని అన్నారు. కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం మాత్రమే ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటున్నారని మెజారిటీ భాగం మాల మాదిగ సోదరులంతా వర్గీకరణకు అనుకూలంగా ఉన్నారని త్వరలోనే మా ఆకాంక్ష తీరబోతుందని కుట్రలు చేసి అన్నదమ్ముల మధ్య కక్షపూరిత వాతావరనాన్ని ఎవరూ చేయకూడదని ఈ సందర్భంగా చేతులెత్తి జోడిస్తున్నామని ఆయన అన్నారు ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశయం ,ఆకాంక్ష అందరు సమానంగా రాజ్యాంగ పలాలు పొందాలని అని ఎవరైతే వర్గీకరణకు వ్యతిరేకంగా ఉంటారో వారు రాజ్యాంగాన్ని, సుప్రీంకోర్టు ధర్మాసనాన్ని ,అంబేద్కర్ భావజాలాన్ని వ్యతిరేకిస్తున్న వారవుతారని అది వారి విజ్ఞతకే వదిలిస్తున్నామని, మాదిగ మాదిగ ఉపకలాలందరూ రాజ్యాధికారం వైపు నడవాలని ఆయన అన్నారు. ఆర్ పి ఐ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నకరికంటి సంజీవ్ రావు ,జిల్లా ఇంచార్జ్ పోకల రవి, మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జ్ కొత్తపల్లి సైదులు దామచర్ల మండల అధ్యక్షుడు కొమ్ము రాజేష్,భరపటి మురళీ, వాడపల్లి ఉపాధ్యక్షుడు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జున సాగర్,బుద్ధవనం అభివృద్ధికి 100 కోట్లు మంజూరు చేయాలి

### -ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి

తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 05: నల్గొండ లోక్‌సభ ఎంపీ రఘువీర్ రెడ్డి కుందూరు, నేడు న్యూ ఢిల్లీలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తో వారి అధికార నివాసంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాగార్జున సాగర్,బుద్ధవనం అభివృద్ధి కోసం స్వదేశ దర్శన్ పథకం 2.0 క్రింద 100 కోట్లను మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సంధర్భంగా ఎంపీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ చారిత్రక, సాంస్కృతిక, ప్రకృతి అందాలతో కూడిన ఈ ప్రదేశాలను గ్లోబల్ టూరిజం గమ్యస్థానాలుగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమన్నారు. ఎత్తిపోతల జలపాతం, నాగార్జున కొండ, మరియు బుద్ధవనం వంటి ప్రధాన ఆకర్షణల అభివృద్ధి, రహదారి మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఈకో-ఫ్రెండ్లీ నివాసాల అభివృద్ధి తో పాటు, జాతీయ-అంతర్జాతీయ స్థాయి వినోద కార్యక్రమాలను ఈ ప్రాంతంలో



నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఈ ప్రాంతాల అభివృద్ధి స్థానిక ఉద్యోగావకాశాలు పెంచడంతో పాటు తెలంగాణ పర్యాటక రంగాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లగలదని విశ్వసిస్తున్నానన్నారు. కేంద్ర మంత్రి ఈ ప్రతిపాదన పట్ల సానుకూలంగా స్పందించారని ఎంపీ రఘువీర్ రెడ్డి తెలిపారు.

# కేసముద్రం మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రీ ఐక్య క్రిస్మస్ వేడుక

### ముఖ్యఅతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మురళి నాయక్

కేసముద్రం ప్రతినిధి, డిసెంబర్ 5( తెలంగాణ పత్రిక) :మహబూబాద్ జిల్లా కేసముద్రం మండలంలో పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో పాస్టర్ అప్పాల పేతురు అధ్యక్షతన ప్రీ ఐక్య క్రిస్మస్ వేడుకలు సిలోయమ్ ప్రార్థన మందిరంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు గిఫ్ట్ ఆఫ్ జీసస్ మినిస్ట్రీస్ దైవజనురాలు ప్రీతా జడ్సన్ మరియు మాహబుబాబాద్ శాసనసభ సభ్యులు భూక్య మురళి నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రీతా జడ్సన్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు ఇశ్రాయిల్ దేశంలోని బెత్లహేములో కన్య మరియ గర్భము ద్వారా ఈ లోకంలో పుట్టడమే ప్రపంచమంతట క్రిస్మస్ వేడుకగా జరుపుకుంటున్నారు. లోకమంతటని సమానంగా ప్రేమిస్తున్నాడు కనుకనే భూమధ్య పురంలో జన్మించాడు అని అన్నారు. అనంతరం మహబూబాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్ మాట్లాడుతూ యేసుక్రీస్తు ప్రభువు కృప వలన అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ,మండల ప్రజలందరికీ ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి,అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు కుల మత బేధం లేకుండా అందరికీ అందేలా చూసుకుంటానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల పక్షం ఉ ఒడేది అని అన్నారు. అనంతరం క్రిస్మస్ కేక్ ను కట్ చేశారు. అలాగే జిల్లా



పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ పిల్లి కుమారస్వామి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులు అందరికీ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం కేసముద్రం ఏ.యం.సి చైర్మన్ గంటా సంజీవరెడ్డి ,అంబటి మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బండారు వెంకన్న,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆయుబ్, వసంతరావు,యాదగిరి,పాస్టర్స్ ఎలుక ప్రభు జీవన్, మునిగే జోసెఫ్ సురేష్,జల్లె ఇశ్రాయేలు, కాతా ఫిలిప్, కొండబోయిన రూబేన్ పాల్,వల్లాల కాశ్మీనాథ్,పిల్లి సారంగపాణి,కాలెపాక మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు పండుగ వాతావరణంలో 7, 8 తేదీలలో ఘనంగా జరగాలి

### - సాంస్కృతిక ప్రదర్శనలు, 10 రకాల స్టాల్స్, ఏర్పాటు చేయాలి-అడిషనల్ ఎస్పీ మహేందర్ తో కలిసి అగ్నిమాపక, క్రీడల నిర్వహణ, వైద్య విద్య, డి డబ్ల్యు ఓ, వివిధ సంక్షేమ శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ నగేష్ సమీక్ష



(తెలంగాణా పత్రిక) డిసెంబర్ 5 ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు 7,8 తేదీలలో బాలుర జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాట్లలో భాగంగా వివిధ శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ నగేష్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు సంబంధిత శాఖల అధికారులు భాగస్వామ్యమై వారికి అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి ఇతర జిల్లాలకు ఆదర్శంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు పండుగ వాతావరణం మన జిల్లాలో నిర్వహించాలన్నారు. 7,8 తేదీలలో ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించడంలో భాగంగా ఏడో తారీఖు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మరణాయుధాల ప్రదర్శన, మత్తు పదార్థాల నియంత్రణ నిర్మూలన పై అవగాహన పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నాలుగు స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు, మొత్తం పది రకాల స్టాల్స్ ఉంటాయన్నారు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, సెల్ఫీ పాయింట్, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలు జరగకుండా అవగాహన కార్యక్రమాలు, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఫుడ్ ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు, ఎనిమిదో తేదీ అన్ని రకాల కుల సంఘాల కళాకారులు హాజరు కావడం, సాంస్కృతిక ప్రదర్శనలు, ఎటువంటి లోటు పాట్లు జరగకుండా మున్సిపల్ కమిషనర్ ఏర్పాట్లలో నిమగ్నమవ్వాలని అడిషనల్ కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ,ఇన్చార్జి క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు, డి డబ్ల్యు ఓ స్వరూప, ఎస్సీ అభివృద్ధి సంక్షేమ అధికారి, సంబంధిత వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లనపేట జాతరకి వచ్చే భక్తులకు ఎలాంటి భద్రతాపరమైన ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలి

### భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

జగిత్యాల,డిసెంబర్ 05(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లనపేట గ్రామంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మల్లికార్జున స్వామి (మల్లన్న పేట జాతర) సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 6 తేదీ నుండి





డిసెంబర్ 29వ తేదీ వరకు జరుగు జాతర సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆలయ పరిసరాల్లో, క్యూలైన్లలో, వాహనాల రాకపోకలు మొదలైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయవలసిన భద్రత ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. ఎస్పీ వెంట డిఎస్పి రఘు చందర్, ఎస్.ఐ సతీష్ ఉన్నారు.

## ఆశావర్కర్ల సమస్యల పై వినతి పత్రం అందజేత



పోతంగల్( తెలంగాణ పత్రిక )డిసెంబర్ 5ఆశావర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు సహాయ కార్యదర్శి నన్నేసాబ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పోతంగల్ మండలంలోని పీహెచ్సీలో వినతి పత్రం అందజేశారు. కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యగ భద్రత వంటి సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఎన్నికల సమ యంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ఏడాదిగా సమస్యలు పరిష్కరిస్తారని ఎదురు చూస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని, ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి మండలాల ఆశా కార్యకర్తల కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గ్రామ ఆశా వర్కర్ రేఖా పంచశీల సుజాత అనిత ఆశ కార్యకర్తల తదితరులు ఉన్నారు.

## యువజన కాంగ్రెస్ నూతన రాష్ట్ర అధ్యక్షుడితో సమావేశమైన మహంత్ అర్జున్ కుమార్



మందమర్రి, డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక):-యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన జక్కిడి శివ చరణ్ రెడ్డి తో గురువారం యువజన కాంగ్రెస్ నాయకుడు మహంత్ అర్జున్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి, ఆయనతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన చరణ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం అర్జున్ మాట్లాడుతూ, చరణ్ రెడ్డి నాయకత్వంలో పని చేసేందుకు రాష్ట్రంలోని కాంగ్రెస్ యువజన శ్రేణులందరూ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. దేశ యువతగా దేశ భవిష్యత్తును రూపొందించడంలో యువకులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. చరణ్ రెడ్డి నాయకత్వంతో యువతరం సానుకూల ప్రభావాన్ని చూపగలమని, అర్థవంతమైన మార్పును తీసుకురాగలమని విశ్వసిస్తున్నమని తెలిపారు. యువత శక్తిని గుర్తుంచుకోవాలని నూతన అధ్యక్షుడైన చరణ్ రెడ్డిని కోరారు. భావితరాలకు ట్రస్టీలు, భవిష్యత్ తరాలకు మెరుగైన ప్రపంచం వదిలిపెట్టేలా చూసుకునే బాధ్యత యువతపై ఉందన్నారు.

## అదుపుతప్పి డివైడర్ ని ఢీకొట్టిన కారు



రాజేంద్రనగర్ ప్రతినిధి, డిసెంబర్ 05, తెలంగాణ పత్రిక.. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మైలార్దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కారు డివైడర్ ను ఢీ కొట్టిన సంఘటన చోటుచేసుకుంది. ఆరాంఘర్ నుండి శంషాబాద్ వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలిపారు. అతివేగంతో ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి డివైడర్ను ఢీ కొట్టినట్లు స్థానికులు తెలిపారు. బలంగా డివైడర్ను ఢీ కొట్టినందున కారులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికుల సహాయంతో ప్రయాణికులను ఆస్పత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## శంషాబాద్ సీనియర్ నాయకుడుచంద్రారెడ్డి కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే.

శంషాబాద్ ప్రతినిధి డిసెంబర్ 05, తెలంగాణ పత్రిక..శంషాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కోడుగంటి చంద్రారెడ్డి కూతురు వివాహానికి రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే తో పాటు మాజీ పార్లమెంటు సభ్యుడు గడ్డం రంజిత్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ఆర్ గణేష్ గుప్తా, మాజీ జెడ్పిటిసి సభ్యులు నీరటి తన్వి రాజు ముదిరాజ్, నార్సింగి ఏఎంసీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శేఖర్ గౌడ్, పాలమాకుల మాజీ ఎంపీటీసీలు గుడాల కృష్ణయ్య గౌడ్, కొడావత్.రవీందర్ నాయక్, నార్సింగి ఏఎంసీ డైరెక్టర్ అనేగౌని శ్రీకాంత్ గౌడ్,వైస్ ఎంపీపీ నీలా మోహన్ నాయక్,పాలమాకుల మాజీ ఉప సర్పంచ్ వై ప్రవీణ్ గౌడ్,శ్రీశైలం గౌడ్ జమీర్,పార్టీ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## విద్యార్థులకు మెనూ ప్రకారం

# పౌష్టిక ఆహారం అందించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి





కొమురంభీమ్ ఆసిఫాబాద్ డిసెంబర్ 5, తెలంగాణ పత్రిక :ప్రభుత్వ పాఠశాలలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లాలోని కెరమెరి మండలం సుల్తాన్ గూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజనం నాణ్యత, నిత్యావసర సరుకులు, కోడిగుడ్లు, కూరగాయలు, అదనపు మరుగుదొడ్ల నిర్మాణ పనులు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యతోపాటు సకాలంలో నిలువు ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు ప్రతిరోజు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని, వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు విద్యా బోధన చేయాలని, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మౌలిక వసతుల కల్పన, పాఠశాల అభివృద్ధి కొరకు చేయవలసిన పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యమంటేనే హింస

నిజామాబాద్ జిల్లా (తెలంగాణ పత్రిక) జిల్లాప్రతినిధి. డిసెంబర్:-05 పోలీసు పాలనతో తెలంగాణ ఆగం.. హరీష్ రావుతో సహా బీఆర్ఎస్ నేతల అరెస్ట్ అక్రమం. రేవంత్ సర్కారు తీరును ఖండించిన మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి. ఇందిరమ్మ రాజ్యం అంటేనే అంతులేని హింస అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి కనుసన్నల్లో సాగుతున్న పోలీసు పాలనతో తెలంగాణ రాష్ట్రం ఆగమవుతోందని ఆయన గురువారం ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి హరీష్ రావుతో సహా పలువురు బీఆర్ఎస్ నేతల అరెస్ట్ అక్రమమని ఆయన తీవ్రంగా ఖండించారు. తన ఫోన్ ట్యాపింగ్ అవుతోందని ప్రజాస్వామ్య పద్ధతిలో పోలీసు స్టేషన్ కు వెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై తప్పుడు కేసు నమోదు చేయడం ఎక్కడి న్యాయమని జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిఐని ప్రశ్నించినందుకు పాడి కౌశిక్ రెడ్డిపై కేసులు పెట్టడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. ఈ నేపథ్యంలో పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లిన మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి, బీఆర్ఎస్ ఇతర నేతలను అరెస్టు చేయడం కాంగ్రెస్ సర్కారు నిరంకుశత్వా



నికి నిదర్శనమని ఆయన నిప్పులు చెరిగారు. ఫిర్యాదు తీసుకునే ధైర్యం లేని ప్రభుత్వాన్ని తప్పు బడుతున్న ప్రజలు హింసాత్మక ఇందిరమ్మ రాజ్యంపై తిరగబడే రోజు ఎంతోకాలం లేదని ఆయన హెచ్చరించారు. పాడి కౌశిక్ రెడ్డిపై నమోదు చేసిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని, అరెస్టు చేసిన బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి



కొమురంభీమ్ ఆసిఫాబాద్ డిసెంబర్ 5, తెలంగాణ పత్రిక ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లాలోని జైనూరు మండలం శివనూర్, కొద్దుగూడ, బూసిమెట్ట క్యాంపు లలో గల ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంటశాల, ఆహార పదార్థాల నాణ్యత, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు ప్రతిరోజు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తెలిపారు. వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించాలని, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మౌలిక వసతుల కల్పన, పాఠశాల అభివృద్ధి కొరకు చేయవలసిన పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# -మాజీ మంత్రి హరీష్ రావు మాజీ ఎమ్మెల్యే పెద్ది అరెస్ట్ నిరసనగా

### సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనంతో పాటు ధర్నా, చేపట్టిన బీఆర్ఎస్ నాయకులు



నర్సంపేట డిసెంబర్ 5( తెలంగాణ పత్రిక ప్రతినిధి) మాజీ మంత్రి హరీష్ రావు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ని అరెస్టు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్ట్ నిరసిస్తూ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు హరీష్ రావు, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అరెస్టు నిరసనగా నర్సంపేట పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనంతోపాటు ధర్నా , రాస్తారోకో నిర్వహించిన బిఆర్ఎస్ నర్సంపేట పట్టణ రూరల్ కమిటి. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్ రెడ్డి %e% మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ మాట్లాడుతూ.... ఖబర్దార్ రేవంత్ రెడ్డి నిన్ను వదిలిపెట్టే ప్రసక్తే లేదు నీ అసమర్థ పాలనపై ప్రశ్నించే గొంతుకలను అరెస్టు చేసి నీ నియంత పాలన కొనసాగిస్తున్నావు, మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన నువ్వు ఆ హామీలను అమలు చేయమని అడిగినందుకు అరెస్టులు చేస్తావా?గతంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ఆ పాలకులను తిట్టిన నువ్వు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలోనే బాగా అభివృద్ధి జరిగింది అనడానికి సిగ్గు అనిపిస్తే లేదా?

ఇప్పటికైనా నీ మోసపూరిత మాటలు పక్కన పెట్టి ప్రజలకు బాగుపడే పని చెయ్యి. అన్యాయం గా అరెస్ట్ చేసిన మాజీ మంత్రి వర్యులు, సిద్దిపేట ఎంఎల్ఏ , హరీష్ రావు ని, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ని, మానాయకులను వెంటనే విడుదల చెయ్యాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహా రాములు పట్టణ ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్ ముఖ్య నాయకులు దేవోజు సదానందం పెండెం వెంకటేశ్వర్లు రావుల సతీష్ కొడారి రవి మోటూరు కుమారస్వామి పెరుమండ్ల రవి కొమ్ముల కర్ణాకర్ సల్ల నరసింహారావు దేవోజు హేమంత్ మండ ప్రసాద్ పైసా ప్రవీణ్ భోలే పాషా బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నర్కుడలో అమ్మపల్లి ఆలయ గోపురం మరమ్మత్తులను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



శంషాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 05, తెలంగాణ పత్రిక.. తెలంగాణలో అతి పురాతనమైన ఆలయంగా పేరుగాంచిన నర్కుడ అమ్మపల్లి లోని రామాలయం నేడు దేశం నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి దర్శించుకోవడంజరుగుతుంది. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం నర్కుడ గ్రామంలోని అమ్మపల్లి సీతారామచంద్ర స్వాముల దేవాలయం యొక్క గోపురం, ప్రహరీ పనుల మరమ్మతులు చేయడానికి (దాతలు) మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో గురువారం నాడు రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ డైరెక్టర్లు శ్రీనివాస్,శేఖర్ ముదిరాజ్, అశోక్, విశ్వనాథ్,మల్లాలం లింగమయ్య, మునుగాల మహేష్ , పొగాకు సిద్ధు,హిరేకర్ శివాజీ,ఆలయ ఈవో, పాలమకుల మాజీ ఎంపిటిసి సభ్యులు కొడావత్ రవీందర్ నాయక్, నర్కుడ,చౌదర్ గూడ గ్రామస్తులు పాల్గొన్నారు.

## వేణును అభినందించిన మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి



చిగురుమామిడి,డిసెంబర్05 (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికలలో కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం అధ్యక్షుడిగా బోయిని వేణుగోపాల్ గెలుపొందిన సందర్భంగా హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్,చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డిని బోయిని వేణు కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.వేణుకు తిరుపతి రెడ్డి శాలువా కప్పి సన్మానం చేసి అభినందిస్తూ స్వీటు తినిపించారు.ఇలాగే కాంగ్రెస్ పార్టీలో భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు ఇంకా అధిరోహించాలని హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఎండి కుతుబ్బుద్దీన్,యువజన నాయకులు వరుకోలు సంతోష్ , గొట్టె రఘు బాబు,జిల్లాల రమేష్,మండల నాయకులు కవ్వంపల్లి సంజీవ్,నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు

## యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా లింగాల అజయ్ ఎన్నిక



ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక) :కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం కొడిమ్యాల ఉపాధ్యక్షులుగా గెలుపొందిన కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన లింగాల అజయ్ కుమార్. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా నన్ను గెలిపించిన మండల యువ నాయకులకు, నా విజయానికి సహకరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ, మండల యూత్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బెల్లంపల్లి కాంటా చౌరస్తాకు అంబేద్కర్ చౌరస్తాగా నామకరణం- మున్సిపల్ చైర్ పర్సన్ శ్వేత శ్రీధర్

బెల్లంపల్లి, డిసెంబర్ 5 (తెలంగాణ పత్రిక): బెల్లంపల్లి పట్టణంలోని కాంట చౌరస్తాకు డిసెంబర్ 6న అంబేద్కర్ చౌరస్తాగా నామకరణం చేయనున్నట్లు మునిసిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత తెలిపారు. గతంలోనే ఆయన పేరును కౌన్సిల్ తీర్మానం చేసింది, తెలిపారు . ఎమ్మెల్యే, గడ్డం వినోద్ ఆదేశాల మేరకు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా నామకరణంలో భాగంగా నేమ్ బోర్డు శిల ఫలకం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ అభిమానులు ప్రజలందరూ పాల్గొనాలని తెలిపారు.



# అధికారం కోసం కాంగ్రెస్ గ్యారంటీల గారడి ... ప్రజా పాలన ఫెయిల్...

**- కాంగ్రెస్ ది అభయ హస్తం కాదు.. బస్మాసుర హస్తం...!?- వాహనభారీ ర్యాలీ.. సభ....- 6గ్యారంటీలు, హామీలతో అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది..- వేలకోట్ల రైతు భరోసా ఏగనామం పెట్టింది..- ఏం ఉద్ధరించారని సంబరాలు విజయోత్సవాలు...?- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఘాటు వ్యాఖ్యలు..**



హుజురాబాద్ డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక) కాంగ్రెస్ ది అభయ హస్తం కాదని , భస్మాసుర హస్తమని , అధికారంలోకి వచ్చి ఏం ఉద్ధరించిందని సంబరాలు, విజయోత్సవాలు చేసుకుంటుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ప్రశ్నించారు. బిజెపి పోరుబాట కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు , ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎర్రబెల్లి సంపత్ రావు అధ్యక్షతన హుజురాబాద్ లో సభ నిర్వహించారు. సభ ప్రారంభానికి ముందు హుజురాబాద్ నియోజకవర్గం లోని పలు మండలాల మీదుగా భారీ వాహన ర్యాలీని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ ఏడాది ప్రజాపాలన ఫెయిలయిందన్నారు. ఏడాది పాలనపై కాంగ్రెస్ విజయోత్సవాలు సంబరాలు చేసుకోవడానికి సిగ్గుండాలన్నారు. ప్రజాధనం దుర్వినియోగం చేసినందుకా..? 80వేల కోట్లు అప్పులు తెచ్చినందుకా..?6 గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసినందుకా, ఆడబిడ్డలకు రూ .2500 ఇవ్వనందుకా, నిరుద్యోగులకు భృతి 4016 ఇవ్వనందుకా, రైతు భరోసా ఎగ్గొట్టినందుకా, రైతులందరికీ రుణ మాఫీ చేయనందుకా, పేదలకు ఇళ్ల స్థలాలు .. గృహ నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వనందుకా,అని కృష్ణ రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ కోకోల్లల హామీల్లో ఏ వర్గాన్ని ఆదుకున్నదో ముందు సమాధానం చెప్పి విజయోత్సవ వేడుకలు చేసుకుంటే బాగుంటుందని ఎద్దేవా చేశారు. అధికారం కట్టబెట్టినందుకు ప్రజానీకాన్ని ఏడిపిస్తున్నారని, అందలమెక్కి.. రాష్ట్రాన్ని ఆగం చేస్తుండ్రని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారన్నారు.కాంగ్రెస్ అధికారం కోసం ప్రజలను మోసం చేసి గద్దెనెక్కారని, 6 గ్యారెంటీలు, 420 హామీలిచ్చి ఏ ఒక్కటి అమలు చేయకుండా ఏడాది కాలం వెల్లదీసి గొప్పలు చెప్పుకోవడానికి మళ్లీ ప్రజాధనాన్ని దుర్వినియం చేస్తూ వేడుకలు చేసుకోవడం సిగ్గు చేటన్నారు. ఎన్నికల్లో గెలుపు ఆరాటం తప్ప మరో ఆలోచన లేకుండా నోటికొచ్చిన హామీ లిచ్చారని, వాటిని నెరవేర్చలేక నేడు కాంగ్రెస్ కుంటిసాకులు చెబుతుందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని తెలిసి కూడా , రాష్ట్ర అర్థిక స్థితిగతులపై అవగాహన ఉండి కూడా ఇష్టారాజ్యంగా అడ్డగోలుగా హామీలిచ్చారని, 100 రోజుల్లో ఆరు గ్యారెంటీల హామీని అమలు చేస్తామని ఏడాదైనా ఏ ఒక్క గ్యారంటీని సక్రమంగా పూర్తి చేయకుండా, మళ్లీ తామేదో చేసినట్లు సంబురాలంటూ ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఒక్క వర్గానికి కూడా న్యాయం చేయలేకపోయిందని ఆరోపించారు. ముఖ్యంగా రైతులకు రైతు భరోసా రూ .7500 ల ను ఎగ్గొట్టిందన్నారు. మహిళలకు నెలకు రూ .2500 ఇస్తామని చెప్పి నేడు ఆ విషయంపై ఊసే ఎత్తడం లేదన్నారు. ఇక విద్యార్థినిలకు, యువతులకు స్కూటీలు ఇస్తామని ఆశ చూపి ఓట్లు దండుకొని ఇప్పుడు రూ.500 గ్యాస్ ఇస్తున్నామని చెబుతున్న కాంగ్రెస్ ఎంతమందికి ఇస్తుందో చెప్పాలన్నారు. ఉచిత కరెంటు, గ్యాస్ కోసం ఆడబిడ్డలు సంబంధిత కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారని చెప్పారు. ఇక నిరుద్యోగ యువత కోసం నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పిమోసం చేశారన్నారు. వృద్ధాప్య ,ఒంటరి మహిళా, వికలాంగుల పింఛన్లను పెంచుతామని మోసం చేసిందన్నారు. అలాగే రైతులను నిలువునా మోసం చేసిందన్నారు. రైతు భరోసా ఇవ్వకుండా మోసం చేయడంతో పాటు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి.. కొంతమందికే రుణమాఫీ చేసిందన్నారు. రుణమాఫీ కాలేదని రైతులు బ్యాంకుల చుట్టు తిరుగుతున్నారన్నారు. ఎన్నికల ప్రచారంలో అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ అని చెప్పి.. అధికారంలోకి వచ్చాక సన్నాలకే బోనస్ అంటూ రైతాంగాన్ని మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రజల తరఫున ప్రభుత్వాన్ని బిజెపి ప్రశ్నిస్తూనే ఉంటుందన్నారు. కాంగ్రెస్ నయవంచన పాలన, మోసంపై ప్రజలు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని, ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.. హుజురాబాద్ నియోజకవర్గ సభలో బిజెపి మహిళ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్మల రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్, ప్రోగ్రాం కో-కన్వీనర్ పుప్పాల రఘు ,జిల్లా కార్యదర్శి చెన్నమాధవుని నరసింహ రాజు, హుజూర్ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, జిల్లా అధికార ప్రతినిధి శోభన్ బాబు,మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్, హుజురాబాద్ పట్టణ కౌన్సిలర్లు పైల వెంకటరెడ్డి నల్ల సుమన్ నియోజకవర్గ బీజేపీ మండల అధ్యక్షులు , జీడి మల్లేష్,సంపెల్లి సంపత్ రావు, రామిడి ఆదిరెడ్డి, సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, లతోపాటు వినయ్, కొండల్ రెడ్డి , మాజీ సర్పంచులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ

**జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఆర్. రమాదేవి**

కొమురంభీమ్ ఆసిఫాబాద్ డిసెంబర్ 5, తెలంగాణ పత్రిక :రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న క్రిస్మస్ వేడుకలలో అర్హత కలిగిన క్రైస్తవ అభ్యర్థులు / సంస్థలు సత్కారం పొందేందుకు అర్హత కలిగిన వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఆర్. రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. సామాజిక సేవారంగం, విశిష్ట వైద్య సేవలు,హా విద్యాబోధన, సాహిత్యం, కళలు, క్రీడా రంగాలలో 10 సంవత్సరాల పైబడి విశేష సేవలు అందించిన క్రైస్తవులు, విద్య, సామాజిక సేవా రంగాలలో 30 సంవత్సరాలకు పైగా సేవ చేస్తున్న క్రైస్తవ సంస్థలు గౌరవ సత్కారం పొందేందుకు అర్హులని తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు నిర్ణీత నమూనాలో తమ దరఖాస్తులను ఈ నెల 6 నుండి 10వ తేదీ లోగా జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ భవన సముదాయంలో ఎఫ్-5బి లో గల జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో అందజేయాలని, ఇతర వివరాలకు 040-23391067 లో సంప్రదించవచ్చని తెలిపారు.

## సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం**



కొమురంభీమ్ ఆసిఫాబాద్ డిసెంబర్ 5, తెలంగాణ పత్రిక :జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ నెల 9వ తేదీ నుండి నిర్వహించనున్న సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారాం ఒక ప్రకటనలో తెలిపారు. స్లాట్ బుక్ చేసుకున్న తర్వాత సకాలంలో సదరం శిబిరానికి హాజరుకావాలని తెలిపారు. ఈ నెల 9న మూగ/చెమిటి, 10న కంటి చూపు, 23న మానసిక వైకల్యం, 24న ఎముకలు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, అభ్యర్థులుఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఆర్డీవోకు వినతి పత్రం అందజేసిన ఎంసిపిఐయు పార్టీ నాయకులు



బెల్లంపల్లి, డిసెంబర్ 5 (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఎంసిపిఐయు నాయకులు ఆర్డీవో హరికృష్ణకు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని రంగాల అభివృద్ధి కృషి చేస్తామని, రాష్ట్రంలో 6 గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి రాగానే వాటిని, విస్మరించిందన్నారు. రాష్ట్రంలో వెంటనే 6 గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పరిపాలనలో ప్రజా సంక్షేమంలో చేసిన వాగ్దానాలను అమలు చేయడం లేదని, నీళ్లు, నిధులు, నియామకాలు పేరుతో అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ తెలంగాణను అప్పుల ఊబిలోదించాడని, కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి వస్తే అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధికి కృషి చేస్తామని అనేక బహిరంగ సభల్లో వాగ్దానాలను చేశారని, అధికారంలోకి రాగానే వచ్చిన మూడు నెలల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి ఏడాది అయింది, మీరు చేసిన ఏ ఒక్క వాగ్దానం సంపూర్ణంగా అమలు కావకుండా మొదట వార్షికోత్సవ విజయోత్సవాలు కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి ప్రచారం చేసుకుంటున్నారని, కానీ ప్రజా విశ్వాసాన్ని కోల్పోతున్న విషయం గమనించలేకపోతున్నారని తెలిపారు.

ఇకనైనా ఇచ్చిన వాగ్దానాలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు పార్టీ నాయకులు పసిలేటి వెంకటేష్, సబ్బాని రాజేంద్రప్రసాద్, ఏ ఆరేపల్లి రమేష్ ఆరెపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యాలయాల్లో చదివే ప్రతి విద్యార్థికి రాయడం, చదవడం తప్పకుండా రావాలి

**విద్యాలయాల్లో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సైతం ఏర్పాట్లు చేయాల- రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి**





నిర్మల్ జిల్లా ప్రతినిధి-డిసెంబర్ 5-తెలంగాణ పత్రిక:- గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి ఆయన ప్రభుత్వ పాఠశాలలలో విద్యా ప్రమాణాల పెరుగుదలకు చేపట్టవలసిన చర్యలపై అధికారులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి చదవడం రాయడం వచ్చేలా నాణ్యమైన విద్యను అందించాలన్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపరిచే బాధ్యత ప్రతి ఉపాధ్యాయునిపై ఉందన్నారు. విద్యార్థులు మంచి విద్యను అభ్యసించేందుకు వీలుగా పాఠశాలల్లో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించాలన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక కార్యచరణలు రూపొందించి చదువులో వెనుకబడిన విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. మెరుగైన విద్యతోపాటు, నాణ్యమైన భోజనాన్ని అందించాలని తెలిపారు. విద్యార్థులలో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు తీసుకోవలసిన చర్యలపై ఉపాధ్యాయుల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కేజీబీవీలు, సంక్షేమ వసతి గృహాలు, ఇతర ప్రభుత్వ పాఠశాలలను మండల ప్రత్యేక అధికారులు ప్రతి మంగళ, శుక్రవారాల్లో తనిఖీ చేస్తూ విద్య, భోజనం, కల్పిస్తున్న వసతులను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులందరికీ నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని వసతిగృహాల ప్రత్యేక అధికారులు, ప్రిన్సిపాల్ లు, విద్య శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు పలు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, జిల్లా విద్యాధికారి పి. రామారావు, జిల్లా సంక్షేమ శాఖల అధికారులు అంబాజీ, రాజేశ్వర్ గౌడ్, మోహన్ సింగ్, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్యాలయం నుండి ప్రధాన వీధుల గుండా బైక్ బిజెపి ర్యాలీ



బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 05 తెలంగాణ పత్రిక:కామారెడ్డి జిల్లా బాన్సువాడ బిజెపి కార్యాలయం నుండి ప్రధాన వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించి స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభలో బిజెపి నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం అవుతున్నప్పటికీ 2023 అసెంబ్లీ ఎన్నికల 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు పాటు 66 వాగ్దానాలు ఐదు సంవత్సరాలలో మేనిఫెస్టోలో ఉన్న అన్ని నెరవేర్చుమని ప్రజలను మభ్యపెట్టి ఓట్లను దండుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ఏడాది పాలనలో ఒక్క గ్యారెంటీన్ కూడా పూర్తిస్థాయిలో అమలు చేయక ప్రజలను మోసం చేసిందని ఎన్నికల ప్రచారంలో సోనియా గాంధీ రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ మల్లికార్జున కార్గే పిసిసి అధ్యక్షులు ఓదా లో ఉన్న రేవంత్ సహా నేతలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నీటి మీద రాతలే అయ్యాయని సోనియాగాంధీ తెలంగాణ ప్రజలకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలు కూడా బూటకంగానే మిగిలిపోయాయని అన్నారు నిరంకుశ పాలనకు స్వస్తి చెప్పి ప్రజాసామిక పాలన అందిస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలోని మొదటి పాయింట్ కె దిక్కు లేకుండా పోయిందని బిజెపి నాయకులు అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు 2500 ఆర్థిక సాయం మరియు చదువుకునే ప్రతి అమ్మాయికి స్కూటీబండి. ప్రతి ఆడబిడ్డ పెండ్లికి లక్ష ఆర్థిక సహాయము ఒకతుల బంగారము హామీలకు దిక్కు లేకుండా పోయింది.. రైతు భరోసా కింద రైతులకు. కౌలు రైతులకు ఎకరానికి 15000. వ్యవసాయ కూలీలకు 12,000 సహాయం అందిస్తామని ఏడాది అవుతున్న ఇంతవరకు ఒక్క రూపాయి కూడా ఏ రైతుకు రైతు కూలికి ఇవ్వలేదు.. ప్రభుత్వ ఏర్పడిన ఏడాదిలో 2 లక్షల నియామకాలు చేపడతామని.. యువజన వికాసంలో భాగంగా విద్యార్థులకు 5 లక్షల రూపాయలు విద్య భరోసా కార్డు అన్నారు.. ఇందిరమ్మ ఇండ్ల కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలము 5 లక్షల రూపాయలు ఇస్తామన్నారు ఇంతవరకు ఒక్కరికి కూడా ఇవ్వలేదు.. చేయూత కింద 4000 రూపాయలు నెల వారి పెన్షన్ ఇస్తామని ఇవ్వలేరు.. అంబేద్కర్ అభయాసం కింద ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు 12 లక్షల ఆర్థిక సాయం ఇస్తామని మోసం చేయడం జరిగింది.. కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలు నెరవేరని హామీలు.. మర్చిపోయిన వాగ్దానాలపై ప్రజలను చైతన్యవంతం చేసేందుకు రేవంత్ రెడ్డి అప్ర స్వామిక ప్రజా వ్యతిరేక పాలనలో గోసపడుతున్న బాధితులకు భరోసానిచ్చేందుకే.. ప్రజలను చైతన్యం చేసేందుకే ఈ ప్రజా యాత్రలు చేపడుతున్నామని బిజెపి నాయకులు అన్నారు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్ పట్టణ అధ్యక్షులు తృప్తి ప్రసాద్ జిల్లా అధికార ప్రతినిధి హనుమాన్లు బీర్కూరు మండల అధ్యక్షులు సాయికిరణ్ వర్ని మండల అధ్యక్షులు శంకర్ పట్టణ కార్యదర్శి భాస్కర్ రెడ్డి బిజెపి నాయకులు కోణాల గంగారెడ్డి మోహన్ రెడ్డి శివశంకర్ శ్రీకాంత్ వెంకట్ అశ్విన్ విశాల్ అంజయ్య దత్తు శ్రీనివాస్ గంగారాం హనుమాన్లు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## ఈ నెల 7న రాష్ట్రవ్యాప్త బందుకు విజయవంతం చేయాలి




బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 05 తెలంగాణ పత్రిక: కామారెడ్డి జిల్లా బాన్సువాడలో సిఐటియు ఆధ్వర్యంలో ఆటో కార్మికులు ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది సిఐటియు జిల్లా నాయకులు ఖలీల్ మాట్లాడుతూ ఈ ప్రెస్ మీట్ ముఖ్య ఉద్దేశం తేదీ 7న ఆటో కార్మికులు ఏదైతే రాష్ట్రవ్యాప్తంగా బంధు పిలిపించారు ఆ బందు విజయవంతం చేయాలని సిఐటియు నాయకులు ఆటో డ్రైవర్లు ప్రతి ఆటో కార్మికునికి ప్రత్యేకంగా కోరుతున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో ఆటో వాహనాలు ఎప్పుడైతే ఆవిష్కరించబడిందో అప్పటినుండి ఇప్పటివరకు ఆటో కార్మికుల ఇంటి లల్లో దీపాలన్న వెలిగాయి కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ దీపాలు కూడా ఆరిపోయాయి ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని సిఐటియు నాయకులు ఆటో డ్రైవర్లు కోరేది ఒకటే మేము ఎప్పటికీ ఉచిత బస్సు పథకం వ్యతిరేకం కాదు ప్రభుత్వం మహిళలకు ఏదైతే సేవ చేస్తుందో అది చాలా గొప్ప పని కానీ మా పొట్టలు కొట్టి వేరే వాళ్ళ కడుపులో నింపడం చాలా బాధాకరం ఇప్పటికైనా మా బాధలు అర్థం చేసుకొని ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాము ప్రభుత్వం ఇప్పటికైనా మా హామీలు అమలు చేయకపోతే రాబోయే కాలంలో కన్నా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము ఈ కార్యక్రమంలోచాంద్ గణేష్ రియాజ్ విజయ్ హనీఫ్

## నూతన వదూవరులను ఆశీర్వదించిన మోకుదెబ్బ రమేష్ గౌడ్



నర్సంపేట డిసెంబర్ 5( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నల్లబెల్లి మండలం బొల్లోనిపల్లికి చెందిన కోటగిరి శారద -బీక్షపతి గౌడ్ ల ఏకైక కుమారుడు విజేందర్ గౌడ్ వివాహం ఖానాపురం మండలం బుదరావుపేట కు చెందిన గోపగాని సాంబలక్ష్మి ల కనిష్ఠ పుత్రిక చామంతి తో ఖానాపురం లోని విజేత ఐటిఐ లో గురువారం జరిగింది. ఈ వివాహానికి గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై నూతన వదూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి బోడిగే మల్లేశం గౌడ్, మోకుదెబ్బ నాయకులు తిప్పని రవీందర్ గౌడ్, ముగ్దంపురం మాజీ ఎంపిటీసి చీకటి ఓదెలు గౌడ్, తాబేటీ శ్రీనివాస్ గౌడ్, జక్కుల సాంబయ్య గౌడ్, దేవేందర్ గౌడ్, రాములు గౌడ్, తోటకూరి సుమన్ గౌడ్,కట్ల రాజు గౌడ్, నల్ల బెల్లి, బొల్లోని పల్లి గౌడ సంఘాల అధ్యక్షులు గాదెగోని రమేష్ గౌడ్, గట్టు సమ్మాలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక డిసెంబర్ 05 అనంతగిరి మండల యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు కర్మేలు ప్రార్థన మందిరము నందు పాస్టర్స్ అసోసియేషన్ సెక్రటరీ పాస్టర్ రాజేష్ అధ్యక్షతన ఘనంగా జరిగినాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిషప్ దుర్గం ప్రభాకర్ బైబిల్ సందేశకులుగా పాస్టర్ ప్రశాంత్ యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షుడు రెవరెండ్ డాక్టర్ వి యేసయ్య క్రీస్తు యొక్క ప్రేమను దయలత్వాన్ని అవాలంభించాకోవాలని అన్నారు అయన మానవాలి కి చేసిన ప్రాణ త్యాగాన్ని వివరించారు. కేక్ కట్ చేసి వచ్చిన భక్తులకు అందచేశారు. పాస్టర్ రాజేష్ పాల్గొన్న భక్తులందరికీ ప్రేమవిందు ఇచ్చి గౌరవించారు ఇంకా ఈ కార్యక్రమంలో యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు జి ఆర్ అబ్రహం కోఆర్డినేటర్ యమ్ సుందర్రావు అనంతగిరి మండల ప్రెసిడెంట్ డానియల్ నాయక్,కోదాడ మండల ప్రెసిడెంట్ శాంతవర్ధన్, ఏసురత్నం అనంతగిరి మండల కమిటీ సభ్యులు శామ్యూల్ ఆనంద్ రావిపాల్ ,హరిగోమ్స్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

# శ్రద్ధ వహిస్తే.. ఉద్యోగం మీదే.!

## ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉద్యోగం సంపాదించాలి

## హుస్నాబాద్ యువతకు సూచించిన జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి




సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక): ప్రతి ఒక్క విద్యార్థి నైపుణ్య అభివృద్ధి కార్యక్రమంను ఉపయోగించుకుని ఉద్యోగం పొందుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి అన్నారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం కొరకు ముఖాముఖి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ కృషి ఫలితంగా హుస్నాబాద్ పట్టణంలోని యువతకు ఐటి ఉద్యోగాలు అందించాలని ఉద్దేశంతో హైదరాబాద్ టీ హబ్ లో గల సైన్ హబ్ వారు హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను అందించి వారికి ఉద్యోగ అవ కాశాలను కల్పించేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సైన్ హబ్ శిక్షకులు వంశీ, ధీరజ్ 6 నెలల పాటు 150 మంది విద్యార్థులకు ఈ నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం ద్వారా వివిధ విభాగాల్లో శిక్షణను ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ లో కమ్యూనికేషన్, టెక్నికల్, ప్రాబ్లం సాల్వ్ స్కిల్స్ లను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యువతకు ఐటి ఉద్యోగాలు కల్పించేందుకు టీ హబ్ బృందంలో గల చాలా కంపెనీలను అన్వేషణ చేసి ఈ సైన్ హబ్ వారిని ఎంపిక చేశామని చెప్పారు. ముందుగా ఈ శిక్షణ జిల్లాలో హుస్నాబాద్ పట్టణంలో డిగ్రీ కళాశాలలో 100 మంది విద్యార్థులకు, పాలిటెక్నిక్ కళాశాల లో 50 మంది విద్యార్థులకు ఈ శిక్షణ ను అందించి ఉద్యోగాలు కల్పించేందుకు ఒక పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్నాము. ఈ ప్రాజెక్ట్ సక్సెస్ అయితే ఈ సైన్ హబ్ వారితో జిల్లా మొత్తం ఈ కార్యక్రమాలు జరపడానికి నిశ్చయించుకున్నామని తెలిపారు. ఈ శిక్షణ పూర్తిగా ఉచితంగా, ప్రభుత్వం ఒక విద్యార్థికి 50 వేల రూపాయ లు ఖర్చు చేస్తుంది. ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని



ఉద్యోగం సంపాదించాలని సూచించారు. ఈ శిక్షణ ఆఫ్ లైన్ మరియు ఆన్లైన్ మెథడ్ లో అందిస్తారని.. ఆరు నెలలు శ్రద్ధ వహించి నేర్చుకుంటే ఉద్యోగం మీదే అని అన్నారు. నైపుణ్యం సంపాదించాలంటే గట్టి పట్టుదల కావాలని.. ముఖ్యంగా సబ్జెక్టు నాలెడ్జ్ కావాలి, తరగతి గదిలో సందేహాలు ఎక్కువగా అడగాలి.. ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు. నైపుణ్యం సంపాదించుకుంటే.. కంపెనీ వారు అందించే ఉద్యోగమే కాదు.. భవిష్యత్తులో సైతం ఉపయోగపడుతుందని చెప్పారు. వందకు వందశాతం ప్రతి ఒక్కరు ఉద్యోగం సాధించాలని.. ఈ ఐటి ఉద్యోగం చేస్తూనే ఉన్నత చదువులు కొనసాగించవచ్చునని చెప్పారు. ఏకాగ్రత అత్యంత ముఖ్యమైనది రెగ్యులర్ గా తరగతి గదులకు హాజరు కావాలని సూచించారు. ప్రతి విద్యార్థి సెమినార్లు, ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని.. మీకు వచ్చిన లాంగ్వేజ్లలో అనర్గళంగా మాట్లాడే నైపుణ్యాన్ని సంపాదించుకోవాలి. ఈ నైపుణ అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకుంటే తర్వాత వచ్చే బ్యాచ్ వారికి కూడా ఎంతో ప్రోత్సాహంగా ఉంటుందన్నారు. ఈ పైలెట్ ప్రాజెక్టును సక్సెస్ చేసే బాధ్యత మీ చేతుల్లోనే ఉంది. వందశాతం ఐటి రంగంలో జాబ్స్ ఎంపికవ్వాలని అందరికీ ఆల్ ద బెస్ట్ తెలిపారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలో గల మౌలిక వసతుల గురించి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ప్రాధాన్యత ప్రకారం ఒక్కొక్కటిగా అన్ని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామ్మూర్తి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బిక్షపతి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ అశోక్, సెక్టోరల్ అధికారి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ జిల్లాకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి...



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) డిసెంబర్ 05నిజామాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డికి గురువారం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్వాగతం పలికారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో కలెక్టర్ తో పాటు ఇతర ఉన్నతాధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ కుమార్, అదనపు డీసీపీ కోటేశ్వరరావు, ఆర్డీవో రాజేంద్రకుమార్, ఏసీపీ రాజా వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్టు అప్రజాస్వామికం

### -మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



ఇల్లంతకుంట – డిసెంబర్ 05 ( తెలంగాణ పత్రిక) ఏడాది కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో నిర్బంధ పాలనను సాగిస్తుందని, సమైక్యాంధ్రలో కూడా ఇంతటి అరచాకాన్ని చూడలేదని, ప్రభుత్వ అసమర్థ వైఖరిని ప్రశ్నిస్తే ప్రభుత్వం అక్రమంగా అరెస్టులు చేయించడం, కేసులు పెట్టడం ఏంటని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ లో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రసమయి బాలకిషన్ మాట్లాడుతూ తెలంగాణ లో నిర్బంధ నియంత పాలన నడుస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం పై రోజు రోజుకు ప్రజావ్యతిరేకత పెరుగుతుందని, బీఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో వస్తున్న ప్రజాధరణను ఓర్వలేక కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేయిస్తుందని అన్నారు. ఆరు గ్యారెంటీల అబద్దాల పునాదులపై ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డదారిలో అధికారంలోకి వచ్చిందని,ఇచ్చిన హామీలను అమలు చేయలేక సీఎం రేవంత్ రెడ్డి అసహనంతో ఊగిపోతున్నారని పేర్కొన్నారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఇచ్చిన హామీలను అమలు చేసి చూపించాలని డిమాండ్ చేశారు.

## ఇనుగుర్తిలో 7-8 వరకు సిఎం కప్ పోటీలు..



( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి డిసెంబర్ 5:మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రం ఇనుగుర్తి గ్రామపంచాయతీ పరిధిలో సీఎం కప్ క్రీడా పోటీలు ఈనెల 7 నుంచి 8 వరకు నిర్వహిస్తున్నట్లు పంచాయితీ కార్యదర్శి లక్ష్మీనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వాలీబాల్,కబడ్డీ,కోకో లతోపాటు ఇతర క్రీడలు సైతం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు స్థానిక హై స్కూల్ పిడి ప్రణయ్ ను నేరుగా,లేనిపక్షంలో 93470 45680 మొబైల్ నెంబర్ను సంప్రదించాలని తెలిపారు. సీఎం కప్ ఆన్లైన్ప్లేయర్ రిజిస్ట్రేషన్ లింక్ https://cmcup2024.telangana.gov.in%/ ద్వారానైనానవెూదు చేసుకోవచ్చున్నారు.

## వరి ధాన్యం తేమ తాలు చెత్త లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి



శ్రీరంగపూర్ డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక):ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్దేశించిన తేమశాతం వచ్చిన వెంటనే రైతుల నుంచి వరి ధాన్యాన్ని తూకం వేసి, ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. శ్రీరంగపూర్ మండల కేంద్రంలో పిఎసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అవసరమైన టార్పాలిన్ కవర్లు పిపిసిల్లో అందుబాటులో ఉంచాలన్నారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు నాణ్యమైన ధాన్యం అందించాల్సి ఉంటుందని అందువల్ల నిబంధనల ప్రకారం వరి ధాన్యం తేమ, తాలు, చెత్త లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ విషయంలో వ్యవసాయ విస్తీర్ణాధికారు లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు, సేకరించిన ధాన్యాన్ని నిర్దేశించిన మిల్లులకు ఎప్పటికప్పుడు తరలించాలని అదేవిధంగా ఆన్లైన్ లో నమోదు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు.

# ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

-సీఎం రేవంత్ రెడ్డిని కోరిన హనుమంతు ముదిరాజ్

వరంగల్ జిల్లా డిసెంబర్ 5( తెలంగాణ పత్రిక ప్రతినిధి) ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ (టీజేఎ%శీ%యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆర్టీసీ ప్రభుత్వ విలీన యుద్ధనౌక కె. హనుమంతు ముదిరాజ్ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కోరారు. గురువారం రాష్ట్ర అధ్యక్షులు డీవీకే. రావుతో కలిసి హనుమంతు ముదిరాజ్ రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే అపాయింట్మెంట్ డేట్ ను ప్రకటించాలని ఆయనను కోరారు. అనంతరం వారు వేరు వేరుగా ఆర్టీసీ విలీనంతో పాటు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన సీఎం రేవంత్ రెడ్డికి మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గార్లకు మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా హనుమంతు మాట్లాడుతూ తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ( టీజేఎంయూ) 2017లో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని ఏకైక ఎజెండాతో ఆవిర్భవించి 2017లో మొట్టమొదటి సారిగా ఆర్టీసీ చరిత్రలో ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేసిన ఏకైక యూనియన్ టీజేఎంయూ యూనియన్ అని ఆయన అన్నారు. రాష్ట్రంలోని 97 డిపోలలో కార్మిక చైతన్య యాత్ర కొనసాగించి కేసీఆర్ నియంత పాలనలో మూడుసార్లు చలో భస్ భవన్ కార్యక్రమం నిర్వహించిన ఘనత కూడా కేవలం టీజేఎంయూ యూనియన్ దే అని ప్రతి ఒక్కరూ గుర్తించాలని అన్నారు. కేసీఆర్ యూనియన్లను రద్దు చేసిన తర్వాత ఏ యొక్క యూనియన్ కూడా స్పందించలేదని కేవలం టీజేఎంయూ యూనియన్ మాత్రమే విలీనం గూర్చి ప్రతి సారీ ప్రశ్నించిందని, ఇది రాష్ట్ర యావత్ ఆర్టీసీ కార్మికులు ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. 2018 ఎన్నికల సమయంలో టీజేఎంయూ ప్రభుత్వంలో విలీనం చేయాలని మేనిఫెస్టోలో పెట్టించిన ఘనత కూడా టీజేఎంయూ దేనని అది కూడా గుర్తించాలన్నారు. టీజే ఎంయూ కృషి మేరకే 95% విలీనం పూర్తి అయిందని, మిగిలిపోయిన ఒకే ఒక్క డేట్ ఆఫ్ అపాయింట్మెంట్ మాత్రమే ప్రకటించాల్సి ఉందని హనుమంతు అన్నారు. 10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో ఏ ఒక్క సమస్య పరిష్కరించకపోగా ఆర్టీసీ సర్వనాశనం చేశారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మహాలక్ష్మి స్కీంతో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ ఆర్టీసీని బ్రతికించి సుమారు నెలకు 312 కోట్లు ఇస్తూ లాభాల బాటలోకి తీసుకొచ్చారని అన్నారు. ప్రభుత్వం 2013 వేతన సవరణకు సంబంధించిన ఏరియర్స్ బాండ్ డబ్బులు 50% శాతం పూర్తిగా ఇవ్వడం జరిగిందన్నారు. 2017 వేతన సవరణ కొంత మేరకు చేసి కొత్త బస్సులను కొనుగోలు చేస్తూ నూతనంగా రెండు డిపోలు పెద్దపల్లి, ఏటూరునాగారం డిపోలు కఇటీవల ఏర్పాటు చేస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిందని హనుమంతు అన్నారు. ప్రస్తుతం ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ప్రభుత్వములో ఆర్టీసీ ఉద్యోగులను విలీనం పూర్తి చేయాలి, యూనియన్లను అనుమతించాలని వీటిని తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ జన్మదిన%శీ% డిసెంబర్ 9న తేదీన విలీనం అపాయింటెడ్ తేదీని ప్రకటించాలని టీజేఎంయూ తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరడం జరిగిందని అన్నారు. టిఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం ఏమిటి



అన్న నాయకులు ఇప్పుడు పోటీ పడుతూ ఎవరి యూనియన్ ఎదుగుదలకు వారు ప్రయత్నం చేస్తున్నారు తప్పా అందరం కలిసి సమస్యలను పరిష్కరిద్దాం అనే ఆలోచన ఏమాత్రం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన సంవత్సరం పూర్తి అవుతున్న సందర్భంగా సంవత్సర వేడుకలలో భాగంగా ఆర్టీసీ వేడుకలు సెక్రటేరియట్ దగ్గర డా. బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరామని ఆయన అన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని హనుమంతు ముదిరాజ్, డీవీకే. రావు కలవడం పట్ల టీజేఎంయూ నర్సంపేట డిపో నాయకులు గొలనకొండ వేణు హర్షం వ్యక్తం చేశారు.

## చలో హైదరాబాద్ మహా ధర్నా విజయవంతం చేయండి

### వాల్ పోస్టర్లు ఆవిష్కరణ-జిల్లా వికలాంగుల ప్రధాన కార్యదర్శి ఏశాల గంగాధర్

ోటగిరి (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 5. ఎడపల్లి మండల కేంద్రంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ ఇంద్ర పార్క్ మహాధర్నా జయప్రదం చేయాలని వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమం సందర్భంగా యేశాల గంగాధర్ మాట్లాడుతూ.... ఎన్. పి. ఆర్. డి. రాష్ట్ర సహ య కార్యదర్శి జిల్లా ప్రధాన కార్యదర్శి డిసెంబర్ 10వ తేదీ మంగళవారం నాడు చలో హైదరాబాద్ మహా ధర్నా ఇంద్ర పార్క్ వద్ద జరిగే కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతిపక్ష పార్టీ బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కేటీఆర్ హరీష్ రావు కవిత సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం వామపక్ష సిపిఐ పార్టీ సభా పక్ష నేత కూన%శీ% నేని సాంబశివరావు సిపిఐ ఎంఎల్ వామపక్ష పార్టీల నాయకులు ప్రొఫెసర్ కోదండరాం రాష్ట్రంలో ఉన్న మేధావులు పార్టీల నాయకులు ఇతర పార్టీల నాయకులు హాజరవుతున్నారు. కార్యక్రమానికి ఇంటి ఒక్కమనిషి ఊరు ఒక్కబండి. అనే విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాదిమంది వికలాంగులు వృద్ధులు వితంతులు ఒంటరి మహిళలు బీడీ కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి మహాధర్నను జయప్రదం చేయగలరని విజ్ఞప్తి చేస్తున్నాము మనకు ప్రధానంగా నెలకు 6000 పెన్షన్ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం నెలకు 3000 పెన్షన్ రెండో ప్రభుత్వాలు కలిపి సుమారుగా 10,000 నెలకు ఇవ్వాలి ప్రతి నెల ఐదో తారీకు లోపు ఇవ్వాలి అంతోదయ కార్డు ద్వారా నెలకు 35



కిలోలు ఉచిత బియ్యాన్ని ఇవ్వాలి బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలి డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలలో ఐదు శాతం రిజర్వేషన్లు కల్పించాలి తదితర సమస్యలన్నీ పరిష్కారం చేయాలని ఈ యొక్క మహాధర్న పిలుపును జయప్రదం చేయలన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ.షాల గంగాధర్. జిల్లా అధ్యక్షులు గైని రాములు జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నజీర్ ఎడపల్లి మండల అధ్యక్షులు రాకేష్ వర్మ మండల కార్యదర్శి గోవుర్. సాయిలు. మండల కోశాధికారి లకన్ సింగ్. మండల కమిటీ సభ్యులు శివ. కొప్పుల గంగాధర్. రాజు. గోపాల్ యాదవ్.సాయిలు. షేర్. లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

### -సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగారపు రమేష్

పాలకుర్తి డిసెంబర్ 05(తెలంగాణ పత్రిక):ఈనెల 27.28 తేదీలలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగార రమేష్ పిలుపునిచ్చారు. గురువారం పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ స్మారక భవనంలో మహాసభల కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహాసభల సందర్భంగా డిసెంబర్ 27న స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహించినట్లు తెలిపారు. ఈ బహిరంగ సభను పార్టీ శ్రేణులు ప్రజలు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. గత మూడేళ్లుగా జిల్లాలో నిర్వహించిన భుపోరాటాలు డబుల్ బెడ్ రూమ్ సమస్యలు. రైతాంగానికి గిట్టుబాటు ధర. ఉపాధి కూలీల పరిధిలో కూలి పెంచాలని. నిత్యవసర ధరలు తగ్గించాలని. పెన్షన్స్. రేషన్ కార్డ్స్. ఇళ్ల స్థలాలు. అసంఘటిత రంగా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని. వృత్తిదారులను ఆదుకోవాలని. మహిళల పైన జరుగుతున్న హింసను అరికట్టాలని. వివిధ రూపాల్లో అనేక పోరాటాలు నిర్వహించామన్నారు. అలాగే యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని. విద్యారంగంలో సమస్యలు పరిష్కరించాలని. దళితులు గిరిజనుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించి ప్రజల పక్షాన నిలబడడం జరిగిందన్నారు. దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేసి జనగామ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ఉద్యమాలు నిర్వహించామని తెలిపారు. వీటితోపాటు స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. డిసెంబర్ 27 28 తేదీల్లో జరిగే మహాసభల్లో జిల్లా సమగ్రంగా అభివృద్ధి చేయాలని. దానికోసం భవిష్యత్తు పోరాటాలు రూపకల్పన చేయడం కోసం మాహసభలో జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల కమిటీ సభ్యులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదర్, బెల్లి సంపత్, మూస్కు ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు



# భూసార పరిరక్షణతోనే నాణ్యమైన నేలలు





చెన్నూరు, డిసెంబర్ 05(తెలంగాణ పత్రిక):నాణ్యమైన నేలల కోసం భూసార పరిరక్షణతోనే నాణ్యమైన నేలలు అందుబాటులోకి వస్తాయని జిల్లా వ్యవసాయాధికారి జి కల్పన ఆన్నారు. ప్రపంచ నేల ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మందమర్రి మండలంలోని సండ్రోన్ పల్లి రైతు వేదికలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆమే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండలంలోని రైతులకు భూసార పరీక్షల ప్రాముఖ్యత, నేలలో సేంద్రియ కర్బన శాతం పెంపొందించు విదానాలు, భూ పరిరక్షణలో రైతుల చర్యలపై అవగాహన కల్పించారు. భూసార పరీక్షకు మట్టి నమూనా సేకరించే విధానాన్ని ప్రత్యక్ష ప్రదర్శన విధానం ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం చెన్నూరు ఏడీఏ బానోత్ ప్రసాద్ మాట్లాడుతూ, రైతులు భవిష్యత్ తరాలకు నాణ్యమైన నేలను అందించాలంటే, భూసార పరిరక్షణ విధానాలైన వాలుకు అడ్డంగా దున్నుట, వరి లో దమ్ము చేయుటకు కేజ్ వీల్స్ కు బదులుగా రోటావేటర్ వాడటం, పశువుల పేడ నేలకు అందించుట, సేంద్రియ వ్యవసాయ విధానాలు పాటించుట, భూసార పరీక్ష ఆధారిత ఎరువుల వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి కిరణ్మయి, విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి, కనకరాజు, మండల రైతులు పాల్గొన్నారు.

# ప్రపంచ విజ్ఞాని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



## ( డిసెంబర్ 6 అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా )

నర్సంపేట డిసెంబర్ 5( తెలంగాణ పత్రిక ప్రతినిధి)భారత రాజ్యాంగ నిర్మాత. భారతరత్న. చిన్న రాష్ట్రాల ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క జీవితం నేటి సమాజానికి ఎంతో ఆదర్శనీయం. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14 మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లా లోని అంబ వాడ గ్రామంలో మహర్ అనే దళిత కులంలో రామ్ జీ మా లోజీ సత్ వాల్ మరియు భీమాబాయి పుణ్య దంపతులకు 14 వ సం తానంగా జన్మించారు. తాను పాఠశాలలో బాల్యంలోనే పసివయసులో తోటి విద్యార్థులు చూపిన కుల వివక్షత తో కలత చెందాడు. తాను దాహం అయితే అందరు తాగే మంచినీళ్ల కుండ ను . మంచి నీళ్ల గ్లాసు ను ముట్టుకోకుండా తోటి విద్యార్థులు అడ్డుకున్నారు. పాఠశాలలో మాస్టర్ చెప్పిన పాఠాలను సహ విద్యార్థిగా అందరితో కూర్చొని చదువుకునే భాగ్యం కలగలేదు. తోటి విద్యార్థులు క్లాస్ రూమ్ లో కూర్చుంటే. అంబేద్కర్ ఆవేదన చెందే పసి మనసుతో ఆరుబయట కూర్చొని పాఠాలు వినేవాడు. మాస్టారు లెక్క చేయమని చెప్పితే తోటి విద్యార్థులు ఎవరు కూడా ఆ లెక్కను చేయలేదు. అంతటితో అంబేద్కర్ ఆ లెక్క నేను చేస్తాను అని అనడంతో ఆ క్లాస్ రూమ్ అంతా వద్దు వద్దు అంబేద్కర్ బోర్డు వద్దకు వస్తే దాని పక్కన ఉన్న మా యొక్క టిఫిన్ బాక్సులు మైల పడతాయి అని గట్టిగా అరిచారు. ఒక రోజు తన సోదరులతో కలిసి గ్రామానికి బయలుదేరుతుండగా రైల్వే స్టేషన్ లో దిగి ఒక ఎడ్ల బండి ఎక్కి కూర్చోగా యజ మాని నీది ఏ కులం అని అడగగా. మాది మెహర్ కులం అని చెప్పడంతో యజమాని ఎడ్లబండి పైనుండి తోసి వేయగాఅంబేద్కర్ కిందపడి పోయి గాయాలయ్యాయినడుచుకుంటూ వెళుతుండగా దాహం అయితే ఒక మంచి నీళ్ల బావి వద్దకు వెళ్లి నీళ్లు తాగుతుండగా అక్కడ ఏ కులం అని అడుగగా చెప్పడంతో అక్కడ అవమానం అంటరానితనం కళ్లకు కట్టినట్టుగా కనిపించింది. బరోడా మహారాజు శాయాజీ రావ్ గైక్వాడ్ ఇచ్చిన నెలకు 25 రూపాయల స్కాలర్ షిప్ తో విద్యాభ్యాసం కొనసాగించడం జరిగింది. తాను మంచి రచయితగా అనేక పుస్తకాలను రచించడం జరిగింది అందులో కుల నిర్మూలన. శూద్రులు ఎవరు.ది అన్ టచ్ బులిటీ. బుద్ధ అండ్ కారల్ మార్క్స్. బుద్ధ ఈజ్ దమ్మ గొప్ప రచనలు. 1905 లో రమాబాయి తో వివాహం జరిగింది. 1907 లో మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణత సాధించాడు. 1912 డిసెంబర్ 12 రోజున తన కుమారుడు యశ్వంత్ జన్మించాడు. 1913 లో బి ఎ . ఉత్తీర్ణత సాధిం చారు. 1915 లో కొలంబియా యూనివర్సిటీ నుండి మాస్టర్ డిగ్రీ సాధించాడు. 1917 లో బరోడా మహారాజు సంస్థానంలో మిలటరీ సెక్రెటరీగా ఉద్యోగంలో చేరడం జరిగింది. 1918 నవంబర్ 11 రోజున బొంబాయి లోని సేడీసన్ కళాశాలలో పొలిటికల్ ఎకానమీ ప్రొఫెసర్ గా ఉద్యోగంలో చేరాడు. 1920 జనవరి 31 రోజున మూక్ నాయక్ అనే పత్రికను ప్రారంభించడం జరిగింది. మూక్నాయక్ అనగా మూగ మనుషులకు. అంటరాని వారికి. నాయకుడిగా అని అర్థం. ఈ పత్రిక ఏర్పాటుకు కొల్లాపూర్ సంస్థానంలోని రాజు సాహూ మహారాజ్ 10 వేల రూపాయల ఆర్థిక సహాయం కూడా అందించడం జరిగింది. అంబేద్కర్ , భారతదేశ రాజధాని ఢిల్లీ తో పాటుగా రెండవ రాజధాని గా హైదరాబాద్ ను చేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది . తాను హైదరాబాదుకు 8 సార్లు వచ్చినట్లుగా ప్రభుత్వ రికార్డులు తెలియజేస్తున్నాయి . తన జీవితంలో 527 ముఖ్యమైన ఉపన్యాసాలు ఇవ్వడం జరిగింది . తన గృహం రాజగృహం లో 50 వేల పుస్తకాలతో దేశంలోనే అతిపెద్ద వ్యక్తిగత గ్రంథాలయమును ఏర్పాటు చేయడం జరిగింది . తాను ఒక లక్ష పేజీలను రాయడం జరిగింది . 1924 మార్చి 9 రోజున బొంబాయి మహానగరంలో అంటరానివారి ప్రజల హక్కుల కోసం ఐక్యత కోసం భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగింది. 1926 జులై 19 రోజున తన చిన్న కుమారుడు రాజరత్నం మృతి చెందాడు. 1927 లో మహద్ చెరువు పోరాటం చేసి అంటరానివారికి చెరువులో నీళ్ళు త్రాగే అవకాశం కల్పించాడు. 1927 ఏప్రిల్ 3 రోజున బహిష్కృత భారత్ అనే పత్రికను ప్రారంభించడం జరిగింది. 19 29 లో సమతా పత్రికను ప్రారంభిం చడం జరిగింది. 1930లో జనత పత్రికను ప్రారంభించడం జరిగింది. 1930 లో నాసిక్ లో ఉన్న కాలరామ్ దేవాలయ ప్రవేశం చేయడం జరిగింది. 1935 మే 27 రోజున భార్య రమాబాయి మృతి చెందింది. 1936 ఆగస్టు 15 రోజున కార్మికుల కోసం ఇండిపెండెంట్ లేబర్ పార్టీ ని స్థాపించడం జరిగింది. 1942 ఏప్రిల్ నెలలో షెడ్యూల్ క్యాస్ట్ ఫెడరేషన్ అనే పార్టీని స్థాపించడం జరిగింది. 1945 జులై నెలలో పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ ని స్థాపించడం జరిగింది. 1946 జూన్ 20 రోజున సిద్ధార్థ కళాశాలను స్థాపించడం జరిగింది.

1946 అక్టోబర్ 13 రోజున శూద్రులు ఎవరు అనే పుస్తకం రాయడం జరిగింది. 1947 ఆగస్టులో డ్రాఫ్టింగ్ కమిటీ ఎన్నిక జరిగింది. 1947 ఆగస్టు 15 రోజున కేంద్ర న్యాయశాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. 1948 అక్టోబర్ నెలలో ది అన్ టచ్ బులిటి అనే పుస్తకం రాయడం జరిగింది. ఆర్టికల్ 17 లో అంటరానితనం నిర్మూలన గురించి వివరించడం జరిగింది. అంబేద్కర్ ఉత్తమ పాఠకుని గా. రోజువారి 24 గంటల్లో 18 గంటలు ఏదో ఒక పుస్తకం చదువుతూ ఉండేవాడు. 1935 లో ఏర్పాటు అయిన రిజర్వుబ్యాంకు స్థాపన కొరకు తాను రాసిన 1922 లో ద ప్రాబ్లం ఆఫ్ ది రూపీ అనే వ్యాసం ఆర్బిఐ ఏర్పాటుకు ఎంతగానో దోహదం చేసింది. న్యాయవాదిగా 1923లో బొంబాయి హైకోర్టులో ప్రాక్టీసు ప్రారంభించడం జరిగింది. 1930. మొదటి రౌండ్ టేబుల్ సమావేశం. 1931 లో రెండవ రౌండ్ టేబుల్ సమావేశం. 1932 లో మూడవ రౌండ్ టేబుల్ సమావేశం లండన్ లో జరిగిన ఈ సమావేశాలలో పేద ప్రజల తరఫున వారి వాదనలు వినిపించారు. ప్రత్యేక నియోజకవర్గాల కోసం ప్రతిపాదన చేశాడు. 1932లో ఓటు హక్కు కోసం కృషిచేసి 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటుహక్కు ఉండాలని కృషి చేశాడు. ఆ రోజులలో ధనవంతులకు. భూస్వాములకు. విద్యావంతులకు మాత్రమే ఓటు హక్కు ఉండేది. 1942లో నాగపూర్ లో నిమ్నజాతుల భారీ బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. 1947 ఆగస్టు 27 రోజున రాజ్యాంగ రచన సంఘం ఏర్పాటు అయింది. రాజ్యాంగ ముసాయిదా ప్రతిని 1948 సెప్టెంబర్ 11 సమర్పించడం జరిగింది. 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదించబడింది. 1950 జనవరి 26 రోజున భారత రాజ్యాంగం అమలులోనికి వచ్చింది. ఆ రోజున భారత దేశ ప్రజలు రిపబ్లిక్ డే గా జరుపుకుంటారు. రాజరికం పోయి. రాజ్యాంగం ప్రకారం మన దేశాన్ని మనమే పరిపాలించుకునేందుకు ఇది నిదర్శనం. మహారాష్ట్రలోని ఔరంగాబాద్ లో 17 వేల మందితో భూపోరాటం నిర్వహించడం జరిగింది. 1955లో భాష రాష్ట్రం నా ఆలోచన అనే పుస్తకం రాయడం జరిగింది. మహిళల హక్కుల కోసం హిందూ కోడ్ బిల్లును 1951 సెప్టెంబర్ 27 వ తేదీన పార్లమెంటులో ప్రవేశపెట్టడం జరిగింది .ఆ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందలేదు. అందుకొరకు తన కేంద్ర న్యాయశాఖ మంత్రి మంత్రి పదవికి రాజీనామా చేయడం జరిగింది. 1956 అక్టోబర్ 14 రోజున నాగపూర్ లో ఉన్న దీక్ష భూమి లో బౌద్ధమతం స్వీకరించడం జరిగింది. 1956 డిసెంబర్ 6 రోజున తుది శ్వాస విడవడం జరిగింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించడం జరిగింది. అది ప్రపంచంలో అతి పెద్ద లిఖిత రాజ్యాంగం. అందులో 444 ఆర్టికల్స్ ఉన్నాయి. ఇరవై రెండు విభాగాలు ఉన్నాయి. 12 షెడ్యూల్లు ఉన్నాయి. 124 సవరణలు చేయడం జరిగింది. భారత రాజ్యాంగంలో మొత్తం 1.17.369 ఇంగ్లీష్ పదాలతో రాయబడిన అతి గొప్ప రాజ్యాంగం. రాజ్యాంగం రచించడానికి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు కష్టపడి రచించడం జరిగింది . రాజ్యాంగం రచించడానికి 64 లక్షల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేయడం జరిగింది . భారత రాజ్యాంగంలో 6 ప్రధానమైన హక్కులను భారత ప్రజలకు అందించడం జరిగింది. అందులో 1. సమానత్వపు హక్కు బి ఆర్టికల్ 14 నుండి 18 వరకు పొందుపరచడం జరిగింది. 2. స్వేచ్ఛ హక్కుబిఆర్టికల్ 19 నుండి 22 ఆర్టికల్ లో పొందుపరచడం జరిగింది. 3. దోపిడిని వ్యతిరేకించే హక్కు. బిఆర్టికల్ 23. ఆర్టికల్ 24 లో పొందుపరచడం జరిగింది. 4. మతస్వాతంత్రపు హక్కు బిఆర్టికల్ 25 నుండి 28 ఆర్టికల్ లో పొందుపరచడం జరిగింది. 5. సంస్కృతిక. విద్యాహక్కు బి ఆర్టికల్ 29. ఆర్టికల్ 30 ల లోపొందుపరచడం జరిగింది. 6. రాజ్యాంగ పరిహారపు హక్కుబి ఆర్టికల్ 30 నుండి ఆర్టికల్ 32 వరకు పొందుపరచడం జరిగింది. భారత రాజ్యాంగ నిర్మాత. భారతరత్న. చిన్న రాష్ట్రాల ప్రదాత. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి భారత ప్రభుత్వం 1990 లో భారతరత్న అవార్డును ప్రకటించడం జరిగింది, అంబేద్కర్ జీవితం నేటి సమాజానికి ఎంతో ఆదర్శనీయం. తన జన్మదినోత్సవాన్ని 14 ఏప్రిల్ 2024 వ తేదీన అంబేద్కర్ గారి 133వ జయంతి ఉత్సవాలను గల్లీ నుండి ఢిల్లీ వరకు ఒక పండగ వాతావరణం లో నిర్వహించడం జరిగింది . 6 డిసెంబర్ 2024 వ తేదీన అంబేద్కర్ గారి 68 వర్ధంతి కార్యక్రమం వాడవా్లా అంబేద్కర్ తాను జీవించిన 65 సంవత్సరాల కాలమంతా బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితం త్యాగం చేసిన త్యాగధనులు . జై భీమ్ .. జై భీమ్ అనగా విజ్ఞానం వర్ధిల్లు గాక అని అర్థం.



ఇట్లు. డాక్టర్ .
ఈదునూరి .
వెంకటేశ్వర్లు .
9966336457

# ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ దళిత ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం

నర్సంపేట డిసెంబర్ 5( తెలంగాణ పత్రిక ప్రతినిధి) ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ దళిత ప్రజాసంఘాల రౌండ్ సమావేశం పాత ఎంఆర్ఓ కార్యాలయంలో దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం వారి ఆధ్వర్యంలో జరిగింది . ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఇమ్మడి బాబు ముఖ్య అతిథులుగా హాజరై డిబిఆర్పి వారు నర్సంపేట లోని ప్రభుత్వ భూముల గురించి అన్ని గ్రంథం జరగకుండా చూడాలని అధికారులకు మిమ్మల్ని చేయడం జరిగింది ,మరి ఇల్లు లేని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ దళిత ప్రజలు ఉండడానికి ఇల్లు లేని వారు గుడిసెలు వేసుకుంటే పట్టాలిస్తామని దాటవేసినారు మరి ఇప్పుడు ప్రభుత్వ భూములలో రియల్ ఎస్టేట్ మాఫియాలు దర్జాగా వెల్ఫేర్ చేస్తుంటే చూస్తున్నారు, అని ఈరోజు చేపట్టిన కార్యక్రమానికి బీసీ సంఘం జిల్లా కమిటీ మెంబర్ నర్సపేట నిర్వహించారు పేదలకు ఇల్లు కట్టేయాలని ఉన్నత వర్గాలకే ప్రభుత్వ అధికారులకు వస్తున్నారని బీసీ సంఘం నుండి పలుమార్లు చెప్పిన వాళ్ళు వినకుండా పేదలను ఓటర్గానే వాడుకుంటున్నారు, బీసీ సంఘం వరంగల్ జిల్లా కమిటీ మెంబర్ నియోజవర్గం ఇంచార్జ్ దేగల శ్రీనివాస్ మాట్లాడుతూ.. నిరుపేదలు ప్రభుత్వభూములలో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు గుడిసెలు




నిర్మించాలని ఆయన కోరినారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు అల్లం రాజక్క గండికోట సమ్మక్క ఎస్టి నాయకులు బాదావత్ సెక్రూ మైనార్టీ మహిళలు గౌరె యకయ్య ఇరుకుల శీను రాపర్తి జగన్నాథం గణిపాక అశోక్ మొద్దు కోమల ఎండి పాషా మిట్ట కడుపులో రజిత మంద కమలమ్మ రాస మల్ల నరసమ్మ, కోడెపాక మొగిలి, జింకల యాకయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్వచ్ఛంద దినోత్సవం

## దంత వైద్యశాల వారి సహకారంతో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు






బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 5 తెలంగాణ పత్రిక:కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలోని కొయ్యగుట్ట లో సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయంలో నెహ్రూ యువ కేంద్రం,సేవా సంఘ్ ఫ్రెండ్స్ యూత్ వారి ఆధ్వర్యంలో మేరా యువ భారత్ కార్యక్రమంలో భాగంగా నేడు అంతర్జాతీయ స్వచ్ఛంద దినోత్సవం సందర్భంగా రాకేష్ దంత వైద్యశాల వారి సహకారంతో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాకేష్ పిల్లలందరికీ దంత పరీక్షలు నిర్వహించి పళ్లకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ఎన్నిసార్లు పళ్ళు తోముకోవాలి,దంతాలకు ఎన్ని రకాల వ్యాధులు వస్తాయి ,ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే ఎన్నో విషయలను కులం కూషంగా వివరించడం జరిగింది. నెహ్రూ యూవ కేంద్ర మాజీ వలేంటిర్ సునీల్ రాథోడ్ మాట్లాడుతూ మానవ సేవయే మదవా సేవా తోటి మనిషికి మనకు తోచినంత సేవా చేసినా నాడే మన జన్మకు అర్తం తోటి మనిషి కష్టాల్లో ఉన్నపుడే ఆదుకున్న వాళ్లే దేవుళ్ళు అంటారు.భగవంతుడు ఎక్కడో లేడు మనిషిరూపంలో ఎలాంటి లాభం ఆశించ కుండా సహాయం చేసేవాళ్ళే కావున ప్రతి ఒక్క విద్యార్థి సేవా భావాన్ని అలవర్చుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీబాయి,నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్ సునీల్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు...

# గూడూరు మండలంలో ప్రజా పాలన, ప్రజా విజయోత్సవ కార్యక్రమం

## నిరుపేదల అభివృద్ధియే లక్ష్యంగా

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందన్న ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- డిసెంబర్ 5. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా, 5 రోజు కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళీ నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, గృహజ్యోతి, మహాలక్ష్మి, ఉచిత గ్యాస్, రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ, సన్న వడ్లకు 500 మద్దతు ధర, ఒక్క సంవత్సర పాలనలోనే వేలాది ఉద్యోగాలు ఇచ్చామని, 22 శాతం ఉన్న నిరుద్యోగాన్ని 18 శాతానికి తగ్గించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వ ఇం దిరమ్మ పాలనది అని అన్నారు.

అతి త్వరలో రేషన్ కార్డులు, నూతన పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు అమలు చేస్తామని, గత ప్రభుత్వం పై పథకాలను పట్టించుకోలేదని, ఆరున్నర లక్షల కోట్ల రూపాయల అప్పుచేసి, ప్రజలకు మాత్రం తెలంగాణ సంపన్న రాష్ట్రమంటూ అబద్ధాలు చెప్పిందని అన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీకి ముఖ్యఅతిథిగా హాజరై, 24 మంది లబ్దిదారులకు కళ్యాణాలక్ష్మి, షాది ముబారక్ చెక్కులు అందించారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉండేదని, నేడు ఒకటో తారీకున ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు ఇస్తున్నామని అన్నారు సంవత్సరకాలం పూర్తి కాకముందే ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నాయని, వారి పదేళ్ల పాలనలో ఏం సాధించారో వెనకకు తిరిగి చూసుకోవాలని హితవు పలికారు. ప్రజాపాలన దరఖాస్తులో తప్పులు దొరిలిన, కొన్ని నమోదు కాకపోయినా వాటిని పునర్ దరఖాస్తు చేసుకునే విధంగా, చర్యలు తీసుకుంటామని నిజమైన ప్రతి లబ్ధిదారునికి కాంగ్రెస్ ప్రభుత్వంలో లబ్ధి చేకూరుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జిల్లా సీనియర్ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మార్కెట్ వైస్ చైర్మన్, డైరెక్టర్లు, మండల పార్టీ నాయకులు, యూత్ నాయకులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్ లు, వార్డు మెంబర్లు, అధికారులు, మండల నాయకులు, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గూడూరు మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్ ఆధ్వర్యంలో

# ప్రపంచ మృత్తిక (నేల) దినోత్సవం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- డిసెంబర్ 5. (తెలంగాణ పత్రిక ప్రతినిధి) :- గురువారం రోజున ప్రపంచ మృత్తిక (నేల)దినోత్సవం సందర్భంగా, మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం, పరిధిలోని, పొనుగోడు, గుండెంగ, భూపతిపేట, గూడూరు, బొద్దుగొండ గ్రామలలో మృత్తిక దినోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకొని, రైతులకు అవగాహన కార్యక్రమం గూడూరు మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తదానంతరం ఆయన అక్కడి రైతులతో మాట్లాడుతూ, రైతులకు పలు సూచనలు చేశారు. అధిక రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకంతోనే, నేల జీవరాసులు నష్టపోతున్నాయి. జీవ కార్మిక వ్యవసాయ పద్ధతులు అందరికీ అందుబాటులోకి రావాలి. నల్ల ఎర్ర ఇసుక నీళ్లలోని నీటి నిల్వ సామర్థ్యాన్ని పోషకాల అందుబాటును మెరుగుపరచాలి. పచ్చిరొట్ట పంటల వాడకం ద్వారా నేల సారవంతంను పెంచుకోవచ్చు. వాళ్లకు అడ్డంగా దున్నడం వల్ల భూమి కోతను నివారించవచ్చు. బోర్లు లోతుగా తీయడం వల్ల లవణ పొరల సమస్య పెరుగుతుంది. దీన్ని నివారించేందుకు నీటి వనరులను సమర్థవంతంగా ఉపయోగించాలి. ఒక ఇంచు నేల తయారీకి శతాబ్దాల సమయం పడుతుంది. వరి కోసిన తరువాత వరి కోయ్యలను కల్చవద్దని సూచించారు. భవిష్యత్ తరాలకు సారవంతమైన భూమిని అందించడానికి రైతులందరు కృషి చేయాలి. ప్రతి రైతు మట్టిని పరీక్షించి, తగిన పద్ధతుల్లో సంరక్షించాలి. నేల మన సంపద దాన్ని కాపాడటమే, మన భవిష్యత్తు భద్రత అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు.



# పోషకాహార లోపాన్ని తగ్గించాం.!

### - జిల్లా మహిళా శిశు అభివృద్ధి విభాగం ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవాలు- జిల్లా సంక్షేమ అధికారి శారద



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా మహిళా శిశు అభివృద్ధి విభాగం ఆధ్వర్యంలో ప్రజాపాలన 2024 విజయోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో ప్రజలను భాగస్వామ్యం చేసుకుంటూ ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శారద మాట్లాడుతూ ఈ ఏడాదిలో మహిళా శిశు అభివృద్ధి రంగంలో చేపట్టిన అనేక కార్యక్రమాలు, వాటి ఫలితాలు ప్రజలకు వివరించారు. బరువు తక్కువ పిల్లలు మరియు పోషకాహార లోపం కలిగిన పిల్లల గురించి చర్చించడంతో పాటు, వారికి బాలామృతం మరియు బాలామృతం ప్లస్ అందించడం ద్వారా పోషకాహార లోపాన్ని తగ్గించడంలో విజయవంతమైనట్లు తెలిపారు. ఆరోగ్యలక్ష్మి ప్రోగ్రాం ద్వారా గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపడం, తగిన జాగ్రత్తలు సూచించడం, పిల్లల ఆరోగ్యవృద్ధిని పర్యవేక్షించడం వంటి అంశాలు విజయవంతంగా అమలు చేయబడినట్లు చెప్పారు. అలాగే, ప్రతి నెల నిర్వహించే విహెచ్ఎస్ఎన్డీ కార్యక్రమం ద్వారా లోపపోషణ గల పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించామని వివరించారు. మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత గురించి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించి, శిశు అభివృద్ధి ఆటంకాలను నివారించడంలో ముందడుగు వేయగలిగామని పేర్కొన్నారు. ఉమెన్ హబ్ ద్వారా బేటీ బచావో బేటీ పడావో వంటి ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఇసిసిఇ న్యూ కరికులం పై అంగన్వాడీ టీచర్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో పాటు, మౌలిక సదుపాయాలను మెరుగుపరిచినట్లు తెలిపారు. ఈ ఏడాది ముఖ్యమైన పోషణ మాసం, పోషణ పక్వాడ, తల్లిపాల వారోత్సవాలు నిర్వహించి, ప్రజల ఆరోగ్యంపై అవగాహన కల్పించడం జరిగిందని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు మరియు పిల్లలకు అన్నప్రాసన వంటి కార్యక్రమాలను నిర్వహించామన్నారు. ఈ విజయోత్సవాల్లో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ అధికారి ధన్యవాదాలు తెలిపారు.

# హాస్టల్లో నిల్వ ఉన్న సరుకులను, కూరగాయలను ఉపయోగించవద్దు



మునగాల – ప్రతినిధి, డిసెంబర్ 5, (తెలంగాణ పత్రిక):సూర్యపేట కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం మునగాల ఎస్సీ బాలుర హాస్టల్ ను మండల తహశీల్దార్ ఆంజనేయులు తనిఖీ చేశారు. హాస్టల్లో నిల్వ ఉన్న సరుకులను, కూరగాయలను ఉపయోగించరాదని తెలిపారు. వంటగదిని, స్టోర్ రూమ్ ను పరిశీలించడం జరిగింది. టాయిలెట్స్ , బాత్రూంలను పరిశీలించడం జరిగినది. ప్రతి హాస్టల్లో స్కూళ్లలో తప్పనిసరిగా విద్యార్థులతో కూడిన ఫుడ్ కమిటీ ఏర్పాటు చేయాలి. ప్రతిరోజు వంట కార్యక్రమానికి ముందు వంట తదుపరి కచ్చితంగా సంబంధిత స్కూల్ హెడ్ కాని హాస్టల్ హెడ్ కాని విద్యార్థులతో పాటుగా పరిశీలించాలి. ముందస్తుగా స్కూల్ హెడ్ లేదా టీచర్ భోజనము చేసి సరిగా ఉన్నట్లయితే సదరు రిజిస్టర్లో ధృవికరించి సరిగా ఉందని నిర్ధారించుకొని తదుపరి విద్యార్థులకు వడ్డించాలి. ప్రతిరోజు మెనూలో చూపిన విధంగా భోజనం ఏర్పాట్లు చేయాలి ముఖ్యంగా భోజనానికి ముందు భోజనం వడ్డించేవారు భోజనం చేసే విద్యార్థులు చేతులను, కాళ్లు,భోజనం చేసే ప్లేట్లను, గ్లాస్ లను శుభ్రంగా కడుక్కొని భోజనం చేయాలి. బాత్రూమ్స్ మరియు టాయిలెట్స్ ఎప్పటికప్పుడు నీటుగా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. కిచెన్, స్టోర్ రూమ్ శుభ్రంగా ఉండేవిధముగా చూసుకోవాలి. విద్యార్థులకు అసౌకర్యంగా కలుగకుండా చూసుకోవాలని హాస్టల్ వార్డెన్ ను ఆదేశించడం జరిగింది. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. గణపవరం రోడ్ నుండి హాస్టల్ వరకు రోడ్ వెంట వెలుతురు సరిగా లేవని వెంటనే లైట్స్ ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామారావు, హాస్టల్ వార్డెన్ భాస్కర్ పాల్గొన్నారు.

# మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

### ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి

సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక డిసెంబర్ 05 దేశంలో ఆందోళన కలిగించే స్థాయిలో మహిళలపై దాడులు , హత్యలు, హత్యాచారాలుజరుగుతున్నాయని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి అన్నారు. గురువారం 1 వార్డు కుడ కుడ హై స్కూల్ లో అంతర్జాతీయ హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చేసిన సెమినార్ కు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రపంచవ్యాప్తంగా మహిళలపై దాడులు పెరిగాయి అన్నారు. వయసుతో సంబంధం లేకుండా లైంగిక దాడులు, హత్యలు, అత్యాచారాలు వేధింపులు ఆందోళన కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల పని ప్రదేశాలలో ఫిర్యాదుల బాక్సులు పెట్టాలని సుప్రీంకోర్టు చెప్పిన నేటికీ ఆచరణలో అమలు కావడం లేదన్నారు. ఉపాధ్యాయురాలు కవిత, ఐద్వా జిల్లా కోశాధికారి మేకన



బోయిన సైదమ్మ, ఐద్వా జిల్లా నాయకురాలు పిండిగా నాగమణి, ఆవు దొడ్డి భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణ అడ్డుకోవాలని ఎవరు చూసిన వాళ్ళ భరతం పడుతాం . ఎమ్మార్పీఎస్.



వలిగొండ మండలం తెలంగాణ పత్రిక డిసెంబర్ 5.భువనగిరి నియోజకవర్గం,వలిగొండ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ముఖ్యనాయకుల సమావేశంలో ఎమ్మార్పీఎస్. జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ మాట్లాడుతూ వివేక్ కేవలం మంత్రి పదవి కోసం మాలలలి రెచ్చకొడుతు, సుప్రీం కోర్ట్ ధర్మాసనం ఇచ్చిన వర్గీకరణ తీర్పును వ్యతిరేకిస్తూ మాదిగలను, మంద కృష్ణ మాదిగ గారిని విమర్శిస్తూ మాదిగల మీద విషం చిమ్ముతున్న వివేక్ మాల సమాజానికి సూటిక సమాధానం చెప్పు మాదిగల మీద మాల సమాజానికి ద్వేషం వచ్చేలాగా రెచ్చగొడుతూ వర్గీకరణకు మద్దతుగా ఉంటున్న వ్యక్తులను విమర్శిస్తూ మంద కృష్ణ మాదిగ గారిపై అనుచిత వాక్యాలు చేస్తున్న మనువాదుల సమూహానికి మేము ఒకటే హెచ్చరిస్తున్నాం మాదిగలు అనేక ఇబ్బందులు ఎదుర్కొని వర్గీకరణ అమలవుతే ఆర్థిక సామాజిక రంగాలలో ఎదుగుతారని గత 30 సంవత్సరాలుగా పోరాటం చేస్తే ఆ పోరాట ఫలితం సుప్రీంకోర్టు తీర్పు ఇస్తే ఆ తీర్పును తప్పుపడుతూ మాదిగలపై తీవ్రమైన విషయం చిమ్ముతున్న వివేక్ ముక్కుసూటిగా సమాధానం చెప్పాలి గత 30 సంవత్సరాలుగా మాదిగలు ఉద్యమం చేస్తుంటే నువ్వు ఎక్కడ పడుకున్నావ్, వర్గీకరణకు అనుకూలంగా అన్ని పార్టీలు తీర్మానాలు ఇస్తే నువ్వు ఎక్కడ దాక్కున్నావు, వర్గీకరణ న్యాయమైందని అన్ని పార్టీలు ఆ పార్టీల నాయకులు అండగా నిలబడితే నువ్వు ఎక్కడికి వెళ్లావు, ప్రస్తుతం నువ్వున్న పార్టీ కూడా మీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కర్గే గారే చేవెళ్ల డిక్లరేషన్ సభలో వర్గీకరణకు పూర్తి మద్దతి ఇచ్చి దానిలో మొదటి అంశంగా వర్గీకరణ న్యాయమైందని చెప్పారు కదా అప్పుడు నువ్వు ఎక్కడికి వెళ్లావు ఇప్పటికైనా మాదిగల మీద విషయం చిమ్ముతూ మంద కృష్ణ మాదిగ గారిపై అనుచిత వాక్యాలు చేస్తే మాదిగలందరూ కాంగ్రెస్ పార్టీకీ వర్గీకరణకు అండగుంది కాబట్టే నీకు ఓటు వేసి గెలిపిస్తే నువ్వు తీరా ఇప్పుడు ప్లేట్ ఫిరాయించడం సభవేన కాంగ్రెస్ పార్టీకి మాదిగలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వర్గీకరణకు కట్టుబడి ఉన్న తక్షణమే గడ్డం వివేకను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలి లేకపోతే కాంగ్రెస్ పార్టీలో ఉండబడే మాదిగలు కూడా కాంగ్రెస్ పార్టీ పైన తిరుగుబాటు జెండా ఎగరేస్తారని గుర్తు చేస్తున్నాం ఇకముందు మాదిగలను విమర్శిస్తూ మందకృష్ణ మాదిగ గారి పైన లేనిపోని అబండాలు వేస్తే ఉరుకొం అంబేద్కర్ గారు ఇచ్చిన ఉమ్మడి రిజర్వేషన్స్ పంచుకుందాం అంటే వద్దు అనే నువ్వు, మీ తండ్రి కాక ఇచ్చిన ఆస్తిని మీ అన్న వినోద్, నువ్వు పంచుకున్నారో లేదా సమాజానికి చెప్పు నీకు మాలల మీద ఏ మాత్రం ప్రేమ, అభిమానం ఉన్న, మాలల కోసం ఉద్యమం చేయాలని డిమాండు చేస్తున్నాం ఈ కార్యక్రమంలో.... ఎమ్మార్పీఎస్.రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి సందేల శ్రీనివాస్ మాదిగ ఎం ఎస్ పి. భువనగిరి నియోజకవర్గ కన్వీనర్ దుబ్బ దానయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పల్లెల రామచంద్ర మాదిగ సెల్గంజి బిక్షపతి ఎమ్మార్పీఎస్. జిల్లా కార్యదర్శి కుశంగాల కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్. జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల స్వామి మాదిగ ఎమ్మార్పీఎస్. సీనియర్ నాయకులు కోళ్ల జహంగీర్ మాదిగ బూడిద భాస్కర్ మాదిగ ఈర్లపల్లి మల్లేశం . పోలేపాక లింగస్వామి మాదిగ మల్లేశం మాదిగ లు తదితరులు పాల్గొన్నారు........

# అనుకున్న లక్ష్యాన్ని సాధించిన అర్జున్..!



తల్లాడ (డిసెంబర్ 5) తల్లాడ మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన చాపలమడుగు కృష్ణార్జున్ జైలు వార్డెన్ నియమక జరిగింది 9 నెలలు శిక్షణ పొందరు అనంతరం గురువారం హైదరాబాదు చంచలగూడలో విధుల నిమిత్తం ఉన్నత అధికారుల ప్లేస్మెంట్ వరంగల్ ఇవ్వడం జరిగింది తను అనుకున్న ఉద్యోగాన్ని పొందటానికి సంకల్ప బలంతో కృషిచేసి సాధించారు గతంలో మూడు దఫాలు ఒక్కొక్క మార్కులు పోయినప్పటికీ, దీక్ష పట్టుదలతో లక్ష్యం నీ చేదించారు గత 10 సంవత్సరాలు భార్య పిల్లలు పోషిస్తూ సంసారం ద్వారా ఉన్నప్పటికీ జైలు వార్డెన్ ఉద్యోగాన్ని పొందటం గర్వకారమని గ్రామస్తులు కృష్ణార్జున కు అభినందనలు తెలియజేశారు తల్లిదండ్రులు చాపలమడుగు దేవదనం, తిరుపతమ్మ నిరుపేద కూలీలైనప్పటికీ కొడుకుని చదివించినందుకు ఆశయాన్ని నిలబెట్టినందుకు తల్లిదండ్రులు ఎంతో పుత్రోత్సాహంతో ఉన్నారు ఈ సందర్భంగా కృష్ణార్జున మాట్లాడుతూ మా, అమ్మ నాన్న కష్టానికి ఫలితం సాధించాలని ఆశయంతోనే ఈ ఉద్యోగాన్ని సాధించడం జరిగింది అన్నారు

# అప్పులు తీర్చలేక, జీవితం పై విరక్తితో వ్యక్తి ఆత్మహత్య



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 5. కామారెడ్డి పట్టణం, కేపిఆర్ కాలనీ లో నివాసం ఉండే కొండా పవన్ కుమార్, వయసు 42 సంవత్స రాలు, వృత్తి వెల్డింగ్ పని చేయడం, అనే వ్యక్తి గత రెండు సంవత్సరాల కిందట రెడ్డి పేట, రామారెడ్డి మండలం నుండి కామారెడ్డికి వచ్చి, ఒక ఇల్లు కొని, దానికి బ్యాంకు నుండి ఋణం తీసుకున్నట్లుగా, అంతేగాక తెలిసిన వారి వద్ద అప్పు తీసుకున్నట్లుగా, ఆ బాకీలు చెల్లించలేక, పని లభించకపోయేసరికి, తన మనసులో మదనపడుతూ, తేదీ 5-12-2024 నాటి రోజున పవన్ కుమార్ భార్య అయిన లావణ్య ఉదయం సమయంలో రెడ్డిపేట డ్వాక్రా గ్రూపులో డబ్బులు కట్టడానికి వెళ్లగా, ఇంటి వద్ద ఒక్కడే ఉన్న పవన్ కుమార్ ఇంటిలోని బెడ్ రూం లో ఉన్న సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరివేసుకొని చనిపోయి ఉండగా, మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఇంటికి వచ్చిన లావణ్య, ఇట్టి విషయాన్ని గమనించి కుటుంబ సభ్యులకు, ఇతరులకు తెలియజేసింది. ఆ తర్వాత ఇంటి కోసం చేసిన అప్పులు తీర్చలేక జీవితంపై విరక్తి చెంది, ఉరివేసుకొని చనిపోయినట్లుగా కామారెడ్డి పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేయడం జరిగిందని పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

# ఆర్థిక పరిస్థితి తట్టుకోలేక మహిళా ఆత్మహత్య

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 5.కామారెడ్డి బీడీ వర్కర్స్ కాలనీ కి చెందిన వంగరి బాలయ్య కుమార్తె అయిన శిరీష, వయసు ( 29 ) సంవత్సరాలు, వృత్తి ఫార్మాసిస్ట్, అను ఆమె గత ఎనిమిది సంవత్సరాల కిందట స్వామి అనే వ్యక్తిని ప్రేమ వివాహం చేసుకోగా, వారికి ఇద్దరు సంతానం కలిగినారని, తదుపరి తన కూతురు, అల్లుడు ఇద్దరు కలిసి భూపుత్రమ్మ కళ్యాణ మండపం సమీపంలో ఒక గదిని అద్దెకు తీసుకొని ఉంటున్నారని, వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేక అల్లుడైన స్వామి సౌదీ అరేబియాకు వెళ్ళినాడని తెలిపినాడు.తేదీ 4-12-2024 నాటి రాత్రి సుమారు 8 గంటల సమయంలో వారి యొక్క కుటుంబ ఆర్థిక పరిస్థితులు సరిగా లేనందున, తన కూతురు జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేనిది చూసి, సీలింగ్ ఫ్యాన్ కు చున్నీతో ఉరివేసుకొని చనిపోయి నట్లుగా, ఆ విషయం తెలిసిన వంగరి బాలయ్య తన కూతురు ఇంటికి వెళ్లి చూడగా, నిజంగానే తన కూతురు ఉరివేసుకొని చనిపోయి ఉన్నట్లుగా గమనించి, కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేయడం జరిగిందని పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.



# మంత్రి దామోదర్ రాజనర్సింహకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**తొగుట, డిసెంబర్ 05, (తెలంగాణ పత్రిక):**రాష్ట్ర వైద్య, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖామాత్యులు దామోదర్ రాజనర్సింహ జన్మదిన సందర్భంగా సంగారెడ్డిలోని తన స్వగృహంలో మర్యాద పూర్వంకంగాకలిసి దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియెజికవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గందారి లత నరేందర్ రెడ్డి, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కనకయ్య, రాయపోల్ మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్, దౌల్తాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పడాల రాములు, నాయకులు మహిపాల్ రెడ్డి, సోలిపేట ప్రసాద్ రెడ్డి, విజయపాల్ రెడ్డి, మద్దెల స్వామి, బండారి లాల్, తొగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సాయి, పంచమి గణేష్, పడాల మల్లేశం రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి కేంద్రంలో ప్రజా పాలన విజయోత్సవాలు

**కొండపాక, డిసెంబర్ 05, (తెలంగాణ పత్రిక):**కొండపాక మండలం దుద్దెడ రెండవ అంగన్వాడీ కంద్రంలో గురువారం ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు ఆటపాటలతో పాటు పౌష్టికాహారం అందిస్తున్నట్టు అంగన్ వాడీ టీచర్లు కనక లక్ష్మి, శోభ, బాల్ లక్ష్మిలు వివరించారు. ప్రతి తల్లి అంగన్వాడీ సెంటర్ ద్వారా వచ్చే సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంజా కుమార్, కొమ్ము నర్సింలు, కూరటి లక్ష్మి, కరుణ, లావణ్య, తల్లి తండ్రులు పాల్గున్నారు.



# రైతుల ఖాతాలలో 10 కోట్ల 80 లక్షల రూపాయలు జమ

### జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 05 (తెలంగాణ పత్రిక):**-ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో 315 వరి ధాన్యం కొనుగోలు ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి 10 కోట్ల 80 లక్షల రూపాయల నగదు సంబంధిత రైతుల ఖాతాలలో నమోదు చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రతిపాదించిన 326 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటి వరకు 315కొనుగోలు కేంద్రాల ద్వారా 11 వేల 635 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి సంబంధిత 673 మంది రైతుల ఖాతాలలో 10 కోట్ల 80 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 13 రైస్ మిల్లులకు సిఎంఆర్ అనుమతులు జారీ చేయడం జరిగిందని తెలిపారు.



# ప్రపంచ మృత్తికా (నేల) దినోత్సవం

### పరిరక్షణ నేల ఆరోగ్యం పెంపొందించుటకు





**కొడిమ్యాల డిసెంబర్ 05. (తెలంగాణ పత్రిక)** కొడిమ్యల మండలంలోని పూడూరు, కొడిమ్యాల, నల్లగొండ,తిర్మలాపూర్ రైతు వేదికలలో వ్యవసాయ విస్తరణ అధికారులు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా మట్టి నమూనా సేకరణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు మట్టి పరీక్షల వలన కలుగు లాభాల గురించి వివరించడం జరిగింది. దీనిలో వ్యవసాయ విస్తరణ అధికారులు రాజేష్,ప్రశాంత్,శ్రీలత,గ్రీష్మ మరియు రైతులు పాల్గొన్నారు.

# కుమారుడిని బావిలో పడవేసి హత్య

**సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక** డిసెంబర్ 0511 నెలల కుమారుడిని బావిలో పడవేసి హత్య చేసిన తల్లి, హుజూర్ నగర్ ఎస్సై ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం లక్కవరం గ్రామానికి చెందిన రణపంగు నవీన్ కు 2018 సం.రంలో గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామానికి చెందిన మమత తో వివాహం కాగా వారికి ఒక కుమార్తె, 11 నెలల కుమారుడు హయన్ కలడు. నవీన్ సింధు హాస్పటల్ నందు కంపౌండర్ గా పనిచేస్తుండగా, మమత ఇంటి వద్దనే ఉంటున్నది. బుధవారం రోజున రాత్రి 9.5 గంటలకు నవీన్ ఇంటికి వెళ్లి చూడగా కుమార్తె సాన్వి ఒక్కతే ఇంటి వద్ద ఉండగా భార్య మమత కుమారుడితో ఇంట్లో లేనందున బయటకు వచ్చి చూడగా మమత కుమారుడితో కలిసి ఇంటి సమీపంలో గల బావిలోకి దుకగా, వెంటనే నవీన్ తన గ్రామస్తులతో కలిసి మమతను కాపాడగా బాబు నీట మునిగి చనిపోయినాడు అని భర్త నవీన్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేయగా తదుపరి హుజూర్ నగర్ సీఐ,.చరమంద రాజు పరిశోధన జరుపుచున్నారు.



# వరద కెనాల్ నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్ ను పోలీస్ స్టేషన్ కు తరలిపు

**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, డిసెంబర్, 05)**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వర్ధవెల్లి గ్రామ శివారులో ని వరద కాలువ నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్న ఒక మట్టి టిప్పర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ స్టేషన్ కు తీసుకువచ్చి మైనింగ్ అధికారులకు ఫైన్ గురించి రాసి పంపినట్టు ఎస్ ఐ పృథ్వీదర్ గౌడ్ తెలిపారు.